ఉప వేదాంగాలు

# బ్రహ్మ సూత్ర సారము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని ఇంటర్నెట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. సేకరణ కర్త పేరు మాకు తెలియరాలేదు, అయినా వారు మంచి సేవ చేసారు కావున ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
2) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
3) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో ఇంటర్నెట్ నుంచి సేకరించి ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline/WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

హరిః ఓమ్.

శ్రీగురుభ్యో నమః

# బ్రహ్మసూత్రసారము.

పూర్వము సికందరాబాదు సివిల్ అండు స్మాల్కాజు కోర్టుజడ్జియు,

మొదటితరగతి మేజస్ట్రీటును,

ప్రకృతము బరంపురం సబార్డినేటు జడ్జియు నగు

**వావిలాల వేంకటశివావధానులు, బి. ఏ. గారిచే**

రచియింపఁబడినది.

1915 ఏప్రల్ ఈస్టరుసెలవులలో మదరాసు అడయారులో

**దివ్యజ్ఞానసమాజమువారి యెదుటనిచ్చిన**

**యుపన్యాసత్రయముల వివరము.**

[మొదటికూర్పు—౧౦౦౦ ప్రతులు.]

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్సన్స్‌వారి

ఆదిసరస్వతీనిలయముద్రాలయమున ముద్రితము.

**1916.**

*All Rights Reserved.*

హరిః ఓమ్.

శ్రీగురుభ్యో నమః.

సమర్పణమ్.

బ్రహ్మశ్రీ అన్నవరపు వేంకటరాఘవశాస్త్రి

గురువర్య కరకమలేషు

శ్లో. ప్రజ్ఞానిధే, ప్రకృతిసౌమ్య, మహర్షిమూర్తే,
భోభారతీతనయరత్న, గురో, నమస్తే,
త్యక్త్వాధునావససియద్యపిమాంసుదూరే
త్వం మే తథాపి మనసోనహి దూరగోసి.

శ్లో. వినాభవంతం తవ పుత్రకోహం
కస్మై మదీయాం కృతి ముత్సృజామి,
స్వహస్త సంవర్ధితపాదపస్య
ఫలం యథా గ్రంథ మిమం గృహాణ.

ప్రణతసేవకస్య

వావిలాల వేంకటశివావధానినః.

హరిః ఓం

శ్రీగురుభ్యోనమః.

బ్రహ్మసూత్రసారము

# విషయసూచిక.

## భూమిక.


| | | పుట. |
|---|---|---|
| 1. | మొదటిమాట. | ౧ |
| 2. | వేదాంతములు, వానిభాష్యాదులు. | ౩ |
| 3. | బాదరాయణులు, కృష్ణద్వైపాయను లను వ్యాసులా? కారా? | ౬ |
| 4. | సూత్రభాష్యములపై దేశభాషలలో నుండు టీకలు. | ౯ |
| 5. | సూత్రములలోని విషయసంగ్రహము. | ౧౧ |
| 6 | అద్వైతసిద్ధాంతము. | ౧౯ |
| 7. | విశిష్టాద్వైతసిద్ధాంతము. | ౨౬ |
| 8. | బ్రహ్మసూత్రార్థములపై విమర్శముఁ జేసినవారు. | ౩౩ |
| ,, | (అ). థీబో(Dr. Thibaut) యభిప్రాయములు, విమర్శములు. | ౩౪ |
| ,, | (ఇ) అనిబెసెంటమ్మగారి (Mrs. Annie Besant) యభిప్రాయము. | ౪౬ |
| 9. | అద్వైతవిశిష్టాద్వైత సామరస్యము. | ౫౦ |

పుట.

## బ్రహ్మసూత్రసారము.

10. ఉపోద్ఘాతము. ౫౭
11. గ్రంథానుక్రమణిక. ౫౮

## మొదటిఅధ్యాయము.

12. మొదటియధ్యాయానుక్రమణిక. ౬౦
13. బ్రహ్మజ్ఞానము విచారార్హము. ౬౦
14. సాధనసంపత్తి, దానియంగములు. ౬౧
15 బ్రహ్మస్వరూప, లక్షణ, ప్రమాణములు. ౬౩
16. సాంఖ్యోక్తప్రధానము జగత్కారణముకాదు. ౭౦
17. నిర్గుణసగుణ బ్రహ్మవిభాగము. ౭౨
18. నిర్గుణబ్రహ్మస్వరూపము. ౭౪
19. సగుణబ్రహ్మస్వరూపము. ౭౪
20. శ్రీగురూపసత్తి. ౭౫
21. నిర్గుణవాక్యములు. ౭౭
22. సగుణవాక్యములు. ౭౮
23. మాయాస్వరూపము. ౮౦
24. అవిద్యయు, తత్కార్యమగునధ్యాసము. ౮౧
25. అవిద్యాశక్తులు. ౮౩

పుట.

26. చైతన్యవివరములు. . . ౮౩
27. కర్మబ్రహ్మవిచారము ౮౬
,, (అ) పూర్వోత్తరమీమాంసావిశేషములు. ౯౬
28. దేవతలు. ౧౦౨
,, (అ) శూద్రులు. ౧౦౪
29. వేదనిత్యత్వము. ౧౦౬
30. సృష్టిక్రమము. ౧౦౭

## రెండవఅధ్యాయము - మొదటిపాదము.

31. అనుక్రమణిక. ౧౧౩
32. సాంఖ్యయోగవిశేషములు. ౧౧౩
33. సత్కార్యవాదము. ౧౧౪
34. పరిణామవాదము. ౧౧౬
35. వివర్తవాదము. ౧౧౮
36. విశిష్టాద్వైతపరిణామవాదవిశేషములు. ౧౨౦
37. హితాహితకార్యసృష్టి. ౧౨౦
38. సృష్టిసామగ్రియొక్క యనావశ్యకత. ౧౧౧

| | పుట. |
|---|---|
| **రెండవఅధ్యాయము - రెండవపాదము.** | |
| 39. అనుక్రమణిక. | ౧౨౩ |
| 40. సాంఖ్యదర్శనము. | ౧౨౪ |
| 41. సాంఖ్యదర్శనములోని గ్రాహ్యవిషయములు. | ౧౨౬ |
| 42. తర్కమతము. | ౧౨౭ |
| 43. ఆరంభవాదము. | ౧౨౮ |
| 44. పరమాణువాదము. | ౧౨౯ |
| 45. తర్కమతమందలి గ్రాహ్యవిషయములు. | ౧౩౦ |
| 46. బౌద్ధమత శాఖలు-సౌత్రాంతిక వైభాషికమతములు. | ౧౩౦ |
| 47. యోగాచారమతము. | ౧౩౨ |
| 48. మాధ్యమికమతము. | ౧౩౪ |
| 49. బౌద్ధాగమములలోని గ్రాహ్యవిషయములు. | ౧౩౫ |
| 50. జైనమతము. | ౧౩౫ |
| 51. జైనమతములోనిగ్రాహ్యవిషయములు. | ౧౩౭ |
| 52. పాశుపతమతములు. | ౧౩౭ |
| 53. కాపాలకాళాముఖమతములు. | ౧౩౮ |
| 54. పాశుపతమతములలోనిగ్రాహ్యవిషయములు. | ౧౪౦ |

పుట.

55. శాక్తశైవమద్వైతమునకుసామీప్యము. ౧౪౦

56. పాంచరాత్రమతమునకు వేదాంతమునకు స్వల్ప భేదము. ౧౪౩

57. సర్వదర్శనసామరస్యము. ౧౪౭

## రెండవఅధ్యాయము - మూఁడవపాదము.

58. అనుక్రమణిక. ౧౪౯

59. పంచమహాభూత సృష్టిలయక్రమము. ౧౪౯

60. జీవుఁడునిత్యుఁడు, విభువు, అతనికిఁ గర్తృత్వభోక్తృత్వాదుల విద్యవలనఁ గలిగినవి. ౧౫౧

61. జీవకర్తృత్వాదికమీశ్వరాధీనము. ౧౫౩

62. జీవస్వరూపవిశేషములు. ౧౫౪

,, (అ) అవచ్ఛిన్నవాదము. ౧౫౫

,, (ఇ) ప్రతిబింబవాదము. ౧౫౭

## రెండవఅధ్యాయము - నాల్గవపాదము.

63. అనుక్రమణిక. ౧౫౮

64. ఇంద్రియప్రాణసృష్టి. ౧౫౮

65. బాహ్యత్రివృత్కరణము. ౧౬౦

66. ఆంతరత్రివృత్కరణము. ౧౬౧

పుట.

మూఁడవయధ్యాయము - మొదటిపాదము.


67. అనుక్రమణిక. ౧౬౪
68. జీవునిగమనాగమనములు. ౧౬౫
69. స్వర్గలోకము. ౧౬౬
70. నరకము ౧౬౮
71. స్వర్గనరకములలోఁగూడ జీవుఁడు కర్మమాచరింపనగు. ౧౬౯
72. జీవుఁడుతిరిగి భూలోకమునకువచ్చురీతి. ఈవిచారఫలము విరక్తి. ౧౬౯
73. శాంతికర్మములు. ౧౭౨


---

మూఁడవఅధ్యాయము - రెండవపాదము.


74. అనుక్రమణిక. ౧౭౪
75. వైరాగ్యవిశేషములు. ౧౭౫
76. యోగశాస్త్రోక్తవైరాగ్యవిభాగములు. ౧౭౬
77. బోధసారోక్తవైరాగ్య విభాగములు. ౧౭౭
78. స్వప్నావస్థ ౧౭౯
79. సుషుప్త్యవస్థ. ౧౧౮
80. మూర్ఛావస్థ. ౧౮౨
81. త్వంపదార్థశోధనము. ౧౮౩
82. తత్పదార్థశోధనము. ౧౮౪
83. తత్త్వంపదార్థైక్యము. ౧౮౮

పుట.
84. ఈశ్వరుఁడు జీవునికర్మము ననుసరించి ఫలమిచ్చునని ౧౯౨

మూఁడవ అధ్యాయము - మూఁడవ పాదము.

85. అనుక్రమణిక. ౨౦౦
86. ఉపాసనాలక్షణము. ౨౦౧
87. బ్రహ్మవిద్యావిశేషములు. ౨౦౧
88. బ్రహ్మవేత్తల పుణ్యపాపదాయవిభాగము. ౨౦౩
89. దేవయానధ్యానము సగుణోపాసకుల కావశ్యకము.
90. అధికారికులు, వారివ్యాపారము. ౨౦౪
,, (అ) ఋషులు, వారిచర్యలు. ౨౧౦
91. బ్రహ్మోపాసనావిధానము. ౨౧౮
92. విద్యానుష్ఠానవిభాగములు. ౨౨౦

మూఁడవ అధ్యాయము - నాల్గవపాదము.

93. అనుక్రమణిక. ౨౨౧
94. ఆత్మజ్ఞానము మోక్షసాధనము. ౨౨౨
95. సన్యాసము. ౨౨౩
96. కర్మము జ్ఞానోత్పత్తికి, బహిరంగసాధకము. ౨౨౪
97. శమదమాదులు జ్ఞానోత్పత్తికిని, జ్ఞానపరిపాకమునకును, నావశ్యకములు అంతరంగసాధనములు ౨౨౬
98. ఆపద్ధర్మము. ౨౨౯
99. సర్వాశ్రమ ధర్మములు బ్రహ్మజ్ఞానమున కంగములు. ౨౨౯

పుట.

100. శ్రవణాదులు జ్ఞానోత్పత్తికిని జ్ఞానపరిపాకమునకును, నత్యంతాంతరంగసాధనములు. ౨౮౦

101. శ్రవణాదుల కాల ఫలవిచారము. ౨౮౧

102. ముక్తిలోఁ దారతమ్యము లేదు. ౨౮౧

---

నాల్గవఅధ్యాయము - మొదటిపాదము.

103. అనుక్రమణిక. ౨౮౩

104. శ్రవణాదులు ఫలముగలుగువఱకుఁ బలుమారు చేయనగు. ౨౮౩

105. అహంగ్రహోపాసనము. ౨౮౪

106. ప్రతీకోపాసనము. ౨౮౪

107. ఉపాసనానియమములు, వానికాలపరిమితి. ౨౮౬

108. బ్రహ్మజ్ఞానముచే సంచితాగామి పుణ్యపాపకర్మములు నశించును. ౨౮౭

109. ప్రారబ్ధకర్మనాశము. ౨౮౮

110. శ్రౌతాదినిత్యకర్మముల ఫలము. ౨౮౯

111. సగుణముక్తి, జీవన్ముక్తి, విదేహముక్తి. ౨౯౧

112. కర్మోపాసనాజ్ఞానవిశేషములు. ౨౯౨

---

నాల్గవఅధ్యాయము - రెండవపాదము.

113. అనుక్రమణిక ౨౯౩

పుట.

114. జీవునియుత్క్రాంతిప్రకారము(జీవుడు దేహము నుండి వెడలిపోవు రీతి). ౨౯౧

115. నిర్గుణముక్తునకుత్క్రాంతిలేదు. (జీవుఁడు దేహమునుండి లేచిపోఁడు.) ౨౯౩

116. సగుణముక్తుఁడెప్పుడు దేహమును విడిచినను దేవయానమునఁ బోవును. ౨౯౪

నాల్గవఅధ్యాయము - మూఁడవపాదము.

117. అనుక్రమణిక. ౨౯౫

118. అర్చిరాది మార్గము (దేవయానము.) ౨౯౫

119. సగుణముక్తుఁడు పొందఁదగుఫలమునుగూర్చి జైమినిమతము. ౨౯౬

120. ఈ విషయములో బాదరిమతము. ౨౯౬

121. బ్రహ్మాదినామరూపముల వివరము. ౨౯౭

122. ప్రతీకోపాసకుల యొక్కయు, పంచాగ్ని వేత్తలయొక్కయు, మార్గములు ౩౦౦

నాల్గవఅధ్యాయము - నాల్గవపాదము.

123. అనుక్రమణిక. ౩౦౧

124. నిర్గుణముక్తుని స్వరూపము, అనుభవము. ౩౦౧

125. సగుణముక్తుని స్వరూపము, ఐశ్వర్యము, భోగము. ౩౦౩

పుట.

126. ఈశ్వరాధికారము. ౩౦౫

127. ఈశ్వరవ్యాపారము సగుణముక్తులకుఁ గలుగదు. ౩౦౬

128. సగుణముక్తి వివరము. ౩౦౮

129. సగుణముక్తునకుఁదిరిగి జన్మము లేదని రామానుజాభిప్రాయము. ౩౦౯

130. సగుణ నిర్గుణముక్తులకుఁ దిరిగి జన్మములేదని శంకరాభిప్రాయము. ౩౧౦

131. బ్రహ్మమునకు 'శ్రీకృష్ణః, విష్ణుః, పదం, వాసుదేవః, పురుషోత్తమః, నారాయణః' అను పేర్లుగలవని శంకరాభిప్రాయము. ౩౧౨

132. నిగమనము. ౩౨౨

133. మంగళము. ౩౨౩

అనుబంధము - ౧.

134. శ్రీశంకరదిగ్విజయము. ౧

135. శ్రీశంకరాచార్యుల కాలము. ౪

అనుబంధము - ౨.

136. బ్రహ్మసూత్రములు. ౧౩

137. శుద్ధపత్రిక. ౮

హరిః ఓం

శ్రీ గురుభ్యో నమః.

# బ్రహ్మసూత్రసారము.

## భూమిక.

శ్లో. సచ్చిదానందరూపాయ
కృష్ణాయాక్లిష్టకారిణే,
నమో వేదాంతవేద్యాయ
గురవే బుద్ధిసాక్షిణే.

యై రిమే గురుభిః పూర్వం
పదవాక్యప్రమాణతః,
వ్యాఖ్యాతా స్సర్వవేదాంతా
స్తా న్నిత్యం ప్రణతో౽స్మ్యహమ్.

సోదరులారా !

బ్రహ్మశ్రీ తూముచర్ల రామచంద్రరావుగారు చిట్టమూరి రామయ్యగారు మొదలగు మనసోదరులు, మన దివ్యజ్ఞానసమాజమువారు 1915-వ స॥ ఏప్రిల్ నెలలో నడయారులో సభ చేయుదురు గాన నప్పుడు

1 మొదటిచూట.

శ్రీశాంకరసూత్రభాష్యము పై మూడు చిన్న యుపన్యాసములను దెలుగున నిమ్మని నాకు సెలవిచ్చిరి. నే నిదివరలో 25 ఏండ్లక్రింద దానిని విధ్యుక్తముగ గురువులయొద్ద నభ్యసించియుండి యప్పుడప్పుడు మననము చేయుచుంటిని. దానిని దిరిగి చదివి సంగ్రహించుటకును, దానియందుఁ బ్రతిపాద్యములగు నముఖ్యవిషయములను జ్ఞప్తికిఁ దెచ్చుకొనుటకు నవకాశముఁ గలుగఁజేసినందులకు నాసోదరు లందఱకు వందనములు. విషయము దుర్విజ్ఞేయము. భగవంతులు (శ్రీకృష్ణులు) మొదలగు ననేకు లనేకభాషలలో దీనిఁ జెప్పిరి. పూర్తిగా దాని నరసి తెలియఁజేయుటకు శక్తి తక్కువ. కాలమును మూడుగంటలే. అయిన నీకారణమున భాష్యములలోని కొన్నిసంగతులను నాగురువర్యులగు బ్రహ్మశ్రీ అన్నవరపు వేంకటరాఘవ శాస్త్రిలవారి యనుగ్రహమునను, సహాయముననను, సంగ్రహముగ వ్రాసితిని.

తెనుఁగున సాంఖ్యతర్క మీమాంసాది శాస్త్రములు లేవు గాన దీనిలో నాశాస్త్రచర్చఁ జేయలేదు. భాష్యములోని మొదటియధ్యాయమందు శ్రుతిసమన్వయ ముండుటచేత, నది శ్రుతి మీమాంసాదిశాస్త్రసాహాయ్యమునఁ గాని తెలియదు గాన, నావిషయము సంగ్రహించితిని. రెండవ యధ్యాయములోని మొదటి రెండుపాదములలోని సాంఖ్యాదియుక్తులు శాస్త్రసిద్ధములు గాన నవి సాకల్యముగఁ దెనుఁగున వివరించుటకు వీలులేదు గాన, వానిని స్పష్టపఱచినాఁడను. ఉపాసనాదీతరవిషయములంగూడ శాస్త్రచర్చఁజేయక సంక్షేపముగ వ్రాయుచుఁ గొన్నిచోట్ల శంకర రామానుజాచార్యుల యభిప్రాయములను, వారియుక్తులనుం, బొందుపఱచితిని.

2. వేదాంతములు, వాని భాష్యాదులు.

వేదములోని కడపటిభాగమునకు వేదాంతము లనియు, ఉపనిషత్తు లనియుఁ బేరులు. వానిలో బ్రహ్మ మనఁగ నేమి? జీవుఁ డనఁగ నేమి? ప్రపంచ మనఁగ నేమి? దేహ మనఁగ నెద్ది? సంసార మనఁగ నెద్ది? వానికి సంబంధ మేది? జీవునకు సంసారమునుండి మోక్ష మెటులఁ గలుగును? మోక్షస్వరూప మేమి?

లోనగు పెక్కువిషయములు చర్చింపఁబడినవి. వానిలో ముఖ్యములగు పండ్రెండు పదుమూఁడు వేదాంతములలోని విషయములను ౕ౫౫౫ సూత్రములలో భగవంతు లగు బాద రాయణాచార్యులవారు పూర్వపక్ష సిద్ధాంతములుగఁ గుదుర్చిరి. వేదాంతవాక్యములలోఁ బరస్పరవిరోధము లు కన్పట్టినచో నావిరోధములను శాస్త్రయుక్తులతోఁ బరిహారించి పురుషార్థచతుష్టయములో ముఖ్యమగు మోక్షమును బ్రతిపాదించిరి. ఇంత ముఖ్యము లగు విషయములుండుటచే దీనిని వేదమును నమ్ము హిందువు లందఱుఁ గడు నాదరించుచున్నారు. దీనిని బ్రహ్మసూత్రము లనియు, వేదాంతసూత్రము లనియు, శారీరక (జీవ) మీమాంస మనియు, ఉత్తర మీమాంసాశాస్త్రమని యు, నందురు. దీనికి భగవదుపవర్ష, బోధాయనర్షులు, మొదలగు ౨౨ రు ఆచార్యులు విపులములగు టీకలను జేసిరి. వానిని భాష్యములందురు. ఇంక నితరవృత్తులు గలవు. ఇప్పుడగుపడుభాష్యములు శంకర, రామానుజ, మధ్వ, శ్రీకంఠ, వల్లభ, నింబార్క, విజ్ఞానభిక్షు, యాదవ ప్రకాశ, శుక, భాస్కర, బలదేవ, కర్తృకములు. శంక రాచార్యులు ప్రాచీనభాష్యములలోను, వృత్తులలోను, నుండు మతముల ననువదించి, కొన్నిటిని ఖండించిరి.

బోధాయనవృత్తి విపులముగ నుండుటచేతను, దాని నతిసంక్షేపముగ ద్రమిడాచార్యాదులు టీకవ్రాసినందునను, వాని కనుగుణముగను, బరపక్షనిరసనముతోను, భాష్యముఁ జేసితి మని రామానుజాచార్యులు వ్రాసిరి. ఆవృత్తి యిప్పుడు మృగ్యమైనను దానిలోనికొన్నివిషయములు ఆనందమయాద్యధికరణభాష్యములలో శంకరులు వ్రాసిరి. భోక్త్రాపత్త్యధికరణాదిభాష్యములలోను, వేదార్థసంగ్రహములోను, ద్రమిడభాష్యమును రామానుజులు గ్రహించిరి. ఇంకను ద్రమిడ, టంక, భర్తృప్రపంచ (భర్తృహరి), భారుచి, కపర్ది, బ్రహ్మనంది, గుహదేవ, భాస్కరులు మొదలగువారు శంకరులకుఁ బూర్వము బ్రహ్మసూత్రములకును, గొన్ని యుపనిషత్తులకును, వ్యాఖ్యలు వ్రాసినట్లు కనఁబడుచున్నది. కాని వాని కుపలబ్ధి లేదు.

ముఖ్యోపనిషత్తులు, భగవద్గీత, బ్రహ్మసూత్రములు, ప్రస్థానత్రయ మనఁబడును. దానికి శంకరులు భాష్యమును జేసిరి. మోక్షార్థుల కది కడుసహాయకారి. బాదరాయణులు బ్రహ్మసూత్రములలోఁ బూర్వాచార్యులగు బాదరి, ఔడులోమి, కాశకృత్స్న, ఆత్రేయ, కార్ష్ణాజిని, అశ్మ

రథ్య, జైమిని, ఋషుల యభిప్రాయములఁగూడ నుదాహరించుటచే వారంతకుముందు శాస్త్రములు చేసియైన నుండవలె, లేదా, వారితో సంప్రతించియైన నుండవలె. వీరిమతములు భారతములో లేవు. పురాణములలో జైమిని వ్యాసుల శిష్యుఁడని యుండుటచేతను, జైమిని మతమును బలుమాఱు బాదరాయణులు తమ సూత్రములలో ననువదించుటచేతను, బాదరాయణులు వేదవ్యాసులకంటె వేఱనుసందేహము తోఁచుచున్నది. బాదరాయణులవలె జైమిని, ధర్మమీమాంసమను, పూర్వమీమాంసాసూత్రములలో, ఆత్రేయ, ఐతిశాయన, కాముకాయన, కార్ష్ణాజిని, బాదరాయణ, బాదరి,లావుకాయనుల యభిప్రాయములనుగూడ వ్రాసి, కొన్నిస్వీకరించి, యితరములను ఖండించిరి. మఱియు, బ్రహ్మసూత్రములలో స్మృతిప్రమాణము లుదాహరించినచోట్లం దఱుచుగ మహాభారతములోని, శాంతిపర్వ, భగవద్గీతా, శ్లోకములు పెక్కులు భాష్యకారులు కూర్చుటచే, వ్యాసులు, బాదరాయణులు, భిన్నులని తోఁచుచున్నది. ఏకమయినచో సూత్రములలో నుపపాదింపఁబడిన విషయములకు

౩. బాదరాయణులు కృష్ణద్వైపాయనులనువ్యాసులా? కారా?

సూత్రకారులచేఁ జేయఁబడిన యితరగ్రంథములు ప్రమాణములుగ నిచ్చుట సహజముకాదు. మఱియు, బౌద్ధాగమపరస్పర భేదమునుఁ జెప్పునప్పుడు (రెండవయధ్యాయ రెండవపాదములో) శ్రీ బుద్ధదేవుని శిష్యులు నలుగురని వారి మతము లుపపాదించి, వానిని సూత్రకారులు ఖండించిరి. కాని సాక్షాద్బుద్ధదేవునిమతము నుపపాదింపను లేదు. దానిని ఖండింపను లేదు. చరిత్రకారులు బుద్ధావతారము రమారమి 2500 సంవత్సరములక్రిందట నని స్థాపించిరి. అట్లయినచో వారిఛాత్రులమతవ్యాప్తి దాదాపు 500 సంవత్సరములపట్టు నుండినచో బాదరాయణులు వారికర్వాచీనులు గావలయు. మఱియు బౌద్ధమతానంతరము వ్యాప్తిగల జైనమతముకూడ ఖండింపఁబడినది. కృష్ణద్వైపాయనవ్యాసావతార మిప్పటికి 5000 సంవత్సరములగు కలిద్వాపరసంధికాల మని శంకరు లాధికారిక సూత్రభాష్యములో నుడివిరి. శ్రీరామానుజభాష్యవ్యాఖ్యానములో స్కాందపురాణవాక్యముల ననుసరించి, కృష్ణద్వైపాయనులగు వ్యాసులే బాదరాయణు లని శ్రుతప్రకాశాచార్యులు నిర్ణయించిరి. వ్యాసపుత్త్రుఁడగు శుకుఁడు బాదరాయణియనియు, బాదరాయణులు పైలజైమినివ్యాదులగురువనియు, భాగవతములో నున్నది. సూత్రకారులు

బాదరాయణు లనియు, భారతకర్తలు కృష్ణద్వైపాయను లనియు, శంకరులు సూత్రభాష్యములలో నుడివిరి. దేవీ భాగవతములో 28 వ్యాసులపేర్లు వ్రాయుటలోఁ గృష్ణ ద్వైపాయనులు 28 వ వ్యాసులని వ్రాసిరి. భగవద్గీత 13 వ అధ్యాయములోని 4 వ శ్లోకములోని "బ్రహ్మసూత్ర పదైశ్చైవ హేతుమద్భి ర్వినిశ్చితైః" అను వాక్యముల కర్థము వ్రాయుటలో బ్రహ్మసూత్రము లనఁగ వేదాంత సూత్రము లని రామానుజులు, శ్రీధరులు, ఆనందగిరులు వ్రాసిరి. కాని శంకరులు, మధుసూదన సరస్వతులు, 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ' లోనగు వేదాంతవాక్య ములని వ్రాసిరి. వేదాంతసూత్రములే యయినచో నవి గీతావాక్యములకంటెఁ బ్రాచీనములు గావలయు. అట్ల యినచో నావాక్యము లగు "స్మృతేశ్చ, అపిచస్మర్యతే" లోనగు వానికి భారతవాక్యములు ప్రమాణములు గాక పోవలసివచ్చును. "ఋషిభిః బహుధా గీతం" అని బహు వచనముండుటచే నొకఋషియగు బాదరాయణులచేఁ జేయఁబడిన సూత్రములు కాకపోవలసివచ్చును. కాని సాంప్రదాయకు లందఱును, భాష్యవ్యాఖ్యాన కర్తలంద ఱును, ప్రాయికముగా వ్యాసబాదరాయణులకు భేదము

చెప్పుటలేదు. కాని యీవిషయము మీమాంస్యముగాని నిర్ధారితముగాదు.

4. సూత్రభాష్యములపై దేశభాషలలో నుండు టీకలు.

బ్రహ్మసూత్రములకు భాష్యములు లేనిచో నవి యతిసంక్షిప్తములు, సూచనములు నగుపదములు గాన నర్థముకావు. కాన భాష్యకర్తలు వాని విషయవాక్యములనుఁ బ్రకటించి, వాని గూఢాశయములను వ్యక్తీకరించి మనకుఁ గడునుపకారముఁ జేసిరి. ప్రాయికముగ శంకరులు, రామానుజులు,సూత్రములకు నేకవాక్యములనే విషయవాక్యములుగ గ్రహించిరి.మధ్వ, శ్రీకంఠాచార్యులు, కొన్నిస్థలములలోన ప్రసిద్ధశ్రుతులను గ్రహించిరి. సూత్రభాష్యములలో నన్నిటిలో నెక్కువ ప్రచారముగలది శంకరభాష్యము. హిందూదేశభాషలలోనే కాక, జర్మనీ, ఫ్రెంచి, ఇంగ్లీషు లోనగు పాశ్చాత్యభాషలలోఁ గూడ దానికిఁ జాలకాలము నుండి వ్యాప్తి కలదు. ఇటీవల రామానుజమధ్వభాష్యము లింగ్లీషునఁ దర్జుమా చేయఁబడినవి. అస్మత్సబ్రహ్మచారులును సంస్కృతాంధ్రసాహిత్యమందసదృశపాండిత్యముగలవారు నగు బ్రహ్మశ్రీ పురాణపండా మల్లయ్యా

శాస్త్రులవారు, ప్రతిపదార్థము వివరించుచు, విపులమగు టీకను, విద్యావంతులు, విద్యాపోషకులు, నగు మహారాజరాజశ్రీ పిఠాపురపురాజావార్ల యనుమతిని వ్రాయుచున్నారు. ఇదివరలో నామిత్రులగు బ్రహ్మశ్రీ రాయబహద్దరు వల్లూరు జగన్నాథరావుపంతులుగారు బ్రహ్మసూత్రములకుఁ దెలుఁగునఁ దాత్పర్యము వ్రాసిరి కాని మొదటి రెండధ్యాయములు సవరింప నగు. వారీశాస్త్రవిషయములను గూర్చి యిట్లు సంగ్రహించిరి:—

క. శ్రుతితతిసమన్వయంబును
ప్రతిపక్షోదిత విరోధపరిహారము స
ద్గతిసాధనము ఫలమ్మును
చతురధ్యాయమ్ములిందు సమకూర్పఁబడెన్

క. స్పష్టేశ్వరలింగతతిన్
స్పష్టేతరసగుణలింగసంఘమ్మునున
స్పష్టాత్మనిర్గుణోక్తులఁ
గ్లిష్టాజాదికపదములఁ గీర్తించె నొగిన్.

క. పరతంత్రవిరోధంబుం
బరిహారముచేసి వారి మతదౌష్ట్యంబు

విరళించి భూతజీవుల
సారిదిన్ లింగములఁ దెల్పు శ్రుతుల న్నిల్పెన్.

క. జీవుని గత్యాగతులను
భావిత తత్త్వం పదార్థభావము పిదపన్
భావుకగుణోపసంహృతి
నావలవిద్యాంగఫణితి వ్యపదేశించెన్.

క. జీవన్ముక్తవిధంబును
జీవోత్క్రాంతిక్రమంబుఁ జేసి సగుణవి
ద్యానంతుని యుత్తరగతి
కైవల్యబ్రహ్మలోకగతులం దెల్పెన్.

బ్రహ్మసూత్రములు 555. వీనిలోఁ బ్రతిపాదింపఁబడిన ముఖ్యాంశములు 192. వీని నధికరణము లనుదురు. ప్రతియధికరణమందు విషయము, విశయము, సంగతి, పూర్వపక్షము, సిద్ధాంతము, అను పంచావయవములు,సప్రమాణముగ శంకరభాష్యమందు నిరూపింపఁబడినవి. ఇతరభాష్యములలో సూత్రముల సంఖ్యయు, నధికరణముల సంఖ్యయు, వీనికంటెఁ గొంచెము భిన్న

5. సూత్రముల లోని విషయ సంగ్రహము.

2, 3, 4 పాదముల కన్యయోగవ్యవచ్ఛేదపాదము లని యుఁ బేళ్లు. 2 వ యధ్యాయములోని పాదముల పేళ్లు:—(1) స్మృతిపాదము, (2) తర్కపాదము, (3) వియదాది పాదము, (4) ప్రాణపాదము. 3 వ యధ్యాయములోని పాదముల పేళ్లు:—(1) జీవసంసార దోషపాదము, (2) ఉభయలింగపాదము, (3) గుణోపసంహారపాదము, లేక, విద్యాభేదాభేద పాదము, (4) అంగ, లేక కర్తవ్యపాదము. 4 వ అధ్యాయ ములోని పాదముల పేళ్లు:—(1) ఆవృత్తి పాదము, లేక ఉపాసనా మాహాత్మ్యపాదము, (2) ఉత్క్రాంతిపాదము, (3) గతిపాదము, (4) ముక్తి, లేక బ్రహ్మప్రాప్తిపాదము.

మొదటి నాలుగుసూత్రములలో బ్రహ్మము సాధన సంపత్తిగలవానిచే విచారింపఁదగినది యనియు, బ్రహ్మ ము, నాత్మ, యొక్కటియే యనియు, బ్రహ్మము సచ్చి దానందస్వరూప మనియు, సర్వజ్ఞత్వ, సర్వశక్తిత్వములు గల జగత్కారణ మనియు, వేద మందులకు బ్రమాణ మనియు, బ్రహ్మాత్మైక్యజ్ఞానమే మోక్షసాధన మనియు, నిరూపింపఁబడెను. ఇతర 551 సూత్రములు నావిషయము లను శ్రుతియుక్త్యనుభవములతో వివరించెను. 1-4-15

సమాకర్షాత్) సూత్రములో బ్రహ్మము జగదధిష్ఠానరూపమగు సత్పదార్థమ (అన్ని కాలములలో నుండునది)నియు, 1-1-5-11 (ఈక్షత్యధికరణములోని) సూత్రములలో బ్రహ్మము 'చిత్' అను జ్ఞానస్వరూపమనియు, 1-1-12-19 (ఆనందమయాధికరణములోను) 3-3-11-13 (ఆనందాదయః ప్రధానస్య) లోనుగాఁగల మూఁడు సూత్రములలోను బ్రహ్మను ఆనందస్వరూపుఁడనియు, నిర్ణయింపఁబడెను. 1-1-2 (జన్మాద్యస్యయతః) 1-4-23-27 (ప్రకృతిశ్చప్రతిజ్ఞాదృష్టాంతానుపరోధాత్)లోనుగాఁగల అయిదు సూత్రములలోను మనకగుపడునట్టియు, బహువిధనామరూపములచే వివరింపఁబడినట్టియు, దేశకాలనిమిత్తక్రియాఫలములు నియతములుగఁ గలిగినట్టియు, మనస్సుచేతనుగూడ నూహింప వీలులేని జగత్తుయొక్క సృష్టిస్థితిభంగములకు నభిన్ననిమిత్తోపాదానకారణమైనట్టియు, సర్వజ్ఞానము, సర్వశక్తియు గలిగినది బ్రహ్మమని నిర్ణయింపఁ బడెను. వీనివలన బ్రహ్మముయొక్క నిర్వచనములు (స్వరూపతటస్థరూపములు రెండు) 1-4-14-15 (కారణత్వేనచాకాశాదిషు యథావ్యపదిష్టోక్తేః సమాకర్షాత్,) సూత్రములలోఁ బ్రపంచమునకు సర్వజ్ఞుఁడు సర్వశక్తిమంతుఁడగు బ్రహ్మము కారణమని తేలు

ను. 2-1-32-33 (నప్రయోజనవత్త్వాత్, లోకవత్తులీలాకైవల్యం) సూత్రములలో సృష్ట్యుద్దేశము పరప్రయోజన మని నిర్ణయింపఁబడినది. 1-1-22-23 (ఆకాశ స్తల్లింగాత్, అతఏవ ప్రాణః), 1-3-44 (ఆకాశోర్థాంతరత్వాది వ్యపదేశాత్) సూత్రములలో బ్రహ్మము సృష్టికర్తయనియు, 1-2-18; 1-3-39 (అంతర్యామ్యధిదైవాదిషు తద్ధర్మవ్యపదేశాత్, కంపనాత్) సూత్రములలో స్థితికర్తయనియు, 1-2-9 (అత్తాచరాచరగ్రహణాత్) సూత్రములో సంహారకర్త యనియు నిరూపింపఁబడెను. 1-3-22 (అనుకృతే స్తస్యచ) సూత్రములో బ్రహ్మము ౹ఁ డనియు, ఆదిత్యాదుల వెలుగునకది కారణమనియు నిరూపింపఁబడెను. 1-2-21 (అదృశ్యత్వాదిగుణకో ధర్మోక్తేః) బ్రహ్మము అదృశ్యుఁ డనియు, 1-2-16 (శ్రుతోపనిష త్కగత్యాభిధానాచ్చ) సూత్రములో ముక్తప్రాప్యుఁ డనియు, 1-3-10 (అక్షరమంబరాంతధృతేః) సూత్రములో అక్షరుఁ డనియు, 1-2-20 (అంత స్తద్ధర్మోపదేశాత్) సూత్రములో పాపరహితుఁ డనియు, 3-3-36 (అన్యథాభేదానుపపత్తి చెనోపదేశాంతరవత్) సూత్రములో కార్యకరణసంఘాతరూపమగు దేహముకంటె భిన్నుఁడనియు, సంసార

దుఃఖమే మాత్రము లేనివాఁడనియు నిర్ణయింపఁబడెను. 1-2-1-8 (సర్వత్రప్రసిద్ధాధి కరణములోని)సూత్రములలో బ్రహ్మము అణువుకంటె తక్కువదియనియు, గొప్పదాని కంటె గొప్పదియనియు, నిరూపింపఁబడెను.

1-1-24-27 (జ్యోతిరధి కరణములోని) సూత్రముల లో బ్రహ్మముహృదయమందును,స్వర్గమందును,పైనను,ఉన్న జ్యోతి(వెలుగు)అని నిరూపింపఁబడెను 1-3-24(శబ్దాదేవప్రమితః) సూత్రములో బ్రహ్మము అంగుష్ఠమాత్రుఁడనియు, 1-2-24 (వైశ్వానరాధి కరణములోని) సూత్రములలో వైశ్వానరుఁడనియు, 1-3-24 (దహరాధికరణములోని) సూత్రములలో హృదయాకాశమనియు, నుపాసింపనగునని చెప్పఁబడినది. 1-2-13-17 (అంతరాధికరణములోని) సూత్రములలో బ్రహ్మము సుఖముగలవాఁడనియు నిరూపింపఁబడెను. పరమాత్మ జీవాత్మలుగాని, లేక జీవబుద్ధులుగాని, హృదయమందున్నట్లు 1-2-11-12 గుహాధికరణము వర్ణించుచున్నది. 1-4-19-22 (వాక్యాన్వయాధికరణములో) జీవబ్రహ్మైక్యమే చెప్పఁబడెను; 1-1-28; 1-4-16 (ప్రాణస్తథానుగమాత్; జగద్వాచిత్వాత్) సూత్రములు బ్రహ్మము ప్రాణవాచక మని

యు, 1 - 3 - 19 & 40 (ఉత్తరాచ్చేదావిర్భూత స్వరూపస్తు; జ్యోతిర్దర్శనాత్) సూత్రములు గాఢనిద్రలోనున్న జీవుఁడు బ్రహ్మముగఁ జెప్పుచున్నవి. మఱియు, జాగ్రత్స్వప్నసుషుప్తి మరణమూర్ఛావస్థలను బొందిన జీవుని విశేషములు కూడ సూత్రములలో వివరింపఁబడినవి. సగుణ. నిర్గుణబోధకశ్రుతుల విమర్శము, విభాగము, సొంపుగఁ జేయఁబడినవి. ఉభయబ్రహ్మముల లక్షణములు, జ్ఞానములు, జ్ఞానసాధనములు, జ్ఞానఫలములు, దేహమును విడిచిన యజ్ఞానిజ్ఞానిజీవుల గమనాగమనములు, స్వర్గనరకానుభవము, తిరిగి జన్మము కలుగుటయు, నిర్గుణముక్తుఁడు బ్రహ్మస్వరూపమనియు, వర్ణింపఁబడినవి. సగుణముక్తునకుఁగలుగు బ్రహ్మలోకప్రాప్తి, యతనికిని,నిర్గుణవేత్తకును, గలమోక్షవిచారము, సంగతి సందర్భమునఁ దదంగము లగునితరవిషయములయొక్క విచారమును, జేసి భగవద్బాదరాయణాచార్యులు బ్రహ్మసూత్రములను ముగించిరి.

శ్రీశంకరాచార్యుల యద్వైతమతములో నిర్విశేష చిన్మాత్ర మగు బ్రహ్మమేపరమార్థతత్త్వము. దానికి భిన్నమగుజ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయమగు (త్రిపుటి) ప్రపంచము నా

బ్రహ్మమునందుఁ గల్పింపఁబడి మిథ్యాభూతమై యున్నది. జ్ఞాతలిద్దఱు; ఈశ్వరుఁడు, జీవుఁడు ; అజ్ఞానములోనిశుద్ధ

**6. అద్వైత సిద్ధాంతము.**

సత్త్వాంశముచే నావరింపఁబడినజ్ఞాతకు నీశ్వరుఁ డనియు, సగుణబ్రహ్మ మనియుఁ బేర్లు. రజస్తమములతో నలినమయిన సత్త్వముచే నావరింపఁబడిన జ్ఞాత జీవుఁడు. అంతఃకరణవృత్తి జ్ఞానము. శబ్దస్పర్శాదులు, ఆకాశాదులు, జ్ఞేయము. మిథ్య యనఁగఁ గనులకు గనఁబడుచుండి బ్రహ్మముకంటె వేఱవునా? కాదా? యని నిరూపించుటకు వీలు లేనిది. దేవతిర్యఙ్మనుష్యాది చరాచరప్రపంచము బ్రహ్మమం దవిద్యచేఁ గల్పింపఁబడి నది. అది బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే నివర్తించును గాన మిథ్య యనఁబడును. అవిద్య బ్రహ్మస్వరూపమును గప్పివేసి యనేకవివిధవిచిత్రపదార్థములను స్ఫురింపఁ జేయును. దానినే అజ్ఞాన మనియు, మాయ యనియు, అవ్యామనియు, అవ్యక్త మనియు, వాడుదురు. ఈమాయ యనిర్వచనీయము, అనఁగా బ్రహ్మముకంటె వేఱని కాని వేఱు కాదని కాని చెప్పుటకు శక్యముకాని యొకభావరూప మగు పదార్థము. ఇది యీశ్వరాధీన మనియు, బ్రహ్మజ్ఞానముచే నశించు ననియు, నద్వైతులు చెప్పు

దురు. ఇది ప్రధానమనియు, మూలప్రకృతి, ప్రకృతి, స్వతంత్రము, సత్వరజస్తమోగుణముల సామ్యావస్థయనియు, సాంఖ్యాదులందురు. ఇది త్రిగుణాత్మక మనియు, దీనివలన గుణములు పుట్టు ననియు, వేదాంతు లొప్పుకొనుదురు. ఇది వంధ్యాపుత్రునివలె నభావరూప మగు తుచ్ఛముగాదు. ఇది యర్థక్రియాకారి. ఇది యవ్యక్తమయినను దీని కార్యములు వ్యక్తములు. దీని కాదిలేకున్నను నిది బ్రహ్మజ్ఞానముచే నశించును గాన నంతముగలది. ఇట్టి బ్రహ్మజ్ఞానము, నిత్యనిర్దోషము లగు వేదాంతవాక్యముల వలనను, వాని ననుసరించిన పురాణేతిహాసాదులవలనను, గురూపదేశమువలనను, గలుగును. నిత్యనైమిత్తికాది లౌకికాలౌకికకర్మములు, ఫలముంగోరక భగవదర్పణపురస్సరముగఁ జేయఁబడినచో నవి చిత్తమలమును నివారించుటచే, జ్ఞానోత్పత్తికి సాధనము లగును. శమాది మైత్ర్యాది సహితసగుణోపాసనాదులు, శ్రవణాదులు చిత్తమున కేకాగ్రతను గలిగించుచు, సగుణబ్రహ్మసాక్షాత్కారమునకును, నిర్గుణబ్రహ్మజ్ఞానోత్పత్తికిని, సాధనములగును. భగవద్గీతాదులలో వీనినే కర్మయోగ, భక్తియోగ, జ్ఞానయోగము, లందురు. ఈమూఁడు మార్గములును గడపటి భాగమున నొక్కటియేయగును. ప్రతిభాగమునను బర్యవసానమున

సీమార్గములలో నొండొంటికి భేదమించుకంతయుఁ గాన రాదు. కర్మయోగి భక్తిచేఁ బరిపూర్ణుఁడై భగవదర్పణ, ఫలపరిత్యాగములచే, నహంకారమును నశింపఁజేయుట చేఁ బరిపూర్ణజ్ఞానియగు. అటులనె జ్ఞానియు, భక్తుఁడును, గడపటఁ దక్క లక్షణములు గలవారలగుదురు. భక్తి పరిపూర్ణ మగునప్పుడు భక్తుని హృదయమందు జ్ఞానము తనంతటఁ దాను బ్రకాశించును. జ్ఞానికి భగవత్సాక్షాత్కారము కాఁగా, హృదయమందు, భక్తి వికసింపక తీఱదు. ప్రతిమార్గమందును జీవుఁడు కొంతవఱకుఁ బరిపక్వస్థితినొంద మహాగురువుల సాయమున కవశ్యమగు కాలము రాఁగా గురువు ప్రత్యక్షమై మార్గదర్శియై భక్తుని శిష్యునిఁగఁ బరిగ్రహించును. ఇట్లు చిత్తము శుద్ధమై యేకాగ్రతకలిగి నిర్గుణజ్ఞానమునకు యోగ్యతకలిగిన మీఁద సద్గురువుచే నుపదేశింపఁబడిన వేదాంతవాక్యములచే సచ్చిదానంద రూపమై, సకలభేదశూన్యమై, యఖండమైన, చిన్మాత్ర బ్రహ్మస్వరూపము, నే ననుజ్ఞానము శిష్యునకుఁ గల్గును. ఇది సర్వావిద్యానివర్తకము.

వేదాంత వాక్యములవలనఁ గల్గు జ్ఞానమునకు శ్రవణ, మనన, నిధిధ్యాసములు, గడునంతరంగ సాధనములు.

వీనివలనఁ బరోక్షాపరోక్షజ్ఞానములు క్రమముగఁ గల్గును. గురూపదిష్ట పరోక్ష జ్ఞానమువలన బుద్ధిపూర్వకృత పాపములు నశించుటయేకాక, బ్రహ్మమునేనుకాదను నజ్ఞానావరణము కూడ నశించును. గురూపదిష్టమగు నపరోక్ష జ్ఞానమువలన భేదప్రపంచ స్ఫురణమునకు హేతువగు మూలాజ్ఞానము నశించుటయే కాక, నిర్గుణ బ్రహ్మస్వరూపమునేనను ననుభవముకూడ శాశ్వతముగఁ గలుగును. మఱియు సచ్చిదానంద రూపమగు పరబ్రహ్మము సకల పదార్థములందుఁ బ్రత్యక్షముగ భాసిల్లును. "కలదు" అను సత్తయుఁ, "దెలియఁబడుచున్నదను" జ్ఞానమును, "బ్రియము లేక అనుకూలమను" నానందమును, బ్రతిపదార్థమునందును బ్రత్యక్షముగా జ్ఞానికిఁ గాన్పించుచున్నను, అవిద్యాప్రాచుర్యమైనందున, నజ్ఞానులకుఁదెలియఁబడకయున్నవి. విచారజన్యజ్ఞానముచేఁగాని, ధ్యానజనితజ్ఞానముచేఁగాని, యవిద్యాంశమును దొలఁగించి చూచినచోఁ బ్రతిపదార్థము సచ్చిదానంద రూపముగ భాసిల్లును. అవిద్యాంశము జ్ఞానముచే నశింపఁగా బ్రహ్మము స్వయముగఁ బ్రకాశించును గానఁ దానేయనుభవగతమగును, అవిద్యాదులచేఁ గప్పఁబడిన బ్రహ్మమే జీవుఁడు. అవినశింపఁగ

జీవత్వము పోయి బ్రహ్మమని తెలియును. ఇదియె మోక్ష స్వరూపము.

అవిద్యయను చీకటిచే గుడ్డివానివలెఁ గన్నుకానక, కార్యకరణ సమూహమగు దేహముకంటె వేఱను వివేకము లేక, జీవుఁడు సంసారమందుఁ, గర్తయనియు, భోక్తయనియుఁ, గర్మాధ్యక్షుఁడై నట్టియు, సర్వభూతముల కాధారమైనట్టియు, సర్వప్రపంచమునకు సాక్షియై నట్టియుఁ జేతన స్వరూపుఁడైన, యీశ్వరునియాజ్ఞవలన, వ్యవహరించుచున్నాఁడు. ఆపరమేశ్వరునికి నాదరముతోను, దీర్ఘకాలము, ప్రతిదినము,ధ్యానాదులుకావించినచో నాపరమేశ్వరున కనుగ్రహమువచ్చి, యొకానొక పుణ్యజీవునకుఁ గంటికిఁ గామెరపోయిన వెంటనే చూచెడు శక్తి వచ్చు నట్లు, జీవప్రయత్నానుగుణముగఁ గ్రమముక్తిని గల్గించును, గాన జీవుని బంధమోక్షముల కీశ్వరుఁడే కారణము.

వ్యవహారదశయందు ఫలాపేక్షతోఁ జేయఁబడిన సర్వకర్మములు ఫలములనిచ్చును. నిష్కాముఁడై యీశ్వరార్పణబుద్ధితోఁ జేసినకర్మములు చిత్తశుద్ధిని గలిగిం

చును. సగుణబ్రహ్మోపాసనము బ్రహ్మలోకమును బొందించి, క్రమముగా ముక్తికి సాధనమగును. నిర్గుణ జ్ఞానము పరమముక్తికి సాక్షాత్సాధనము. భక్తి, జ్ఞానమునకు ముఖ్యసాధనము. భక్తియనఁగా నీశ్వరునియందు పరమ ప్రీతి. దానిలో సాధ్యమనియు, సాధనమనియు రెండు భేదములుగలవు. భగవంతునియందుఁ బ్రీతిగల్గుటకు నాచరింపఁబడు భగవత్కథాశ్రవణ, కీర్తన, స్మరణాదులగు సప్తవిధములు, సాధనభక్తి యనఁబడును. తుదనున్న సఖ్యమును ఆత్మసమర్పణమును సాధ్యభక్తి యనుదురు. భగవత్స్వరూపమును విడువలేనిప్రేమ, సాధ్యభక్తి. సాధనరూపమగు భక్తి సాధ్యభక్తికిఁ, దత్త్వజ్ఞానమునకు, నితర విషయములందలితీవ్రవిరక్తికి, నంతరంగసాధనము. సాధ్యభక్తిని, నిర్గుణ జ్ఞానమని, కపిలుఁడు దేవహూతికిఁజెప్పెను. సాధ్యభక్తిలో రహస్యమేమన; ఉపాస్యోపాసకులకే మాత్రము భేదము లేదను స్మృతిసంతానము. దీనినే యనన్యభక్తియని భగవద్గీతలలోనందురు. దీనిపేరు జ్ఞానలక్షణమని (జ్ఞానమును నిర్వచనముగలది) శంకరులును, జ్ఞానాఖ్యమని (జ్ఞానమను పేరుగలది) ఆనందగిరులును, వాడిరి. ఆవృత్త్యధికరణమందు భక్తియను నుపాసనాశబ్దమును, జ్ఞానమను వేదశబ్దమును, బర్యాయపదములుగా

శ్రుతిలోనున్నట్లు శంకరులు వ్రాసిరి. నిర్గుణోపాసనమునకు నిర్గుణజ్ఞానమునకు భేదములేనట్లు భగవద్గీతాభాష్యము వలననగపడుచున్నది. స్థితప్రజ్ఞుఁడు, భగవద్భక్తుఁడు, గుణాతీతుఁడు, జీవన్ముక్తుఁడు, బ్రాహ్మణుఁడు, అత్యాశ్రమి అను పదములు సమానార్థకములనిశంకరవిద్యారణ్యులతలంపు. భక్తిజ్ఞానముల స్వరూపము, విరాగము, విచారము, శౌచము, ఇంద్రియనిగ్రహము, దేవునియందు పరమప్రీతి, మైనట్లు గీతలలోని, 2-12-14 వ యధ్యాయములవలన స్పష్టమగునని యద్వైతాచార్యులలో గొందఱి యభిప్రాయము. జ్ఞానమువలన ముక్తికలిగినను, భక్తికి ముక్తి యాను షంగికము. భక్తియే ముఖ్యఫలమని వారితలంపు. యోగ నిష్ఠయొక్క పరమరహస్యము, ఈశ్వరశరణతారూపమగు భక్తియనియుఁ, (దీనినే విశిష్టాద్వైతులు శరణాగతియనియు, ప్రపత్తియనియు, ననుదురు), దానివలన మోక్షము తప్పకకలుగుననియు శంకరాచార్యులు గీతాభాష్యములో 18 అ. 65, 66 శ్లోకవ్యాఖ్యలలో వ్రాసిరి. దీనిని శ్రీకృష్ణమిశ్రరచిత ప్రబోధచంద్రోదయములోని భరతవాక్యమిట్లనుసరించుచున్నది:— సంసారాపారసింధుప్లవకుశల మహాకర్ణధారే మురారౌ భక్తిర్ముక్తేః పరాసాప్రసరతుజననీ సార్వకాలంజనస్య. శ్రీశంకరభా

వ్యములను దఱచిచూడఁ గర్మ భక్తి జ్ఞానయోగములు మూఁడు నొండొరులకు సహకారులనియు, నామూఁడు పరిపాకమును బొందినఁగాని మోక్షము కలుగదనియు, వానిపరిపాకావస్థకునుపాసకుల వాసనలననుసరించి పేరు మాఱుననియు, లోతుగా విచారించినచో నది యీ మూటియొక్క సంగమస్థానమనియుఁ దేలును.

శ్రీరామానుజాచార్యుల విశిష్టాద్వైతము సూక్ష్మముగాఁ జెప్పఁబడును. వీరికిఁ బ్రమాణములు అద్వైతులకు వలె శ్రుతి స్మృతీతిహాస వైష్ణవపురాణములేకాక, పాంచరాత్ర్యాద్యాగమములు, ద్రవిడప్రబంధములును.

7. విశిష్టాద్వైత సిద్ధాంతము.

అద్వైతులకు నన్ని పురాణములు గ్రాహ్యములు. విశిష్టాద్వైతమతములో, అచిత్తు, చిత్తు, ఈశ్వరుఁడు, అను మూఁడు తత్త్వములుగలవు. అచిత్తు శుద్ధ సత్త్వమనియుఁ, బ్రకృతియనియుఁ, గాలమనియు, మూఁడువిధములు. శుద్ధసత్త్వము భగవల్లోకమగు పరమ పదమందు, శరీరేంద్రియ, గోపుర, మంటపాదిరూపముగ భగవదిచ్ఛచేఁ బరిణమించును. శుద్ధ సత్త్వము జ్ఞానమును వృద్ధి బొందించును గాని దానికి నావరకముగాదు. ప్ర

కృతి, సత్వరజస్తమోగుణాత్మకమై సాంఖ్యులు చెప్పిన ప్రకారముగ మహదహంకారపంచతన్మాత్రాది రూపముగఁ బరిణమించి, బ్రహ్మాండోత్పత్తికిఁ గారణమై దేవతిర్యఙ్మనుష్యాది చరాచర దేహములుగఁ బరిణమించుచు, జీవుల జ్ఞానమునకుఁ బ్రతిబంధమైయుండును. కాలము జన్మాది పరిణామములకు హేతువు. చిత్తత్త్వము జీవుఁడు. జీవులనేకులు. బద్ధులనియు, ముక్తులనియు, నిత్యముక్తులనియు, మూఁడు తెఱఁగులు. బద్ధులు మనవంటిసంసారులు. ముక్తులుకొంతకాలము సంసారమునందుండి, పిదప ముక్తినిఁ బొందిన శుకవామదేవాదులు. నిత్యముక్తులు సంసారగంధము నెఱుఁగక యే భగవత్సన్నిధానముననెల్లప్పుడు నుండుననంత,గరుడ, విష్వక్సేనాదులు. జీవపరిమాణమణువు. జీవుఁడు జ్ఞానస్వరూపము, జ్ఞానగుణకము. ఈశ్వరుఁడొక్కఁడగు నారాయణుఁడు, జ్ఞానగుణకుఁడు, జ్ఞానస్వరూపుఁడు, వ్యాపకుఁడు గాని నిర్గుణుఁడు గాదు, హేయప్రత్యనీక సకలకల్యాణగుణ విశిష్టుఁడు, సర్వజ్ఞుఁడు, సర్వశక్తిమంతుఁడు, దయాపూర్ణుఁడు, చిదచిత్పదార్థములలో వ్యాపించి వానిస్వరూపస్థితి ప్రవృత్తులను గలిగించుచు, స్వతంత్రుఁడై, యుండును. ఈచిదచిత్తులు వానికత్యంత విధేయములయి, వానియధీనమున స్వరూపస్థితి ప్రవృత్తులు

గలవి గావున నీశ్వరునకు శరీరమని చెప్పంబడును. ఇట్టి శరీరాత్మభావమును బట్టి సర్వము బ్రహ్మమని యభేదము, స్వరూపమును బట్టి భేదము, చెప్పంబడుచున్నది. చిదచిత్తులు సర్వావస్థలయందు నీశ్వరునిచే బాహ్యాభ్యంతరములయందు వ్యాపింపఁజేయఁబడి తచ్ఛరీరములై యున్నందునను; మహాప్రళయమందు సూక్ష్మములుగనుండి, సృష్టి కాలమునందు స్థూలములుగఁ జేయఁబడుచున్నందున, నీశ్వరుఁడు చిదచిదాత్మక ప్రపంచమునకుఁ గారణమని చెప్పఁబడుచున్నాఁడు. ఈశ్వరుఁడు చిదచిచ్ఛరీరకుఁడై ప్రపంచాకారమును బొందుచున్నందున, నుపాదానకారణమనియుఁ, బ్రపంచరూపముగా నేర్పడుదునని సంకల్పించినందున, నిమిత్తకారణమనియుఁ, జెప్పఁబడుచున్నాఁడు ఈశ్వరుఁడు సర్వవ్యాపకుఁడై, సర్వభూతముల హృదయములందుండి, వానిని, వానికార్యములను, బ్రవర్తింపఁజేయఁగల శక్తిని గలుగఁజేయుచున్నందున, నంతర్యామియనఁబడును. ఈయీశ్వరుఁడే లోకానుగ్రహార్థమై, ప్రకృతిమండలముకంటె నావలనుండు పరమపదమందు నాసు దేవరూపమున,దివ్యమంగళ విగ్రహోపేతుఁడై, శ్రీ, భూ, నీళాది, దేవీపరివృతుఁడై, యనంత, గరుడ విష్వక్సేనాది నిత్యముక్త భోగ్యుఁడయి యుండును. ఇదియే

పరరూపమనుదురు. ఈభగవంతుఁడు వాసుదేవ, ప్రద్యు
మ్న, అనిరుద్ధ, సంకర్షణులను నాలుగువ్యూహములు
(సంస్థానవిశేషములు) గనుండును. వాసుదేవవ్యూహము
జ్ఞాన, శక్తి, బలైశ్వర్య, వీర్య, తేజములగు నాఱుగుణ
ములతోఁ బరిపూర్ణుఁడై ముక్తపురుషులకు ననుభావ్యుఁ
డుగనున్నాఁడు. ప్రపంచసృష్టి నిమిత్తము ప్రద్యుమ్న
వ్యూహము, వీర్యైశ్వర్యములుకలిగి, బ్రహ్మలోకమం
దుండి, బ్రహ్మప్రజాపతులను సృష్టికర్మమునందుఁ బ్రవ
ర్తింపఁజేయుచుండును-అనిరుద్ధరూపము శక్తి, తేజములు
కలిగి శ్వేతద్వీపమందుండి, లోకరక్షణాధికారులగు మను
ప్రభృతులను నియమించుచు, జగత్పాలనముఁ జేయుచుఁ,
దత్త్వప్రాప్తిని గలుగఁజేయుచుండును. సంకర్షణసంస్థాన
ము జ్ఞాన, బలములు, కలిగి, పాతాళమందుండి లోకసం
హారకులయిన రుద్ర, యమ, మృత్యుప్రభృతులను నియ
మించుచు, మోక్షసాధనమగు జ్ఞానమును గలుగఁజేయు
చుండును. దుష్టశిక్షణపూర్వకమైన శిష్టపరిపాలనము
కొఱకును, ధర్మసంస్థాపనము కొఱకును, గొన్నిసమయ
ములందు శ్రీరామకృష్ణాద్యవతారములను, బరవాసుదేవుఁ
డెత్తాల్చును. వీనిపేళ్లు విభవములు. భక్తులగు వారు తమ
కభిమతమగు, శాస్త్రసమ్మతమగు, విష్ణువిగ్రహముల

నేర్పఱచుకొని, వానియందు భక్తి కలిగి పూజించునపుడా విగ్రహములందుఁ దానావేశించియుండి, తనభక్తుల కిష్టార్థముల నిచ్చుచుండును. ఇవియే విష్ణుదేవునికోవెలలలో నుండు నర్చావతారములు. భగవద్భక్తులును జ్ఞానాధికులు అగు మహాపురుషులం దావేశించి తనజ్ఞానాదిగుణములను బ్రకటించి, సంసారులగు జనులందుఁ గల కరుణచే, జ్ఞాన, భక్తి, ప్రపత్తిలోనగు సాధనముల నుపదేశించి, వారలను దుర్మార్గములను సంచరింపకుండఁ గృతార్థులఁ జేయునట్టి పరమేశ్వరుఁడే యాచార్యావతారమని చెప్పఁబడును. ఈ యాచార్యావతారమే, పర, వ్యూహ, విభ, వార్చావతారములకంటె దయాదిగుణములచే నధికమైయుండును. వీనిసేవయే మోక్షదాయకమని సర్వశ్రుతి, స్మృతీతిహాసపురాణ, శైవ, వైష్ణవ, పాంచరాత్రాద్యాగమములలో నిరూపింపఁబడియున్నది. బద్ధజీవుఁడు, సచ్చిదానందస్వరూపుఁడైనను, నిరతిశయజ్ఞానగుణము గలవాఁడైనను, భగవదేకపరతంత్రుఁడైనను, అనాదిప్రకృతి సంబంధముచేఁ దననిజస్వరూపగుణములను దెలియక సంసారము ననుభవించుచున్నాఁడు. బహుజన్మార్జిత సుకృతపరిపాకముచే జీవుఁడు మానవరూపముగ జన్మించినపుడు భగవత్కటాక్షము కల్గినచో సాత్వికుఁడై

వర్ణాశ్రమవిహితకర్మములను భగవత్ప్రీతికొఱకు నాచరించుచు, భగవంతునియందు జ్ఞానధ్యానోపాసనారూపమగుభక్తినిగాని, ప్రపత్తినిగాని, చేసి భగవదనుగ్రహముచే నర్చిరాదిమార్గమున వైకుంఠమను పరమపదమునకుఁ బోయి, యచటఁ బరిపూర్ణబ్రహ్మానుభవముగలవాఁడై యుండును, లేదా నారదాదులవలె భగవదాజ్ఞానుసారముగ సజ్జనుల ననుగ్రహించుచుండును. ఇదియే భగవంతుని సేవ, లేక కైంకర్యము, లేక ముక్తి, యనఁబడును. జ్ఞాన మనఁగా భగవత్స్వరూప,రూప,గుణ,విభూతులను, జెప్పినరీతి నరయుట. తెలిసినపిమ్మట భగవంతునియందుఁ బ్రేమకల్గి, నిరంతరమాభగవత్స్వరూపాదులను ధ్యానించుటయే, భక్తి. తనయొక్క శక్తిహీనత నరసి భగవంతుఁడే రక్షకుఁ డని మహావిశ్వాసముతో నాత్మసమర్పణము చేయుట ప్రపత్తి. ఇదియే మోక్షమునకు ముఖ్యసాధనము. దీని కాఱంగములు కలవు. (1) ఆనుకూల్యసంకల్పము, (2) ప్రాతికూల్యవర్జనము, (3) రక్షించు ననువిశ్వాసము, (4) రక్షకుఁ డని వరించుట, (5) దైన్య మను కార్పణ్యము, (6) ఆత్మసమర్పణము. (1) పరమదయాకరుఁ డగు భగవంతుని నాశ్రయించెద నను ప్రీతితోఁగూడిన తలంపు ఆనుకూల్య

సంకల్పము. (2) ఆ శ్లాఘ్రయించుటకుఁ బ్రతిబంధము లగు నతిప్రవృత్తిని, యత్నమును, విడుచుట ప్రాతికూల్యవర్జనము. (3) స్వామిత్వ, సౌలభ్య, వాత్సల్యాది గుణములుకలవాఁడైనందున, శంకింపక తప్పక రక్షించును నను నమ్మకము విశ్వాసము. (4) నీవే నన్ను రక్షింపవలయునను బుద్ధితో రక్షకుఁ డని వరించుట. (5) నే నశక్తుఁడ, నజ్ఞుడ, నన్ను నేను రక్షించుకొనఁ జాల, భగవంతునికంటె వేఱు రక్షకుఁడు లేఁ డను బుద్ధి కార్పణ్యము. (6) నేను నీవాఁడను, నన్ను నిగ్రహించుటకుగాని యనుగ్రహించుటకుఁగాని నీవే కర్తవు,అనునిశ్చయజ్ఞానము కుదిరి,తనను, తనసంబంధ మన్నియు, నర్పించుట, ఆత్మసమర్పణము. వీనిలో నాఱవదిప్రపత్తి,తక్కినయైదు దానికిసాధనములు. ఈప్రపత్తినిష్ఠుఁడు భగవదాజ్ఞారూపములగు వర్ణాశ్రమధర్మములను జీవించునంతవఱకుఁ జేయుచు దేహయాత్ర కర్మాధీన మనియు, నాత్మయాత్ర (సద్గతిని బొందించుట) యీశ్వరాధీనమనియు, నిశ్చయముతో నుండవలయును. భక్తిగాని ప్రపత్తిగాని మోక్షమునకు సాక్షాత్సాధనములు. భక్తికి వర్ణాశ్రమ ధర్మములు, వివేకవిమోకాదు లేడు, అష్టాంగయోగములు, అంగములు భక్తిద్వారమున కర్మజ్ఞానములు

మోక్షసాధనములు. శ్లో. సంసారాపారసింధుప్లవ తరణ మహాకర్ణధారే మురారౌ భక్తిర్ముక్తేః వరాసా ప్రసరతు జననీ సార్వకాలం జనన్యా.

ప్రస్థానత్రయములోని బ్రహ్మసూత్రములలో ముఖ్య వేదాంతవాక్యముల యర్థములు నిర్ణయింపఁబడినవిగాన, దానిని ముఖ్యముగ నెంచి మనవారు, భాష్యాదిగ్రంథములు దానిపై నెక్కువగ రచియించిరి. భగవద్గీతలపైనను, నుపనిషత్తులపైనను, టీకలువ్రాయని యాచార్యులుకూడ బ్రహ్మసూత్రములపై వ్యాఖ్యలఁ జేసిరి. భాష్యటీకలలోని విశేషములు సంక్షేపశారీరక, పంచదశి, జీవన్ముక్తి వివేక, సిద్ధాంత లేశ సంగ్రహాదులగు స్వతంత్రగ్రంథములలో వివరింపఁబడియున్నవి. పాశ్చాత్యులలోని కోల్బ్రూక్, డాక్టర్ మాక్సుముల్లర్, డ్యూసెన్, థీబో, గఫ్ లోనగువారుకూడ శంకర సూత్రభాష్యములపై విమర్శలు కావించిరి. డ్యూసెన్, గఫ్ గార్లు,కూడ శంకరులు చెప్పు నద్వైతమును,మాయావాదమును, శ్రుతిసమ్మతము, సంప్రదాయసిద్ధము, అనుదురు. డ్యూసెన్ శంకరభాష్యమునకు జర్మనీభాష

8. బ్రహ్మసూత్రార్థములపై విమర్శ చేసినవారు.

లోఁ దర్జుమా వ్రాసి, యుపనిషత్తులమీఁదను, బ్రహ్మసూత్రములమీఁదను, జక్కని విమర్శగ్రంథములనుగూడ వ్రాసెను. థీబో శంకరరామానుజభాష్యముల నింగ్లీషులోనికిఁ దర్జుమాచేసి వానివిశేషములగురించి విపులమగు వ్యాఖ్యానమును రచియించిరి. వీరందఱు గొప్పపండితులు.

థీబో ముఖ్యాభిప్రాయము లేమియన :—

8 (అ). థీబో అభిప్రాయములు, వానిపై విమర్శలు

(1). వేదాంతవాక్యము లనేకఋషిప్రోక్తములు గాన వానిలోఁ బరస్పరభేదము లున్నవి కావున వానియర్థ మద్వైతమనికాని విశిష్టాద్వైతమనికాని యేర్పఱచుటకు వీలులేదు. ఆ ఋషులందఱు సమకాలికులనికాని, వారు పరస్పరము సంప్రతించి వ్రాసినారని కాని, గమకములు లేవు. ఆశ్రుతి రచనకాలములలో నిశ్చితమగు మత మేర్పడియున్నట్లు, నిదర్శనములు కానరావు. కాని శ్రుతులతాత్పర్య మేదియైన నొకమతమును బోధించునని యెంచునెడల, ముఖ్యముగా శంకరమతమునే బోధించునని యాతని గట్టినమ్మకము. శ్రుతులద్వైతమును బోధించునని గఫ్ తలంపు.

(2) శ్రుతులలోఁ బరబ్రహ్మమని, యపరబ్రహ్మమని భేదము లున్నట్లగుపడదు, కాని కొన్నిశ్రుతులు బ్రహ్మము సర్వజ్ఞత్వసర్వశక్తిత్వాదిగుణములు కలిగియున్నట్లు, చెప్పుచున్నవి. కొన్ని బ్రహ్మము జ్ఞానఘనమనియు, గుణాతీతుఁడనియు, నిర్గుణుఁడనియుఁ, జెప్పుచున్నవి. ఈరెంటిని జక్కఁగ వేఱుపఱచి, యేవి పరబ్రహ్మమును జెప్పునో యను విభాగము, సత్యాశ్చర్యకరమైన శక్తితో వ్యవస్థ చేసి, వానిని సప్రమాణముగ శంకరులు చెప్పిరి. రామానుజపక్షములో నీశ్వరుఁడు గుణవంతుఁడు గాన నిర్గుణ శ్రుతులకు సపార్థము కల్పించి, వానిని న్యాయముగను, నిష్పక్షపాత బుద్ధితోను, వారువ్యవస్థచేయ లేదు. వీరి రెండుభాష్యములను సరిచూచినచో నీ యభిప్రాయము స్పష్టమగునని ధీబో తలంపు.

(3) శ్రుతులు ముక్తావస్థలో జీవబ్రహ్మైక్యమును బోధించుచుండఁగ వానికి సంయోగమేకాని యేకత్వము లేదని రామానుజులు చేయునర్థము సరికాదనిరి.

(4) శ్రుతులు బ్రహ్మమునుగొన్నిచోట్ల సగుణమనియు, మఱికొన్నిచోట్ల నిర్గుణమనియు, వర్ణించినపుడును, సృష్టిక్రమము భిన్నముగ వర్ణించినపుడును, వానిని జక్కఁగ

వ్యవస్థఁ జేసి, యేయే శ్రుతులు దేనిని బోధించునో యను నేర్పాటు శంకరులు బాగుగఁ జేసి, శ్రుతులకు సమన్వయ ముఁ జేసిరి. అట్లు చేయుటచే శ్రుతులలోని యభిప్రాయ భేదములు కాలక్రమమునఁ గలిగినవని నిరూపించుటకు వీలున్నది, యని థీబో తలంపు. కాని శ్రుతులన్నియు నేకకాలికములని సూత్రకారుల తలంపు.

(5) ఇంకొక విశేషము గలదు. ఉపనిషత్తులలో బ్రహ్మ మును గూర్చియు, ప్రపంచమునుగూర్చియు, ఋషులకు భిన్నాభిప్రాయములు గలవు. కాని, వానినన్నిటి నొక పూసగ్రుచ్చి యవియన్నియు నొకయర్థమునేఁ జెప్పునని యు,నదియితరసిద్ధాంతములకంటెఁ దమయభిప్రాయమునే బోధచేయుననియు, శంకరు లుపపాదించిరి. ఉపనిషత్తుల ముఖ్యతాత్పర్యమును శంకరసిద్ధాంతమనుసరించిన ట్లితర వేదాంత సిద్ధాంతము లనుసరింపలేవని థీబోతలంపు.

(6) శంకరుల యభిప్రాయప్రకారము నిర్గుణబ్రహ్మ మునకు, నీశ్వరునకు, భేదము తనకు సమ్మతము లేకున్నను, పరమార్థతత్త్వనిరూపణమునకైనను నిర్గుణబ్రహ్మప్రతిపా దకశ్రుతులు సగుణబ్రహ్మప్రతిపాదకశ్రుతులకంటెఁ బ్రబల

మని శంకరులు సేసిన తీర్మానము సరిగనున్నది యని థీబో యనెను.

(7) ఉపనిషత్తులలోఁ గొన్ని ప్రాచీన మనియుఁ, గొన్ని నవీనమనియు, థీబో యభిప్రాయము. ప్రాచీనోపనిషత్తులలో బ్రహ్మమునుండి జీవులు బయలువెడలి జాగ్రదవస్థలో వానిజ్ఞానము వికాసము నొందుననియుఁ గొంతకాలము గాఢసుషుప్తి (కలలేని నిద్ర) లో జీవులు బ్రహ్మమందు లీనములగుననియు,మరణకాలమునందుఁ బూర్తిగ లీనములగు ననియు నుపపాదింపఁబడినవి. కాని ప్రపంచమును దయాజ్ఞానములతో నీశ్వరుఁడు పరిపాలించునని చెప్పు రామానుజు లీవిషయమును బాగుగ నుపపాదింపలేదని యూహింగఁ జెప్పవచ్చునని థీబో తలంపు.

(8) ప్రాచీనోపనిషత్తులు పరమార్థతత్వమగు బ్రహ్మముయొక్క గుణములనుగూర్చి నొక్కి చెప్పకపోవుటచే నారోపితము లగుగుణములు గల యీశ్వరుఁడు నిర్గుణబ్రహ్మముకంటెఁ దక్కువయని శంకరులు నిరూపించుట సరిగనున్నది. వేదాంతములలో నున్నప్రకారమే జీవుని చరమావస్థ శంకరులు వర్ణించిరని యిదివరలో థీబో వ్రాసిరి.

(9) మాయావాదము వేదాంతములోఁ జెక్కఁగఁ జెప్పఁబడినదని గఫ్‌గారి నమ్మకము. థీబోగారికట్టి తలంపు లేకున్నను, మాయావాదము వేదాంతమతమునకు విరుద్ధముకాదని థీబోతలంపు. అచరప్రపంచముయొక్కయు, వివిధజీవులయొక్కయు, సృష్టిక్రమమునుదెలుపు మాయావాదమును గూర్చి యుపనిషత్తు లంత యెక్కువగఁ జెప్పలేదని మాత్రము థీబోయాశయము. గఫ్ నుడివినప్రకారము మాయావాదమున కాధారము వేదాంతవాక్యములనియు, వానిని దర్వాతివారు వృద్ధిచేసిరిగాని, యితరమతములలోనుండి దోహదమువలె నుపనిషన్మతమునకుఁ జేర్పలేదనియు, థీబో రూఢి నమ్మకము. మాయావాదవృక్షమునకుఁ గల శాఖోపశాఖలకును వేర్లకునుగల కారణములు రుజువుగ నరయునగు. బ్రహ్మవిచారము వృద్ధికాఁగా, తదితరపదార్థమేమియు లేదనియు, బ్రహ్మమునం దేమియు భేదము లేదనియు, నద్వైతబుద్ధి కుదురును. అనఁగ బ్రహ్మముకంటె వేఱుగసజాతీయులగు జీవులుగాని విజాతీయమగు ప్రపంచముగాని లేవనియు, బ్రహ్మములో స్వగతభేదము లేదనియు, జ్ఞానముగలుగును. అట్టి జ్ఞానోదయమునకు వేదాంతములలోని మహావాక్యములు సహకారులు. అనేక నామరూపములుఁగల ప్రపం

చము లేదనుటకు వీలులేదుగాన, శ్రుతులచేతను, తదను కూలతర్కములచేతను, నాలోచింపఁగ, నది బ్రహ్మమువలె సత్యముకాదనియు, మిథ్యయనియు, మాయావాదులనిరి. మఱియు నీమిథ్యాప్రపంచ మసత్యమగు మాయాకార్య మనియు, నామాయ బ్రహ్మముతోఁ గలసియున్నను నసత్యముగాన నాబ్రహ్మముయొక్క యేకత్వమునకు భంగకారి కాదనియు, థీబోగారు నుడివిరి. జీవబ్రహ్మై క్యమగు మోక్షము అపరోక్షజ్ఞానమువలనఁ గలుగును గాన, నజ్ఞానావస్థలో బ్రహ్మముకంటెఁ బ్రపంచము వేఱను తలంపు మాయాకార్యమగు భ్రమమనియు, నది బ్రహ్మసాక్షాత్కారముచే నశించుననుటయు, సయుక్తిక ముగ నున్నదని, నుడివిరి. కాని "ఏకంసత్ విప్రా బహుధావదంతి, ఇంద్రం, మిత్రం, వరుణమాహుః" "నాసదాసీత్." మొదలగు ఋగ్వేదసంహితావాక్య ములు, ఇతరశ్రుతులు, బ్రహ్మము నిర్విశేషమనియు, మాయచేనావృతమయి, ప్రపంచరూపముగ నున్నదనియు, నుడువుచున్నవి. గఫ్‌గారు మాయావాదము శ్రుతిసిద్ధ మని సహేతుకముగ వ్రాయుటచే దాని నిక్కడ విసరింప లేదు. అనిబెసంటుగారు వ్రాసిన "ఉపనిషద్ జ్ఞానము" గూడ నీవాదమును బలపఱచును.

(10) వేదాంతసూత్రముల పైని శంకరరామానుజ భాష్యములను విమర్శింపఁగఁ గొన్ని ముఖ్యాంశములలో రామానుజభాష్యము శంకరభాష్యముకంటె సూత్రముల నెక్కువగ ననుసరించినట్లు చెప్పనగును; కాని, వేదాంత సూత్రకారుల మతమేదియో నిర్ణయించుటకు వీలులేదని థీబోయభిప్రాయము. అది శ్రుతిసూత్ర సమ్మతముకాదని కలకత్తాలో నచ్చువడిన (ఉషాThe Dawn)యను వార్తా పత్రికలోని లేఖకులును, బ్రహ్మశ్రీ కే. సుందరరామయ్యా పండితులుగారును బ్రత్యుత్తరము లిచ్చిరి, కాన నేనిందు నావిషయమును జర్చచేయలేదు.

(11) ఉపనిషదర్థములను బాదరాయణసూత్రముల కంటె శంకరభాష్య మెక్కువ యనుసరించిన దనియు, సూత్రార్థములను శంకరభాష్యముకంటె రామానుజ భాష్య మెక్కువ యనుసరించినదనియుఁ గూడ థీబో యభిప్రాయము. ఈరెండవయంశమును బూర్వోక్త పండితులు ఖండించిరి.

(12) ఉపనిషత్తులకంటె బ్రహ్మసూత్రములలో బ్రహ్మముయొక్క గుణవిచారము మెండుగనున్నది. భగవద్గీతలలో నిర్గుణసగుణములపొందిక విశేషముగ నుండు

టయేకాక, భాగవతమతప్రకారము శ్రీకృష్ణుఁడే, లేక విష్ణువే, బ్రహ్మమనియుఁ గూడ నున్నది, కాని వేదాంతములలోఁ జెప్పినప్రకారము గీతలలో శుద్ధబ్రహ్మమును గూర్చి చెప్పియుండలేదని థీబోతలంపు. కాని భాష్యకారులందఱు శ్రుతి తరువాత నీభగవద్గీతను సూత్రకారులు ప్రమాణముగా నంగీకరించిరని వ్రాసిరి. మఱియు, నిష్పక్షపాతబుద్ధితోఁ జూచిన,గీతలలో సగుణనిర్గుణోపాసనములు రెండు చెప్పఁబడినవి. గీతలలోని 12 అ-1. శ్లోకభాష్యమును, భాష్యోత్కర్షదీపికను, జూచిన, నీసంశయము దీఱును. శంకరభాష్యములలో నిర్గుణసగుణబ్రహ్మముల పేరు నారాయణుఁడని స్పష్టముగ నున్నది. దీనిని బ్రమాణములతో గ్రంథాంతమందు వివరించితిని.

(13) బ్రహ్మసూత్రములలో మహాభారత శ్లోకములు వానిలో ముఖ్యముగా భగవద్గీతా శాంతిపర్వపద్యములు ప్రమాణములుగ నంగీకరింపఁబడినవి; వానియర్థములు శంకరమతమునకు భిన్నముగను, భాగవతమతమున కనుగుణముగ నున్నవి, యని థీబోతలంపు. కాని నారాయణుఁడు నిర్గుణబ్రహ్మము, సగుణబ్రహ్మము, అని శంకరాభిప్రాయము. కాన భారతవాక్యములు వారిమతమునకు భంజక

ములుగావు. భాగవతమతము చాలమట్టునకు బాదరాయణ శంకరుల కభిమతము. థీబోగారే కాక మనవారిలోఁ గొందఱుకూడ వ్యాసమతము వేదాంతమతమునకంటె భిన్నమని యనిరి. శంకరకృతమను సర్వసిద్ధాంతసంగ్రహములో 11-వ యధ్యాయములో భారతములో వ్యాసులు తమ మతమును వ్రాసినట్లున్నది. అది సూత్రప్రస్థానముకంటె భిన్నముగనున్నది. వేదాంతమతము శ్రీకృష్ణులగు భగవంతు లుద్ధవునకు నవధూతసంవాదరూపము నుపదేశించిరని 12-వ యధ్యాయమున నున్నది. అది శంకరమతము వలెనున్నది. బ్రహ్మశ్రీ మహామహోపాధ్యాయులగు తిరువనల్లూరు వాస్తవ్యులును, సర్వశాస్త్రస్వతంత్రులు, నగు రామనుబ్రహ్మణ్యశాస్త్రిలవారు సర్వమతసంగ్రహావిలాసములో బ్రహ్మసూత్రకర్తలగు వ్యాసులయొక్క మతమును వివరించిరి. అది శంకరరామానుజమతములకుఁ గొన్ని విషయములలో భిన్నముగనున్నది. బ్రహ్మము విష్ణువనియు, మోక్షమునకు జ్ఞానము సాధనమనియు, జ్ఞానము శ్రవణధ్యానరూపమనియు, జ్ఞానభక్తులకు భేదములేదనియు, మోక్షావస్థలోఁగూడ జీవుఁడు బ్రహ్మముకంటె భిన్నుఁడనియు, నభిప్రాయపడిరి. రామానుజమధ్వవల్లభాచార్యులుకూడ శంకరులవలె నారాయణ విష్ణు వాసు

దేవ శ్రీకృష్ణశబ్దములచేఁ జెప్పబడు బ్రహ్మమం దతిభక్తి కలిగినట్లు వారిభాష్యాదులవలనఁ గనఁబడును.

(14) ఉపనిషత్తులకు, శంకరభాష్యములకు, మధ్యకాలమందుఁ బుట్టినవికాన, బాదరాయణసూత్రములు, రెంటికంటె వేఱర్థము నియ్యనగునని ధీబోతలంపు. ఉపనిషన్మతములో శ్రుతిభిన్నమతము కలియఁగూడదని శ్రీగౌడపాదశంకరాచార్యులయభిప్రాయమని కూడ ధీబో యూశయుఁడు. అదిసరియె - శంకరాచార్యులయనుయాయులగు తత్త్వజ్ఞులకుఁగూడ నట్టితలంపు కలిగినను, మందాధికారుల కది రుచియింపదు. వారికి సగుణబ్రహ్మమగు నీశ్వరునియందు భక్తిఁ గలుగఁజేసి యామార్గమునఁ గృతార్థులను జేయనగు. శ్రీశంకరాచార్యులు కూడ భగవద్గీతా 12 వ యధ్యాయ ప్రథమశ్లోకభాష్యములో ('త్యక్తసర్వైషణాః, సన్యస్తసర్వకర్మాణః') ధనైషణ, దారైషణ, పుత్రైషణరూపమగు సర్వకామములు లేనివారును, నిత్యాది సర్వకర్మములనుద్యజించిన పరమహంసలు మాత్రము, నిర్గుణోపాసనముఁ జేయవలయుననియు, నితరులు సగుణోపాసనముఁ జేయవలయుననియు, నితరగ్రంథములలోనుగూడ, స్పష్టముగ నుడివిరి. విద్వాంసులయాచారము కూడ దానిని బోలియున్నది.

(15) శంకరులు బాదరాయణాభిప్రాయముననుసరించిభాష్యమును వ్రాసిరను విషయము సందిగ్ధమని థీబో వ్రాసి తనవ్యాసమును ముగించెను. ఆనందమయానుమానికాద్యధికరణములపై శంకరభాష్యములను నిష్పక్షపాతబుద్ధితోఁ జూచినచోఁ గొన్నిచోట్ల సూత్రకారులు, భాష్యకారులు, భిన్నాభిప్రాయులైనట్లు తోచక తప్పదు. "శ్రుతిశ్చభిన్నా స్మృతయశ్చభిన్నాః, మహామునీనాం మతయశ్చభిన్నాః" అనినట్లు బుద్ధిమంతులకు భిన్నాభిప్రాయములుగలుగుట సహజము. ఋషులలో, ఉపవర్ష, బోధాయనులు, బాదరాయణసూత్రములకు వరుసగ భాష్యము, వృత్తి, చేసినట్లుగపడును. శ్రుతిస్మృతీతిహాసపురాణములు నిర్గుణసగుణబ్రహ్మములను బ్రతిపాదించుచున్నవి. బాదరి, కాశకృత్స్న, ఔడులోమి, ఋషులు బ్రహ్మము నిర్విశేషచిన్మాత్ర మనిరి. ఆశ్మరథ్య, జైమిని, ఋషులు, సవిశేషమనిరి. బాదరాయణు లుభయుల యభిప్రాయముల నంగీకరించిరి. శంకరాచార్యులు వానికి వ్యవస్థఁజేసిరి. గౌడపాదశంకరాదులు కాశకృత్స్నాదిమతముల ననుసరించిరి. యామున రామానుజాచార్యులు జైమిన్యాదుల ననుసరించిరి. కాని బ్రహ్మసూత్రములలో మొదటి రెండుమూఁడధ్యాయములలోని బ్రహ్మస్వరూపమును,

వివిక్తాత్మస్వరూపమును, నాల్గన యధ్యాయప్రథమపాద ములోని 'ఆత్మేతితూపగచ్ఛంతి గ్రాహయంతి చ' లోన గు నహంగ్రహోపాసనావిధానమును, తత్క్రతున్యా యమును, నాలవపాదములోని 'అవిభాగేనదృష్టత్వాత్' లోనగు ముక్తస్వరూపమును జెప్పుసూత్రములును, వాని విషయవాక్యములగు శ్రుతిస్మృతులును, జీవ బ్రహ్మము లేకమనియు, భేదమజ్ఞాన కల్పితమనియుఁ, జెప్పును. కావున జగత్సృష్ట్యాదివ్యాపారమును వివరించుటలో జీవుఁడు బ్రహ్మముకంటె వేఱుగనున్నాఁడని సూత్రకా రులు సెప్పుట సయుక్తికముగనున్నది. భగవద్గీతలలో 18 అ. 20 శ్లో. 13 అ. 13—18 శ్లో. 7 అ. 4,5 శ్లోకములు చూడనగు. గీతా 18 అ. 20 శ్లోకః. సర్వ భూతేషుయేనైకం భావమవ్యయ మీాక్షతే, అవిభక్తం విభక్తేషు, తజ్ఞానం విద్ధి సాత్వికం. - గీతా 13 అ. 13—18 శ్లోకములు.

జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యద్జ్ఞాత్వామృతమశ్ను
తే, అనాది మత్పరం బ్రహ్మ నసత్తన్నాస దుచ్యతే. 13
సర్వతః పాణిపాదంత త్సర్వతోఽక్షి శిరోముఖమ్,
సర్వతశ్శ్రుతి మల్లోకే సర్వమావృత్యతిష్ఠతి.　　14

సర్వేన్ద్రియగుణాభాసం సర్వేన్ద్రియ వివర్జితమ్,
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృచ. 15
బహిరన్తశ్చ భూతానా మచరం చరమేవచ,
సూక్ష్మత్వాత్త దవిజ్ఞేయం దూరస్థం చాన్తికేచతత్.
అవిభక్తంచ భూతేషు విభక్తమివ చ స్థితమ్,
భూత భర్తృచతద్జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణుచ. 17
జ్యోతిషా మపితజ్జ్యోతి స్తమసః పరముచ్యతే. 18

18 అ. 20 శ్లోకముయొక్క అర్థము 13 అ. 17 శ్లోకము. దాని వివరము 13 అ. 13, 14, 15, 16, 18 శ్లోకములు.

8 (ఇ). ఆనిబిసెంటమ్మగారి యభిప్రాయము.

(Mrs. Annie Besant) ఆనిబెసంటమ్మగారు శంకర భాష్యమునుగూర్చియు, బ్రహ్మసూత్రములను గూర్చియు, నింగ్లీషున బాషితో నిట్లు నుడివిరి:—

"There is a mighty name in Indian literature, the name of Shri Shankaracharya, that no man can name without reverence for the subtlety of his intellect, for the vast range of his intelligence. What was his work? He came in the Kaliyuga, he came when the world was losing or had lost most of its spiritual light, he came to build up round the Science of Brahman the buttress of the intellect, the walls of subtle argumentation, the de-

fences that should be strong and mighty, on which the intellect of the world might break its teeth in vain. And he did it in order that behind that wall of intellectual subtlety, behind that fortress of keen intellectual argument, the Supreme Truth might remain unoutraged by assault, might remain for those who were worthy, might be protected for the spiritual mind. If you take as an example the Brahma Sutras, with the commentary upon them of Shankaracharya, you will see exactly what I mean. In his commentary there is the most refined hair-splitting; in his commentary the most subtle distinctions; in his commentary the most careful guarding of language and the shading of every possible delicacy of thought; and behind all that commentary the Sutras themselves. If you want to gain their inner essence, if you want them not for intellectual arguments outside but for the feeding of the Soul within, then take the Sutras alone in their original tongue, in their own unadorned form,and in silent meditation when thesenses are quiet and when the mind is tranquil, when the light of the Self is shining, then take a Sutra and listen to it iu its own words alone,and you will learn a spirittual truth that no argument may avail to reach."

భారతవర్ష వాఙ్మయసముదాయములో మహామహి
మ మయంబగు నామధేయం బొందుగలదు. అయ్యది
శ్రీ భగవత్పాద శ్రీశంకరాచార్యాభిధానంబు. తన్నా
మోచ్చారణఁజేయు నపు డా మహాపురుషుని కుశాగ్ర
బుద్ధికిని, విస్తృత విజ్ఞానంబునకును, సంభావనచేయుని

మనుజుం డొకండయిన నుండఁజాలఁడు. ఇట్టి గౌరవా తిశయమునకుఁ బాత్రుం డగుట కా శుభచారిత్రుం డొనరించిన కార్యము లెవ్వియో విచారింతము. కలి యుగంబున పరమార్థతత్వప్రకాశంబు మిక్కిలిక్షీణదశలో నుండు సమయంబున బ్రహ్మశాస్త్రి దుర్గంబునకుఁ దర్క జటిలంబులగు వాదభిత్తు లమర్చి, వానికి బలకరంబులుగ యుక్తివిశేషంబులను నండగోడల సంధించి, విశ్వజనులం దఱు తమప్రతిభతో స్వర్థముగ డీకొనునటులఁ జేయు దార్ఢ్యమును, బలమును, గల రక్షకావరణములను బా దుకొలప నమ్మహాపురుషుం డవతరించె. ఏలయన బుద్ధి సూక్ష్మతచేతను, యుక్తియుక్తవాదంబులచేతను, పరిరక్షి తంబగు పరమార్థతత్వము, ప్రత్యర్థుల వాడి తూపుల తా కులకు లొంగకుండఁ దత్ప్రాప్త్యర్థులగు ముముక్షువులకు సులభసాధ్యంబై, తద్విపక్షులకు దురవగాహంబై, యుండ వలయుననియే వారి యభిమతంబు. ఇందుకు తార్కా ణంబుగ శ్రీ శంకరాచార్యవిరచిత బ్రహ్మసూత్రభాష్య మును దాము చదివినయెడల పూర్వోక్త మదభిప్రాయం బున కర్థము విశదముకాగలదు. వారి భాష్యములో బహువిధ సిద్ధాంతలేశ పరిశోధనా వైదగ్ధ్యంబును,

నుదురూహాతారతమ్యవిశేషంబును, నిరవద్య భాషా ప్రయోగనిపుణత్వంబును, గంభీరార్థవిన్యాసకౌశలంబును, సంభరితంబు లయియుండి, వాని మరుగున నివురుగప్పిన నిప్పువోలె బ్రహ్మసూత్రంబు లొప్పుచుండు. పరమార్థ తత్వజ్ఞాన శూన్యులయి స్వప్రతిభా విజృంభణేచ్ఛచే తర్కవాదములు చేయుటకుఁ గాక యంతరాత్మానుభ వానందమునందుకొఱకు సూత్రముల యంతస్సారమునే మీరు బొందఁగోరినయెడల, యథాశ్రుతార్థద్యోతక పదగుంభనంబయి, అనాలంకృతరచనంబయియుండు బ్రహ్మసూత్రగ్రహణ మొక్కటియే చాలును. సర్వేం ద్రియములు విషయములనుండి మరలింపఁబడి, చిత్తము ప్రసన్నతనొందియుండ, నిశ్చలసమాధిలో నాత్మజ్యోతి భాసించుచున్నతఱి నొక్క బ్రహ్మసూత్రమును టీకా రహితంబుగఁ జదివి ప్రతిపదార్థవిచారణచేసినచో, నెట్టి మహాతర్కవాదములచే నయిన లభ్యముకాని పరమార్థ తత్వము మీకు గరతలామలకం బయి ప్రకాశమానం బగును. (బ్రహ్మశ్రీ నాభి రామమూర్తిపంతులుగారు బ్రహ్మశ్రీ ఊటుకూరి గోపాలరావుపంతులుగారు చేసిన తెలుఁగు తర్జుమా).

9. అద్వైతవిశిష్టాద్వైతసామరస్యము.

పరమార్థదశలో జీవేశ్వరులకు నభేదముఁ జెప్పు శాస్త్రమద్వైతము. సూక్ష్ములగు చిదచిత్తులతోఁగూడిన బ్రహ్మమునకు స్థూలములగు చిదచిత్తులతోఁగూడిన బ్రహ్మమునకు నభేదము ప్రతిపాదించు శాస్త్రము విశిష్టాద్వైతము. ప్రళయములో జీవులగు చిత్తులకు జ్ఞానమున్నను నది ప్రసరింపఁబడదు. మైనపుముద్దలోనున్న బంగారురేణువులవలె జీవులు ప్రకృతిలో లీనమైయుందురు. అచిత్తను ప్రకృతి, మహదాదిరూపమునఁ బరిణమింపక స్వరూపమాత్రమున నుండును. ఆయవస్థయందుఁ గూడ నీశ్వరుఁడు చిదచిత్తులందుండి వానిని ధరించును. సృష్ట్యవస్థయందు సూక్ష్మమయిన యచిత్తును దేహేంద్రియాది రూపమునఁ బరిణమింపఁజేసి, జ్ఞానప్రసరణములేని జీవులనందుఁ బ్రవేశింపఁజేసి శరీరముల కనుగుణమగు స్వభావమును గలుగఁజేయుచు నీశ్వరుఁడు ధారకుఁడై, ప్రవర్తకుఁడై యుండును. సృష్టి ప్రళయములగు రెండవస్థలందు నీశ్వరుఁడు చిదచిదంతర్గతుఁడై వానిని నియమించుచున్నందున శరీర (వాచకమగు) మును బోధించు శబ్దములు శరీరియగు జీవునిఁ దెలియఁబఱచునట్లు చిదచిద్వాచకశబ్దములు చిదచిత్తులే శరీరముగఁ గల

యీశ్వరుని బోధించును. ముక్తావస్థ యందును గూడ జీవుఁడు బ్రహ్మము కంటె భిన్నుఁడు. సూక్ష్మచిదచిద్విశిష్ట బ్రహ్మమునకు స్థూలచిదచిద్విశిష్టబ్రహ్మమునకు నైక్యమును 'తత్త్వమసి' లోనగు మహావాక్యములు బోధించును గాన విశిష్టాద్వైత మనఁబడును. అద్వైతులు వ్యవహారదశయందుఁ జెప్పు నీశ్వర, జీవ, ప్రకృతి, స్వరూపములు, సృష్టి ప్రళయక్రమములు, వర్ణాశ్రమధర్మములు, కర్మ, భక్తి, జ్ఞానయోగములు, ఈశ్వరోపాసనావిధానములు, వానిఫలములు, స్వర్గనరకాదిలోకస్వరూపములు, అర్చిరాది ధూమాదిమార్గములు, శమాదులు, మైత్ర్యాదులు, శ్రవణాదులు, పరిణామసత్కార్యవాదములు, విశిష్టాద్వైతులకుఁ గూడనిష్టమె. ఆసాధనములచే సగుణ బ్రహ్మానుభవముఁ గలిగియుండి యవిద్యను దాఁటి పరమపదమగు నప్రాకృతికలోకమందలి భగవత్స్వరూపానుభవానందము ముక్తునకుఁ గలుగునని విశిష్టాద్వైతు లందురు. బ్రహ్మలోకమందు సగుణముక్తి గలుగునని యద్వైతు లనుదురు. అనుభవానందములు సమానమె. సగుణముక్తుఁడు బ్రహ్మముతో సమాన జ్ఞానాదులు గలవాఁడని యుభయులుఁ దలఁతురు. కాని బ్రహ్మము నిర్విశేషమనియు, అజ్ఞానముచే జీవభావముఁ బొందుననియు, బ్రహ్మ

స్వరూపజ్ఞానముచే నవిద్యాస్వరూపము నాశము నొందు ననియు, ముక్త్యవస్థయందు జీవబ్రహ్మములకు నైక్య మనియు, మొదలగు కొన్నివిషయములు మాత్ర మద్వైతులకు సమ్మతము. నిర్గుణబ్రహ్మము చైతన్య స్వరూపమని యద్వైతు లందురు. ప్రకృతి నతిక్రమించిన పరమపురుషుఁడు శుద్ధజ్ఞానస్వరూపుఁడనియు నతని దేహేంద్రియములు గుణములు లోనుగాఁగల సమస్తములు చేతన స్వరూపములనియు విశిష్టాద్వైతుల యాశయము. బ్రహ్మము జ్ఞానస్వరూపుఁ డనియు జ్ఞానిస్వరూపుఁ డనియుఁ గూడ నందురు. నిర్గుణబ్రహ్మమునకుఁ బ్రకృతి వికారమగు గుణములు లేవని యుభయులు నంగీకరించిరి. ప్రకృతిజములు గాక ప్రకృతికంటె విలక్షణమైన గుణములు, భగవంతున కున్నవని విశిష్టాద్వైతులయాశయము. ఉండినను, నవి జ్ఞానస్వరూపములే యగును. బ్రహ్మము చైతన్యఘనము గనుక దానిలో నవి యంతర్భాగములు గాన, వేఱుగా గుణవిభాగముఁ జేయ వీలు లేదని యద్వైతుల యాశయము. గుణిగుణములస్వరూపము జ్ఞానమని యొప్పినచో నట్టిభేదము పరమార్థదశలో నవసరము లేకున్నను, వ్యావహారికమందు నుండవచ్చును. కాన నే ఔడులోమి జైమినుల యభిప్రాయ

ములు రెండు బాదరాయణుఁడు స్వీకరించినట్లు శంకర రామానుజమతములు రెండు గ్రహింపనగు. శ్రీధరాదు లు గ్రహించిరి.

బ్రహ్మజ్ఞానముచే నజ్ఞానముస్వరూపముతో నశించు నని యద్వైతులు, అజ్ఞానము దాటుదురని విశిష్టా ద్వైతు లనిమెదరు. అద్వైతులు చెప్పు సాధనసాధ్య భక్తులు, విశిష్టాద్వైతులను భక్తిప్రపత్తులకు సమాన ములు. ప్రపత్తికిఁ బ్రపన్నభక్తి, శరణాగతి, నిర్గుణ జ్ఞానము, అనన్యభక్తి, యనియుఁ బేళ్లు.

సూత్రభాష్య మందుఁగాని భగవద్గీతా భాష్య మందుఁగాని రామానుజాచార్యులు ప్రపత్తి, మోక్షము నకు స్వతంత్రసాధనమని వ్రాయలేదు; కాని కర్మజ్ఞాన ములతోఁ గూడిన భక్తియే మోక్షమునకు సాధనమని వ్రాసిరి. భగవద్గీతా చరమశ్లోకవ్యాఖ్యలోఁ బ్రపత్తికా ర్యములు రెండువిధములుగ వ్రాసిరి. బ్రహ్మజ్ఞానమునకు సాధనములగుకర్మజ్ఞానభక్తియోగములు పుట్టకుండఁజేయు

ప్రతిబంధములను నివారించుటకుఁ బ్రపత్తిని జేయవలయు నని యొకయోజనము చేసిరి. ప్రపత్తి బ్రహ్మానుభవ సాధనములయొక్క ప్రతిబంధనివారకము. కర్మజ్ఞానభక్తియోగములగు సాధనములు గలిగినను, బ్రహ్మానుభవమను ఫలముగలుగకున్నపుడు, ఫలము పుట్టకుండఁజేయు ప్రతిబంధములను నివారించుటకుఁగాను శరణాగతిఁ జేయవలయు నని రెండవయోజనము చేసిరి. ప్రపత్తి బ్రహ్మానుభవమగు ఫలము (సాధ్యము) నకుఁ బ్రతిబంధ నివారకము. జ్ఞాన భక్తియే బ్రహ్మానుభవమగు మోక్షమునకుఁ గారణమనియుఁ, బ్రపత్తి, సాధనసాధ్య ప్రతిబంధ నివారకమనియుఁ దేలును. తర్వాత ద్రవిడ ప్రబంధ, పాంచరాత్ర, రామాయణాది వ్యాసంగముననో, యేహేతువు చేతనో, శరణాగతి యగు ప్రపత్తియే మోక్షమునకు సాక్షాత్సాధన మని రామానుజులవా రభిప్రాయపడిరని నాలాయిరం 11 వ పాట టీకలోనున్నది. దీర్ఘ శరణాగతి యగు రామాయణము, ద్రవిడ ప్రబంధములా, యభిప్రాయమును బలపఱచుట యుక్తమె. శ్రీవైష్ణవుల కన్నిసాధనములలోను శరణాగతియే ముఖ్యమని నమ్మకము. శరణాగతి, కఠ, ముండక, శ్వేతాశ్వతర, నారాయణోపనిషత్తులలోను, భగవద్గీతలలో—

7 అ. 14 శ్లో.

8 అ. 21, 22 శ్లో.

9 అ. 15, 22, 34 శ్లో.

13 అ. 18 శ్లో.

15 అ. 4 శ్లో.

18 అ. 61, 62, 65, 66, 73 శ్లోకములలో నుప పాదింపఁబడినది. అనాద్యజ్ఞానమగు మాయను దాటుటకును, భగవదనుగ్రహసంపాదనమునకును, బ్రహ్మజ్ఞానమునకును, బ్రపత్తిముఖ్యకారణమని భగవంతులును, శంకరరామానుజాచార్యులును, నొక్కి నుడివిరి. సర్వశాస్త్రములయొక్క పరమరహస్యము ఈశ్వరశరణాగతియే యనియు, నాకారణముచేతనే భగవంతులు తమగీతాశాస్త్రమును శరణాగతియందే పరిసమాప్తిఁ జేసిరనియు, మధుసూదనసరస్వతులు చరమశ్లోక టీకలో వ్రాసిరి. కాని సర్వధర్మానిత్యాదిగీతాచరమశ్లోకార్థము నిట్లు భగవంతులే, ఉద్ధవున కుపదేశించిరి.

తస్మాత్త్వముద్ధవోత్సృజ్య చోదనాం ప్రతిచోదనాం,
ప్రవృత్తించనివృత్తించ శ్రోతవ్యం శ్రుతమేవచ. 14

మామేకమేవశరణ మాత్మానం సర్వదేహినాం,
యాహిసర్వాత్మభావేన మయాస్యాహ్యకుతోభయః. 15
శ్రీమద్భాగవతే. 11 స్కం. 12 అ.

దీనిని శంకరభాష్య మనుసరించుచున్నది. కాన నీయుభయమతములలో సమానధర్మములు విశేషములుగ నుండుటచే వానినిగమనించుట మనకుఁ గర్తవ్యము, క్షేమకరము.

ఈగ్రంథమును రచియించుటలోను, వ్రాయుటలోను, అచ్చొత్తించుటలోను, దప్పులను సవరించుటలోను, నాకు సాయమొనరించినవారికెల్లరకు నతితతులొనరించి ప్రచురించితిని. దీనిలో నుదాహరించిన శ్లోకాదులు ప్రాచార్యకృతములు.

సత్యం బ్రవీమి పరలోకహితం బ్రవీమి
సారం బ్రవీమి ఉపనిషద్హృదయం బ్రవీమి
సంసార ముల్బణ మసార మవాప్యజంతో
స్సారోయ మీశ్వరపదాంబురుహస్యసేవా.

ఇతి శివం.

హరిః ఓం.

శ్రీ గురుభ్యోనమః.

# బ్రహ్మసూత్రసారము.

శంకరం శంకరాచార్యం కేశవం బాదరాయణం
సూత్రభాష్యకృతౌ వందే భగవంతౌ పునః పునః.
తార్యా వయం తరిర్బోధః తరణీయో భవార్ణవః
తత్కర్ణధారరూపేణ తారకం శ్రీగురుం భజే.

సోదరులారా !

10.ఉపోద్ఘాతము. ఆధ్యాత్మికములగు దుఃఖములచేఁ బీడింపఁబడు జనులలో నొకానొకపురుషునకుఁ బూర్వపుణ్యపరిపాకవశమునఁగాని లేక సత్సంగాదులవలనఁగాని, దుఃఖమును దాటి నిత్యసుఖమును బొందుటకునిచ్ఛ కలుగును. అట్టి పురుషుఁడే యుపాయముచే దుఃఖమును బోఁగొట్టుకొని పరమసుఖమును బొందునని విమర్శించుచుండఁగా శ్రుతిస్మృతీతిహాసపురా

ణములందు బ్రహ్మజ్ఞానమే యందులకు సాధనమని సామా న్యముగ విని, బ్రహ్మమన నెట్టిది? బ్రహ్మజ్ఞాన మెట్లు సంపాదింపవలయు? నని విచారించువానిఁ గూర్చి భగవంతులగు బాదరాయణాచార్యులు ముఖ్యోపనిషత్తుల యభిప్రాయమును సంగ్రహించి శారీరక (జీవ) మీమాంసా శాస్త్రమను బ్రహ్మసూత్రములను రచియించిరి. ఈశాస్త్రమున కనేక పండితోత్తములు భాష్యములు (విపులమగు టీకలు) గావించిరి. కాని నేను రచియించు బ్రహ్మసూత్ర సారము శ్రీశంకరభగవత్పాదులసూత్రభాష్యము ననుసరించుచున్నది. నడుమ నడుమ నితరభాష్యాదుల విశేషములుకూడఁ గొన్ని దానిలోఁ జేర్పఁబడును.

11. గ్రంథానుక్రమణిక.

ఈశాస్త్రమందు 555 సూత్రములుగలవు. సూత్రములన నర్థసూచనఁజేయు పదములు లేక వాక్యములు. వీనిని 192 అధికరణములుగ శంకరులు భాగించిరి. అనగా వీనిలో ముఖ్యముగ నిర్ణయింపఁబడిన విషయములు 192. బ్రహ్మము చతుష్పాత్తనియు, షోడశకలమనియు నుపాసింపఁబడునట్లు బ్రహ్మసూత్రములలో 4 అధ్యాయములు 16 పాదము లున్నవి. వానిలో మొదటి యధ్యాయమందు

సకల వేదాంతములగు నుపనిషత్తుల సమన్వయమును తాత్పర్యమును, రెండవయధ్యాయమందు నా సమన్వయమునకు సాంఖ్యాదిశాస్త్రములతో విరోధము లేదనియు, వేదాంత వాక్యములకు నొండొరులకు విరోధము లేదనియు. మూఁడవయధ్యాయమునందు వైరాగ్యము, తత్త్వంపదార్థశోధనము, బ్రహ్మజ్ఞానము, తత్సాధనములు, నాలవయధ్యాయమందు సర్వదుఃఖనివృత్తిపూర్వకము, పరమానందరూపకము,నగు మోక్షమను ఫలమును బ్రతిపాదింపఁబడినవి. వీని సంగ్రహపద్యము:—

క. శ్రుతితతిసమన్వయంబును
బ్రతిపక్షోదితవిరోధపరిహారము స
ద్గతిసాధనము ఫలమ్మను
చతురధ్యాయంబు లిందు సమకూర్పఁబడెన్.

కాన నీ నాలుగధ్యాయములకు వరుసగ సమన్వయ, అవిరోధ, సాధన, ఫలాధ్యాయము లని పేళ్లు.

మొదటి అధ్యాయము (సమన్వయాధ్యాయము).

ప్రతి యధ్యాయమునకు నాలుగు పాదములను భాగములుగలవు. మొదటి యధ్యాయముయొక్క మొదటి

పాదములో స్పష్టార్థములుగల వేదాంతవాక్యములు బ్రహ్మ
నందు సమన్వితములు, అనఁగ బ్రహ్మ
12. మొదటి యధ్యాయాను క్రమణిక. మునే బాగుగఁ దెలియబడుచునని నిర్ణ
యింపఁబడును. రెండవపాదమం దస్పష్టా
ర్థకములును, సగుణబ్రహ్మప్రతిపాదకములు,
నగు వాక్యముల సమన్వయము కలదు. మూఁడవపాద
మం దస్పష్టార్థకములును, నిర్గుణబ్రహ్మప్రతిపాదకములు,
నగు వాక్యముల సమన్వయము బహుళముగాఁ గలదు.
నాలవపాదమం దితరపదార్థములను బోధించువానివలె
నగపడు పదముల సమన్వయము గలదు. ప్రసంగాను
సంగతి వేదదేవతాఋష్యాదుల విషయములుగూడ నీ
యధ్యాయమునందు వివరింపఁబడును.

మొదటి యధ్యాయమందలి విషయము లేవన :—
బ్రహ్మజ్ఞానమునుగూర్చి సాధనసంపత్తిగలమనుజుఁడు విచా
రము చేయఁదగును. సత్సాంగత్యము, ని
13. బ్రహ్మజ్ఞానము విచారార్హము. త్యానిత్య వస్తువివేకము, దేవమనుష్యాది
లోకములలోని సుఖమందలి విరక్తి, శమ
ము, దమము, ఉపరతి, తితీక్షా, శ్రద్ధా, ఏకాగ్రత, భగవ
ద్భక్తి, భూతదయ, ముముక్షుత్వము (మోక్షేచ్ఛ) గల

శిష్యుఁడు, బ్రహ్మనిష్ఠుఁడు నుపశాంతుఁడును శాస్త్రబోధకుఁడును, దయాసింధువు నగు సద్గురువును సమీపించి, ప్రణిపత్యాదులచేఁ బ్రసన్నునిఁ జేసికొని, యాయనవలన వేదాంతవాక్యములను, వానియర్థములను విని, వానిని యుక్త్యనుభవములచే విమర్శించి, ధ్యానించి, బ్రహ్మస్వరూపము తానే యను ననుభవము దృఢముగ వచ్చువఱకు విచారము చేయనగు. ముఖ్యముగ వేదాంతవాక్యముల వలననే బ్రహ్మజ్ఞాన మబ్బునుగాని కేవలతర్కాదులవలనఁ గాదు. తర్కాదులు వేదమునకు సహాయముగ గ్రహింపనగు. వేదాంతవాక్యముల యర్థమే స్మృతీతిహాసపురాణములలో నున్నది గాన నవి నేర్చుటకు యోగ్యతలేని వారు వీనినైన నభ్యసింపనగు.

14. సాధనసంపత్తి, దాని యంగములు.

ఈసాధనసంపత్తికి మొదటి యుపాయము సత్సాంగత్యము. రాగద్వేషములు లేని జ్ఞానులకు సేవచేసినచో వారి యనుగ్రహమువలన దృఢమగుసాధనసంపత్తి కలుగును. అనేకజన్మములలో సంసారదోషములను విమర్శచేయఁగ వివేకవైరాగ్యము లలవడును. కామములేక యిష్టదేవతను హృదయమునఁ బ్రేమించి భక్తిచేసినచో

మోక్షేచ్ఛకల్గును. గంగాదిపుణ్యనదీతీరములందు గాని, విజనదేశమునందుగాని దపస్సుచేయఁగఁ బుణ్యపరిపాకమున సత్పురుషునకు మోక్షేచ్ఛపుట్టును. పుణ్యకర్మోపాసనములుబ్రహ్మజిజ్ఞాసమునుగాని బ్రహ్మజ్ఞానమునుగాని పుట్టకుండఁజేయు పాపములను దొలఁగించి, చిత్తశుద్ధిని గలిగించును. వివేకాదులగు మూడుసాధనములు, మైత్ర్యాదులు, ముముక్షువునకు ముఖ్యాంగములు. పుణ్యతీర్థములందుఁగాని, పుణ్యక్షేత్రములందుఁగాని రుచి, మోక్షధర్మములందు శ్రద్ధ, మోక్షేచ్ఛకుఁగుఱుతులు. జ్ఞానశాస్త్రములను జదువుట, వినుట, చెప్పుట మఱియొకగుఱుతు. ఎక్కువయత్నముతో సద్గురువును సంపాదించి వారికి సేవాదులుచేసి, వారి నుపాసించి, వారియుపదేశములను శ్రద్ధతో నాచరించుట, యింకొకగుఱుతు. ఎవనికి నధర్మమందుఁగాని కామ్యధర్మమందుఁగాని రుచిలేదో, ఎవనికి ధర్మమందు రుచిగలదో, అవికూడఁ గొన్నిగుఱుతులు. రాగద్వేషమదక్రోధలోభమత్సరాదు లెవనికి సహజముగ లేవో, ఎవనికి భూతదయమెండుగ నుండునో, వాఁడు తీవ్రముముక్షువు. కాన సర్వభూతదయయే ముముక్షువని మహాత్ములయాశయము. "అకామో, మోక్షకామో, సర్వకామోవా" అనియు "సర్వభూతహితేరతః," "అహింసకః" అనియు శాస్త్రము

చెప్పుచున్నది. సర్వభూతదయకలిగినచో నితరసాధనము లలవడును. ఈసాధనసంపత్తివిశేషములు "పరమగురుచరణ సన్నిధి" యను గ్రంథములోను, వానియంగములు "బోధసారము" లోను, నరయనగు.

15. బ్రహ్మస్వరూప లక్షణప్రమాణములు.

ఇఁక బ్రహ్మస్వరూపము, లక్షణము, ప్రమాణము చెప్పఁబడును. బ్రహ్మస్వరూపము సచ్చిదానందానంతము, మఱియు జగజ్జన్మస్థితిలయములకుఁ గారణము. బ్రహ్మమను సచ్చిదానందానంతమందలి 'సత్' అనఁగా మూఁడు కాలములయందు నుండునది. 'చిత్' అనగ జ్ఞానము, లేక తెలివి, లేకస్వయంప్రకాశము, మఱియొకదాని సాయములేకయే ప్రకాశించునది. ఆనందమనఁగా సుఖము. అనంతమనగా సర్వవ్యాపకము. వీని వివరములు (3. అ. 2. పా. 11 సూ.) "నస్థానతోఽపి పరస్యోభయలింగం సర్వత్రహి" మొదలు పాదాంతమువఱకును, నితరస్థలములలోను, సూత్రకారులు స్ఫుటపఱచిరి. జగజ్జన్మస్థితిలయకారణమగు బ్రహ్మము సర్వపురుషార్థములను బోధించు వేదములకు గూడఁ గారణము. బ్రహ్మమే నిత్యశుద్ధబుద్ధ ముక్తస్వరూపుఁడును, సర్వశక్తిగల జగ

త్కారణమును, వేదములను బ్రవర్తింపఁజేసినందున సర్వజ్ఞుఁడును, నయి యున్నాఁడు. సమస్తవేదములచేతనే ప్రతిపాదింపఁబడుచున్నాఁడు, గాన బ్రహ్మము కలఁడను విషయమై వేదములే ప్రమాణములు. ఆ వేదములలోని ప్రతిశాఖ యొక్క కడపటిభాగము పేరు వేదాంతము లేక యుపనిషత్తు. వానిలో బ్రహ్మమును గూర్చి విశేషముగ వివరింపఁబడినది. ఉపక్రమాదిన్యాయములచే వేదాంతవాక్యములను విమర్శింపఁగ, నవి జగత్కారణమగు బ్రహ్మమునే వివరించునట్లు స్పష్టపడును. ఈవిషయములు మొదటి నాలుగు సూత్రముల భాష్యములో వెల్లడి చేయఁబడినవి. బ్రహ్మసూత్రములలో మొదటి నాలుగు సూత్రములకు చతుస్సూత్రియని పేరు. దాని భాష్యములో నద్వైతము గురుతరశ్రుతితర్కములతో శంకరులు స్థాపించిరి. ఆభాష్యమును దొమ్మిదివర్ణకములు (విభాగములు) గఁ బద్మపాదాచార్యులు, వివరణాచార్యులు, విభజించి, దానికి విపులములగు టీకలుఁవ్రాసిరి. వానిలో విషయము లేమియన:— 'అథాతో బ్రహ్మజిజ్ఞాసా' అను మొదటి సూత్రమునకు నాలుగువర్ణకములు. 'జన్మాద్యస్యయతః' అను రెండవ సూత్రమునకొకవర్ణకము. 'శాస్త్రయోనిత్వాత్' అను మూఁడవదానికి రెండువర్ణకములు. 'తత్తు సమన్వయాత్' అను

నాలవదానికి రెండు వర్ణకములు. వానిలో మొదటి వర్ణకములో ముందుగ శ్రవణము విధేయమని స్థాపించి, బ్రహ్మవిచారము కర్తవ్యమనియుఁ దానిచే నివర్త్యమగు నధ్యాసము (అవిద్య) ప్రథమసూత్రముచే సూచింపఁబడినదనియు, యుక్తి సిద్ధమనియు నుపపాదించి, యధ్యాసమునకుఁ గారణమగు భావరూపాజ్ఞానముయొక్క స్వరూపమును శ్రుతియుక్త్యనుభవములచే సాధించి, అధ్యాసమునకు లక్షణముచెప్పి, అధ్యాసమును గూర్చిన మతాంతరములను జూపి, వానిని యుక్తులతో నిరాకరించి, అధిష్ఠానము సద్రూపమనిచెప్పి, అవిద్య యనాదియని స్థిరీకరించి, ఆత్మకు స్వరూపములు స్వప్రకాశానుభవములని తెన్నగ నుపపాదించి, "ఇదం అనిదం" అనునవి అహంకారరూపములని వ్యవస్థచేసి, బ్రహ్మము నిష్ప్రపంచుఁడని నిరూపించి, అధ్యాసనివృత్తి, పరంపరఁగ శాస్త్రమునకుఁ బ్రయోజన మనిచూపి వేదాంతవిచారమునకు బ్రహ్మము విషయమనియు, అనర్థనివృత్తి ఫలమనియు స్థాపించి, విషయప్రయోజనములు గలవిగాన బ్రహ్మసూత్రములవశ్యము పఠనీయములని సహేతుకముగ నిరూపించి ప్రసంగాగతముగ వచ్చిన యితరవిషయముల ననేకములనుగూడఁ జర్చించిరి.

రెండవవర్ణకములోఁ బూర్వమీమాంసాశాస్త్రమగు జైమినీయసూత్రములలోని విషయములను సూక్ష్మముగఁ జూపి వానిలోఁ జెప్పంబడలేదు గాన బ్రహ్మవిచారము కర్తవ్యమని వ్యవస్థచేసి బ్రహ్మజిజ్ఞాసాసూత్రతాత్పర్యమును బోధించు శ్రౌతవిధి విషయమయి విపులమగు విచారముచేసి పూర్వమీమాంసాశాస్త్రము ధర్మవిచారపరమే కాన దానిలోఁ జెప్పఁబడని బ్రహ్మవిషయకమయిన యుత్తరమీమాంసమారంభణీయమని సిద్ధాంతము చేసిరి.

మూఁడవవర్ణకములో "అథాతో బ్రహ్మజిజ్ఞాసా" యనుసూత్రములోని పదములను వ్యాఖ్యానముఁ జేయుచు శాస్త్రారంభమును దృఢీకరణము చేయఁగోరి పదార్థవిచారమును బ్రతిజ్ఞచేసి దానినిరూపణావసరమందు నధ్యయనవిధియక్షరగ్రహణమాత్రమందే పర్యవసిత మగునని యుపపాదించి యుపనయనము ద్విజులకు నిత్యమనియు దాని యంగభూతమగు నధ్యయనముకూడ నిత్యమనియు నుపపాదించి 'అథ' శబ్దమున కానంతర్యార్థమే చెప్పినచో నధికారి సమర్పక మగునని చెప్పి విరక్తియుండినచో సకలాశ్రమకర్మములు చేయఁదగినను లేకున్నను సన్న్యాసస్వీకారముఁ జేయనగునని వ్యవస్థచేసి బ్రహ్మవిద్యాఽధి

కారిని నిరూపించి, 'అతః' శబ్దము హేతువును 'జిజ్ఞా సా' పదము విచారమును బోధించుననిచెప్పి, సంబంధ విషయప్రయోజనములు గలవని సోపస్కరముగ నితర విషయములనుగూడ నుపన్యసించి, బ్రహ్మవిచారశాస్త్ర మారంభణీయ మని నిగమించిరి.

నాలవవర్ణకమందు మూఁడవదానిలోఁ జెప్పిన సంబంధవిషయములను గూర్చి యాక్షేపపూర్వకముగ సమాధానముఁజెప్పి, విచారమునకు విషయమగు బ్రహ్మ మాత్మస్వరూపుఁడను ప్రసిద్ధిని జూపి, దేహమే యాత్మ యను నాస్తికమతాదులను, నాత్మజడరూపము కాదని యు, నిరసించి, బ్రహ్మమే యాత్మయని నుడివి, యాత్మ ను విపరీతముగఁ దెలిసికొనినచోఁ బ్రత్యవాయము, దుర్లోకప్రాప్తియు, వచ్చునని చెప్పి, బ్రహ్మజ్ఞానముచే తత్త్వజ్ఞానము గలుగును గాన మోక్షరూపఫల మలవడు టంజేసి బ్రహ్మవిచార మవశ్యముఁ జేయ నగునని సిద్ధాంతము చేసిరి.

అయిదవవర్ణకమందు "జన్మాద్యస్యయతః" అను రెండవసూత్రములోని "అస్యయతః" అను పదముల

వలన జగత్తునకు నిమిత్తము, ఉపాదానము, అను రెండు కారణములు బ్రహ్మమేయని స్థాపించి, అనేకవాదుల మతముల ననుసరించి ప్రపంచవిభాగమును నిరూపించి, అద్వైతమతరీతిచే జగత్తు నామరూపాత్మకమని సాధించి, బ్రహ్మమునకు స్వరూపతటస్థలక్షణములు, పరిణామము, వివర్తము, మాయాపదార్థము, నిరూపించి, మాయగాని లేక మాయతోఁగూడిన బ్రహ్మముగాని జగత్తునకు నుపాదాన కారణమని నిరూపించి, స్వభావవాదమును నిరాకరించి, సత్యజ్ఞానాదిశ్రుతులు బ్రహ్మస్వరూపమును బోధించునని చెప్పి, సర్వజ్ఞత్వ సర్వశక్తిత్వ బోధకశ్రుతులు బ్రహ్మతటస్థ లక్షణమును జెప్పునని యుపసంహరించిరి.

ఆఱవవర్ణకమందు "శాస్త్రయోనిత్వాత్" అను మూఁడవసూత్రములో బ్రహ్మ సర్వజ్ఞుఁడనుటకు హేతువు నుడివి, వేదములు పురుషకృతములు గానని నిరూపించి, అపౌరుషేయములు గాన స్వతఃప్రమాణములని వ్యవస్థ చేసి, వానికుపాదానమగుటంజేసి బ్రహ్మము సర్వజ్ఞుఁడని స్థాపించిరి.

ఏడవవర్ణకమందు రెండవసూత్రములో బ్రహ్మమునకు లక్షణముఁ జెప్పి మూఁడవదానిలో బ్రహ్మమునకుఁ

ప్రమాణమును బ్రతిజ్ఞ చేసెనని యుపన్యసించి, జగజ్జన్మ స్థితిలయములకు నిమిత్తోపాదానకారణము బ్రహ్మమే యనియు, వేదముచేతనే బ్రహ్మముఁ దెలియనగుననియు ద్వితీయ తృతీయ సూత్రములచే సిద్ధాంతితమని నుడివిరి.

ఎనిమిదవవర్ణకమందు వేదాంతములు బ్రహ్మమును బోధింపవని యాక్షేపించుకొని "తత్తుసమన్వయాత్" అనుసూత్రము నవతరించి వేదాంత ముఖండైకరసబ్రహ్మమును బోధించునని లెస్సగ సమాధానముఁ జెప్పి, వేదాంతములు విధిపరములు కావనియు, బ్రహ్మపరములనియు, నుపపాదించిరి.

తొమ్మిదవవర్ణకమందు గురు (ప్రాభాకర) మతాను సారముగ బ్రహ్మ ప్రతిపాదకశ్రుతి కార్యాంగమనియు, బ్రహ్మజిజ్ఞాస మవిధేయమనియు, నియోగార్థమనియు, శంకించుకొని, శ్రుతియుక్తులతో వానిని నిరాకరించి, జీవ బ్రహ్మము లేకమని సాధించి భేదాభేదవాదిమతము నుపమర్దించి జ్ఞానము క్రియకంటె వేఱని నిరూపించి శరీర సంబంధ మవిద్యాకార్యమనియుఁ దత్వజ్ఞానముచే నది నివర్త్యమనియు, బోధించి, బ్రహ్మమందు విధిసంభ

వింపదుగాన వేదాంతసమన్వయము బ్రహ్మమందే యగు నని సిద్ధాంతముచేసిరి.

బ్రహ్మము జగత్కారణమను విషయములో సాంఖ్యులుచేయు నాక్షేపణ మేమన: — యుక్తి సిద్ధమగు ప్రధానమను ప్రకృతిజడము, అదియే జడమగు ప్రపంచమునకుఁ గారణము, అనుమాన గమ్యము, దానిని శ్రుతి యనువదించుచున్నది, యని సాంఖ్యులు, యోగులు, నుడువుదురు. దానివివర మేమనఁ గార్యధర్మములు కారణ మందుండును గద. ప్రపంచమునందలి పదార్థము లన్నిటిలోను సుఖదుఃఖ మోహములు గనఁబడుచున్నవి. ఈసుఖదుఃఖమోహములు సత్వరజస్తమో గుణవికారములు. ఆ గుణసంఘాతమే ప్రధానము. కావునఁ బ్రపంచ పదార్థము లన్నిటికిఁ బ్రధానమె కారణమయి యుండవలయును. బ్రహ్మము నిర్గుణమైనందునఁ గారణము కానేరదు. ఈయుక్తి సిద్ధమైన ప్రధానమునే సత్తు, ఆత్మా, బ్రహ్మ, మొదలగు శబ్దములచే వేదాంతములు చెప్పుచున్నవి. ఈపలుకులను శ్రుతి యొప్పుకొనదు. ప్రధానము జడమగుటంజేసి, దానికి

16. సాంఖ్యోక్త ప్రధానము జగత్కారణముగాదు.

జగత్సృష్టినిఁ జేయు శక్తిలేదు. చేతనము సృష్టిచేయఁవల యు నని సంకల్పించి, తర్వాత సృజించునని శ్రుతులు చెప్పుచున్నవి. అట్టిసంకల్పము చేతనమునకు సాధ్యము కాని, జడమునకుఁ గాదు. సృష్టిచేయునపుడు బ్రహ్మము మాయ యను ప్రధానమును స్వాధీనము చేసికొనునని శ్రుతి చెప్పుచున్నది. అది లోకానుభవమునకు సరిగ నున్నది. లోకములోఁ గూడ చేతనుఁడగు కుమ్మరి యచే తనమగు మట్టిని దీసికొని కుండఁగఁ జేయుచున్నాఁడు, గాని మట్టిముద్ద కుమ్మరిసహాయము లేకయే కుండఁగమాఱ లేదు. కాన స్వతంత్రముగ జగత్సృష్టికిఁ బ్రధానము కారణము గాదు. మఱియు ప్రధానజ్ఞానమువలన మోక్షము వచ్చునని యేశాస్త్రము చెప్పుటలేదు. బ్రహ్మాత్మైక్యజ్ఞానమువలన మోక్షము వచ్చునని శ్రుతి చెప్పుచున్నది. ఇట్లే తార్కి కులు, బౌద్ధులు, చెప్పెడు జగత్కారణము పరమాణువు లను వాదముకూడ నసమంజసము. వారు పరమాణు వులు జడములని యంగీకరించిరి కాన స్వతంత్రముఁగ జగ త్తునకు నవి హేతువులు కానేరవు. బ్రహ్మమే జగత్తునకుఁ గారణమనియు, శ్రుతిసిద్ధమనియు, ననుమానప్రమాణ సిద్ధము కాదనియు, వేదాంతమతము.

జడమయినప్రధానము జగత్కారణము కాకపోయినను, చేతనుఁడయిన జీవుఁడు జగత్కారణము కావచ్చు

17. నిర్గుణసగుణ బ్రహ్మ విభాగము.

ననియు, ఆజీవుఁ డానందమయుఁడని శ్రుతులలో నున్నదనియుఁ, గొందఱు నుడివెదరు, కాని తుద కానందమయుని జగత్కారణమగు పరమేశ్వరుఁడే యని కొన్ని శ్రుతులు నిరూపించెను. మఱికొన్ని శ్రుతుల బలముచే బ్రహ్మమే యానందస్వరూపుఁడని శంకరులు నిర్ణయించిరి. వేదాంతవాక్యములు రెండు విధములుగఁ బ్రవర్తించుచున్నవి. కొన్ని సగుణబ్రహ్మమును, కొన్ని నిర్గుణబ్రహ్మమును, జెప్పుచున్నవి. సచ్చిదానందానంతాత్మకము నిర్గుణబ్రహ్మము. ఈ బ్రహ్మమునే యుపాసనము కొఱకుఁ గొన్ని గుణములను జేర్చి ప్రతిపాదించినప్పుడు, దానిని సగుణబ్రహ్మమందురు. ఈ సగుణబ్రహ్మమే మాయ యనుప్రకృతిని స్వాధీనపఱచుకొని దానియందుఁ దాను ప్రవేశించి, ప్రపంచమున కంతటికి నుపాదానకారణము, నిమిత్తకారణము, నగుచున్నాఁడు. కారణము కార్యరూపముగ మాఱినచో, నుపాదానకారణమనియుఁ గార్యరూపముగఁ బరిణమించుటకు సహకారి నిమిత్తకారణమనియుఁ జెప్పఁబడును. దృష్టాంతమేమనఁ గుండకు మృత్పిండ (మట్టి

బెడ్డ) ముపాదానకారణము. కుమ్మరి మట్టిని కుండఁగ మార్చెను గాన నిమిత్తకారణము. ఉభయకారణములు నొకటే వస్తు వేలాగు నవు నన సాలె పురుగు-తంతువుల-దారములకుపాదాననిమిత్తకారణము లయినట్లు, ప్రపంచమునకు సగుణబ్రహ్మము పరిణామోభయకారణము, నిర్గుణబ్రహ్మమువివర్తకారణ మనఁబడును. అనఁగా వస్తువు తనస్వరూపము మాఱకయే మఱియొక వస్తువుగాఁ గనఁబడునది వివర్తము. ఇందునకు దృష్టాంతము శుక్తియందు రజతము, లేక రజ్జువందు సర్పము; శుక్తి రజ్జువులు తాము మాఱకయే రజత సర్పములుగఁ గనఁబడుచున్నవి. వేదాంతవాక్యములచే నిర్గుణబ్రహ్మము జ్ఞేయమనియు (బుద్ధిచేఁ దెలియఁదగినది), సగుణబ్రహ్మము ధ్యేయమనియు (మనస్సుచే ధ్యానింపఁదగినది), నిర్గుణ బ్రహ్మము తాననిదెలిసికొనినంమన,నట్టిజ్ఞానము జీవునియవిద్యను నశింపఁజేసి పరమమోక్షమునకుఁ గారణమనియు, సగుణబ్రహ్మధ్యానము బ్రహ్మలోకప్రాప్తిని గలుగఁజేసి నిర్గుణబ్రహ్మజ్ఞానమునకు సాధన మగుననియు, శ్రుతుల యభిప్రాయము.

నిర్గుణ బ్రహ్మము కేవల సచ్చిదానందానంతాత్మకమని యిదివఱలోఁ జెప్పియుంటిమి. సచ్చిదానంద

మొకటే యఖండ వస్తువు. అసద్వస్తువుకంటె భిన్నమయి నందున సత్తనియు, జడవస్తువుకంటె భిన్నమయినందునఁ జిత్తనియు, దుఃఖరూప వస్తువుకంటె భిన్నమయినందున నానందమనియుఁ బరిమితమైన వస్తువుకంటె భిన్నమయినందున ననంతమనియుఁ జెప్పఁబడును, గాని సచ్చిదానందానంతములు భిన్నములుగావు. ఈ యఖండబ్రహ్మమే నిజమయిన స్వరూపము. జీవుఁడనఁగా ఘటాదులయం దాకాశమువలె నవిద్యయందు భాసించు బ్రహ్మమే. ఘటము నశించినపుడు దానిలోని యాకాశము మహాకాశమయినటుల నవిద్యానాశముతోడనే జీవుఁడు బ్రహ్మమే యగుచున్నాఁడు, కావున బ్రహ్మమే జీవుని నిజస్వరూపము, జీవుఁడు నిజమయినస్వరూపముగా నుండుటయే పరమమోక్షము.

18. నిర్గుణ బ్రహ్మ స్వరూపము.

మాయతోఁగూడిన సచ్చిదానందాత్మకమగు రూపమే సగుణబ్రహ్మము. ఈ మాయబ్రహ్మముయొక్క శక్తి, వానితో నిత్యము సంబంధించి యున్నది. ఇది శుద్ధసత్వాత్మకము. సగుణబ్రహ్మము, దానిని సాధనముగఁ జేసికొని ప్రపంచజన్మస్థితిలయములను, జీవుల కర్మాను

19. సగుణ బ్రహ్మ స్వరూపము.

గుణముగఁ జేయుచున్నాఁడు. జీవుల కర్మ యనాది సిద్ధమై యున్నది. ఆయీశ్వరుఁడు ఆదిత్యాదిలోకములలో శుద్ధసత్వాత్మకమైన విగ్రహాదికముతోఁ గూడ నివసించియుండియు సర్వప్రపంచమందు నంతర్యామిరూపుఁడై స్థితినియమనాదివ్యాపారములను జేయుచున్నాఁడు. ఒక్కొక్కసమయమునందు ధర్మసంస్థాపనముకొఱకు నధర్మనివారణమునకును శ్రీరామకృష్ణాద్యవతారములను గైకొని లోకరక్షణముఁ జేయుచున్నాఁడు. ఈ యీశ్వరుఁడు సర్వజ్ఞత్వ, సర్వశక్తిత్వ, సర్వనియంతృత్వ, సత్యసంకల్పత్వాద్యనంతగుణములచేతను, సర్వదోషరహితత్వముచేతను, ప్రకాశించుచు, జీవులకు వారివారి కర్మానుగుణముగ ఫలముల నొసఁగుచున్నాఁడు.

20. శ్రీగురూప సత్తి.

మఱియు ముముక్షువులు సత్సాంగత్యము కలవారై, సత్కర్మానుష్ఠానాదుల నాచరించి తీవ్రభక్తిఁ జేసినచో సంతుష్టుఁడై శ్రీగురురూపమున నీశ్వరుఁడే తత్వజ్ఞానముఁ నుపదేశించి కృతార్థులను జేయుచున్నాఁడు. కాన నీశ్వరునికంటె గురువునందుఁ దక్కువ భక్తిలేకుండ

సమాన మగు భక్తితో నుండవలయునని శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి. ఈవిషయ మాస్తికమతస్థులందఱు అంగీకరించిరి. కాని యిక్కడ నొక విశేషము కలదు. కర్మబ్రహ్మోపాసనముల నుపదేశించిన గురువు లుపకారక గురువులు, గురురూపముగ నీశ్వరు నుపాసించు మనుగురు వుత్తారకగురువు. ఇట్టి యుపాసనమువలన గురురూపముగ బ్రహ్మప్రాప్తి గలుగును. వేదోక్తభగవదారాధన మనేకజన్మములం దాచరింపఁబడి పరిపాకమును బొందఁగా నీశ్వరుఁడు సంతుష్టుఁడై సద్గురురూపమున నావిర్భవించి, స్వరూపోపదేశముచే శిష్యుని సంసారమునుండి ముక్తిని బొందించును. కావున నీశ్వరునికంటె నుత్తారక గురువు నధికముగ భావింపవలయు. ఉపకారక గురువు లనేకులుగ నుండవచ్చును గాని యుత్తారక గురువు మాత్ర మొక్కఁడె. ఈ విషయములో శ్రీశంకరాచార్యకృత శ్రీ దక్షిణామూర్తి స్తోత్రములు సురేశ్వరాచార్యాదికృతవ్యాఖ్యలుఁ జూడనగు.—

జన్మానేక శతైస్సదాదరయుజాభక్త్యా సమారాధితః
భక్తై ర్వైదికలక్షణేన విధినా సంతుష్ట ఈశః స్వయం,
సాక్షాచ్ఛ్రీగురురూప మేత్యకృపయాదృగ్గోచరస్సన్ ప్రభుః

తత్వం సాధు విబోధ్య తారయతి తాన్ సంసారదుఃఖార్ణ [వాత్.

నిర్గుణబ్రహ్మమును బోధించు వేదాంతవాక్యములలోఁ జెప్పఁబడిన గుణములవివక్షితములు (ఉపలక్షణములు). కొన్ని శ్రుతులు నిర్గుణబ్రహ్మమును ముముక్షుజిజ్ఞాస్య మనియు,

21. నిర్గుణవాక్యములు.

నిత్యశుద్ధ బుద్ధముక్తస్వభావుఁ డనియు, సర్వజగత్తునకు వివర్తోపాదాననిమిత్తకారణ మనియు, సచ్చిదానందానంతరూపుఁ డనియు, ధర్మవిలక్షణమగు సిద్ధరూపుఁడనియు, వేదాన్తవేద్యుఁ డనియు, ప్రధానపురుషవిలక్షణుఁడనియు, నన్నమయాదిపంచకోశముల కాధారుఁడనియు, (బ్రహ్మమునందుఁ గోశము లారోపింపఁబడినవి), చరాచరప్రపంచలయాధిష్ఠానుఁడనియు, సర్వగుహా (బుద్ధి) వాసి యనియు, దుర్జ్ఞేయుఁ డనియు, సర్వాధారుఁడనియు, సర్వాశ్రయుఁడనియు, ముక్తప్రాప్యుఁడనియు, త్రిమాత్రప్రణవోపాస్యుఁ డనియు, నక్షరుఁ డనియు, సర్వప్రకాశకుఁడనియు, నంగుష్ఠమాత్రుఁ డనియు, ముక్తాభిన్నుఁడనియు, సర్వాభయహేతు వనియుఁ, బరంజ్యోతియనియు, నామరూపస్పర్శాదిహీనుఁ డనియు,

నసంసారి యనియు, సర్వవ్యాపి యనియు, నామరూపనిర్వాహకుఁ డనియు, జాగ్రత్స్వప్నసుషుప్తి ధర్మరహితుఁడనియు, నాదిత్యాది పురుష కారణుఁడనియు, శ్రవణాదిగమ్యుఁ డనియు, బనమాణు స్వభావాదికారణములకంటె వేఱనియు, నద్వితీయుఁ డనియు, జీవాభిన్నుఁ డనియు, నసహాయుఁడనియు, నిరవయవుఁడనియు, నవాప్త సమస్తకాముఁ డనియు, నిర్దోషుఁడనియు, నిర్గుణుఁ డనియు, నిరాకారుఁడనియు, నుపాధిధర్మములచే నంటఁబడఁ డనియు, మూర్తామూర్తప్రపంచాతీతుఁ డనియు, నింద్రియాగోచరుఁ డనియు, యోగిబుద్ధిగమ్యుఁ డనియు, సర్వోత్తముఁ డనియు, నిర్గుణబ్రహ్మవిద్యాప్రాప్యుఁ డనియు, సర్వాశ్రములచే జ్ఞేయుఁ డనియు, బ్రహ్మాత్మైక్యజ్ఞానముచే సంచితాగామి కర్మనాశకుఁడనియుఁ జెప్పుచున్నవి.

22. సగుణవాక్యములు.

ఇట్లే మఱికొన్నివాక్యములు సగుణబ్రహ్మమును బోధించుచున్నవి. వీనిలోఁ జెప్పఁబడినగుణములు వివక్షితములు. సగుణబ్రహ్మమును గూడ ముముక్షుజిజ్ఞాస్య మనియు, నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుఁ డనియు, సర్వజ్ఞత్వసర్వశక్తిత్వాది గుణములుగలవాఁ డనియు, వేదాంతవేద్యుఁ డనియు,

సర్వపాపస్పర్శము లేనివాఁడనియు, దివ్యమంగళ విగ్రహుఁడనియు, సర్వవ్యాపకుఁడనియు, సర్వేంద్రియో ద్గమనసంవేశనస్థానమనియు, దివ్యప్రకాశుఁడనియు, చేతనాచేతనధర్మవిశిష్టుఁడనియు, జీవ విలక్షణుఁ డని యు, నేత్రమండల మందుండువాఁడనియు, సుఖ స్వరూ పుఁడనియు, సర్వాంతర్యామియనియు, త్రైలోక్యశరీరుఁ డనియు, మాయాశక్తివిశిష్టుఁడనియు, అవాప్తసమస్త కాముఁడనియు, నిర్దోషుఁడనియు, సగుణుఁడనియు, నౌపా ధికసాకారుఁడనియు, దహరాదిసగుణ బ్రహ్మవిద్యావేద్యుఁ డనియు, సర్వప్రపంచములకభిన్నపరిణామోపాదాన నిమి త్తకారణమనియుఁ బ్రధానపరమాణు స్వభావాది కార ణాంతరవిలక్షణుఁడనియు, నుపాధిధర్మములచే నంటని వాఁడనియు, నింద్రియాగోచరుఁడనియు, యోగిబుద్ధి వేద్యుఁడనియు, సర్వకర్మఫలదాతయనియు, బ్రహ్మో పాసనాప్రాప్యుఁడనియు, సర్వాశ్రమములచే నుపాస్యుఁడని యు, స్వజ్ఞానముచే సంచితాగామి కర్మనాశకుఁడనియు, నర్చిరాది మార్గప్రాప్యుఁడనియు, వర్ణింపఁబడెను.

జీవుఁడనఁగా ఘటాకాశమువలె, నవిద్యచే నావరిత మైన బ్రహ్మమేయని చెప్పియుంటిమి గదా. అవిద్య

యనఁగా నీశ్వరోపాధియగు మాయావికారము. ఇదిసత్వ రజస్తమోగుణ రూపమైయుండును. ఈ యవిద్య యొక్కటియే యనియు, దానియందు సంగతమైన బ్రహ్మచైతన్యము జీవసంజ్ఞను బొందుటచే నాజీవుఁ డొక్కఁడేయనియు, నద్వైతులలోఁ గొందఱి యభిప్రాయము. అవిద్య యనేక బుద్ధులు (అంతఃకరణములు) గా మాఱినందున నాయంతఃకరణము నందు సంగతమయిన బ్రహ్మచైతన్య మనేక జీవులుగ భాసమాన మగుచున్నది కనుక జీవు లనేకులని మఱి కొందఱు తలఁచుచున్నారు. మాయ, యవిద్య, యంతఃకరణము, నను మూఁ డావరణము లు కలదైనందున జీవచైతన్య మప్రకాశమై కించిజ్ఞమై యున్నది. అవిద్యయే కారణశరీరమనియు, నంతఃకర ణమే సూక్ష్మశరీరమనియు, వేదాంతులు వ్యవహరించు చున్నారు. ఈశ్వరున కుపాధియగు మాయ శుద్ధసత్వా త్మకమైనందునను దానితోఁగూడ నవిద్యాంతఃకరణ ములు లేకుండుటచేతను, ఆమాయ యీశ్వరుని స్వాధీ నమైయుండుటచేతను, సృష్ట్యాది వ్యాపారములయందు నీశ్వరునకు సాధనమైయున్నందునను, దర్పణ పేటికలనఁ గా నద్దపు బరిణెలలోనుండు వస్తువులకు నద్ద మావరణ

23. మాయా స్వ రూపము.

మైనను, అప్రకాశమును గలుగఁజేయునదిగా నటుల, మాయ యీశ్వరునియొక్క రూపములనుగాని, గుణములనుగాని, కప్పనేరదు.

జీవుఁడు స్వతస్సిద్ధుఁడైనను, అవిద్యచే నావరింపఁబడి నందున, నధ్యాసము కలవాఁడై సంచరించుచున్నాఁడు.

24. అవిద్యయు, తత్కార్యమగు నధ్యాసము.

అన్యవస్తువులను, అన్యవస్తువుల ధర్మములను, దనయం దారోపించుకొనుటయె యధ్యాస మనఁబడును. తన కంటె వేఱైన శరీరమును దనయం దారోపించుకొని నేను మనుష్యుఁడ ననియు, శరీరధర్మముల నారోపించుకొని నేనల్లనివాఁడను, బచ్చనివాఁడ ననియు, నిటులనే కన్నులు మొదలగు నింద్రియములను, వానిగుణములను, దానే యని భావించుకొని నేను గ్రుడ్డివాఁడను, నేను జెవిటివాఁడ ననియు, నిట్లె యంతఃకరణమును దనయం దారోపించుకొని, అంతఃకరణమే నేననియు, దాని ధర్మములను దనయం దారోపించుకొని నేను కర్తను, నేను భోక్త ననియు, తనస్వభావ మగు చైతన్యము దేహేంద్రియాంతఃకరణములం దారోపించుకొని, నేను దెలిసికొనుచున్నా ననియు, జీవుఁడు వ్యవహా

రించుచున్నాఁడు. ఇదియే యహంకారాధ్యాస మనఁబడు. దీసినే అన్యోన్యాధ్యాస మనియు, తాదాత్మ్యాధ్యాస మనియుఁగూడ శాస్త్రములు చెప్పుచున్నవి. ఈ హేతువులచేతనే జీవుఁడు కించిజ్ఞుఁడు, కర్త, భోక్త, అంధుఁడు, బధిరుఁడు, స్థూలుఁడు, కృశుఁడు, ననియు వాడుచున్నారు. ఇది నిజముకాదు. ఇటులే తనకు మిక్కిలి వేఱుగానుండు పుత్రమిత్రకళత్రాదులయం దాత్మసంబంధ మారోపించుకొని వారిధర్మము లయినసుఖదుఃఖాదులను దనవిగా నెంచుకొనుట మమకారాధ్యాస మనఁబడును. ఈకార్యాధ్యాసములకు మూల మవిద్య. దీనినే యజ్ఞాన మని యనుదురు. వేదాంతశాస్త్రములో మాయకారణ మనియు, నవిద్య దానికిఁ గార్య మనియుం జెప్పఁబడినను, గొన్నిచోట్ల మాయావిద్యలు పర్యాయపదములుగ వ్యవహరింపఁబడుచున్నవి. కార్యకారణముల కభేదమంగీకరించుటయే దానికి హేతువు.

ఈయవిద్యకు రెండుశక్తులుగలవు. ఆవరణశక్తి, విక్షేపశక్తి. ఆవరణశక్తి వస్తువుయొక్క స్వరూపమునుఁ గప్పివేయును. ఒకవస్తువునం దితరవస్తువనుబుద్ధి విక్షేపశక్తివలనఁ గలుగును. జీవన్ముక్తునకు బ్రహ్మాపరోక్షజ్ఞానముచే

నావరణశక్తి నిశ్శేషముగా నశించునుగాని,విక్షేపశక్తిలోఁ గొంతభాగము ప్రారబ్ధసమాప్తివఱకుండును. కనుకనే జీవన్ముక్తుఁడు బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలవాఁడైనను,ప్రపంచమందలి పదార్థములను జూచుచున్నప్పటికి, వానియందు బ్రహ్మాత్వబుద్ధిఁజేయును, గాని సంసారబద్ధులవలె బ్రహ్మముకంటె నితరమని భావించి, మోహమును బొందఁడు. ఈయధ్యాసమే జీవునకు సర్వానర్థకము. దీనిని బోఁగొట్టుకొనుటకు బ్రహ్మము జీవుఁడు నొకటి యను ననుభవజ్ఞానము సంపాదించుకొనవలయు నని సకలవేదాంతములు నుడువుచున్నవి.

25. అవిద్యాశక్తులు.

జీవేశ్వరబ్రహ్మజ్ఞానములు, వానిసంబంధము వివరింపఁబడును. బ్రహ్మజ్ఞానము తెలివి, ప్రకాశము లేక చైతన్య మనఁబడును. బ్రహ్మచైతన్యము, శుద్ధచైతన్యము, ఈశ్వరచైతన్యము, జీవచైతన్యము, అని మూఁడువిధములుగ వ్యవహరింపఁబడును. మాయ, అవిద్య, తత్కార్యములతో సంబంధము లేనిది శుద్ధచైతన్యము. మాయతోను, తత్కార్యము లగు నీక్షణసత్యకామాదుల

26. చైతన్య వివరములు.

తోను, సంబంధించిన చైతన్య మీశ్వరచైతన్యము. అవిద్యాకామకర్మములతో సంబంధించినది జీవచైతన్యము. శుద్ధచైతన్యమే మాయోపాధిసంబంధము కలిగినప్పు డీశ్వరుఁ డనియు, నవిద్యోపాధిసంబంధ మున్నప్పుడు జీవుఁ డనియుఁ జెప్పఁబడును. జీవుఁడు బ్రహ్మస్వరూపుఁ డై నందున నిత్యుఁడును, జ్ఞానస్వరూపుఁడును, సుఖస్వరూపుఁడునుగ నున్నాఁడు. ఉపాధి (శరీరము) యగు బుద్ధి ననుసరించి జీవుఁడణుస్వరూపుఁ డని వ్యవహరింపఁబడినను, నిజమైన బ్రహ్మరూపముతో వ్యాపకుఁడు (విభువు) గ నున్నాఁడు. ఇట్టిజీవుని స్వరూపము బ్రహ్మమైనను,అనాద్యవిద్యాకామకర్మవశమునఁ దాను బ్రహ్మముకంటె వేఱను మిథ్యాజ్ఞానము దృఢముగఁ జెంది దానిచే సంసార ప్రవాహము నం దున్నను, శ్రుతివాక్యతాత్పర్యములను గురూపదేశముచే బాగుగ నరసి, యుక్తిధ్యానముల చేఁ దన నిజస్వరూప మగు బ్రహ్మము తానను ననుభవము కలుగుటయే మోక్షము. శరీరాద్యభిమానము పోయి, యట్టి యనుభవముకలవాఁడు జీవన్ముక్తుఁడు. అవిద్యాలేశము నశింప, దేహము పోఁగానే, యతనికి విదేహముక్తి కల్గును. బ్రహ్మానుభవము గలవాఁడు జగత్తు బ్రహ్మకార్యము గాన, బ్రహ్మముకంటె

వేఱుగాదను రూఢి జ్ఞానము కుదిరి, ప్రపంచముయొక్క నిజరూపము నరయును. మోక్షమువలన సంసారము, దానికిఁ గారణ మగు నజ్ఞానము, స్వరూపముతో నశించును. ఈవిషయములలోఁ బూర్వపు ఋషులకు భేదాభిప్రాయములు గలవు. ఆశ్మరథ్యుఁడు జీవుఁడు బ్రహ్మముతో భేదము, నభేదముగల స్వరూపము గలవాఁడని శ్రుతులు సెప్పుచున్న వనెను. ఔడులోమి ముక్తిఁబొందువఱకు జీవుఁడు బ్రహ్మముకంటె వేఱనియు, ముక్తియంద భేద మనియు ననెను. ఇదియె పాంచరాత్రమత మనుదురు. కాశకృత్స్నర్షి జీవబ్రహ్మముల కన్ని యవస్థలయందు భేద మించుకేని లేదని చెప్పెను. అదియే బాదరాయణుల కంగీకార మని శంకరులు శ్రుతియుక్తులతో స్థాపించిరి. ఇదియే యద్వైతము. నిర్గుణసగుణరూప మగు బ్రహ్మ మొక్కటియే జగత్తున కుపాదానకారణ మనియు, నిమిత్తకారణ మనియుఁ, బ్రథమాధ్యాయములో నిర్ణయింపఁబడినవి.

మఱియు బ్రహ్మవిచార మిదివరలో నేను జేసిన శ్రీవిద్యారణ్యచరిత్రములో నిట్లు సంగ్రహించితిని:—"మనచర్యకు సంస్కృతమునఁ బేరు కర్మ - అది లౌకికము,

అలౌకికము, నని రెండువిధములు. లౌకికమన, మనము చేయు భోజనమజ్జనాదులు. అలౌకికము, శ్రౌతము, స్మార్తము అని రెండు తెఱఁగులు. శ్రౌతము వేదోక్తము, స్మార్తము స్మృతిపురాణేతిహాసాద్యుక్తము. ఈయుభయకర్మములు నిత్య,

27. కర్మబ్రహ్మ విచారము.

నైమిత్తిక, కామ్యము లని త్రివిధములు. ప్రతిదినము బ్రాహ్మణాదివర్ణులు, బ్రహ్మచర్యాద్యాశ్రములు, తప్పక చేయవలసిన దని శ్రుతిస్మృత్యాదులలోఁ జెప్పఁబడిన కర్మములు నిత్యములు; ఆధాన సంధ్యావందనాదులు, నిత్యములు. అమావాస్యాగ్రహణాదినిమిత్తమును బురస్కరించుకొని చెప్పఁబడు శ్రాద్ధకర్మాదికము, పాపపరిహారక మగు ప్రాయశ్చిత్తకర్మము, నైమిత్తికములు. ఫలముకోరి చేయునది కామ్యకర్మ. వృష్టికొఱకుఁ జేయు కారీరవారుణజపాదులు కామ్యములు. మఱియు నలౌకికము, ప్రవృత్తినివృత్తిరూపములుగ నున్నది. సంసారసంబంధముగలది ప్రవృత్తి, దానిని మరీచ్యాదు లంగీకరించిరి. నివృత్తి, సంసారసంబంధము లేనిది, దానిని సనకాదులు స్వీకరించిరి. మఱియు సర్వకర్మము, మానసికము, వాచికము, కాయికము ననియుఁ గూడ నగు.

కర్మ, ధర్మ, శబ్దములు ప్రాయికముగా నలౌకిక కర్మార్థ
మందు శ్రౌతస్మార్తగ్రంథములలో వాడంబడును. ఈక
ర్మకు ఫలము కలదు. ఆఫల మైహిక మనియు, నాము
ష్మిక మనియు, ద్వివిధము. అష్టకాదిసాధ్యమగు పుష్ట్యాది
ఫలమైహికము. ఆముష్మిక మభ్యుదయము, నిశ్రేయ
సము అని రెండు తెఱఁగులు. అభ్యుదయ మనఁగాఁ
బారత్రిక స్వర్గాదిభోగము. నిశ్రేయస మన మోక్షము.
కర్మ యభ్యుదయమునకు సాక్షాత్సాధనము. కర్మ
వలనఁ జిత్తశుద్ధి యుదయించి తదనంతరము తత్త్వజ్ఞా
నముపుట్టి దానిపరిపాకముచే మోక్షము కలుగును
గాన నిశ్రేయసమునకుఁ బరంపరాకారణము కర్మము.
ధర్మమువలన సుఖము, జ్ఞానమును, జ్ఞానమువలన మోక్ష
ముఁ బొందును, అని స్మృతికూడఁ జెప్పుచున్నది. సర్వా
శ్రములచే ననుష్ఠింపఁబడు నిత్యకర్మవల్ల బ్రత్యవాయ
(పాప) పరిహారము, పుణ్యలోకప్రాప్తి, బ్రహ్మజ్ఞానేచ్ఛ,
కలుగు నని, శ్రుతిస్మృతి మీమాంసాద్వయసిద్ధాంతము.
నిత్యకామ్యకర్మములఁ జేసినచో ఫలదాయకములు గాన
నవి తద్విషయములో సమములయ్యును నిత్యములు చేయ
నిచోఁ బాపమువచ్చును గాన కామ్యములకంటె భిన్న

ములు. దర్శ మొదలగునవి వచ్చునపుడు చేయక తప్పని కర్మలు గాన నిత్యములవంటివే నైమిత్తికములుకూడఁ దప్పని సరివే. నిత్యనైమిత్తికకర్మానుష్ఠానమువలనఁ జిత్తశుద్ధికలిగి జ్ఞానోత్పత్తి కలుగును గాని, రాగప్రయుక్తములయిన కామ్యకర్మలను జేసినచో జ్ఞానేచ్ఛకలుగదు. నిత్యకర్మము సంకల్పభేదముచే సంస్కారకము, వివిదిషాజనకము, నని రెండు విధములు గలది. శ్రుతిస్మృతులలో విహితమని చెప్పంబడు కర్మసంస్కారకము. నిషేకాది శ్మశానాంతసంస్కారములు,దృష్టాంతములు. తాను జేయు కర్మము (లౌకికమయిన నలౌకికమయినను సరె) తనకు వైధ (చేయక తప్పదు) మనియు, దానిఫల మీశ్వరునకర్పణ చేయఁబడుఁ గాక, యది తన కక్కఱలేదు, అని యెవఁడు కర్మఁజేయునో యది వానికిఁ దత్త్వజ్ఞానేచ్ఛను బుట్టించును. కాన మోక్షేచ్ఛగలవాఁడీశ్వరార్పణబుద్ధిచేఁ గర్మముఁ జేయ నగు. ప్రపంచములో మానవజాతిచేయు కర్మ, సాధారణము, అసాధారణము, నని ద్వివిధము. సత్యము, దయ, క్షమ, యనసూయ, శుచిత్వము,అనాయాసము, మంగళము, అకార్పణ్యము, శమము, దానము, అహింస, గురుశుశ్రూష, తీర్థసేవ, అలోభత్వము, దేవపూజ, మొదలగునవి మానవసా

ధారణ ధర్మములు. ఆయాయి వర్ణులకు, ఆయాయి ఆశ్రమములకు, శ్రుతి స్మృతులలోఁ జెప్పఁబడిన పూర్వోక్తధర్మములు, అసాధారణములు. ఇవి యన్నియు నీశ్వరార్పణబుద్ధితో ముముక్షువుచేఁ జేయఁబడినచో మోక్షసాధనము లగు చిత్తశుద్ధిజ్ఞానములను బుట్టించు. మోక్షమను నిశ్శ్రేయస మన, నాత్మస్వరూపము తానని యెఱుఁగుట. స్థూలదృష్టిచేఁ జూడ లోకములో నాత్మ, యనాత్మ, యను రెండువస్తువులు తెలియుచున్నవి. బుద్ధి మొదలు దేహమువఱకునుండు ప్రపంచ మనాత్మ యనఁబడు. తదితరము, దానికి నాధారము, ఆత్మ:—ఆయాత్మ యాథార్థ్యమును గురూపదేశశాస్త్రజన్యజ్ఞానముచే నుత్తమాధికారు లరయుదురు. ఆత్మయే జిజ్ఞాసునిజస్వరూప మని యరయుట మోక్ష మని యద్వైతుల నిశ్చయము. అది జన్యముకాదు. ఆత్మ నిత్యము, ఆద్యంతశూన్యము, దాని నిజస్థితిని దెలియుటయే మోక్షప్రాప్తి. దాని నట్లుగు దెలియకుండుటచే ననాత్మయగు జగము దానికంటె వేఱనియు, నది తాను, తనది యనియు, భ్రమగలుగు. ఆత్మకంటె జగము వేఱుకా దనియు, జగమునకు నాత్మ యాధార మనియు, లెస్సఁగ ననుభవమునకుఁ దెచ్చికొనవలయు. ఆత్మకు, ననాత్మకు సంబంధమును దెలుపుటకు

మృద్ఘటరజ్జుసర్పదృష్టాంతములు శ్రుతులలో నున్నవి. కుండఁజేయుటకు ముందు, చేసిన తర్వాత, కుండ పగిలిపోయిన తర్వాత,—మూఁడుకాలములలోను—దానికి హేతు వగుమన్ను మన కగపడుచున్నది. మట్టి వికారమే కుండ. మట్టి స్వరూపము తెలిసినచో దాని యాకార విశేష మే కుండయనియు, మట్టికంటె వేఱుకాదనియు, లెస్సగఁ దెలియ నగు. అటులే యీజగత్తుయొక్క సృష్టికిఁ బూర్వము, స్థితికాలమందును, ప్రళయమందును, జగత్తుఆత్మకంటె వేఱుకాదు. ఆత్మయొక్క యాకారవిశేషమే యని యెరయఁదగును. దీనిని 'పరిణామవాదము' అని శాస్త్రజ్ఞు లందురు. అనఁగా గారణము తన రూపు మాఱి కార్యరూప మగుట, పాలు పెరుగయినట్లు,మన్ను కుండయయినట్లు—ఇట్టిసంబంధ మీశ్వరునకు జగత్తునకు నున్నదనినచోఁ బ్రతి నలుసులోను నీశ్వరచైతన్య మున్నదని బోధించినచో, నుపాసకునకు 'ఆత్మవత్సర్వభూతాని' యను న్యాయము ననుసరించి సర్వప్రపంచవిషయము లందు సౌహార్దము, సర్వము తన స్వరూప మనుజ్ఞానము, నహింసాభూతదయాదు లగు సత్యగుణములు నలవడును. అందుకొఱకు నీవాదము ననుసరించి మృద్ఘటదృష్టాంతము శ్రుతులలోఁ జెప్పఁబడెను. ఇది వ్యవహార

భూమిలో నుత్తమదశను బోధించుచున్నది. దీని సాధ
నములు భగవద్గీతా ద్వాదశాధ్యాయాదులలోఁ జూడ
నగు. ఈ దృష్టాంతమువల్ల నింకొక సంగతిఁ దెలియ
నగు. కార్యము కారణముకంటె భిన్నరూపము గలదిగా
స్థూలదృష్టుల కగపడినను నిజస్వరూపము విచారించిన
చోఁ గార్యము కారణమును విడిచి యగపడదు గాన
కారణజ్ఞానము కలుగఁ గార్యము కారణరూపమే యని
తెలిసి గ్రహించుటయే నిజమయిన తెలివి. అటులే
సత్పదార్థ మగు నాత్మను దెలియఁగఁ గార్య మగుప్ర
పంచ మాత్మను విడిచియుండదు, గాన ప్రపంచముయొ
క్క నిజస్వరూప మాత్మయే యని తెలిసి గ్రహించుటయే
నిజమయిన తెలివి. ప్రపంచము వికారము, నామమాత్ర
ముగలది, సత్యముగాదు, అని చెప్పుటకు ఘటము వికా
రము, నామమాత్రము వ్యవహారమునకుఁ గాను ధరించి
నది సత్యము కాదు, అని "మృత్తికేత్యే వసత్యం వా
చా రంభణం వికారో నామధేయం" అని ఛాందోగ్య
ములో సోపస్కారముగ నున్నది. పరమార్థము విచారించి
నచో, ననాత్మ యగు ప్రపంచమునకు నాత్మను విడిచి
వేఱుస్థితి లేదు. ఈయర్థమును స్ఫుటముగ బోధపడుటకు
మహోపనిషత్తులోనగువానిలో రజ్జుసర్పదృష్టాంతము

స్వీకరింపఁబడె. పురుషుఁడు త్రాఁటిని జూచి పా మని భ్రిమపడినపుడు నిజముగాఁ బాముసు జూచినపుడు కలు గు భయకంపాదులు గలుగుచున్నవి గద—అటులే మన కు మనదేహము మన మనియు, దేహసంబంధు లగు బంధువులు, స్నేహితులు, చరాచరాత్మకప్రపంచము, మనవి యనియు, దృఢవిశ్వాస మున్నంతవఱకు వాని యందు మోహముపోదు. అది సర్వానుభవసిద్ధమే. దేహాదులు సర్పస్థానీయములు. అనఁగా నాత్మచైతన్య మును మన మెఱుంగక దానిని దేహము దేహసంబంధ మగు సర్వప్రపంచము నని భ్రమయుటవల్ల వానివశ మయితిమి. సర్పముకాదు, రజ్జువు అని, తెలిసిన యాప్తుఁడు చెప్పినతోడనే, భయకంపాదులుడిగి యది నిజ ముకా దనుజ్ఞానము మన కంకురించును. అటులే గు రూప దేశశాస్త్రజ్ఞానములచేఁ బ్రపంచము మనము కాదు, మనది కాదు, అదియు, మనము, నాత్మస్వరూపమే యని యనుభవము కలిగినచోఁ బూర్వావస్థ నిజము కా దని తెలియుదా? మనకు భ్రమలేక పూర్వము, భ్రమ యున్నప్పుడు, అది నివారణమయిన తర్వాతను, రజ్జువు వలె నాత్మ యున్నదిగాని సర్పము లేదు, ప్రపంచము లేదు,—అయినను, సర్పమువలెను, జగత్తువలెను, రజ్వా

త్మలు, మనకగపడినవి. కాన నది 'వివర్తవాద' మని శాస్త్రజ్ఞు లందురు. అనఁగా నొకవస్తువు తనస్వరూపము చెడకయే యింకొకస్వరూపముతో నగపడుట వివర్తము.- త్రాఁడు పామువలె గానుపించుట తనస్వరూపము మాఱి యింకొకటిగ నగపడుట పరిణామము:—మన్ను కుండఁగ మాఱినట్లే—ఈరెండువాదములు శ్రుతిసిద్ధములయినను వివర్తము పరమార్థతత్త్వమును బోధించు ననియు, పరిణామము ఉపాసనార్థ మనియు, శంకరులు సూత్రభాష్యాదులలో వ్యవస్థచేసిరి. ఈరెండుదృష్టాంతములవల్ల మన మరయ నగు నంశ మేమనఁ 'గారణములేనిది కార్యము కలుగదు; ఆధారములేనిది భ్రమ గలుగదు. అనఁగా మన్ను లేనిది కుండను జేయలేము, త్రాఁడులేనిది పాము అని భయపడము,' అనుజ్ఞానము. కాన సర్వప్రపంచమునకుఁ గారణము, లేక యధిష్ఠానము, నగునొకటి యుండవలయు. దానికి 'సత్' 'తత్' 'బ్రహ్మ' 'ఆత్మ' యని వేదనామములు. కారణమును విడిచి కార్య ముండనిరీతి, అధిష్ఠానమును విడిచి భ్రమలేని రీతి, నాత్మను విడిచి జగత్తుండదు, అని తెలియవలెను.ఇందుకే యద్వైతులు జగత్తు 'మిథ్య' యనియెదరు. అనఁగా బ్రహ్మకంటె జగత్తు వేఱుగ సృష్టిస్థితిలయములు గలదిగా దని తాత్పర్యము. అయితే బ్రహ్మ

కంటె వేఱుగ మన యింద్రియములకు గోచరించు చున్నది కాన జగత్ స్థితికాలములో బ్రహ్మకంటె జగత్తు వేఱుగా నగపడుచున్నది. కాననే జగత్తు బ్రహ్మకంటె వేరా, కాదా, యని చెప్పుట యగ్నికి దాహకశక్తివలె సాధ్యము కాదనియు, నుభయులసంబంధ మనిర్వచనీయ మనియు, శాస్త్రయుక్తులతో నద్వైతాచార్యులు స్థాపించిరి. మఱియు, 'మిథ్య' యనఁగ శశవిషాణమువలె శూన్యముఅని కాదు, బ్రహ్మకంటె వేఱుగనుండదు, అనియు, వ్యవహారతుమమనియుఁ దెలియ నగు. ఇది తెలియక, పూర్వులలోఁ గొందఱుభ్రమపడినారు. కాననే యద్వైతులు శ్రుతియుక్త్యనుభవములచే బద్ధావస్థ వ్యావహారిక మనియు, ముక్తావస్థ పారమార్థిక మనియు, నుడివిరి. పూర్వోక్తభ్రమ మన కనాదిగఁ గల దని మన యనుభవమే చెప్పుచున్నది. దానిని శ్రుతిస్మృతులు వ్యక్తీకరించినవి. ఆభ్రమకుఁ గారణ మగు నజ్ఞానము నవిద్య యందురు. దానినివృత్తియే మోక్ష మనియు, లేక మోక్షఫల మనియు, నందురు. దాని యావరణవిక్షేపాదివిశేషములను బంచదశిలోఁ జూడ నగు. ఆత్మ యొక్కటియె త్రికాలాబాధ్య మగు సత్పదార్థ మని చెప్పుటచే జీవులుకూడఁ జైతన్యస్వరూపు లగుటఁ జేసి యాత్మస్వరూపులే యనియు

నవిద్యోపాధిసంబంధముచే నాత్మ పలువిధములుగఁ గనఁబడి, వానికి బంధమోక్షములు జలచంద్రవృద్ధి హ్రాసములవలె లభ్యము లగుననియు, బ్రహ్మాత్మైక్యసాక్షాత్కారమువలన నజ్ఞానము సంసారము నశించి యానందస్వరూపుఁ డగు ననియు, నద్వైతసిద్ధాంతము. ఏపనిని—లౌకిక కర్మగాని లేక యలౌకికకర్మగాని—చేసినను, మనోవాక్కాయము లేకీభవింపఁజేసి, ఫలాభిసంధి లేక తనకు వైధమనియెంచి, యీశ్వరునందు కర్మము దానిఫలము సమర్పించి కామ్యకర్మాచరణమందుఁ గలిగిన దృఢాసక్తితోఁ జేయఁగ నట్టిధన్యునకు, పాపహరమై యహం మమతలు తగ్గి యతఁడు లోకోపకారము చేయ నగు. దానంజేసి తనకు శ్రేయస్సగు. రజస్తమోగుణములు తగ్గి సత్వము వృద్ధియై, జ్ఞానోదయమునకుఁ దగిన యవస్థ యతనికొక జన్మమందుఁగాని యనేకజన్మములయందుఁ గాని, చేకుఱు. మఱియు భక్తివైరాగ్యములతోఁగూడిన జ్ఞానము వృద్ధిఁబొందఁగ, సాధనసంపత్తి స్థిరీకరణముకాఁగ, నాత్మస్వరూపము తెలియఁగ, సుఖమునొందు నని శ్రుతి శిరస్సులు, భగవద్గీతలు, వ్యాససూత్రములు, నొక్కిచెప్పుచున్నవి. వీనిలోని సూక్ష్మలేశము లీతీఱున శంకరులు, మాధవాదులుం, దమతమభాష్యాదులలో వ్రాసిరి.

ఐహికాముష్మికవిషయభోగములనుండి విరక్తి, సగుణ నిర్గుణోపాసనము, దత్త్వజ్ఞానము, మోక్షమునకు సాధనము లని యుపనిషన్మతము - ఈమూఁటిలో విరక్తి ప్రథమభూమిక. అది లేనిది తక్కిన రెం డలవడవు. ఉపాసనకే భక్తియోగ మని భగవద్గీతానామము-భక్తి, విరక్తులు లేనిది జ్ఞాన మంకురింపదు. జ్ఞానము లేనిది మోక్షము దొరకదు, కాన విరక్తి, భక్తి, మోక్షమునకుఁ బరంపరాకారణము లనియు, జ్ఞానము సాక్షాత్కారణ మనియు, శంకరసిద్ధాంతము. కాని జ్ఞానావస్థలోఁ గూడ భక్తివిరక్తు లావశ్యకములే. ఆ రెండు జ్ఞానమును స్థిరీకరణముఁ జేయుటకుఁ గడు సహకారులు. ఈరహస్యమును శంకరులు భగవద్గీతలోని 10 వ యధ్యాయములోని 11 వ శ్లోకములోని "జ్ఞాన దీపే నభా స్వతా" అను రూపకముయొక్క యవయవము లన్నింటిని వివరించు నవసరమందు వ్యక్తీకరించిరి. దీనినే మాధవులు పంచదశీజీవన్ముక్త్యాది ప్రకరణములలో విస్తరించిరి. దీని విశేషము లీగ్రంథములో వ్రాయఁ బడినవి.

27. (అ). పూర్వోత్తరమీమాంసా విశేషములు.

ఈసంగతి సందర్భమునఁ బూర్వోత్తర మీమాంసాద్వయవిశేషము లిదివఱలో నేను జేసిన విద్యారణ్య చరిత్రలో నిట్లు సంగ్రహించితిని:—

వింశత్యధ్యాయములు గల మీమాంసాద్వయములో మొదటి 16అధ్యాయములు శ్రుతిలోని కర్మకాండవిచారపరములయినను, వానిలో నుపపాదింపఁబడిన ప్రమాణములు శారీరకమీమాంసయగు చరమాధ్యాయచతుష్టయములోఁగూడ స్వీకరింపఁబడియె. శ్రుతి నిత్యము గాన నది స్వతంత్రప్రమాణము గలదనియు, దాని యపౌరుషేయత్వము, అపశూద్రాధికరణము, శ్రుతితాత్పర్యబోధకాంగ మగు ఉపక్రమాదిషట్కలింగము, శ్రుతిస్మృతులకు విరోధము వచ్చినప్పుడు శ్రుతిప్రాబల్యాధికరణము, దృష్టాదృష్టఫలములలో దృష్టఫలమే స్వీకార్యము, సంయోగపృథక్త్వన్యాయము, శ్రుతిలింగవాక్యప్రకరణస్థానసమాఖ్యములలోఁ బూర్వ పూర్వబలీయస్త్వము, మంత్రార్థవాదములు విధిశేషము లనుట, ఉత్సర్గాపవాద, జాతేష్టి, రాత్రిసత్రి, పిండపితృయజ్ఞ (విశ్వజిత్), అపచ్ఛేద, శాఖాంతరాధికరణ, అతిదేశన్యాయాదులు, కృత్వాచింతావాదములే కాక, యుపాసనాపాదములోను, 'తదుక్తం' అని యున్న సూత్రములలోను, నితరస్థలములలోను, జైమినీయన్యాయములనే శ్రుత్యంతార్థవిచారమందుఁగూడ బాదరాయణులు స్వీకరించి తత్క్రతు, సంభవ, న్యాయాదులను, వాక్యద్వ్యర్థతాదోషాభావాదులను, ప్రదర్శించిరి.

ఆకృత్యధికరణానురోధముగ భాష్యములో శంకరులు శబ్దనిత్యమును సాధించినను, ఆనందగిరి రామానందులు, జాతివిశిష్టవ్యక్తియందే శక్తిగలదనిరి. కర్మమీమాంసా బ్రహ్మమీమాంసములు, భగవదుపవర్ష శబరుల కాలము నుండి చదువఁబడి శ్రుతిసమన్వయమునకుఁ, గర్మానుష్ఠానమునకు, బ్రహ్మజ్ఞానమునకుఁ, గడు సహాకారులుగానుండె. అయినను, వేద్యాంశములు, ఫలములు, వేఱువేఱుగానఁ బూర్వోత్తరమీమాంసములు భిన్నశాస్త్రములు గాని యేకశాస్త్రములోని భాగములుగావు. ఈరెండు, వేదములకుపాంగములని స్మృతులు చెప్పుచున్నవి. రానురాను బూర్వమీమాంసాన్యాసంగమును కుమారిలభట్టాచార్యులు, వారిశిష్యులగు ప్రభాకరులు, శబరభాష్యవార్తికాదిగ్రంథములఁ జేసి వృద్ధిపఱచిరి. గురుశిష్యు లిద్దఱకు ద్వేషముపచ్చి గురాశయమును శిష్యుఁడు ఖండింప, వారిమతములు వరుసఁగ భట్టగురుమతములని వాడఁబడియెను. శాబ్దబోధలో భాట్టులు, అభిహితాన్వయవాదమును, ప్రాభాకరులు కార్యాన్వితాభిధానమును, వేదాంతులన్వితాభిధానమును,స్వీకరించిరి. మీమాంసకుల యనుయాయులు, రాగద్వేషపిశాచగ్రస్తులయి, తుదకు శ్రుతిలోని 'ఆగ్నయేస్వాహా' లోనుగాఁగల దేవతాబోధకము

లగు చతుర్థ్యంతపదములే ఫలదాయకములుగాని, దేవ
తలు లేరనిరి. బాదరాయణులవలె జైమిని తనసూత్రము
లలో, ఆత్రేయ, ఐతిశాయన, కాముకాయన, కార్ష్ణా
జిని, బాదరాయణ, బాదరి, లావుకాయనులతో సంప్ర
తించి వారియభిప్రాయములను గూడ వ్రాసి, కొన్ని స్వీ
కరించి, యితరములను ఖండించిరి. జైమినిఋషికి వేదాం
తవాక్యములు కూడ క్రియాశేషములనియు, మంత్రార్థ
వాదములు స్వార్థవిధురములయి విధిస్తావకములు మాత్ర
మనియు, శ్రౌతకర్మవలనఁ గలిగిన యపూర్వమే ఫలము
నిచ్చుననియు, దేవతలకు విగ్రహము లేమిం జేసి, (అన్వా
రుహ్యవాదము నాశ్రయించి జైమినులు దేవతలకు
విగ్రహము లేదని వాదించిరి కాని, దేవతలు విగ్రహవంతుల
నియే వారియభిప్రాయము) యట్టిశక్తి వాసికి లేదనియు,
నైష్ఠికబ్రహ్మచర్యవానప్రస్థయత్యాశ్రమములు లేవని
యు, నర్చిరాదిమార్గమునఁ బోవు నుపాసకునకుఁ బ్రాప్య
ము కారణబ్రహ్మముగాని కార్యబ్రహ్మము కాదనియు,
ముక్తస్వరూప మపహతపాప్మాది గుణాష్టకవిశిష్టమని
యు, సగుణోపాసకుఁడు ముక్తదశయందు సంకల్పానుసా
రముగ దేహేంద్రియవిశిష్టుఁ డనియుఁ దలంపు. కాని
భగవద్బాదరాయణులకు వేదాంతములలో నున్నయుపా

వనాదివాక్యములుగానట్టి సిద్ధపరవాక్యములు క్రియాశేష ములు గాక కేవలబ్రహ్మబోధకములనియు, గుణవాదానువాదార్థవాదద్వయము స్వార్థవిధురమయినను, భూతార్థవాదములు, అట్టిమంత్రములు, స్వార్థపరములగుచు విధ్యంగము లగుననియుఁ, గర్మ ననుసరించి ఫలమునిచ్చు విగ్రహవత్త్వయిన దేవతకలదనియు, నా దేవత దేవతావ్యామిశ్రముగాని హార్దదహరశాండిల్యాదులగు నిర్గుణసగుణ బ్రహ్మవిద్యల నుపాసింపనగుననియు, సర్వచరాచరమందున్న యంతర్యామి, జీవులుచేయు కర్మానుగుణముగ ఫలమిచ్చుననియు, బ్రహ్మజ్ఞానైకవేద్యముగాక యుపాసకునిచేఁ బొందఁబడినది కార్యబ్రహ్మమే యను బాదరియభిమతముపాదేయమనియు, నైష్ఠికబ్రహ్మచర్యవానప్రస్థసన్యాసాశ్రమములు గార్హస్థ్యముకంటె వేఱుగనున్నవనియు, ఆసన్యాసమే బ్రహ్మనిష్ఠకు ముఖ్యావస్థయనియు, ముక్తస్వరూపము బద్ధదృష్టిచే గుణాష్టకవిశిష్టమనియు, పరమార్థదృష్టిచేచిన్మాత్రమనియు,సగుణోపాసకుఁడు ముక్తదశలో సంకల్పానుసారముగ దేహేంద్రియములను గలిగియుండవచ్చును, లేదా లేకుండవచ్చుననియు, తలంపు. ఈయుభయులకు బ్రహ్మ, సగుణ నిర్గుణరూపములు కలవాఁడని, శ్రుతులు చెప్పుచున్న వని తలంపు.అపచ్ఛేదన్యా

యానుసారముగ శంకరాచార్యులు సగుణబ్రహ్మకంటె నిర్గుణబ్రహ్మమే యెక్కువ యని భాష్యాదులలో స్థాపించిరి. ఈయుభయఋషులు శ్రౌతధర్మాచరణమందు వేదమందున్నవిధివాక్యములే ప్రమాణములని యభిప్రాయులయిరి.(జై. 1-1-5-అ). బాదరాయణు లంగీకరించి నంతవఱకు శంకరాచార్యులుకూడ జైమిని న్యాయముల నంగీకరించియే సూత్రభాష్యాదులను రచియించిరిగాని రామానుజాచార్యులు 27 మీమాంసాధికరణములకు వ్యతిరేకముగ భాష్యముఁ గావించిరని సంప్రదాయవేత్తల యాశయము. మధ్వాచార్యులు పూర్వమీమాంసాధికరణసూచకమగు "తదుక్తం" అను పదముగల వ్యాససూత్రములకు వేఱుగ టీక వ్రాసిరి. ఆనందమయాధికరణభాష్యములోని "అభ్యాస" అనుపదమునకు దాని లక్షణభిన్నముగ వ్యాఖ్యఁజేసిరని సుధాకారులె యెప్పి యున్నారు.

ప్రసంగసంగతి, నీయధ్యాయ తృతీయపాదమందు దేవతలకు విగ్రహాదులు కలవా యను సంగతియు, దేవతలకు, శూద్రులకు, వేదోక్తకర్మోపాసనాజ్ఞానములు కలవాయను సంగతియు, వేదనిత్యత్వము, సృష్టిక్రమము, విచారింపఁబడినవి. బ్రహ్మజ్ఞానమందును దదుపాసనంబు

నందును మనుష్యులకు మాత్రమే కాక దేవతలకుఁగూడ నధికారము (యోగ్యత) కలదు. దేవతలు తైజసశరీర ధారులు, కర్మదేవతలు, ఆజానజాన దేవతలు, నని రెండు తెఱంగులు.

28. దేవతలు.

కర్మదేవతలు భూలోకమున మానవుల యియుండి యజ్ఞదానాది సత్కర్మముల ఫలాభిలాషతో నాచరించుటచే స్వర్గలోకమునకుఁబోయి యచ్చటనున్న యితరదేవతలతో సమానమయిన దేహములనుబొంది, వారికంటెఁగొంచెముతక్కువభోగము ననుభవించువారు. ఆజానజాన (స్వాభావిక) దేవతలు జన్మప్రభృతి దేవతలుగఁ బుట్టినవారు. పూర్వకల్ప (సృష్టి) మందు మానవులుగనుండి, యాకల్పమునందు దేవతలనుగూర్చి సత్కర్మోపాసనలను జేసి, వారి యనుగ్రహముచే నీకల్పమందు వారి సమాననామరూపములతో దేవతలుగఁబుట్టి, లోకపాలనముఁ జేయువారు. వీరిలో నాధికారికులు చంద్రసూర్యేంద్రాదులు. ఈ దేవతలకింద్రియాదులు, శాస్త్రజ్ఞానము, కర్మఫలేచ్ఛ, లేనందున, జ్ఞానోపాసనాకర్మముల ననుష్ఠింప యోగ్యత లేదని కొందఱనుదురు. వేదమంత్రము మాత్రమే, దేవతయైనందున, హవిర్భోగము, నైశ్వర్యముఁ, బ్రసన్నత్వము,

ఫలదాతృత్వముఁ గూడ దేవతలకు లేదనుచున్నారు. ఈ వాదము ధర్మమీమాంసాశాస్త్రప్రవర్తకులగు జైమిని ఋషుల కిష్టము లేకపోయినను, వారి యనుయాయుల లోఁ గొందఱ కిష్టము. కాని యిది ప్రమాణవిరుద్ధము. ఇంద్రాది దేవతలు విగ్రహవంతులనియు, నశ్వమేధాది యాగములు చేసినట్లును, బ్రహ్మవిద్యనుపదేశము పొంది యితరుల కుపదేశించినట్లు, ననేకశ్రుతిస్మృతీతిహాస పురాణములందుఁ గన్పట్టుచున్నది. శిల్పశాస్త్రకారులును శ్రుత్యాదులలోనున్నప్రకార మింద్రాది దేవతల విగ్రహములు చెక్కుచున్నారు. వేదములలోని విధివచనములలో దేవతలకు విగ్రహాదులు చెప్పఁబడకున్నను, విధివాక్యములకు బలకరములగు మంత్రార్థవాదములలో నవి చెప్పఁబడినందున, నవి గ్రాహ్యములు. కావున వారికి శరీరాదులు, ఉత్తమఫలాభిలాష, కలవు. కాన నుత్తమకర్మములందును దహరాదిసగుణబ్రహ్మోపాసన మందును, శ్రవణాదిసాధ్యమగు నిర్గుణ బ్రహ్మజ్ఞానమందును, దేవతలకు నిరభ్యంతరముగ యోగ్యత కలదు. మఱియు, వారిలోఁగూడ మనుష్యులలోవలెఁ జాతుర్వర్ణ్య విభాగము గలదు. కనుకనే బృహస్పతి ప్రభృతులు బ్రాహ్మణులనియు, ఇంద్రవరుణాదులు క్షత్రియులనియు, మరు

త్తులు వైశ్యులనియు, గంధర్వాదులు శూద్రులనియు, శ్రుతులం దచ్చటచ్చటఁ జెప్పఁబడియున్నది. జ్యోతిశ్శాస్త్రముగూడ దీనిననుకరించుచున్నది. బ్రాహ్మణత్వాదిజాతి, యాయాజీవులయొక్క యదృష్ట (పూర్వకృతపుణ్యపాప) విశేషముకాని, మనుష్యత్వాదిజాతి వంటిది కాదు. ఒక జీవుఁడు బ్రాహ్మణ దంపతులకుఁ బుట్టినచో బ్రాహ్మణుఁడని వ్యవహరింపఁబడుచున్నాఁడు. అటులే క్షత్రియ వైశ్య శూద్రులు, కొన్ని హేతువులచేఁ దమజాతిని మాఱ్చుకొనినట్లు ప్రమాణములు గలవు. విశ్వామిత్రుఁడు, దేవాపి, రాజకులమందుదయించి రాజ్యము వదలి రాజర్షులయి, తపోమహిమచే బ్రహ్మర్షులయినట్లు భారతము చెప్పుచున్నదిగద. కనుక బ్రాహ్మణత్వ మనునది కేవలము జన్మమువలన గలిగినది గాక, సత్కర్మములవలనఁగూడఁ గలుగవచ్చు ననుటకు నిదర్శనములు గలవు. అటులే దేవతలుకూడ బ్రాహ్మణాదిదంపతులకు జన్మింపకున్న, నదృష్టరూపబ్రాహ్మణత్వాది జాతి కలిగియుండనచ్చును. ఇందులకుఁ బ్రమాణములు భగవద్గీతలు, భారత భాగవతములు, దేవతాధికరణముపై శ్రీభాష్యవ్యాఖ్య (శ్రుతప్రకాశాచార్యకృతము), దానిలో నుదాహృతములగు శ్రుతి న్యాయాదులు.—

శూద్రులు మనుష్యజాతివారైనను, వేదోక్తోపనయనాది సంస్కారములు వారికి లేవు గాన, వేదోక్తకర్మోపాసనాజ్ఞానములందు వారికధికారము లేదని సూత్రకారులు భాష్యకారులు నిర్ణయించిరి. కాని యిది సామాన్యనియమము.—విదురసూతాదులగు సిద్ధుల కిది వర్తింపదని శంకరాభిప్రాయము.—మఱియు సంవర్గవిద్య శూద్రున కుపదేశింపఁబడినట్లు ఛాందోగ్యోపనిషత్తులో నున్నదిగాని, దానియందు మాత్ర మధికార ముండవచ్చునేమో యని శంకరులు వ్రాసి, సూత్రకారులు మాత్రము శూద్రశబ్దమునకు రూఢి పరిత్యజించి యోగము నంగీకరించి రని వ్రాసిరి. ఛాందోగ్యములో సత్యకామజాబాలునియొక్క జాతి సత్యము పలుకుటవలన బ్రాహ్మణజాతి యని నిర్ణయింపఁబడినది. అది, జాతి విభాగము గుణకర్మములవలనఁ గలుగునను గీతావాక్యమును బలపఱుచుచున్నది. కాని యేకారణముచేతనో గుణకర్మములకంటె జాతియే ప్రకృత వర్ణవిభాగమున కాధారము. పంచాక్షరీ నారాయణాష్టాక్షరీ మంత్రములు వేదోక్తములయినను, అవి యాచండాలాంతము నుపదేశింపఁబడుచున్నవి. భగవద్గీతా సూతసంహితాదులలో శ్రుతుల విచారము మెండుగనున్నది.

28. (అ) శూద్రులు.

అవి స్త్రీశూద్రద్విజబంధువులకుఁగూడ నుపాదేయములు.

వేదకాలములోనున్న నరులు పంచజనులని (Fifth Race) ఋగ్వేదములోనున్నది. వేదము సృష్టిమొదలు ప్రళయమువఱకునుండు నాకాశమువలె సాపేక్షిక నిత్యముకాని, యీశ్వరుని వలె సర్వదా నిత్యము కాదు. వేదశబ్దము నిత్యముకాని, వైయాకరణులు చెప్పుస్ఫోటము నిత్యముగాదనికూడశంకరులు శ్రుతియుక్తిపుంజములతో స్థాపించిరి. ఇది రామానుజమధ్వాదులకుఁగూడ సమ్మతమే. ప్రతిసృష్టిలోను వేదము శిష్టులచేఁ దిరిగి వ్యాపింపఁజేయఁబడుననియుఁ,బ్రతిద్వాపరాంతమున వ్యాసులచే విభజనము చేయఁబడుననియుఁ బురాణాదిప్రసిద్ధము. "యుగాంతేంతర్హితాన్ వేదాన్ సేతిహాసాన్ మహర్షయః, లేభిరేతపసాపూర్వం అనుజ్ఞాతాః స్వయంభువా" అను భారతశ్లోకము నరయనగు. వేదార్థము సనాతనమనియు, దానిని బోధించుశబ్దము సాపేక్షికనిత్యమనియుఁ దేలును. ఇప్పుడుప్రచారములోనున్న వేదములు 5000 సంవత్సరములక్రిందట వ్యాసులచే విభజనచేయఁబడినవి. అంతకుఁ బూర్వమెటులనున్నవో తెలియదు. పూర్వయుగములలోనున్న గ్రంథము లిప్పుడు లేవు. మఱియు శబ్దము నిత్యమనిన, ఆకృతిలేకజాతి (archetypes)ని బోధించునది నిత్యముగాని వ్యక్తినిబో

29. వేదనిత్యత్వము.

ధించునది కాదని శంకరమతము.

మనువులు, దేవతలు, ఋషులు, ప్రతికల్పమునందు సమాననామరూపములతోఁ బుట్టి పూర్వకల్పమునందలి, మను, చంద్ర, వ్యాసాది, నామరూపధారులై జగద్వ్యాపారముఁ జేయుచుండిరని చెప్పితిమిగదా! వీరందఱు జీవన్ముక్తులయిన యాధికారికపురుషులు, వీరిచేఁ జేయఁబడు సృష్టిక్రమము సూక్ష్మముగ విచారింపఁబడును. వేదములను నమ్మ హిందూమతస్థు లందఱుఁ బ్రపంచముయొక్క సృష్టిప్రళయములకు, మొదలుగాని, తుదిగాని లేక, నియతమగు కాలము గలవియై యనాదులుగ నున్నవని నమ్ముదురు.

30. సృష్టిక్రమము.

హిరణ్యగర్భుఁడగు బ్రహ్మయాజ్ఞవలనఁ బ్రపంచసృష్టి కలుగును. దానికాలము మహాకల్పమనఁబడును. బ్రహ్మమానప్రకార మది నూఱేండ్లు. పిదప నంతే (నూఱేండ్ల) కాలము ప్రపంచము నాశము నొందియుండును. దానిని మహాప్రళయమందురు. బ్రహ్మమున కొకదినము అవాంతర కల్పమనియు, నొకరాత్రి యవాంతరప్రళయమనియుఁ, జెప్పఁబడును. ఒకదినము 14 మనువులకాలము. ఒక మనువు కాలము వఱకు సప్తఋషులు, దేవతాదులు, నుందురు. ఒక మనువుకాలము మన్వంతర మనఁబడును. దాని కాలము

71 మహాయుగములు. ఒక మహాయుగము కృత, త్రేత, ద్వాపర,కలియుగముల కాలము. వేయి మహాయుగములు బ్రహ్మమున కొకదినము. వీని వివరములు పురాణములలో విశేషముగ నున్నవి. మహాసృష్టి ప్రళయములలోనే నియమము లుండునో, యా నియమములే యవాంతరసృష్టి లయములలోను మన్వంతరములందును, నుండును.ప్రళయములోఁ బ్రపంచము సర్వనాశమై, శూన్యముగాక దాని బీజములగు వాసనలు లేక సంస్కారములు, నిల్చి యుండి మిగిలిన సృష్టిలోఁ బెరిగి వృద్ధినొందును. పూర్వ సృష్టికంటెఁ బరసృష్టి యెక్కువ విశేషములు కలదిగ నుండును. హిరణ్యగర్భాదులగు నీశ్వరులు పరమేశ్వ రానుగ్రహముచేఁ బూర్వసృష్టి వ్యవహారమును నిద్రనుండి లేచినవానివలె జ్ఞప్తికిఁ దెచ్చుకొని, క్రొత్తకల్పములోని సృష్టినిఁ జేయుదురు. పూర్వకల్పములో లోకసంరక్షణము కొఱకు జీవులు విశేషముగఁ గర్మోపాసనములు చేసినచో నీశ్వరానుగ్రహమున నీకల్పములో సృష్టిస్థితిలయకర్త లుగ జన్మింతురు. కృష్ణయజుర్వేద తృతీయాష్టక ప్రథమ పాఠక చతుర్థ పంచమ షష్ఠానువాకములలో "అగ్నిర్వా అకామయత" ఇత్యాది నక్షత్రేష్టి ప్రకరణములో నీవిష యము స్ఫుటముగ వివరింపఁబడియున్నది. ఈ కల్పములో

నగ్ని మొదలు విష్ణువఱకు నుండు 37 నామరూపములు గల దేవతలు పూర్వకల్పమునందు నున్న యాయా పేరులాయాయాకారములుగల దేవతల యధికారములను గోరి వారివలెఁ దామును బరోపకారమును జేయవలయునను దృఢసంకల్పములతో, నాయగ్న్యాది దేవతలను గూర్చి యుత్కృష్టకర్మోపాసనములను జేయఁగా నీకల్పములో నాయాదేవతలనామములు రూపములు పదవులుఁ గలిగెనని స్పష్టముగ శ్రుతి చెప్పుచున్నది. వీరి నామములు ముందు వివరింపఁబడును. బృహదారణ్యక ప్రథమాధ్యాయ చతుర్థ బ్రాహ్మణప్రథమానువాకము కూడ నీ విషయమును జెప్పుచున్నది. వీరంద ఱాధికారిక దేవతలయి, జగద్వ్యాపారమునందుఁ బరమేశ్వరునకు సహాయము చేయుచున్నారు. అట్లే పూర్వకల్పములలోఁ జేసిన కర్మజ్ఞానములచే, ఋషులు వేదకాండములను గనిపెట్టి శిష్యులకు బోధచేసి, ధర్మాధర్మములనుఁ బ్రవర్తింపఁ జేయుచున్నారు. వీరిని కాండఋషు లనుదురు. పూర్వకల్పపు విద్యను, ననుభవమును, నుత్తరకల్పమునందలి ప్రజలకుఁ గఱపుటకుఁ గొందఱు మహాపురుషులను బరమేశ్వరుఁడు నియమించుననియు, వీరిపేరు శిష్టులనియు, మత్స్యపురాణములో నున్నది. వారే మనువులుగను,

మహర్షులుగను, దేవతలుగను, పితృదేవతలుగను, ననేక పర్యాయములుపుట్టి, తమవిద్యానుభవములను, ప్రపంచ ముచేయుచు,లోకరక్షణముఁ జేయుచున్నారు. ఈమన్వంతరములోఁ బ్రజాపాలనాధికారి, వైవస్వతమనువు, జ్ఞానోపదేష్ట, సనత్కుమారుఁడు. ఈకలియుగమందు జ్ఞానోపదేష్ట, మైత్రేయమహర్షి. వీరిని బోధిసత్వుఁడని బౌద్ధులనుదురు, క్రీస్తువుఁడని క్రీస్తవులందురు. ఈయాధికారికుల విశేషములు మూఁడవ యధ్యాయవు మూఁడవ పాదమునందు వివరింపఁబడును. ఇప్పటికాలపు మనవంటివారికి దేవత లగపడకపోయినను, వ్యాసులు మొదలగు మహర్షులు వారితోఁ బ్రత్యక్షమున వ్యవహరించినట్లు, స్మృతులయందున్నది. ధర్మోత్కర్ష వశమున నిప్పటికి నట్టి మహనీయులదర్శనానుగ్రహములకుఁ బాత్రులగువారు విరళముగ నున్నారు. స్వాధ్యాయమువలన నిష్టదేవతాప్రాప్తి కలుగుననియు, బ్రహ్మోపాసనాయోగానుష్ఠానములచే నణిమాద్యైశ్వర్యములు ప్రాప్తము లగుననియు, యోగశాస్త్రములు, శ్రుతులు, బోధింపఁగా వానిని నిరాకరించుట సాహసమాత్రము. మంత్రబ్రాహ్మణాత్మకమగు వేదరూపము నెఱుఁగు ఋష్యాదుల సామర్థ్యము మనశక్తి

వంటిదికాదు కదా. కావున వారిమాహాత్మ్యమును బోధించు నితిహాసపురాణములు వేదమూలములు.

## ప్రథమాధ్యాయము.

క. స్పష్టేశ్వరలింగతతిన్
స్పష్టేతరసగుణలింగ సంఘమ్మును న
స్పష్టాత్మనిర్గుణోక్తులఁ
గ్లిష్టాజాదికపదములఁ గీర్తించె నొగిన్.

హరిః ఓం.

శ్రీగురుభ్యోనమః.

# బ్రహ్మసూత్రసారము.

యంశైవాః సముపాసతే శివఇతి,
బ్రహ్మేతి వేదాంతినః,
బౌద్ధాబుద్ధ ఇతి, ప్రమాణపటవః
కర్తేతి నైయాయికాః,
అర్హన్నిత్యథజైనశాసనరతాః,
కర్మేతి మీమాంసకాః,
సోయంవో విదధాతువాంఛితఫలం
త్రైలోక్యనాథో హరిః.

## రెండవ అధ్యాయము

### అవిరోధాధ్యాయము.

### మొదటి పాదము.

సోదరులారా !

రెండవ అధ్యాయ మవిరోధాధ్యాయమనఁబడు. దీనియందు పూర్వాధ్యాయగత శ్రుతి సమన్వయమునకు

సాంఖ్యాదిశాస్త్రాంతరములలో విరోధము లేదనియు, వేదాంతవాక్యములకుఁ బరస్పరవిరోధము లేదనియుఁ జెప్పఁబడినది. మొదటిపాదమందు సాంఖ్యయోగాదిశాస్త్రములలోని వాక్యములు, ఆశాస్త్రములందుఁ జెప్పఁబడిన యుక్తులు, దుర్బలము లైనందున వానిచేత వేదాంతసమన్వయము బాధింపఁబడదని ప్రతిపాదింపఁబడినది.

31. అనుక్రమణిక.

32. సాంఖ్యయోగవిశేషములు.

శ్రుత్యర్థము ననుసరించుమన్వాదిస్మృతులను శ్రుత్యర్థనిర్ణయమునకై సహాయపడుపవలయునుగాని, శ్రుతివిరుద్ధములగు కపిలాదిస్మృతుల నందునకు నుపయోగింపఁగూడదు. కపిలమహర్షి ప్రభృతులు సాంఖ్యశాస్త్రమునకు, హిరణ్యగర్భాదులు యోగశాస్త్రమునకు, ప్రవర్తకులు. వారు శిష్టులు. వారి మతముల నసితదేవలపతంజలులను ఋషులు గ్రహించిరి. వారు ప్రధానము జగత్కారణమనియు, అది అనుమానగమ్య మనియుఁ జెప్పుదురు. అది వేదాంతులకు సమ్మతముగాదని ప్రథమాధ్యాయములోఁ జెప్పఁబడినది. సాంఖ్యతత్త్వవిచారముచేతనేగాని, లేక యోగాభ్యాసముచేతనే గాని, జీవు

నకు మోక్షముగలుగు నను నుడువును, జీవు లనేకు లను నుడువును, ఆత్మైక్యజ్ఞానము వలననే మోక్షము గలుగునను వేదాంతవాక్యములకు విరోధములు గాన నుపేక్షణీయములు. పురుషుఁడగు జీవుఁడు, అసంగుఁడు, విశుద్ధుఁడు, నిర్గుణుఁడు అను సాంఖ్యయోగులయభిప్రాయ మును, అష్టాంగయోగాభ్యాసమును, వేదాంతులకు గ్రాహ్యములు. యోగమునకు ముఖ్యార్థము సమాధి. అదియే నిరోధమని భగవద్గీతలలోను, సంరాధ మని బ్రహ్మసూత్రములలోను, జీవాత్మ పరమాత్మ సంయోగ మని యాజ్ఞవల్క్యయోగశాస్త్రములోను, జెప్పఁబడి నది. అదియే సాధ్యము, దానియందే చిత్తవృత్తు లడ్డగిం పఁబడి జీవబ్రహ్మములకు నైక్యసాక్షాత్కారము గలు గును. దానికి ధారణాధ్యానము లంతరంగసాధనములు, యమాది ప్రత్యాహారపంచకము బహిరంగసాధనము. యోగశాస్త్రములోఁ జెప్పఁబడిన వీని స్వరూపములు, విధానములు, ఫలములు, వేదాంతులచే నంగీకృతములు. శమాది సంపత్తిగలిగి యమాదిమైత్ర్యాద్యభ్యాసముఁచేసి వేదాంతవాక్యములను సద్గురువునొద్ద శ్రవణముచేసి మన న నిదిధ్యాసనానంతరము బ్రహ్మాత్మైక్యదర్శనము సమా ధిలోఁగలుగునని శ్రీకృష్ణులు, వేదాంతములు,సూత్రములు,

భాష్యటీకాకారులు, పలుమారు సెలవిచ్చిరి. శ్రవణ మననములనే యోగులు ధారణమనియు, నిదిధ్యాసమునే ధ్యానమనియు,దర్శనమునే సమాధియనియు నందురు. పదములే భేదములుగాని అర్థమొక్కటియె. యోగమిట్లద్వైతమునకుఁ గడు నుపకారి.

33. సత్కార్యవాదము.

సాంఖ్యుల కభిమతమగు సత్కార్యవాదముగూడ వేదాంతులచే నంగీకృతము. కార్యము కారణమందు (కారణస్వరూపముగ) సూక్ష్మరూపముగనుండి కార్యార్థులయిన జనులచేఁ జేయఁబడు వ్యాపారములచే వ్యక్తమగును. పాలలోఁ బెరుగు సూక్ష్మరూపముగనుండి, పెరుగును గోరువారిచేఁ జేయఁబడు (చేమిరి) తోడుఁబెట్టుట యను వ్యాపారముచే నేర్పడుచున్నది. ఇట్లే కుండ మట్టియందు సూక్ష్మరూపముగనుండి, కుమ్మరిచేఁ జేయఁబడు వ్యాపారముచేఁ గుండగ నగపడుచున్నది. ఆపెరుగును, గుండయుఁ, బాలయందును మట్టియందును లేనిచో, జనుల వ్యాపారముచే నవి యెట్లు పుట్టును? అవి పుట్టునంటిరా? మట్టిలోనుండి పెరుగు పుట్టవలయును. పాలలోనుండి కుండ పుట్టవలయును. అట్లు పుట్టుట

తార్కికులు కారణములోఁ గార్యము లేకయె క్రొత్తగాఁ బుట్టునని యెదరు. అట్లయినచోఁ బాలలోఁ గుండ లేనట్లె పెరుగుకూడ లేదు గానఁ బాలలోనుండి పెరుగే పుట్టవలయును, మట్టిలోనుండి కుండయే పుట్టవలయును, అను నియమము లేకపోవును. పాలలోఁ బెరుగును బుట్టించు శక్తియు, మట్టిలోఁ గుండను బుట్టించుశక్తియుఁ గలదని తార్కికు లనియెదరు. ఆశక్తియే కార్యమని సత్కార్యవాదులగు సాంఖ్యయోగాద్వైతవిశిష్టాద్వైతుల యభిప్రాయము. కార్యము "కారణాత్మనా" కారణమం దున్నదని యద్వైతులును, కార్యము సూక్ష్మరూపమునఁ గారణమందున్నదని సాంఖ్యులును, అనుదురు. మాటమాత్రము భేదముగాని, అర్థమొకటియె.

కార్యకారణములకు స్వభావమున భేదమున్నను, కార్యకారణభావము గూడఁగలదు గదా? దృష్టాంతము:-

34. పరిణామ వాదము.

పేఁడ జడము, తేలు చేతనము, అయినను దానిలోనుండి తేలు పుట్టుచున్నది. పట్టుదారములకు, వానిలోఁ బుట్టుపురుగులకు,నిదియే న్యాయము. కాన, అచేతనము వలనఁ జేతనము పుట్టుచున్నది. మఱియు, చేతనమువలన

నచేతనముగూడఁ బుట్టుచున్నది. మన దేహములోనుండి కేవలజడములగు గోళ్లు, వెండ్రుకలు పుట్టుచున్నవి. సాలెపురుగు నోటిలోనుండి దారములు పుట్టుచున్నవి. కనుక సాంఖ్యకాణాదులు చెప్పు జడములగు ప్రధానపరమాణువులవలన జడప్రపంచము పుట్టును, అను నియమము లేదు. చైతన్యఖనియగు బ్రహ్మమువలన, అచేతనరూపమగు ప్రపంచము పుట్టవచ్చునను యుక్తి సయుక్తికముగను, ననుభవసిద్ధముగను, నున్నది. కార్యకారణములకు నభేదమున్నను, కార్యములలో నొకదానికంటె మఱియొకటి వేఱుగ నుండవచ్చును. దృష్టాంతము:—మట్టివలనఁ బుట్టినకుండయు, మూఁకుడు మొదలయినవియు, మట్టికంటె భిన్నములు కాకపోయినను, పరస్పరము భిన్నములే గదా. అట్లే కారణమైనబ్రహ్మమునకును, కార్యములయిన భోక్తృ (సుఖదుఃఖముల ననుభవించుజీవుఁడు) భోగ్యములకు (సకలజడవస్తువులు, వానివలన గలుగు సుఖదుఃఖాదులు)ను, అభేదము కలిగియున్నను, భోక్తృ, భోగ్యములొండొరులు భిన్నములుగా నుండవచ్చును. దృ:—సముద్రమందుఁ బుట్టినబుగ్గలు, అలలు, సముద్రతత్త్వముకంటె భిన్నతత్త్వములు కాకపోయినను, అనఁగా జలవికారములయినను, బుగ్గలలకంటె వేఱుగనున్నవి కదా. ప్రపం

చము బ్రహ్మముయొక్క పరిణామమని చెప్పెడువారి సమాధానముఁ జెప్పుదురు. ఈపరిణామవాదము సాంఖ్య యోగ విశిష్టాద్వైతులకు సమ్మతము. అద్వైతులకు పాసనాకాండము ప్రతిపాదించునపుడు సమ్మతము. అనఁగా మాయతోఁ గూడిన బ్రహ్మము (సగుణబ్రహ్మము) ప్రపంచమునకుపాదానకారణ మని చెప్పునపు డీవాదము సమ్మతము. కారణము తనస్వరూపముమారి కార్యమగుట పరిణామమని యిదివఱలోనే చెప్పియుంటిమి. దీనిని భోక్త్రధికరణమందు సూత్రకారులు నుడివిరని శంకరాభిప్రాయము. ద్రమిడరామానుజులు భిన్నముగ దానికి వ్యాఖ్యఁ జేసిరి.

ఇఁకను గారణము, కారణస్వరూపము మారకయే కార్యరూపముగ మారినట్లగపడుట వివర్తమనఁబడును.

35. వివర వాదము.

నిర్గుణబ్రహ్మము జగత్కారణమని చెప్పునప్పుడు భోక్తృ, భోగ్యప్రపంచము బ్రహ్మముకంటె వేఱుగలేదు. ముత్యపుఁజిప్ప భ్రమచేత వెండివలెఁ గనఁబడినట్లు బ్రహ్మమే అజ్ఞానముచేఁ బ్రపంచముగఁ గనఁబడుచున్నది. కావున బ్రహ్మమే సత్యము. ప్రపంచము, మిథ్యలేక అనిర్వచనీయము,

కాని,బౌద్ధులలోని శూన్యవాదులు చెప్పుకుందేటికొమ్ము వలె తుచ్ఛముకాదు. సత్యమన మూడుకాలములయందు దేనిచేతను బాధింపఁబడక యుండునది. మిథ్య, లేక అనిర్వచనీయమనగా, ఇదియని యెదుటనున్నట్లగపడి, విమర్శింపఁగా లేకపోవునది. ఎండమావులు,శుక్తిరజతము,రజ్జుసర్పము, ఇందులకుదాహరణములు. భ్రమకాలములో నీరుగాను, వెండిగాను, పాముగాను గనఁబడినను, విమర్శమీఁద భ్రమనివారణ కాఁగా,ఆనీరుమొదలయినవి లేనివైతోఁచును. అట్లె ప్రపంచముఁగూడ వ్యవహారకాలమునందు గనఁబడుచున్నప్పటికి శ్రుతియుక్త్యనుభవములచే విమర్శింపఁగా బ్రహ్మాత్మైక్యజ్ఞాన ముదయించినతోడనే బ్రహ్మముకంటె వేఱుగాఁ గనఁబడదు. వామదేవ ప్రహ్లాద నారదాదుల చరిత్రము లిందులకు దృష్టాంతములు. ఇత్యాదిహేతువులను బురస్కరించి ప్రపంచము మిథ్యయనుట యద్వైతుల సిద్ధాంతము. దీనినే వివర్తోపాదానమనుదురు. దీని నారంభణాధికరణాదులందు సూత్రకారులు నుడివిరి. ఈరెండువాదముల విశేషములు 27 వ పేరాలోఁ జూడనగు.

విశిష్టాద్వైతప్రకారము, ప్రళయకాలములో బ్రహ్మమును విడువకుండ సూక్ష్మములగుచిత్తు,అచిత్తను ప్రకృతి,

**36. విశిష్టాద్వైత పరిణామ వాదవిశేషములు.**

శరీరముగ నుండును. సృష్టికాలములో సూక్ష్మచిత్తునకు గుణములు మాత్రము ప్రకాశితములగునుగాని, స్వరూపమగు చైతన్యమునకు మార్పులేదు. అచిత్తగు ప్రకృతికి సృష్ట్యవస్థలో స్వరూపగుణములుంగూడ మార్పునుఁబొందును. సృష్టికాలములోఁగూడ స్థూలచిదచిత్తులు బ్రహ్మమునకు శరీరముగ నుండును. బ్రహ్మముయొక్క సూక్ష్మశరీరము, స్థూలశరీరముగ సృష్టికాలములో మారుటయేపరిణామము. ఒకయవస్థలోనుండి రెండవయవస్థకు మారునప్పుడు శరీరము సంకోచమునుండి వికాసమును బొందును, గనుక శరీరముగల బ్రహ్మముగూడఁ బరిణమించుచున్నాఁడని చెప్పుదురేగాని నిజముగా బ్రహ్మస్వరూపముగాని గుణములుగాని ప్రపంచాకారముగ మారుటలేదు. సూక్ష్మముగా విచారింపఁగా దీనికిని, అద్వైతుల వివర్తవాదమునకును, భేదము లేనట్లు తోఁచును.

**37. హితాహిత కార్యసృష్టి.**

బ్రహ్మస్వరూపము జీవుఁడేయని శాస్త్రము చెప్పుచున్నందునను, అట్టి బ్రహ్మము జగత్సృష్టినిఁ జేయునపుడు దనకు హితమయినవస్తువులనే సృజింపవలయునుగాని, యహితవస్తువులను బుట్టింపఁగూడదు. లోకములో

సహితవస్తువులుగూడ నున్నవి. కావున బ్రహ్మము జగత్కారణము కానేరఁడని మరియొకయాక్షేపణము చేయుదురు. దానికిబ్రత్యుత్తరమేమన:—జగత్కారణమయిన బ్రహ్మము జీవునకంటె భిన్నుఁడుగాన చిత్రసృష్టి యుండవచ్చును. సృష్టి జీవబ్రహ్మైక్యదశలోఁ జెప్పఁబడినది కాదు. ప్రపంచమునకు బ్రహ్మమునకుఁ గార్యకారణభావము, అజ్ఞానదశలోఁ జెప్పఁబడినది. జ్ఞానదశలో జెప్పఁబడలేదు.

38. సృష్టిసామగ్రి యొక్క అనావశ్యకత.

దేవతలు, ఋషులు, యోగులు, సగుణమూర్తినిఁ బొందినవా రీశ్వరప్రసాదమువలనఁ గలిగిన సిద్ధిచే నితర సహాయము లేకయే, కేవల మనస్సంకల్పముచేత ననేకవిధపదార్థములను సృజించుసామర్థ్యము కలిగియుండఁగా నిత్యసిద్ధుఁడయిన పరమేశ్వరున కట్టి సామర్థ్యముండుట చిత్రముకాదు. నిర్గుణబ్రహ్మము నిరవయవమైనను ఒకభాగముతో జగద్రూపముగ నుండుటకు మఱియొక భాగముతో స్వరూపముగ నుండుటకు సామర్థ్యము కలదని పురుషసూక్తాదిశ్రుతులు చెప్పుచున్నవి.విద్యచేఁ గేవలబ్రహ్మముగాను,అవిద్యచేఁ బ్రపంచము

గను, బ్రహ్మము కన్పట్టును గాన నిరవయవశ్రుతి జ్ఞానవిషయముఁగను, సప్రపంచశ్రుతి యవిద్యావిషయముఁగను, వ్యవస్థ చేసికొన్నచో రెండుశ్రుతులకు విరోధ ముండనేరదు. ఆత్మస్వప్నమం దేకరూపముగనున్నను, అనేకరూపములుగ భాసించుచున్నాఁడు గదా. అనఁగా, అవిద్యావికారమగు నిద్రాదోషముచే నాత్మయే యనేక రూపములుగ నగపడుచున్నట్లు బ్రహ్మ మజ్ఞానముచే ననేకవిధములుగ భాసించుచున్నాఁడు. ఇదియే మాయావాదము. దీనిని "ఆత్మని చైవం విచిత్రాశ్చహి" యనుసూత్రము సూచించుచున్నది. సకల శక్తులుగల యీశ్వరుఁడు సాధనములగు శరీరేంద్రియాదులు లేకయే సృష్టినిఁ జేయఁగలఁడు. సూక్ష్మచిదచిద్వస్తువు లేక, స్థూలచిదచిద్వస్తువును బ్రహ్మముకూడఁ జేయలేఁడను విశిష్టాద్వైతములో నీదోషము సంభవించునేమో. ఆసృష్టివలనఁ దనకొక ప్రయోజనము కలుగవలెనను నిచ్ఛ లేనివాఁడయ్యును బరోపకారార్థము లీలగా సృష్టిఁ జేయుచున్నాఁడు. లేదా జీవులయందు నీశ్వరునకుఁగల దయయే సృష్టికి హేతువు. ఇట్లు భాగవతములో బ్రహ్మ నారదున కుపదేశించెను. సృష్టి,జీవుల పుణ్యపాపకర్మముల ననుసరించియున్నందున, నీశ్వరునకు దానివలన విషమత్వము

(ఒకరియం దనుగ్రహము, మఱియొకరియందుఁ గోపము), నిర్దయత్వము (అనఁగా నొకరిని సుఖింపఁజేయుట మఱియొకరిని దుఃఖింపఁజేయుట), కలుగనేరవు. జీవులకుఁ గర్మ మనాదిగనున్నందునను, సృష్టి యనాదిగనుకను, ప్రథమసృష్టి యనునదియే లేనందునను, వైషమ్యాది దోషము లీశ్వరునం దెప్పటికిని సంభవింపవు. మఱియు నఘటనాఘటన పటీయసియగు విచిత్రమాయను స్వాధీనమందుంచుకొన్న పరమేశ్వరుఁడు జగత్కారణమని చెప్పు వేదాంతులకే యుక్తివిరోధములుం గలుగనేరవు.

## రెండవ పాదము.

రెండవపాదమందు సాంఖ్య, యోగ, న్యాయ, బౌద్ధ, జైన, పాశుపత, పాంచరాత్రశాస్త్రములలోనున్న విషయములలోఁ గొన్ని యంశములు సయుక్తికముగ లేనందునను, గొన్ని యుక్తులు పరస్పరవిరుద్ధము లయినందునను, నవి గ్రాహ్యములు గావనియు, ఇతరాంశములు పాదేయములనియుఁ, జెప్పఁబడినవి. వేదోక్తసిద్ధాంతమందు, శ్రోతల విశ్వాస

39. అనుక్రమణిక.

దృఢీకరణార్థమై, సాంఖ్యాదిమతములందుఁ గలదోష ములు సూక్ష్మముగ వెల్లడి చేయఁబడినవిగాని, వానియం దలి విద్వేషము చేతఁగాదు. ఆమతములలోఁ జెప్పఁబడిన యుక్తులు గొన్ని వేదాంతమున కనుకూలములుగ నున్న వి. అవియు వివరింపఁబడును.

40. సాంఖ్యదర్శనము.

సాంఖ్యమతము మొదట విచారింపఁబడును. సాంఖ్యు లు ప్రపంచములో ౨౫ తత్త్వములు గలవందురు. మొదటి తత్త్వము ప్రధానము. దానివలన జగత్తు పుట్టినది. సత్త్వరజస్తమోగుణముల సామ్యావస్థ ప్రధానము. గుణములలో వైషమ్యము కలిగినచోఁ బ్రధానము మొదట మహా త్తత్త్వరూపముగఁ బరిణమించి, తరువాత వరుసగా, నహం కారముగను, బంచతన్మాత్రలుగను మారును. ఇవి ప్రకృతి వికృతు లనఁబడును. పంచతన్మాత్రలు, ఆకాశాదిపంచ కము, మనస్సుతోఁగలసి, ఇంద్రియములుగ మారును. ఈపదియారును వికృతు లనఁబడును. పురుషుఁడను జీవుఁ డు, ప్రకృతిగాని, వికృతిగాని, కానేరఁడు, కేవలము దానీ నుఁడు, ఈ ౨౫ తత్త్వములచేతనే స్థావర జంగమపదా ర్థము లన్నియుఁ బుట్టుచున్నవి. ఈపదార్థములయందుఁ

బురుషుఁడగు జీవుఁడు ప్రవేశించుటచే వానిధర్మము లగు సుఖదుఃఖాదులను, దనయం దారోపించుకొనియే, సంసారము ననుభవించుచున్నాఁడు. ౨౫ తత్వములకును, బురుషుఁడైన తనకునుగల భేదము (వివేకజ్ఞానము) గురూ పదేశ, శాస్త్రశ్రవణాదులచేఁ దెలిసికొనినచో ముక్తుఁ డగునని సాంఖ్యుల యభిప్రాయము. వీరిమతమందుమూల ప్రకృతి, లేక ప్రధానమనియు, బురుషుఁడనియు లేక జీవుఁడనియు, రెండు ముఖ్యతత్వములు. జడమగు ప్రధా నము చేతనసహాయములేకయే, మారదని యిదివరలోఁ జెప్పియుంటిమి కదా. లోకమునందు మృత్పిండ సువర్ణా దులు, చేతనసంబంధములేకయే, కుండ మొదలగు రూప ములుగ మారుట లేదుగదా. పురుషుఁడుదాసీనుడగుటం జేసి, ప్రకృతిని మార్చునట్టివాఁడు కాఁడు. కావునఁ బ్రకృ తిని మహదాదిరూపములుగఁ బరిణమింపఁజేయు నీశ్వరు నవశ్యము నంగీకరింపనగు. ఆయీశ్వరుఁడే బ్రహ్మము. ఆ బ్రహ్మమునే సదాదిశబ్దములచే సర్వవేదాంతములు ప్రతి పాదించుచున్నవి. పురుషుఁ డసంగుఁడనియు,స్వప్రకాశుఁ డనియు, దేహేంద్రియాదిధర్మములను, అవివేకముచేఁ దనయం దారోపించుకొని సంచరించుచున్నాఁడనియు, వేదాంతులు, సాంఖ్యులు, నంగీకరించుచున్నారు.

ప్రపంచమునకుఁ గారణమగు ప్రధానమును, వేదాంతు లీశ్వరాధీనమగు మాయయనియు, అజ్ఞానమనియు, అవిద్యయనియుఁ, జెప్పుచున్నారు. కారణమే కార్యరూపముగ మారుననియుఁ గూడ నుభయులకు సమానమే. మాయ, జ్ఞానముచే జీవులకు నశించు నని వేదాంతులును, తొలఁగిపోవునని సాంఖ్యులును, జెప్పుదురు. ఈశ్వరుఁడు జగత్కారణమగుటకు మాయ, ద్వారభూతమని వేదాంతులందురు. సాంఖ్యులపక్షమందీశ్వరుఁడు లేఁడుగాన ప్రధానమే జగత్తునకు స్వతంత్రకారణము. జీవులు స్వరూపముచే ననేకులని సాంఖ్యులును, జీవుఁ డొకఁడైనను ఉపాధిచేత ననేకత్వమును బొందుచున్నాఁడని వేదాంతులును జెప్పుచున్నారు. ఇంతమాత్రము భేదమున్నను, ఆత్మ యాథాత్మ్యజ్ఞానమునుగూర్చి మననముఁ జేయునప్పుడు, సాంఖ్యులచేఁ జెప్పఁబడిన ఆత్మానాత్మవివేకము, తత్వపరీక్ష, శ్రుత్యర్థమున కనుకూలమైనందున వేదాంతులు గూడ వీని నంగీకరించుచున్నారు. అది యెట్లన, ఆత్మ యసంగుఁడని శ్రుతి చెప్పుచున్నది. ప్రత్యక్షాదికముచేత, ఆత్మజాగ్రదాదివిశిష్టుఁడుగాఁ గనపడుచున్నాఁడు. కావున నసంగత్వ మేలాగున

41. సాంఖ్యదర్శనములోని గ్రాహ్య విషయములు.

సిద్ధించునని శంక రాఁగా జాగ్రత్స్వప్నములు ఒకదాని కాలమందు మఱియొకటి లేకపోవుటచేతను, అవియాత్మ ధర్మములు కావనియు, సుషుప్త్యవస్థయందు దేహేంద్రియాది సంబంధములేకయే, యాత్మ సచ్చిదానందరూపముగా నున్నందునను, ఆత్మయసంగుఁడు కావచ్చును. కార్యకారణములకు భేదము లేదను సాంఖ్యయుక్తియు, ప్రపంచము బ్రహ్మవలనఁ బుట్టినదగుటచే బ్రహ్మప్రపంచములకు భేదములేదు, అను సాంఖ్యోక్త సత్కార్యవాదము, వేదాంతమతమునకుఁ గూడ గ్రాహ్యమయి యున్నవి.

తర్కస్మృతులు రెండు. అవి గౌతమకాణాద కర్తృకములు. ఈయిఋవురకు విశేషభేదములేదు. వారి మతమేమన:— ఈశ్వరుఁడు ప్రపంచమునకు నిమిత్తకారణము. ఈశ్వరుఁడు మనస్సుతో నిత్యము సంబంధించును. ఆకాశము నిత్యము. ప్రపంచమునకుపాదానకారణములు పరమాణువులు. అవి యింద్రియముల కగపడని యతిసూక్ష్మములు, నిరవయవములు. అవి నాలుగు తెఱఁగులు. పృథివీపరమాణువులు, జలపరమాణువులు, తేజఃపరమా

42. తర్కమతము.

ణువులు, వాయుపరమాణువులు. ఇవి సృష్టికాలమునందు వేఱువేఱుగానుండి యొకదానితో నొకటి కూడి క్రమముగఁ బెద్దవియగును. అప్పుడు పృథివి, జలము, తేజస్సు, వాయువు నను నాలుగుభూతము లేర్పడును. ఈభూతములచే నుత్పన్నములగు శరీరములం దచేతనప్రాయములగు నాత్మలు ప్రవేశించి, మనస్సంబంధముచే జ్ఞానేచ్ఛాదిగుణములు గలవారై, సంసారము ననుభవించుచుఁ బుణ్యకర్మానుష్ఠానమువలనఁ బుణ్యలోకములను, పాపకర్మాచరణమువలనఁ బాపలోకములను బొంది, యమనియమాదులును, మిథ్యాజ్ఞాననివృత్తియు లోనగు సాధనాచరణములచే మోక్షమును బొందుదురు. ఆత్మకు మనస్సంబంధము, దానిచేఁ గలిగిన జ్ఞానేచ్ఛాదిగుణములు వాని వాసనలతోఁ గూడ నశించి, యాత్మ కేవల జడరూపముతో నుండుటయే మోక్షము.

కారణమువలనఁ గార్యము పుట్టినపిమ్మట నాకారణకార్యములను వేఱుసేయుటకు వీలు లేకున్నను, గారణము కార్యముతోఁ గలిసియున్నప్పుడుగాని వేఱుగానున్నపుడుగాని వానిని వేఱువేఱుగఁ దెలిసికొనుట కవకాశ

43. ఆరంభవాదము.

మున్నది. ఇందులకు దృష్టాంతము:—కారణము లగుదారములనువిడిచి కార్యమగుబట్ట వేఱుగ లేకున్నను, బట్టయందు దారములున్నవి యనువ్యవహారమందు బట్టవేఱుగను, దారములు వేఱుగను, బిలువఁబడుచున్నవి. దీని పేరు ఆరంభవాదము. ఆవాదమును సూత్రకారులు భాష్యకారులు తర్కశాస్త్రయుక్తులతోనే ఖండించిరి.

44. పరమాణువాదము.

పరమాణువు లొకదానితో నొకటి కలిసి ద్వ్యణుకాదికార్యములను బుట్టించునపుడు, నొకపరమాణువు మఱియొక పరమాణువుతోఁ గలియునపుడు సంపూర్ణముగఁగలియునా? లేకయొకభాగముతో మాత్రము గలియునా?సంపూర్ణముగఁగలిసినవియనుదుమా?నిరవయవములుగాన సంపూర్ణముగఁ నెన్నిమార్లు కలిసినను బరమాణువులుగానే యుండును గాని సావయవములు కానేరవు. సావయవములు కానపుడు వానిసంయోగ మెక్కడ? దానివలన స్థూలపదార్థసృష్టియెక్కడ? రెండవపక్షములోఁ గూడ పరమాణువు నిరవయవముగాన నొకభాగముతోఁ గలియుననుటకు వీలుగలుగనే గలుగదు. ఆకాశమునకు జన్మనాశములు గలవని వేదముచెప్పుచున్నది. సాంఖ్యులవలెఁ

దార్కికులుకూడ జీవులనేకులనియు, సర్వవ్యాపకులనియు నుడువుదురు. వేదాంతులందునకు సమ్మతింపరు.

45. తర్కమతమందలి గ్రాహ్యవిషయములు.

తర్కమతములో జీవుఁడగు నాత్మ దేహేంద్రియాదులకంటె భిన్నుఁడనియు, జగత్తునకు నీశ్వరుఁడు నిమిత్తకారణమనియు, బుణ్యపాపకర్మములు, వాని ఫలములు, యమనియమాదులు, వాని ఫలములు, మిథ్యాజ్ఞానము (జ్ఞానేచ్ఛాదులు లేకున్నను, నున్నవి యనుకొనుట) యొక్క నివృత్తియె మోక్షసాధన మనుటయు, బ్రత్యక్షానుమానోపమానశబ్దములగు నాలుగు ప్రమాణములు గలవనుటయు, వేదాంతులకుఁ గూడ సమ్మతము.

46. బౌద్ధమతశాఖలు-సౌత్రాంతికవైభాషిక మతములు.

శ్రీబుద్ధదేవునిచే నుపదేశింపఁబడిన మతము శిష్యుల యోగ్యత ననుసరించి నాలుగు ప్రకారములుగ నేర్పడినది. మొదటిశిష్యుఁడు సౌత్రాంతికుఁడు. రెండవశిష్యుఁడు వైభాషికుఁడు. వీరిమతమున, పరమాణువులు నాలుగు విధములు. అవి భూతములు, వాని సముదాయములు కార్యపదార్థములు, భౌతికములు. ఈయు

భయ భూతభౌతికములు, బాహ్యములు. పృథివ్యప్తేజో వాయువులు క్రమముగ ఖర, స్నేహ, ఉష్ణ, ఈరణ, స్వరూపములు గలిగిన భూతములు. వీని సముదాయములు భౌతికములు. రూపరసగంధాదులు, చక్షురాదీంద్రియములు, చిత్త చైత్తములు, ఆంతరములు. చిత్తమనఁ జ్ఞానసంతానము, ఇదియే ఆత్మ, పదార్థములను గ్రహించునదిగాన నిది గ్రాహకము, అవి గ్రహింపఁబడును గాన గ్రాహ్యములు. చైత్తమన రాగాదివాసనలు, ఇవి పంచస్కంధసముదాయములు, రూపవిజ్ఞానసంజ్ఞా వేదనా సంస్కారములను పేళ్లుగలవి. భూతభౌతికములు, చిత్త చైత్తములు, అను బాహ్యాంతరపదార్థములన్నియుఁ బ్రతిక్షణమందును జన్మనాశములు గలవి. కావున వీరు వైనాశికులనఁబడుదురు.— పదార్థములు బ్రతినిమునములోఁ బుట్టుచుఁ జచ్చుచున్నవి యని తార్కికులు చెప్పుచున్నను, కొన్నియవయవములసంయోగముచే వృద్ధియనియు, కొన్నియంగముల వియోగముచే క్షయము, ప్రతిక్షణమందుఁ గలుగుననియుఁ జెప్పుదురు, గాన వారు అర్ధవైనాశికు లనఁబడుదురు.

సౌత్రాంతిక వైభాషికులు క్షణికభావనాసమాధి (అనగా సర్వంక్షణికం, సర్వక్షణికం, అని సంతతభావన) చే జ్ఞానసంతానరూపమగు నాత్మ,విషయవాసనాశూన్యమయి కేవలముగా నుండుననుదురు. ఇదియే వారిమతములో మోక్షము. ఈయుభయులు సర్వపదార్థములకు క్షణికత్వ మంగీకరించుటచే భూతములకు సంఘీభావము గలుగనేరదు. వేఱువేఱుగా నుండువస్తువులను గలుపుటకు స్థిరమైన ఆత్మనంగీకరింపకపోవుటచేఁ గూడ భౌతికపదార్థములుపుట్టనేరవు. జ్ఞానసంతానమనెడు నాత్మకు, జన్మాంతరము, సుఖదుఃఖములు స్వర్గనరకములు గలవని చెప్పుట గూడ నాత్మక్షణికమయినందున యుక్తముగాదు.

యోగాచారుఁడు మూఁడవశిష్యుఁడు. అతనిమతమే మన,బాహ్యవస్తువులగు కుండలు లోనుగాగలవి లేవు.విజ్ఞానస్కంధమగు నాత్మయొకటియె యున్నది. అదియును క్షణికమే. ఆజ్ఞానాత్మయందుఁగల నీలాద్యాకార విశేషములే స్వప్నవిషయములవలె బాహ్యమందుఁ గనపడుచున్నవి. సిద్ధాంతములో సరికావన్నందులకు యుక్తులేవియన:— బాహ్యపదార్థములు ప్రత్యక్షమున మనకుఁ

47. యోగాచార మతము.

గనఁబడుచున్నను లేవని చెప్పుట యనుభవవిరుద్ధము, కా
వననమ్మ వీలులేదు. ఆత్మక్షణికముగాన నీలాద్యాకారములకు
నాశ్రయము గానేరదు. వారిమతములో మోక్షము రెం
డువిధములు:—మొదటిది సర్వం స్వలక్షణం, సర్వం
స్వలక్షణం; క్షణికం, క్షణికం; దుఃఖం, దుఃఖం; శూన్యం,
శూన్యం; అను చతుర్విధభావనలచే విషయాకారముతోఁ
గూడిన విజ్ఞానసంతానము, దీపనిర్వాపణమువలె నశిం
చుటయే మోక్షము. విషయాకారవిశిష్టజ్ఞానము నశించి
విశుద్ధజ్ఞానసంతానము పుట్టుటయే మోక్షమని రెండవ
పక్షము. ఆత్మక్షణికమయినందున, మోక్షసాధనమగు
భావనచేయుటకు శక్యముగాదు. మోక్షసాధనము నారం
భించిన విజ్ఞానము అప్పుడే నశించును గావున, ఆసాధన
మువలన నాయాత్మకుఁ బ్రయోజనము లేదు.

మఱియు, అవిద్య, జ్ఞాత, జ్ఞేయము, జ్ఞానముగ భా
సిల్లుచున్నది. జ్ఞేయమగు బాహ్యపదార్థము, జ్ఞాతృజ్ఞాన
మువలెఁ గలదు. అది బ్రహ్మమందవిద్యావిజృంభితమయి
నందున మిథ్యయని అద్వైతులందురు. కలలో నగపడు
వస్తువులు కలపోఁగనే యవియుఁ బోవును. జాగ్రత్పదార్థ
ములకు నట్టిబాధ గనఁబడుటలేదు కాన, స్వప్నపదార్థ

ములవంటివి బాహ్యపదార్థములు, అనుయోగాచారమ
తము యుక్తివిధురము. కొన్ని యద్వైతగ్రంథములలో
బాహ్యప్రపంచము స్వప్నప్రపంచమువంటిదని చెప్పఁబడి
యున్నది. దానియర్థ మేమన:- బాహ్యప్రపంచము, స్వప్న
ప్రపంచము, అవిద్యాజనితము లగుటంజేసి, వానియందు
మిథ్యాత్వము తుల్యమని చెప్పిరిగాని, స్వప్నప్రపంచమువలె
బాహ్యప్రపంచ మెల్లప్పటికి లేదనలేదు. మఱియు స్వప్న
ము స్మృతిరూపముగాన జాగ్రతవంటిదికాదు. కాన బా
హ్యప్రపంచము వ్యావహారిక సత్యమనియు, స్వప్నప్రపం
చము ప్రాతిభాసికమనియు, వేఱుగా నద్వైతు లనుదురు.
స్వప్నప్రపంచము స్వప్నాంతమందు (కలనుండి లేచినవా
నికి) నశించునట్లు బాహ్యప్రపంచము అవిద్యాంతమందు
ముక్తునకు నశించును. ఈరెంటికి నింతమాత్రమే సా
మ్యము.

మాధ్యమికుఁడు నాల్గవఛాత్రుఁడు. అతనిమత మే
మన:— సర్వప్రపంచము శూన్యము. అవిద్యాప్రభావ
ముచే నది భాసించుచున్నది. శూన్యం
శూన్యం, అను సంతతభావనచే జగత్తు
శూన్యమగును. అదియే మోక్షము.

48. మాధ్యమిక మతము.

ఇది సర్వప్రమాణవిరుద్ధ మైనందున ననాదరణీయము.

ఆత్మస్వప్రకాశమనియు, బాహ్యపదార్థము లాత్మకంటె భిన్నములనియు, సంసార్యాత్మకు జన్మాంతరములు, సుఖదుఃఖములు, పుణ్యపాపములు, కల వనియు, సంసారదుఃఖ నివృత్త్యర్థము, అధర్మత్యాగము, అహింసాది ధర్మాను ష్ఠానమును, యమాదిసేవయుఁ జేయ నగుననియు, బౌద్ధాగమములలోఁ జెప్పఁబడినవి. అవి వేదాంతులకు గ్రాహ్యములే.

49. బౌద్ధాగముల లోని గ్రాహ్యవిషయములు.

జైనులు పరమాణుకారణ వాదులేగాని, పరమాణువు లేక స్వభావము కలవనియు, వాని పరిమాణవిశేషముచేత, పృథివి, జల, తేజో, వాయువులేర్పడుననియు, జీవాజీవాదులు సప్త పదార్థములనియు, జీవు లనేకులనియు, వారు ప్రతిశరీర మందు నాయాశరీరముతో సమానపరిమాణము కలవా రైనను, పెద్ద దేహములలో నుండునపుడు పెద్దవారుగాను, చిన్న దేహములలో నుండునపుడు చిన్నవారుగా నుం దురనియు, ఎచ్చుతగ్గులతో మాఱుననియు, మోక్షసాధనములగు సమ్యక్ జ్ఞానము, సమ్యక్ చరితము, అనుష్ఠించుటచే కర్మబంధము భిన్నమయి, అలోకాకాశమును

50. జైనమతము.

బొందుటయే, మోక్షమనియుఁ, దలఁతురు. మఱియు, ప్రతిపదార్థము సత్ అనిగాని, అసత్ అనిగాని, సదసత్ అనిగాని,అనిర్వచనీయమనిగాని, సత్తు అనిర్వచనీయమని యుఁగాని, అసత్తు అనిర్వచనీయమనియుఁ గాని, సదసత్తు అనిర్వచనీయ మనియుఁగాని— ఈ యేడువిధములుగఁ జెప్పవలయునేగాని, ఒకవిధముగఁ జెప్పుటకు వీలులేదని యుఁ గూడ వారిమతము. పరమాణువులు జగత్కారణ మనువిషయములోఁ గలదోషము లిదివరలోఁ జెప్పఁబడి నవిగద. జీవుఁడు స్థూలశరీరమునకుఁ బోయినప్పుడు, ఆశ రీరమంతవాఁడగుటకుఁ గొన్నియవయవములు చేరవలసి యుండును. చిన్న దేహములో వసించినపుడు కొన్నియం గములు పోవలసివచ్చును. అప్పుడుజీవుఁడు సావయవుఁ డగుటచే నాశముఁ గలవాఁడగును. అటులయినచో జీవు నకుమోక్షము లేకపోవలయును. జీవునితోఁ గలిసి, అజీ వాదులు ఆరు. అజీవమనుభోగ్యవస్తువు, అస్రవమను మి థ్యాప్రవర్తనము, సంవరనిర్జరములు సమీచీనప్రవర్తనము లు, బంధము కర్మమోక్షములందు నివృత్తి. ఈయేడు పదార్థములు, పైనఁజెప్పిన యేడువిధములుగ యోచించి నచో నెక్కువగను, తక్కువగ నుండవచ్చును, నియతి లేదు. కర్మాష్టకబద్ధుఁడైన జీవుఁడు సమీచీనజ్ఞానచరిత

ములచేఁ గర్మము విచ్ఛిన్నమైనచో, జలముల ముంపఁబడిన సొరకాయబుఱ్ఱవలెఁ బైకిలేచి పోవునఁట. ఇదియే మోక్షము. సరియయిన ప్రమాణము లేదు గాన నిది నమ్మఁదగదు.

51. జైన మతములోని గ్రాహ్య విషయములు.

కర్మము బంధకమనియు, సమీచీనజ్ఞానము, సమీచీనచరితము, మోక్షసాధనము లనుటమాత్రము వేదాంతు లొప్పుకొనుదురు.

52. పాశుపత మతములు.

పాశుపతములు నాలుగు, పరమశివునిచేఁ జెప్పఁబడిన వనియాగమ ప్రసిద్ధము. వాని పేళ్లు:—పాశుపతము, శైవము, కాపాలము, కాళాముఖము. వీని యందు, కారణము, కార్యము, యోగము, విధి, దుఃఖాంతము, అని యైదుపదార్థములు. జీవులు పశువులు, వారి బంధమే పాశము. పాశనాశముకొఱకు యత్నముఁ జేయవలయును. కారణమన, ప్రధానము, ఈశ్వరుఁడు. కార్యము మహదాదికము. యోగము సమాధి. విధి యన మూఁడుమాట్లు స్నానాదులు లోనుగాఁగల

నిత్యకర్మము. దుఃఖాంతము మోక్షము. ఈ నాలుగు మతములలో వేదబాహ్యములు, కాపాలము, కాళాముఖము. ఈ మతములలోను, ఈశ్వరునొప్పు సాంఖ్య యోగ వైశేషికాదులు, ఈశ్వరుఁడు జగత్తునకు నిమిత్త కారణము మాత్రమే యనెదరు.

53. కాపాలకాళాముఖ మతములు.

వీనిలోఁ గొన్ని నిరాకరింపఁదగినవి. పశుపతియగు నీశ్వరుఁడు జగత్తునకు నిమిత్తకారణమేగాని, ఉపాదాన కారణము కాఁడనియు, దీనివిషయములో ననుమానమే ప్రమాణముగాని శ్రుతికాదనియు, జీవునికర్మ నపేక్షింపకయే, ఈశ్వరుఁ డనుగ్రహించి ముక్తి యిచ్చుననియు, నుడువుదురు. సురాఘటస్థాపనము, దానియందీశ్వరారాధనము, శ్మశానభస్మధారణము, మొదలగు వేదవిరుద్ధాచారములుఁగూడఁ గలవు. ఈశ్వరుఁడు, ప్రకృతి, పురుషు (జీవు) లనుఁ బ్రవర్తింపఁజేయువాఁడై జగత్తునుఁ బుట్టించునపుడు రాగద్వేషాదులుగలవాఁడై యుండవచ్చును. నిమిత్తకారణములయిన కుమ్మరులు లోనగువారిలో రాగద్వేషాదులు గనపడుచున్నవి గాన, నీశ్వరునందుఁగూడ, జగత్తునకు నిమిత్తకారణము గాన

రాగద్వేషాదుల ననుమేయింపవచ్చును. ప్రధానపురుషేశ్వరులు, వారిమతములలో నిరవయవపదార్థములు గాన, వారికెట్టి సంబంధము ననుమానప్రమాణముచేఁ గలుగ నేరదు. ఈశ్వరునకు శరీరములేనిచోఁ బ్రధానమునుఁ బ్రవర్తింపఁ జేయఁజాలఁడు. శరీరముఁ గలిగినచో రాగద్వేషాదులుండి తీరవలయు. జీవునకుఁ బ్రత్యేకము శరీరము లేకున్నను, శరీరేంద్రియముల నధిష్ఠించి తనభోగము కొఱకు వానినిఁ బ్రవర్తింపఁజేయునట్లు, ఈశ్వరునకుఁ గూడ ప్రత్యేకము శరీరము లేకున్నను, ప్రకృతిని స్వాధీనముఁ జేసికొని దానినిఁ బ్రవర్తింపఁజేయఁ గలుగునంటిరా, జీవునకువలె నీశ్వరునకుఁగూడ సుఖదుఃఖానుభవము సిద్ధించును. అట్లయినచో నీశ్వరునకు నీశ్వరత్వము లేకపోవలసి వచ్చును. మఱియు, ఈశ్వరుఁడు, ప్రధానము, జీవులు అనంతములనియు, ఈశ్వరుఁడు సర్వజ్ఞుఁడనియుఁ గూడఁ జెప్పుదురు. ప్రధానజీవులపరిమితి యీశ్వరునకుఁ దెలియునంటిరా, అవి యనంతములుఁ గాకపోవలసివచ్చును. కనుక నీమతములు కేవలానుమానప్రమాణముచే నిరూపింపఁబడినందున దృష్టదోషములు గలవి.

54. పాశుపతమతములలోని గ్రాహ్యవిషయములు.

ఈమతములందలి యీశ్వరస్వరూపము, ఈశ్వరకారణత్వము, ప్రకృతితత్త్వము, యోగాదిసాధనములు, కొన్నియాచారములు, వేదాంతులకుఁగూడ సమ్మతములు.

55. శ్రౌతశైవమ ద్వైతమునకు సామీప్యము.

ఈశైవమతములలో శ్రౌతశైవ మద్వైతమునకు నేదిష్ఠము. దాని విశేషములు బ్రహ్మసూత్రములకు శ్రీకంఠాచార్యులువ్రాసిన భాష్యములోను దానికి శివార్కమణిదీపిక యను విపులవ్యాఖ్యలోను (అప్పయదీక్షితకృతము), మాధవాచార్యకృతశైవదర్శనాదులలోను,జూడనగు. ఈమతములో పశువు, పాశము, పతి, యని మూఁడు పదార్థములు-పశువన జీవుఁడు; పాశమన మలమనుమాయ; పతియనశివుఁడగు పరమేశ్వరుఁడు, జగత్తునకభిన్ననిమిత్తోపాదానకారణము, జీవుల కర్మానుగుణముగ వారికి బంధమోక్షముల నొసఁగును. చాలభాగము రామానుజవిశిష్టాద్వైతమువలె నుండునుగాని, యీశైవమతములో పరమార్థతత్త్వము శివుఁడుగాని విష్ణువుగాడు. శివశక్తులకు భేదము లేదని చెప్పుచు నుపాసనార్థము భేదము శైవులు చెప్పుదురు. రామా

నుజులు నిర్గుణబ్రహ్మము నొప్పరు. శైవులు సగుణబ్రహ్మ
మగు శివుని విశేషముగ నుపాసించినను, "నిరాకారే
ధ్యానపూజాద్యసంభవేన భక్తానుగ్రహకరణాయతత్త
దాకారగ్రహణావిరోధాత్. తదుక్తం శ్రీమత్పౌష్కరే-
సాధనస్య తు రక్షార్థం తస్య రూప మిదం స్మృతం. అన్య
త్రాఽపి "ఆకారవాం స్త్వం నియమాదుపాస్యో నవ స్త్వ
నాకార ముపైతి బుద్ధిః"—"శైవాగమే, యతీనాం మం
త్రిణాం చైవ జ్ఞానినాం యోగినాం తథా, ధ్యానపూజా
నిమిత్తంహి తనుంగృహ్ణాతిచేచ్ఛయా. జ్ఞానవాసిష్ఠే 'న
దేవః పుండరీకాక్షో న చ దేవస్త్రిలోచనః, న దేవో
దేహరూపోసౌ న దేవ శ్చిత్రరూపకః. అకృత్రిమ మ
నాద్యంతం వేదనం దేవ ఉచ్యతే. అజ్ఞాత శివతత్త్వా
నాం సాకారాద్యర్చనం స్మృతం. యోజనాధ్వన్య
శక్తస్య క్రోశాధ్వాపరికల్ప్యతే. తథా రామ తాపిన్యాం
చిన్మయస్యాద్వితీయస్య నిష్కళస్యాశరీరిణః, ఉపాసకా
నాం కార్యార్థం బ్రహ్మణో రూపకల్పనా. భాగవత
మాహాత్మ్యే 'భక్తార్థం సగుణో జాతో నిరాకారోపి
చిన్మయః'. పాంచరాత్రేఽపి "న తేరూపం న చాకారో నా
యుధాని నచాస్పదం, తథాపి పురుషాకారో భక్తానాం
త్వం ప్రకాశసే"అయం ప్రపంచోమిథ్యైవ, సత్యం బ్రహ్మ

హామద్వయం, తత్రప్రమాణం వేదాంతాః గురుః స్వానుభవస్తథా. ఇతి పాంచరాత్రే పాద్మసంహితాయాం "పరక్షేత్రజ్ఞయోరైక్యమాత్మనః శ్రుతిచోదితం, క్షేత్రజ్ఞస్య బహుత్వం హి దేహభేదాత్ప్రతీయతే. ఏకస్యైవతు బింబస్య దర్పణేషు యథా భిదా, భూతపంచకసంఘాతం క్షేత్రం తత్ర వ్యవస్థితా, జీవో యస్తం విదుః ప్రాజ్ఞం క్షేత్రజ్ఞం పరసంజ్ఞకం" మొదలగు శ్రుతిస్మృతిశైవవైష్ణవాగమ ప్రమాణములచే నీశ్వరునకు నాకారము నిత్యముగ లేదనియు, నాకారము మాయికమనియుఁ దేలును. కనుకనే (అ. 1. పా. 1. సూ. 20) "అంతస్తద్ధర్మోపదేశాత్" అను సూత్రముయొక్క భాష్యములో "స్యాత్పరమేశ్వరస్యా పీచ్ఛావశాన్మాయామయం రూపం సాధకానుగ్రహార్థం" అని వ్రాసి శరీరములేని బ్రహ్మమగు పరమేశ్వరుఁడే ఆదిత్యమండలాదులలో హిరణ్మయ పురుషాది రూపములతో నుపాసనార్థ మున్నట్లు శ్రుతిస్మృతులలోఁ జెప్పఁబడినట్లు శంకరులు సిద్ధాంతము చేసిరి. మఱియు "ఆత్మేతి తూపగచ్ఛంతి గ్రాహయంతి చ" అనుసూత్రమునకు "నిరంతరం శివోహ మితిభావనా ప్రవాహేణ శిథిలిత పాశతయా ఉపగతపశుభావ ఉపాసకః శివ ఏవ భవతి" అని శ్రీకంఠాచార్యులు భాష్యముఁ జేసిరి. ధ్యానదీప

ములో విద్యారణ్యులు నిర్గుణోపాసనస్వరూపవిధానఫలములు సప్రమాణముగ నిరూపించిరి. శైవమతములో శక్తిపాతదీక్షచే బ్రహ్మతత్త్వమునుత్తారకగురువు శిష్యున కుపదేశించు నని వివరముగఁ జెప్పఁబడినది. అది సూతసంహితావాసిష్ఠరామాయణ శైవవైష్ణవాగమముల ననుసరించుచున్నది. అది గుప్తవిద్య. మఱియు, "పరిపక్వమలానేతా నుత్పాదన హేతుశక్తి పాతేన యోజయతి పరే తత్త్వేన దీక్షయాచార్యమూర్తిస్థః" అని యీశ్వరుఁడే గురురూపమున వచ్చి దీక్షారూపమగు నుపదేశమును జేయునని గూడ శైవమతములో నున్నది.

56. పాంచరాత్రమతమునకు వేదాంతమునకు స్వల్పభేదము.

భగవంతులగు నారాయణులు చతుర్ముఖ బ్రహ్మమునకు నైదురాత్రు లుపదేశించినట్లు వైష్ణవాగమములలో నున్నది కాన నీమతమును పాంచరాత్రమనియును, భాగవతమత మనియు, సాత్వత మనియుం బేర్లు. ఇదియంతయు రామానుజాచార్యులకు సమ్మతము. విశేషభాగము శంకరులకు సమ్మతము. ఈసిద్ధాంతమేమన :—వాసుదేవుఁ డొకఁడే శుద్ధజ్ఞానస్వరూపుఁడు, పరమార్థతత్త్వము,

ప్రపంచమున కభిన్ననిమిత్తోపాదానకారణము. వాసుదేవుఁడు తనస్వరూపమును నాలుగు విధములుగ, వాసుదేవ,సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ,నామములతో వ్యూహములను(సంస్థానవిశేషములను)బొందియున్నాఁడు.— వాసుదేవుఁ డనఁగా, పరమాత్మ. సంకర్షణుఁడన జీవుఁడు. ప్రద్యుమ్నుఁడన మనస్సు. అనిరుద్ధుఁడన నహంకారము. ఈనలుగురిలో వాసుదేవుఁడు పరమకారణము. సంకర్షణాదులు కార్యములు.ఇట్టి షడ్గుణములు గల భగవంతుఁ డగుపరమేశ్వరుని, అభిగమనోపాదానేజ్యాస్వాధ్యాయయోగములను నైదుప్రకారముల ననేకసంవత్సరము లారాధించినచో, బాపమునుఁ బోఁగొట్టికొని, భగవంతునిఁ బొందును.—అభిగమనమన, భగవద్గృహమునకు మనోవాక్కాయ నియమములతోఁ బోవుట, ఉపాదానమన, పూజాద్రవ్యసంపాదనము,—ఇజ్యయన షోడశోపచారపూజ, స్వాధ్యాయమన, ద్వాదశాక్షరీమంత్రాదిజపము, యోగమన,భగవత్స్వరూపధ్యానము. ఈమతమందు వేదాంతులకువలె, వాసుదేవుఁడు ప్రపంచమున కభిన్ననిమిత్తోపాదానకారణము. మూలప్రకృతి యగు నవ్యాకృతముకంటె నతీతుఁడు. దానిని పరిపాలించుకొనినవాఁడును, శ్రుతిస్మృత్యాదులలోఁ బ్రసిద్ధుఁడును,

పరమాత్మయు, సర్వప్రపంచమున కాత్మయు, నగు నారాయణుఁడు, తనస్వరూపమునుఁ దానే బహుప్రకారములుగఁ జేసికొని యున్నాఁడని యనేకశ్రుతులలోఁ బ్రతిపాదింపఁబడినందున వేదాంతుల కది సమ్మతము. మఱియు, నెల్లప్పుడు నేకాగ్రతతో నభిగమనాదులతోఁ జేయఁబడు నాభగవదారాధనముఁగూడ శ్రుతిస్మృతులలోఁ బ్రసిద్ధమైనందున, నదియు వేదాంతుల కంగీకార్యమే. కాని, వాసుదేవునివలన సంకర్షణుఁడు, సంకర్షణునివలనఁ బ్రద్యుమ్నుఁడు, ప్రద్యుమ్నునివలన ననిరుద్ధుఁడుఁ బుట్టుచున్నారను విషయము మాత్రము గ్రాహ్యము కాదు. వాసుదేవుఁ డను పేరుగల పరమాత్మవలన, సంకర్షణుఁడనుజీవుఁడు పుట్టినచో, జీవునకనిత్యత్వాదిదోషము లబ్బును. జీవునకు జన్మమున్నచో ననిత్యుఁడు కావలసి వచ్చును. అనిత్యుఁడైనచో, భగవత్ప్రాప్తిరూపమగు మోక్షమతనికి లేకుండును. సూత్రకారులు పైభాగములందు జీవుఁడునిత్యుఁడని శ్రుతులవలన స్థాపించియున్నారు. కావున జీవునకుఁ బుట్టుక లేదు. అట్లైకర్తయగు సంకర్షణుఁడను జీవునివలన (సాధనము=) కరణమగు ప్రద్యుమ్నుఁడను మనస్సు పుట్టనేరదు. కరణమగు ప్రద్యుమ్నునివలన నింకొక కరణమగు యనిరుద్ధుఁడను నహంకారము పుట్ట

నేరదు,లోకములోఁగాని,వేదములోఁగాని,కర్తవలనఁ గర ణముగాని, యొకసాధనమువలన నింకొకసాధనముగాని, పుట్టుట లేదు. మఱియు నీవాసుదేవాది నాలుగువ్యూహ ములు, షడ్గుణపూర్ణులగు నీశ్వరు లనినచో ననేకేశ్వర కల్పనము శ్రుతివిరుద్ధము,ప్రయోజనశూన్యము. మఱియు, భగవంతుఁడగు వాసుదేవుఁ డొక్కఁడే పరమార్థతత్త్వ మనువారి సిద్ధాంతమునకు విరోధము. ఇట్టి స్వల్పదోష ములు గలవు.జీవేశ్వరభేదము,జీవపరస్పరభేదము,పరిణామ వాదముమాత్రమే,పాంచరాత్రు లంగీకరించుట వేదాం తులకంత రుచియింపదు. జీవాదులకుఁగూడఁ బైనఁ జెప్పి నట్లు జన్మము పాంచరాత్రులు చెప్పలేదని రామాను జుల తలంపు. అట్లయినచో వేదాంతులకు భాగవతులకు విరోధముండదు. కాని, వేదాంతమతముకంటె నితరము లగుమతముల దోషములనుఁ జెప్పుపాదములో నుండుట చేతను, సూత్రసరణిఁ జూచినను, భాగవతమతములోనిఁ గొన్నిసంగతులు బాదరాయణుల కంగీకారము గాన ట్లగపడును. రామానుజులవారి పరమగురువులగు యా మునాచార్యులవారి యాగమప్రామాణ్యములో ద్రమి డాది పూర్వాచార్యులు పాంచరాత్రాధికరణమునకుఁ జేసినవ్యాఖ్యఁ జూడఁగ నది శంకరభాష్యమునకు సరిగ

నున్నది. కాని, భాగవతమతమునకు నద్వైతమతము నకు భేదము స్వల్పము.

57. సర్వదర్శన సామరస్యము.

ఈశారీరకమీమాంసాశాస్త్రమందు, సాంఖ్యయోగులచేఁ జెప్పఁబడిన పురుషప్రకృతి మహదాదు (25) లగు నిరువదియైదుతత్త్వములు, బ్రహ్మాధీనములు గావనుట మాత్రము నిరాకరింపఁబడినదిగాని, వాని స్వరూపములు నిరాకరింపఁబడక పోఁగా, భగవద్గీతలలో స్పష్టముగ నంగీకరింపఁబడినవి. తర్క, పాశుపత, శాస్త్రములలో నీశ్వరుఁడు కేవల నిమిత్తకారణ మనుట మాత్రము, కొన్ని యుక్తులు, దురాచారములు, నిరాకరింపఁబడినవి గాని, పశుపతిస్వరూపాదులు, యనూదులు, నిరాకరింపఁబడలేదు. పాంచరాత్రమందు జీవాదులకు జన్మములోనుఁగాఁగల స్వల్పాంశములు మాత్రము నిరాకరింపఁబడినవి. బౌద్ధ, జైన, మతములలోఁగూడఁ గొన్ని యంశములు గ్రహింపఁబడినట్లిదివరలో వ్రాసియుంటిమి గదా. జనులయోగ్యతల ననుసరించి వేదములు, ధర్మశాస్త్రములు, పురాణములు, భారతము, వేదాంగములు, ఉపవేదములు, కామిక, కాపాల, లాకుల, పాశుపత,

సోమ, భై రవాద్యాగమములు, విష్ణు, బ్రహ్మ, బుద్ధా, ర్హతాద్యాగమములు, ఇతరశాస్త్రములు, ప్రపంచ ములో నీశ్వరాదులచే నిర్మితములు. ఇవి యన్నియు, నాత్మతత్త్వమును వ్యక్తపఱచుటకు నేర్పడినవి గాన నవి సోపానక్రమముగ నుపకారకములు గాని, సర్వథా త్యాజ్యములు గావని సూతసంహితలో నున్నది. అట్లె వాత్స్యాయనాది సర్వశాస్త్రములలో వేద్యాంశములు గలవని సురేశ్వరాచార్యులు విద్యారణ్యులు గూడ వ్రాసిరి. ఇట్లనేకమహనీయు లప్పుడప్పుడు జనులయోగ్యతల ననుసరించి యాత్మతత్త్వము ననేకభాషలలో ననేక కాలములలో ననేక దేశములలో ననేకజాతులకు ననేకవిధములఁ బ్రకటించిరి. వానిలోఁగూడ నుపాదేయాంశములు మెండుగానున్నవి. దీనికిఁ గారణ మేమన వివిధమతకర్తలు సర్వజ్ఞులైన మహాత్ములగు ఋషులుగాన, వారు లోకమును వంచించుటకు నిట్టి విరుద్ధాభిప్రాయములను వెల్లడిచేయరు. దేశకాలనిమిత్తాదులను, శిష్యులయోగ్యతలను, బురస్కరించి, వారిచిత్తములను, విషయవాసనలనుండి మఱలించి, సర్వభూతదయను బోధించి, తుదకు నాత్మజ్ఞానమె యజ్ఞాననాశకమని యుపదేశింతురు. కనుకనె బోధసారకారు లిట్లు నుడివిరి:—పదము, పదార్థము,

వాక్యార్థము, మహావాక్యార్థము, క్రమముగ వ్యాకరణ తర్కమీమాంసావేదాంతశాస్త్రములవలనఁ గలుగును. అద్వైతులలో మతభేదము లున్నట్లు (సిద్ధాంతలేశసంగ్రహముఁ జూడనగు) మోక్షవాదులలో భేదము లుండనోపు. "లయే మంత్రేరాజ్ఞిభక్తిసాంఖ్యే హఠేర్మతేమతైక్యమస్తి సర్వేషాం యే బుధామోక్షమార్గగాః". దివ్యజ్ఞానసమాజికుల తలంపుగూడ నిట్టిదే.

---

## రెండవ అధ్యాయము, మూడవపాదము.

58. అనుక్రమణిక.

ఈపాదమందు, పంచమహాభూతసృష్టినిఁ జెప్పు శ్రుతివాక్యములలోఁ బరస్పరవిరోధములు లేకుండ భూతసృష్టి వివరింపఁబడినది. జీవునకుజన్మములేదని చెప్పుచు నతని స్వరూపాదులుగూడ వివరింపఁబడినవి.

59. పంచమహాభూతసృష్టిలయక్రమము.

ఆకాశ, వాయు, తేజో, జల, పృథివీ, భూతముల సృష్టివరుసగఁ జెప్పఁబడెను. మాయతోఁగూడిన పరమేశ్వరునివలన నాకాశము, యాకాశముతోఁ గూడిన యీశ్వరునివలన వాయువు, వాయువుతోఁగూడిన యీ

శ్వరునివలనఁ దేజస్సు, తేజస్సుతోఁగూడిన యీశ్వరుని వలన జలము, జలముతోఁగూడిన యీశ్వరునివలన భూమియు, వరుసగఁ బుట్టినవి. ప్రతిభూతవికారము పుట్టక పూర్వము, యీశ్వరసంకల్పము కలుగునని శంకరులు, ఆకాశసృష్టికి ముందుమాత్రమే యీశ్వరసంకల్పముగాని, ఒకభూతము మఱియొక భూతముగ మాఱునప్పుడు భగవంతునకుఁ దిరిగి క్రొత్తసంకల్పము పుట్టదని రామానుజులభిప్రాయఁబడిరి. ఎట్టులైన నీశ్వరసంకల్పము కలిగిన పిదపనే సృష్టియగును. ఈభూతములలో నాకాశమునకు జన్మము లేదనియు, నది నిత్యమనియుఁ గొందఱాకాశమభావమనియు (లేనివస్తువు), మఱికొందఱు వాదింపఁగా, ననేకశ్రుతులచేతను, యుక్తులచేతను, ఆకాశమునకుఁ బుట్టుక చావులుఁ గలవనియు, వాయ్వాదులవంటి యొకపదార్థమనియు, వేదాంతులు నిరూపించిరి. ఈపంచభూతములు ప్రళయకాలమందు నశించునపుడు, భూమిజలమందును, జలమగ్నియందును, అగ్నిగాలియందును, గాలి యాకాశమందును, ఆకాశము పరమాత్మయందును, లయమునుఁ బొందునుఁగాని, పరబ్రహ్మము సత్పదార్థముగాన, దానికి జన్మలయములు లేవనియు, శ్రుతులు చెప్పుచున్నవి. భౌతికములగుబుద్ధి, మనస్సు, ఇంద్రియములు,

ప్రాణాదిపంచవాయువులు, భూతముల జన్మకాలమందే పరమేశ్వరునివలనఁ బుట్టిన వని చెప్పుచున్నవి.

60. జీవుఁడు నిత్యుఁడు, విభువు; అతనికిఁ గర్తృత్వ భోక్తృత్వాదుల విద్యవలనఁ గలిగినవి.

లోకములో రామయ్యపుట్టినాఁ డనువాక్యము, అతని జీవాత్మయొక్క పుట్టుకనుఁ గూర్చి చెప్పిన మాట గాదు. జీవాత్మకు జన్మము లేదు. పరమాత్మయే బుద్ధ్యుపాధిచే జీవాత్మ యని వ్యవహరింపఁబడుచున్నాఁ డని యిదివరలోఁ జెప్పియుంటిమి గదా. జీవునకు జన్మమున్నయెడల నతని కనిత్యాదిదోషములు కలుగు నని చెప్పితిమి గద. జీవునకుఁ బుట్టుకలేదని శ్రుతులు చెప్పుచున్నవి. జీవుఁడు బ్రహ్మస్వరూపమే గాన నతనివలె నిత్యుఁడు, షడ్భావవికారరహితుఁడు, వ్యాపకుఁడు, సచ్చిదానందస్వరూపుఁడు నై యుండఁగా, నణుపరిమాణుఁ డని కొంద అందురు. జీవునకు శరీరమునుండి లేచిపోవుటయు, ఇహపరలోకగమనాగమనములుఁ గలుగుటయు, శాస్త్రమందుఁ జెప్పఁబడినందున, జీవుఁ డణువుఁగావలయు. శరీరములో జీవుఁడుండఁగ, గత్యాగతులు సంభవింపవు గాన, జీవుఁ డణువుగ నుండవలయు. ఆత్మ

వ్యాపకమను చెప్పుశ్రుతి యీశ్వరవిషయమైనందునను జీవుఁ డణుస్వరూపుఁ డనియు, వెంట్రుకకొనకంటె తక్కువ పరిమాణముఁ గలవాఁడనియు, చందనబిందువు దేహమం దొకభాగమందున్నను, దేహమందంతట గంధవాసన వ్యాపించునట్లు, జీవుఁడు హృదయమందున్నను, దీపము వలె సర్వదేహమునందుఁ జేతనగుణముచే వ్యాపింపవచ్చు నని కొందఱియాశయము. ఈయుక్తుల కనుకూలశ్రుతులుఁ గూడ గలవు. ఇందులకుఁ బ్రతివచన మేమన:—పరమాత్మయే జీవాత్మరూపముగఁ బ్రపంచమందుఁ బ్రవేశించు ననియు,నది నిరవయవమనియు, శ్రుతి సెప్పుచున్నది గాన, జీవాత్మగూడ వ్యాపకుఁడని చెప్పక తప్పదు. జీవుఁ డణువను వాక్యముల తాత్పర్య మేమన:—జీవున కావరణమగు బుద్ధియొక్క ధర్మమేగాని జీవుని నిజధర్మము గాదు. బుద్ధియొక్క ధర్మములనుఁ దనయందు నవిద్యచే నారోపించుకొని వ్యవహరించుటచే జీవుఁడు అణువనియు, కర్తయనియు, భోక్తయనియు,శాస్త్రములోఁ జెప్పఁబడుచున్నది గాని, జీవుఁడు వాస్తవముగా, అణువుగాని, కర్తగాని, భోక్తగాని, కాఁడు. బుద్ధి, జీవాత్మకు ముక్తివఱకు నుండును. నిద్రా మూర్ఛాదిదశలలో, బుద్ధివృత్తిమాత్రము లీనమై, జాగ్రద్దశయందు తిరిగి ప్రకాశించుచుండును.

ఈబుద్ధి సంబంధమాత్మకు లేనిచో విషయజ్ఞాన మెల్ల ప్పుడు నుండవలయును; లేదా, యెల్లప్పుడు లేకుండవల యును. "మనస్సు వేఱువిషయమం దున్నదిగాన నీ విష యము గమనింపలేదు" అని మన మనుచున్నాముగదా. ఇందువలన నాత్మతో మనసు కలిసియున్నదని నిశ్చయింపఁ దగియున్నది. యిందులో రహస్య మేమన:—బుద్ధి పరిమాణమణువు, కర్తృత్వభోక్తృత్వాదికము జీవధర్మ ముగాదు, బుద్ధిధర్మముఁగాదు, గాని జీవబుద్ధుల నొండొ రుల యధ్యాసధర్మము.

లౌకికవైదికకార్యములందు జీవుఁడు స్వతంత్రకర్త యగునని కొందఱి తలంపు. ఈకర్తృత్వము జీవాత్మకు లేనిచో విధినిషేధశాస్త్రముల కవకా

61. జీవకర్తృత్వా దికమీశ్వరాధీనము.

శము లేకపోవలయును. బుద్ధి కర్తయ నుదమా, బుద్ధి, కరణము (సాధనము) గాని కర్తగాదని శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి.లోకానుభవ ముఁగూడ నట్లేయున్నది.ఆత్మకర్తగానిచో దర్శన, శ్రవణ, మనన, నిది ధ్యాసములను సమాధిధారణాధ్యానము లెవ నికి నుపదేశింపవలయు? ఈయుక్తులకు సమాధాన మేమ న:—వడ్లవాఁడు బాడిస మొదలగు సాధనములఁ దీసికొని

చెక్కునపుడు కర్తగాను, దీసికొననపుడ కర్తగాను, నున్నట్లు, బుద్ధిసంబంధము కలిగినప్పుడు జీవుఁడు కర్తయనఁబడును, లేనపుడు, అనగా సుషుప్తి ముక్త్యవస్థలలో నకర్తయై, బ్రహ్మస్వరూపియై సుఖమునుఁ బొందును. ఈబుద్ధిసంబంధము మోక్షమువఱకు నుండునుఁగాన, నంతవఱకు జీవునకుఁ గల కర్తృత్వాదిక మీశ్వరాయత్తము. కాననే జీవకర్తృత్వము దత్తస్వాతంత్ర్యమని మధ్వరామాను జులును, ఆవిద్యక మనిశంకరులును, అనుదురు.

జీవుఁడు బ్రహ్మముకంటె వేఱనియు, వేఱుకాడనియుఁ గూడ వేదము చెప్పుటంజేసి, జీవుఁడు బ్రహ్మము యొక్క అంశము (భాగము) వంటివాఁడని చెప్పఁదగియున్నది. కుండలోని యాకాశము మహాకాశము యొక్క యంశమైనట్లు బుద్ధి పరిచ్ఛిన్నమైన జీవచైతన్యమపరిచ్ఛిన్నమైన బ్రహ్మచైతన్యముయొక్క యంశము. దీనినే అవచ్ఛిన్నవాదమందురు. నీటికుండలోఁ బ్రతిఫలించిన సూర్యబింబము, ఆకాశమందున్న సూర్యునియంశము వంటి యంశమనినట్లు, బుద్ధియందు స్ఫురించు చైతన్యము బ్రహ్మచైతన్యముయొక్క యంశమని చెప్ప

62. జీవస్వరూప విశేషములు.

వచ్చును. ఇదియే ప్రతిబింబవాదము. కుండలోని నీరే యాకాశమునందుఁ జేరి యున్నదో, యా యాకాశ ప్రదేశ మొకటి, కుండలోని నీరు మఱియొకటి, ఘటములోని జలమందుఁ బ్రతిఫలించిన యాకాశము మఱియొకటి, యీమూఁడుం జేరి ఘటాకాశ మనంబడును. అట్లె స్థూలదేహములోని లింగదేహమే చైతన్యమందుఁ జేరి యున్నదో యాచైతన్య మొకటి, స్థూలదేహములోని లింగదేహము మఱియొకటి, ఆలింగదేహములోఁ బ్రతిబింబించిన చైతన్యము మఱియొకటి, యీమూఁడునుఁ జేరి జీవుఁ డనఁబడునని శ్రీభారతీతీర్థవిద్యారణ్యులు సెలవిచ్చిరి.

జీవుఁడు బ్రహ్మముయొక్క యంశమైనచో జీవుని సుఖదుఃఖములు బ్రహ్మమునకుఁ గూడఁ గలుగవలయు.

62. (అ) అవచ్ఛిన్నవాదము.

కరచరణాదులగు నంశములయందుఁ గల సుఖదుఃఖములు, అంశియగు దేహమునందుఁగూడ నున్నట్లు, జీవునందుఁ గల సుఖదుఃఖములు బ్రహ్మమందుఁగూడ నుండనోపునని శంకింపఁదగదు. ఏలయన:— జీవుని సుఖదుఃఖములు తదుపాధియగుబుద్ధియొక్క సంబంధమువల

నఁ గలిగినవి. బ్రహ్మమునకు నుపాధిలేదుగాన నతనికి సుఖదుఃఖములు చెందవు. అది యెట్లన, సూర్యప్రకాశము (కాంతి) వంకరగనుండు కిటికీసందులలోఁ బ్రవేశించినవుడు వంకరగ భాసించినను, ఆవంకర గుణము సూర్యకాంతికి లేదు. నీటికుండలోఁ బ్రతిబింబించిన సూర్యప్రతిబింబమునకుఁ జలనాదిదోషములుఁ గన్పట్టుచున్నను, తదంశియగు సూర్యునందుఁ జలనాదులు లేనట్లు, బుద్ధియందున్న జీవునిదోషములు బ్రహ్మచైతన్యమందుండవు. బ్రహ్మము సర్వబుద్ధులయందు జీవస్వరూపముతోఁ బ్రవేశించి యేకమైయుండఁగ, శత్రువునుండి తొలగిపోవలయుననియు, మిత్రుని సేవింపవలయుననియు, లోనగు లౌకికాలౌకికవిధినిషేధము లెట్లు సంగతము లగుననిన, అగ్నియేకమయినను, శ్మశానదేశసంబంధము కలిగినవుడది యగ్రాహ్యమనియు, శ్రోత్రియగృహసంబంధము కలిగినయెడ గ్రాహ్యమనియు, నుపాధిభేదము ననుసరించి చెప్పినట్లు, ఉపాధితారతమ్యముననుసరించి యావిధినిషేధములు ప్రవర్తించినవిగాని, యాత్మతత్త్వమును బట్టి వర్తించినవిగావు. జీవులు, అవిద్యాంతఃకరణములు లోనగు నుపాధుల నాశ్రయించియుండుటచేతను, ఉపాధులు పరిచ్ఛిన్నములుఁ గనుకను, ఒకయుపాధిలోనున్న

జీవుఁడు, మఱియొకయుపాధిలో వ్యాపించుటకు వీలు లేనందునను, ఆయాయుపాధులయొక్క సుఖదుఃఖపుణ్యపాపాదులు, యితరములగు నుపాధులయందు సంక్రమింపనేరవు. ఇదియే అవచ్ఛిన్నవాదము.

**62. (ఇ) ప్రతిబింబవాదము.**

ప్రతిబింబసూర్యులు, సూర్యునియంశము లయినట్లు, జీవులు బ్రహ్మాంశము లని చెప్పితిమిగదా, జీవుం డేకమయినను నతని యుపాధులగు అవిద్యాంశము లనేకములుగాన వానిలోఁ బ్రతిఫలించిన బ్రహ్మచైతన్యముగూడ ననేకములని వ్యవహరింపఁబడుచున్నవి. సూర్యప్రతిబింబములలో నొకప్రతిబింబమునకు జలచలనాదులచేఁ జలనాదులు గలిగినప్పు డితరప్రతిబింబమున కాచలనాదులు గలుగనట్లు, బ్రహ్మప్రతిబింబమగు నొకజీవుని సుఖదుఃఖాదు లితరజీవులకంటవు, బింబభూతమగు బ్రహ్మమునకు బొత్తిగ నంటవు. ఇదియే ప్రతిబింబవాదము.

## రెండవఅధ్యాయము - నాలవపాదము.

63. అనుక్రమణిక.

ఈపాదమునందు భౌతికములగు నింద్రియప్రాణముల సృష్టిని జెప్పు శ్రుతివాక్యములలోఁ బరస్పరవిరోధము లేకుండ భౌతికసృష్టియు, త్రివృత్కరణము, వివరింపఁబడినవి.

64. ఇంద్రియ ప్రాణసృష్టి.

చక్షురాదులు, ఇంద్రియములనియు, ప్రాణములనియు, శ్రుతులలోఁ జెప్పఁబడినవి. అవియును బ్రహ్మము వలనఁ బరంపరగఁ బుట్టినవి. ఆయింద్రియములు మనస్సుతోఁ బదునొకండు. అవి యణువులు-అనగ సూక్ష్మములుగాని తార్కికులుచెప్పు పరమాణువులుగావు. ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము, అను నైదుభేదములతో ముఖ్యప్రాణమనఁబడును. యోగశాస్త్రానుసారముగ మనస్సునకుఁ బ్రమాణ, భ్రమ, వికల్ప, నిద్రా, స్మృతులను, నైదువృత్తులు గల్గినట్లు ముఖ్యప్రాణమునకుఁ బూర్వోక్తపంచవృత్తులు గలవు. ఈప్రాణముగూడ బ్రహ్మమువలన బరంపరగఁ బుట్టినదియే. ఇదియు సూక్ష్మమయినయణువు. ఈముఖ్యప్రాణము 11

ఇంద్రియములసమష్టి వ్యాపారముగాని వేఱుతత్త్వము గాదనిసాంఖ్యులనుదురు. కాని వేదమందు,నింద్రియముల కంటెను,బాహ్యవాయువుకంటెను,భిన్నతత్త్వముగఁ జెప్పఁబడినదిగాన,ముఖ్యప్రాణము వేఱుతత్త్వము. ఈప్రాణము చక్షురాదులవలె జీవునకునుపకరణము (సాధనము). అచేతనమయినందునను, శరీరములోఁ జేరియుండుటవలనను, శరీరాధిపతియగు జీవునకు సాధనముగాన నుపకరణ మనఁబడును. ఇంద్రియములుగూడ నచేతనములయి జీవుఁడగు కర్తకు సాధనములుగానఁ గరణములనఁబడును. మనస్సు దేహములోపల నుండునదిగాన నది యంతఃకరణమనియు, నితరేంద్రియముల గోళములు దేహమునకు వెలుపలనుండుటంజేసి యవి బాహ్యకరణము లనఁబడును.విషయములు దగ్గఱ లేకున్నను, వానిని స్మృతిచే గ్రహించుసామర్థ్యము మనస్సునకుఁ గలదు.దగ్గఱ లేని విషయముల నితరేంద్రియములు గ్రహింపనేరవు. మఱియు మనస్సహాయము లేనిది,బాహ్యేంద్రియములు విషయములను గ్రహింపనేరవు. ఇంద్రియములకువలె శబ్దాదులగు విషయములు ప్రాణమునకు లేకున్నను, సర్వేంద్రియోపకారకత్వము, శరీరధారణమను నసాధారణవిషయము (ఇంద్రియములకు లేనిది), ప్రాణమునకుఁగలవు. నిద్రలో నింద్రియములకుఁ

ప్రవృత్తిలేదు, గాని ప్రాణము సంచరించుచున్నది. ఇంద్రియములలో నొకటిపోయినను జీవునకు వ్యవహారలోపము లేదుగాని, ప్రాణములేనిచో దేహయాత్ర జరుగనేరదు. రాజునకు మంత్రివలె జీవునకు ముఖ్య ప్రాణము, ఇతరసేవకులవలె నింద్రియములు, నుపచరించును. ఈప్రాణేంద్రియములు, అగ్న్యాదిదేవతలచే నధిష్ఠింపఁబడి వానివాని వ్యాపారములయందుఁ బ్రవర్తించుచున్నవి. ఆదేవతలశక్తులు వీనియందున్నను, శరీరసుఖదుఃఖాదుల ననుభవించువాఁడు జీవుఁడుగాని దేవతలుగారు.

65. బాహ్యత్రివృత్కరణము.

ప్రపంచము నామరూపాత్మకమయియున్నది. దీనిసృష్టింజేసినవాఁడు పరమేశ్వరుఁడు గాని జీవుఁడుగాడు. అగ్ని, జలము, భూమి, యను మూఁడుభూతములను బుట్టించి, త్రివృత్కరణముఁజేసిన పరమేశ్వరుఁడే ప్రపంచమునకు రూపములుచేసినట్లు శ్రుతిలోనున్నది. త్రివృత్కరణమనఁగా సృష్టియొక్క ప్రథమదశలోఁ బరమేశ్వరుఁడు తేజస్సును (అగ్నిని), జలమును,భూమిని,వరుసగసృజియించి యొక్కొక్క తన్మాత్రమును రెండుపాళ్లుఁజేసి,యొకయర్ధభాగమును విడఁదీసి రెండవసగములో రెండు సమభాగములుగఁ జేయును.

మొదటి తన్మాత్రముయొక్క యర్ధభాగముతో నితర తన్మాత్రములలోని నాల్గవభాగములు రెండు గలుపవలయు. అగ్ని యణువులోనిసగమునకు నీటిలోని నాల్గవ భాగము, భూమిలోని నాల్గవభాగము, గలుపవలయును. ఇట్లే యితరభూతములనుగూడ విభజింపవలయు. ఇది శ్రుతిసిద్ధము. పౌరాణికులాకాశ వాయువులకుఁ గూడ నీవిధమునఁ జేర్చిపంచీకరణమందురు. శంకరరామానుజా ద్యాచార్యులు గూడ దీని నంగీకరించిరి. ఇది బాహ్య త్రివృత్కరణము.

66. అంతర త్రివృత్కరణము.

దేహములోపలఁ గలుగు త్రివృత్కరణము మఱియొకటి శ్రుతులలోఁ జెప్పఁబడినది. మనము తిన్న యన్నము, మూఁడు తెఱఁగులుగ మాఱి(1) స్థూల భాగము బహిర్గర్నతమగును,(2)మధ్య భాగము మాంసముగఁ బరిణమించును, (3) సూక్ష్మాంశము మనస్సుగ మాఱును. ఇట్లే మనచేఁ ద్రాఁగఁబడిన నీరుగూడ మాఱును,స్థూలాంశము మూత్రముగను, మధ్యాంశము రక్తముగను, సూక్ష్మాంశము ప్రాణముగను మాఱును. ఘృతతైలాదిరూపమగు తేజస్సు మనచేఁ దినఁబడి స్థూలాంశమెముకగను, మధ్య

భాగము మెదడుగను, సూక్ష్మాంశము వాగింద్రియ
ముగను, నూఉను. ఇదియే అంతరత్రివృత్కరణమనం
బడును. త్రివృత్కరణము పృథివ్యాదిభూతములకును, మన
స్సులోనగు భౌతికములకును, సమానమయినను, ఎక్కువ
పాళ్లుగల భూతభౌతికనామములతో వ్యవహరింపఁబడును.
దృష్టాంతము.—అగ్ని యణువనఁగ, అగ్నితన్మాత్రము
పాలునగము, ఇతర నాలుగుభూతముల యొనిమిదవవం
తులు గలసి సగముగనున్నది గాన, నగ్ని యణువని
వ్యవహరింపఁబడును, ఇది పంచీకృతమయిన యగ్ని. అపం
చీకృతములయిన పంచమహాభూతములను దన్మాత్ర
లనుదురు.

## ద్వితీయాధ్యాయము

క. పరతంత్ర విరోధంబుఁ
బరిహారముచేసి వారిమతదౌష్ట్యంబుఁ
విరళించి భూతజీవుల
సారిదిఁ లింగములఁదెల్పు శ్రుతులన్నిల్పెన్.

హరిః ఓమ్.

శ్రీగురుభ్యో నమః.

# బ్రహ్మసూత్రసారము.

మూలం దేవీసిద్ధయేవిష్ణుభక్తి
స్తాంచశ్రద్ధానువ్రతాసత్వకన్యా
శామాన్ముక్తస్తత్రధర్మోప్యభూ
చ్ఛేత్సిద్ధంమన్యేతద్వివేకస్యకృత్యం.
పూర్వంతావద్వివేకప్రముఖనిజబలై
ర్నిర్జితేసానుబంధే,
మోహేస్మాకంకుమారేతదనుసముదితే
హంతవైరాగ్యయోగే,
శాంతిశ్శ్రద్ధాదియత్నాత్పునరుపనిషదా
పాదితాసంప్రయోగా,
దస్మాభిస్త్వత్ప్రసాదాద్ధ్రువమయమధునా
లబ్ధయేవప్రబోధః.
శ్రవణాదికం శమదమాదిపరః
పరమాత్మనః పరమభాగవతః
కురు, తావతాపరమమేవపదం
పరమాత్మనస్త్వమవలోకయసి.

# మూడవఅధ్యాయము.

## (సాధనాధ్యాయము).

---

### మొదటిపాదము.

సోదరులారా.

మూడవయధ్యాయములో వైరాగ్యము, తత్త్వంపదార్థశోధనము, వానియైక్యము, బ్రహ్మజ్ఞానము, తత్సాధనములును, వివరింపఁబడినవి. మొదటి పాదములో వానిని సంపాదించునధికారికి (యోగ్యతగలవానికి) వైరాగ్య మావశ్యకమనియు, నావైరాగ్యము పుట్టుటకుఁగాను సంసారమునందు జీవునకు భూలోకపరలోకగమనాగమనములవనఁ గలుగు దుఃఖములు వర్ణింపఁబడినవి.

67. అనుక్రమణిక.

స్థూలదేహమును వదలి యింకొకదేహమును బొందునపుడు జీవుఁడితరశరీరమునకుఁ గారణములగు పంచీ

కృతపంచ మహాభూతముల సూక్ష్మాంశములతోఁగూడఁ బోవును. 11 ఇంద్రియములును, 5 ప్రాణములును, జీవునితోఁ బోవును గావున, వానికి నాశ్రయముగఁ బంచభూతసూక్ష్మాంశములుగూడ జీవునితోఁబోవుచున్నవి.

౬౪. జీవుని గమనాగమనములు.

ఒక శ్రుతియందు మరణకాలమున జీవుని నాశ్రయించు ప్రాణేంద్రియములు వానియధిష్ఠానదేవతలయందు లయమయిపోవునని చెప్పఁబడియున్నందున జీవునితోఁగూడఁ బ్రాణేంద్రియములు పోవని కొందఱు చెప్పుదురు. కాని యధిష్ఠానదేవతలకు నింద్రియములమీఁదఁగలయధికారముమాత్రము నివర్తించునని యాశ్రుతికర్థమగుఁగాని, యింద్రియములు దేవతలందు లయమును బొందునని చెప్పినదిగాదు. అనఁగా మరణకాలమందు జీవునితోఁ గూడ నింద్రియాదులు పోయి యాజీవుఁడు మఱియొకస్థూలశరీరముఁ జేరినపుడవి తిరిగి వికాసమునుఁ బొంది తమతమ వ్యాపారములం జేయుచుండును, అపుడే దేవతలు వానికిఁ బ్రవర్తకులగుదురు. స్థూలశరీరముతో సంబంధించువఱకు నింద్రియాదులు లింగశరీరసూక్ష్మ శరీరములందు వాని వ్యాపారములు విడివిడిగ లేకయుండును. 11 ఇంద్రియములు, 5 ప్రాణములు, అపంచీకృతమహాభూతములవలనఁబుట్టినవి.

వీని సముదాయము లింగదేహము. పంచీకృతపంచమహా భూతసూక్ష్మాంశములతోఁ జేరి, యవిద్యాకామకర్మవాసనలకాశ్రయమై, యుండుశరీరము సూక్ష్మశరీరమనియు, ఆతివాహిక (వెట్టిమూటనుమోయు) దేహమనియు, నందురు. దీనితో యోగమహిమచేఁగాని, లేక దేవతానుగ్రహముచేఁగాని స్థూలశరీర సంబంధము లేకయే యనేక లోకసంచారముఁ జేసి, యాయాలోకములందుఁ గల విశేషములనుఁ దెలియుసామర్థ్యము జీవులకుఁ గలుగునని యోగవాసిష్ఠరామాయణములోని లీలోపాఖ్యానాదులందున్నది.

69. స్వర్గలోకము.

ఆత్మజ్ఞానము లేకయే యిష్టాపూర్తముల (యజ్ఞాదులిష్టములు, సప్తసంతానములు పూర్తములు) గు పుణ్యకర్మముల మాత్రము ఫలాపేక్షితులై చేసినవారు, స్వర్గలోకమను చంద్రలోకముఁబొంది యచటఁ జంద్రునివలె నమృతమయమైన (జలభాగ మెక్కువగానుండు) శరీరములు కలవారై యక్కడ నిదివఱకున్న ఆజానజానదేవతలకు విధేయులై, వారిచే నీయఁబడిన భోగము లనుభవించుచుఁ బుణ్యకర్మఫలసమాప్తి యయినవెంటనే యాజీవులు భూలోకమందుఁ

దిరిగి యనుభవింపఁదగిన కర్మశేషముతో నీలోకమునకు వత్తురు. వచ్చునపుడు చంద్రలోకమున కేమార్గమునఁ బోయిరో, యాత్రోవనే కొంతదూరమును, మఱియొక దారినిఁ గొంతదూరమును, వచ్చెదరు. ఆక్రమమెట్లన— ధూమము, రాత్రి, కృష్ణపక్షము, దక్షిణాయనమాసములు, పితృలోకము, ఆకాశము, లను మజిలీల ననుసరించుచు జీవులు మరణానంతరము చంద్రలోకమునకుఁ బోవుదురు. జీవుఁడు లింగసూక్ష్మశరీరములతోఁ దిరిగి యీలోకమునకు వచ్చునపు డాకాశము, వాయువు, ధూమము, అభ్రము (తెల్లమబ్బు), మేఘము (వర్షించుమబ్బు), వ్రీహ్యాదుల (ధాన్యముల) గు నన్నము, పురుష రేతస్సు, స్త్రీయోని, యనువసతులవెంబడి భూలోకమునకు వచ్చును. ఈ రెండుత్రోవలకు నాకాశము, ధూమమును, సమానములగు మజిలీలు.

(ద్యు) చంద్రలోకమునుండి తిరిగివచ్చు జీవులు పర్జన్య (మేఘము) మునందుఁ బ్రవేశించి, వ్రీహియవాదులగు నన్నమునందుఁ బ్రవేశించి, తరువాత పురుష రేతస్సుగుండా స్త్రీయోనియందుఁ జొచ్చి, శరీరమును ధరింతురు. ఇది సామాన్య నియమము. జీవులలోఁ

గొందఱు వ్రీహియవాదిరూపమైన మూఁడవ స్థానమందే యుండి, పురుష స్త్రీసంబంధములు లేకయే తిరిగి పుట్టుదురు. సీతా, ద్రౌపది, ధృష్టద్యుమ్నులజన్మములు నిదర్శనములు. ద్రోణాచార్యులవలె స్త్రీసంబంధములేకయే కొందఱు పుట్టుదురు. దక్షప్రజాపతి సృష్టిమొదలు స్త్రీపురుషసంయోగరూపమైన యుత్పత్తి యేర్పడినది. అంతకుఁ బూర్వము హిరణ్యగర్భ, భృగు, మరీచ్యాది ఋషులు యోగసిద్ధులై పంచభూతములను వశపఱచుకొనియుండుటం జేసి కేవలమనస్సంకల్పముచే ననేకవిధములగు విచిత్రశరీరములను సృజించి యాశరీరములందు భోగంబులనుభవింపఁదగిన జీవుల నెఱింగి ప్రవేశపెట్టిరి. ఇదియే మానససృష్టి యనఁబడును.

70. నరకము. పాపకర్మములఁ జేయువారు చంద్రలోకమునకుఁ బోక యమలోకమునకుఁ బోయి యచ్చట పాపఫలములగు దుఃఖములననుభవించియీలోకమునఁ బుట్టి పూర్వకర్మానుగుణములగు నానాశరీరములఁ బొందుదురు. అట్టి యమలోకములగు నరకము లేడు. వాని కధిపతి యముఁడు, వానిమంత్రులు చిత్రగుప్తాదులనిఁబురాణములలోనున్నది.

స్వర్గనరకస్థజీవులుకూడ నదివఱకు వారికిఁగల వాసనలను బలపఱచుచున్నను మంచిత్రోవలలో నుండుటకు యత్నముచేయఁగలరు. సత్పురుషాదిసాంగత్యములచే వానికిఁగల లోపములను మాఱ్చుకొని బాగుపడు వెరవు లరయుదురని పురాణములలో నున్నది. దేవతాధికరణన్యాయము, గీతలలోని 4 అ. 12 శ్లోక భాష్యము, దీనిని బలపఱచుచున్నవి. రసాతలము మొదలు బ్రహ్మలోకమువఱకు నుండులోకము లొకదానియందు మఱియొకటి యోతప్రోత (పడుగుపేక) ములుగనుండి, యన్నియు బ్రహ్మమునందు నోతప్రోతములుగ నున్నవనియు, సుబాలోపనిషత్తులో రైక్వునకు సుబాలుఁడుపదేశించెను, బృహదారణ్యములో గార్గితో యాజ్ఞవల్క్యుఁడు పల్కెను.

71. స్వర్గనరకముల లోఁగూడ జీవుఁడు కర్మమాచరింపనగు.

జీవుఁడు చంద్రలోకమునుండి తిరిగివచ్చునపు డాకాశవాయు ధూమాభ్రములయందుఁ దత్సమాన స్వభావము గలవాఁడై వానిలోఁ గొలఁదికాలము మాత్రముండి భూమియందున్న వ్రీహి యవాదు లగుధాన్యములలోఁ గలిసి యచ్చటనుండి పురుష

72. జీవుఁడు తిరిగి భూలోకమునకు వచ్చురీతి. ఈవిచార ఫలము విరక్తి.

శరీరములోఁ బ్రవేశించుటకుఁ జాలకష్టపడును. ధాన్య ములను జీవుఁడు చేరినపిదప నాధాన్యములను స్త్రీ, బాల, వృద్ధులగు జనులు తినినను, పశుపక్షిమృగాదులు భక్షించినను, యౌవనపురుషులచే భక్షింపఁబడక పోవుటచే ధాన్యములనుండి లేచి దుమ్ము కొట్టుకొనిపోయినట్లు నీళ్లలోను, వృక్షములలోను, జీవులు చేరిపోవుదురు. దానికిఁ గారణమాజీవుల పురాకృతకర్మానుసరణమైన యీశ్వరసంకల్పమే. యౌవన పురుషశరీరములం దా జీవుఁడు చేరుటయు, గర్భాధానకాలమునందు యోగ్యత గల స్త్రీగర్భమునందుఁ జేరుటయుఁ జాలప్రయాసము. ఇంతకష్టమును బొంది స్త్రీగర్భమునుండిజన్మించి, బాల్యకౌమారాద్యవస్థలయం దనేకదుఃఖముల జీవుఁడనుభవించుచుండఁగ మనము చూచుచున్నాము కదా. కావున వివిధదుఃఖభూయిష్ఠంబగు నీసంసారమందు విరక్తిఁబూనుటయే యీవిచారఫలము.

స్వర్గనరకలోకములనుండి తిరిగి భూలోకమునందు జన్మమునొందు జీవుఁ డనుశయ (కర్మశేషము) జీవుఁ డనఁబడును. అతఁడు వ్రీహ్యాదిధాన్యములనుఁ జేరున

వుఁడు మఱికొందఱు పాపజీవులు వ్రీహ్యాదిశరీరములం ధరించి వానియందలిసుఖదుఃఖము లనుభవించుచుండఁగా ననుశయజీవుఁడు వ్రీహ్యాదులందు సంయోగమును మాత్రముఁబొందునుగాని,యావ్రీహ్యాదులందభిమానముఁగల జీవులవలె వ్రీహ్యాదులకు ఛేదనదహనాదులవలనఁ గలుగు దుఃఖములనుభవింపఁడు. ఆ దేహములయందు నిద్రామూర్ఛాదులనుబొందిన జీవులవలె నుండును. ఆదుఃఖముల ననుభవించు ననినచో వ్రీహ్యాదిబీజములను నూరినపుడు, వండినపుడు బాధను సహింపలేక యాశరీరము నుండి లేచి పోవలసివచ్చును. వ్రీహ్యాదులందు జన్మించిన పాపజీవులు సుఖదుఃఖము లనుభవించుచున్నా రని మనుస్మృత్యాదులలోఁ జెప్పఁబడియున్నది. పర్వతములందును, వృక్షలతాకుంజములందునుగూడ జీవులున్నారని శ్రుతిస్మృతిపురాణములు చెప్పుచున్నవి. దానికిఁ బ్రత్యక్షప్రమాణము కలదు. ప్రకృతిశాస్త్రకారులుకూడ నంగీకరించియున్నారు. వృక్షములకు నింద్రియవృత్తు లున్నట్లు, క్రిమికీటాదులకుఁ బ్రాణము లున్నట్లు, పిపీలికాదులకు భయాదిచిత్తవృత్తులున్నట్లు, పర్వతములకు వృద్ధిక్షయము లున్నట్లు భారతభాగవతములు చెప్పుచున్నవి.

యజ్ఞాది శ్రౌతపుణ్యకర్మములు పశుహింస, సురా గ్రహము, సోమపానము, లోనగుదోషములతోఁ గలిసి యున్నందున వానినిఁజేసిన వారాపుణ్యఫలములను స్వర్గ మునందనుభవించి భూలోకమునకు వ

73. శ్రౌతకర్మములు.

చ్చునపుడు మధ్యను వ్రీహ్యాదిధాన్య ములను జన్మములనొంది హింసాదిజన్యపాప ఫలము లను భవింతు రని సాంఖ్యులు చెప్పుచున్నారు, కాని యది కల్ల. యాగములందలి పశుహింసాదులు పాపకర్మములు కావని శ్రుతి చెప్పుచున్నందున యాగములు పాపఫల ములను బుట్టింపవు. యాగమందలి దేవతాప్రీతికొఱకుఁ జేయఁబడు పశుహింస పాపకర్మముగాదు. భూతముల నెల్ల హింసింపఁగూడ దనువచనము సామాన్యవిధిగాన దేవతోద్దేశముతో యాగమునందుఁ బశువును బట్ట వలయు నను వేదవచనము విశేషవిధియగుట చేత నిదియె దానికంటె బలీయము. ద్వైతాద్వైతవిశిష్టాద్వైతాచా ర్యు లగు శ్రీమధ్వశంకరరామానుజ శ్రీకంఠాచార్యుల కిది సమ్మతము. కాని బౌద్ధజైనాగమ ప్రాబల్యము చేత నో, లేక భారతభాగవతపాంచ రాత్రములు మొదలగు వాని ప్రాబల్యముచేతనో, యిప్పటి శ్రీవైష్ణవులలోని వడ గలి వారు, మాధ్వులు, పిష్టపశువుతో యజ్ఞముచేయుచు

న్నారు. తెంగలివారు, శైవులు, చేయుట లేదు. శ్రీవైష్ణవ సిద్ధాంతప్రకారము ఛాగపశ్వాలంభనమే చేయవలయును. మహాభారతములోని శాంతిపర్వాంతమందలి నారాయణీయములో ఋషులు బీజములతోను, దేవతలు ఛాగములతోను, యజ్ఞము చేసినట్లున్నది. భాగవతములో మాంసముఁ దినవలయు నని కోరికఁగలవారు ఛాగపశువులో నగువానితోఁ గర్మముచేయవలయు నని చెప్పి శ్రుతి తాత్పర్యము కర్మనివృత్తిబోధకముగాన జీవహింసచేయఁ గూడ దని చెప్పఁబడియున్నది. వ్యాసస్మృతిలోఁ గలియుగమందు 4400 సంవత్సరములైన తరువాత శ్రౌత కర్మములఁ జేయఁగూడ దని యీతీరునను్నది:—

చత్వార్యబ్దసహస్రాణి చత్వార్యబ్దశతాని చ కలౌ యదా గమిష్యంతి తదా త్రేతా పరిగ్రహః సన్యాస శ్చ న కర్తవ్యః బ్రాహ్మణేన విజానతా.

ఇంకొకస్మృతిలో కల్యంతమువఱకు, త్రేతాగ్ని, సన్యాసము, వేదమును, త్యజింపఁగూడ దనియున్నది. భగవద్గీతా దశమాధ్యాయమునందు జపయజ్ఞము యజ్ఞములలో శ్రేష్ఠమనియు, భగవద్విభూతియనియుఁ జెప్పఁబడియున్నది, అందులకు హేతువు జీవహింస లేమియే యని యానందగిరి వ్రాసిరి. మన్వాదిస్మృతులలోఁ గూడ నిట్లే యున్నది. ప్రతినిధిన్యాయమును ఛాగేతరద్రవ్యములలో నద్వైతులు

వడగలివారు మాధ్వులు నంగీకరించిరి. ఫలాభిసంధితోఁ జేసిన విశేషకర్మముల ఫలములను స్వర్గాదులలో ననుభవించి, జీవుఁడు తిరిగి మర్త్యలోకమున జన్మముఁబొంది యనేకవిధదుఃఖభూయిష్ఠం బగు సంసారము ననుభవింపవలయును, గాన నిట్టి సంసారమునందు జిహాస (విసుగు) గలిగి వైరాగ్యముఁ బొందవలయు నను తాత్పర్యముతో నీజీవయాత్ర యింతవఱకు విశదీకరింపఁబడినది.

## మూడవ అధ్యాయము. రెండవపాదము.

ఈపాదమునందు జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలందు జీవునకు దుఃఖమే కలిగియున్నందున నవస్థాత్రయాత్మకమగు సంసారమందు దృఢమైనవిరక్తినిఁ బొంది, యీ మూఁడవస్థలకంటె భిన్నమగు తనస్వరూపమును, జీవుఁ డెఱిఁగి, పిదప జీవబ్రహ్మములకు భేదములేదని తెలియవలయు నని చెప్పఁబడుచున్నది.

74. అనుక్రమణిక.

ఈ వైరాగ్యము గ్రంథారంభమందుఁ జెప్పఁబడియుండఁగ నిక్కడ నేల చెప్పవలయుననిన విశేషమొకటి

కలదు. పూర్వము చెప్పఁబడిన వైరాగ్య మీలోకమందలి, పరలోకమందలి, భోగముల నపేక్షింపకుండుటయె.

75. వైరాగ్య విశేషములు.

ఆవైరాగ్యము గురూపదేశకాలమందు శిష్యునిచిత్తమునకుఁ జాంచల్యము కలుగనియ్యదు. ఆవైరాగ్యము, వేదాంతవిషయము లనుగ్రహించి, ధరించుటకుం జిత్తమును సమర్థముంజేసి, వానిప్రకారము శిష్యుని నివృత్తిమార్గమునఁ బ్రవేశపెట్టుటయే పరమప్రయోజనముగలది. అది బ్రహ్మజిజ్ఞాసకంగము. మఱియు నిప్పుడు చెప్పఁబోవు వైరాగ్యము పుణ్యవిశేషమగుటచే, నీశ్వరానుగ్రహముఁ గలుగఁజేసి, శిష్యునకు బ్రహ్మజ్ఞానముఁ గలిగించుటకుఁ గడు నుపచరించునుగాన, శ్రవణ, మనన నిధిధ్యాసముల కాలమందును, బ్రహ్మజ్ఞాన మలవడువఱకును, గూడ నుండఁదగినది. ఇది జీవునకు శుభాశుభకర్మములవలనఁ గలుఁగు నానావిధశరీరములను ధరించుటవలనఁ బుట్టిన సహింపలేనిదుఃఖములను విడువవలయునను దృఢమయిన కోరిక. ఈవ్యవస్థ సూత్రభాష్యకారులకును, సర్వజ్ఞము నివివరణాచార్యాదులకుఁగూడ సమ్మతము. ఈవ్యవస్థ నితర వివేకాది సాధనములకుఁ గూడ నన్వయించుకొనవలయును.

భగవంతులగు పతంజలిఋషియొక్క యోగశాస్త్ర ప్రకారము, వైరాగ్యము పలువిధములు. వీనిని వ్యాసాచార్యులు, వాచస్పతిమిశ్రులు, శ్రీధరాచార్యులు, విద్యారణ్యులు, మధుసూదనసరస్వతులు లోనగు నద్వైతు లంగీకరించిరి. ఈవైరాగ్యము, సాధనమని (అపరము) యు, సాధ్యమ (పరము) నియు, రెండువిధములు. సాధనవైరాగ్యము నాలుగు విధములు:—ఎక్కువ ప్రయత్నముఁజేసి చిత్తములోని దోషములనుఁ బోగొట్టెద ననునిశ్చయము మొదటిది. విషయములనుఁ ద్యజించుట కష్టమైనను నందుఁగోరికను వదులుట మొదటిది. దీనిపేరు యతమాన వైరాగ్యము. విషయములలో నొక్కొకటిని క్రమముగ విడుచుయత్నము రెండవది. దీనిని వ్యతిరేకవైరాగ్య మనుదురు. కొంతకాలమున కొకవిషయమును వదులుట, దానియందు నాశవదిలిన పిదప నింకొకదానినివదలుట యందభ్యాసముఁ జేయవలయును. చాతుర్మాస్యవ్రతము నిదర్శనము. ఇట్లే చికిత్సకునివలె దోషములనుఁ క్రమముగఁ దీసివేసి, యిన్ని దోషములు పోయినవి, ఇంక నిన్ని దోషములు మిగిలియున్నవి, యని ప్రతిక్షణము జాగ్రత్తతో నిశ్చయించుటయే వ్యతిరేకవైరాగ్యము. ప్రతిక్షణము నీరెండు విధము

76. యోగశాస్త్రోక్త వైరాగ్యవిభాగములు.

లగువైరాగ్యములనభ్యసించుచు, బహిర్విషయములందుఁ గోరికతగ్గినను, అంతఃకరణముననుండు వాసననుఁగూడఁ దగ్గించుట, ఏకేంద్రియవైరాగ్యమను మూఁడవవైరాగ్యము. ఈమూఁడుభూమికల నభ్యసించుచు, మన కగపడుచున్న ప్రపంచములోని విషయములందును, శ్రుతిస్మృతులలో వివరింపఁబడిన స్వర్గాదివిషయములందును, దోషబుద్ధి దృఢముగాఁగలిగి వానియందలి కోరికలేని చిత్తవృత్తిపేరు వశీకారవైరాగ్యము, లేక ఔదాసీన్యము. ఇది నాల్గవది. ఆత్మకంటె నితరవస్తువులం దేమాత్రము నాశలేకపోవుట సాధ్యము, లేక పరవైరాగ్యము. మోక్షముంగూర్చిమాత్రమే కోరికగలవానికిఁ బరవైరాగ్యమున్నదని యూహింపవచ్చును. అంతకుఁ బూర్వావస్థయపరవైరాగ్యము లేక సాధనవైరాగ్య మనఁబడును.

నరహరికృతబోధసారమునందు వైరాగ్య మీవిధమున వివరింపఁబడినది. వైరాగ్యము రెండువిధములు:— జిహాసాముఖ్యమనియు, జిజ్ఞాసాముఖ్యమనియు. రాజ్యభ్రష్టులు, దీర్ఘరోగులు, పరాధీనులు, సంపద్ధీనులు, నీజన్మమునఁ బోయినవానిని, రాఁబోవుజన్మమందు సంపాదింపవలె

77. బోధసారోక్త వైరాగ్యవిభాగములు.

ననుకోరికతో నీజన్మమందు విరక్తులయి తపస్సుచేయువారు జిహాసాముఖ్యులు. ఆధివ్యాధిభయోద్వేగములు లేనివారై జ్ఞానముమాత్రముఁ గోరువారు జిజ్ఞాసాముఖ్యులు. సంసారములో నుండి, జ్ఞానము కోఱకు సంపాదింపఁబడు విరక్తి, మందమనియు, సంసారమును వదలి, బ్రహ్మజిజ్ఞాసకొఱకును, బ్రహ్మజ్ఞానముకొఱకును, సంపాదింపఁబడు తీవ్రవైరాగ్యము ముఖ్యమనియు,శంకరమతము.ఇట్లెయితరసాధనత్రయములోఁగూడ విభాగముల నరయనగు.

78. స్వప్నావస్థ.

స్వప్నావస్థయగుకలలో జీవుఁడు తనకర్మవాసనల ననుసరించి, యనేకవివిధవస్తుజాతములను నిర్మించి, వానినిఁ జూచుచు, సుఖదుఃఖభయకంపాదుల ననుభవించుచున్నాఁడు. ఇవియన్నియు, మాయామయములు, అనఁగా, జాగ్రద్వస్తువులవలె దేశాంతరకాలాంతరములందు స్థితిలేక కలుగును. జీవునకుమాత్రమగపడునవి. ఇవి జీవుని యుపాధియగు నవిద్యావిలాసములు. ఇవి యవిద్యలోఁ బుట్టి, యవిద్యలో నశించు స్వభావముఁగలవి. ఇవి సత్యములుగాకున్నను వీనిలోఁ గొన్ని జాగ్రదవస్థలోనగపడుపదార్థములకు సూచకములు. ఇందులకు దృష్టాంతములు :—

ఉషా, త్రిజటాస్వప్నములు. అయినను స్వప్నపదార్థము మిథ్యాభూతము. మఱియు, జీవుఁడు బ్రహ్మస్వరూపుఁడై నందున జ్ఞానశక్తులు గలవాఁడు గనుక, జీవునిచే సృజింపఁబడిన స్వప్నపదార్థము లీశ్వరసృష్టములవలె వ్యావహారికసత్యములుఁ గాకపోవుటకు జీవుని జ్ఞానశక్తులవిద్యోపాధిచేఁ గప్పఁబడియుండుటయే హేతువు. తిరోహితమగు జీవుని జ్ఞానశక్తులు పరమేశ్వరధ్యానాదులచే బయటికిఁ బ్రకటమగు. అప్పుడు జీవునిచేఁ జేయఁబడు సృష్టికూడ వ్యావహారికసత్యముకలదియగు. ఇందులకు విశ్వామిత్ర సౌభరిప్రభృతు లొనరించినసృష్టి నిదర్శనము. ఈశ్వర స్వరూపమునుఁ దెలియకపోవుటచే సంసారబంధమును, దానిని దెలియుటచే ముక్తియును, జీవునకు సంప్రాప్తమగునుఁ గద. జీవునకు జ్ఞానైశ్వర్యతిరోధానము, దేహేంద్రియ మనోబుద్ధివిషయ సంఘాతమునందహమ్మమాధ్యాసముచే సంభవించినదని ౨౩-వ పుటలోఁ దెలియఁబఱచితిమి కదా. జాగ్రదవస్థలో నగ్న్యాదిత్యాది ప్రకాశసహాయముచే విషయముల నింద్రియముల ద్వారమునఁ దెలిసికొనుచున్నాఁడు, గాన జీవుఁడు కేవలప్రకాశస్వరూపుఁ డని నిరూపించుటకు వీలులేదు. కలలో నైనను, దీపాదికాంతి సహాయముకాని, బాహ్యేంద్రియ

సహాయముగాని, లేకయే యనేకవస్తువులను గ్రహించు
చున్నందున, జ్ఞానస్వరూపుఁ డని చెప్పనగు. ఒక
శరీరములో జీవుఁడున్నప్పుడు, దానిలోనుండు జాగ్రత్సు
షుప్తి స్వప్నముల నొకటి తర్వాత నింకొక్కటిగ ననుభ
వించుచున్నందునను, సుషుప్తి స్వప్నములలో ననుభవిం
చిన సుఖదుఃఖములను జాగ్రదవస్థలో జ్ఞప్తికిఁ దెచ్చుకొ
నుటచేతను, నీమూఁడవస్థలాద్యంతములు కలవిగాన నని
త్యములనియు, వీని ననుభవించు జీవుఁడు నిత్యుఁడనియుఁ
దెలియనగు. మఱియు నొకస్థూలదేహము పోయిన పిదప,
లింగసూక్ష్మశరీరములతో నింకొకస్థూలశరీరములో జీవుఁ
డు ప్రవేశించునుఁ గాన, శరీరము లనిత్యములయినను,
జీవుఁడు నిత్యుఁడని యరయనగు. స్వర్గనరకములలో
సుఖదుఃఖముల ననుభవించునవి సూక్ష్మశరీరముల పరి
ణామవిశేషములు. అట్లె వ్రీహ్యాదిజన్మము లనుభవించు
నవి కూడ. ప్రతిస్థూల శరీరమందు సూక్ష్మశరీరము మా
ఱినను, లింగశరీరము ముక్తిపఱకు నుండునుగాన దీనిని
సూత్రాత్మయని కూడనందురు. స్వప్నపదార్థములను
సృజించుటయందు జీవుఁడే సాక్షాత్కర్తయయినను,
సర్వప్రపంచమును సృజించువాఁ డీశ్వరుఁడు గావునను,
నన్నియవస్థలందు జీవుని స్వాధీన పఱచుకొన్నందువల

నను, స్వప్నపదార్థ సృష్టియందుఁ గూడ నీశ్వర కర్తృకము నిరాకరింపఁబడదు. ప్రపంచమంతయు, మాయాకల్పితమైనందున మిథ్యయయినను, ఆకాశాదిప్రపంచము బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలుగువఱకు నేకరూపముగ నుండుననియు, స్వప్నప్రపంచము ప్రతిదినము నష్టమగుననియు, విశేష మరయనగు.

79. సుషుప్త్యవస్థ.

జాగ్రద్దశయందు జీవుఁడు చక్షురాదీంద్రియముల కొనలందుండి విషయముల ననుభవించి, హితనాడీ(నరము) మధ్యముననుండి స్వప్నవిషయముల ననుభవించి, యీ రెండవస్థలలోఁ గలిగిన యాయాసముఁ దీర్చుకొనుటకై హృదయకమలమందున్న పరమాత్మతోఁ జేరి సర్వకష్ట నివృత్తి పూర్వకమగు సుఖమును సుషుప్తిలో ననుభవించినను, అవిద్యామిశ్రితమగుటచేఁ దిరిగి స్వప్నజాగరితములనుఁ బొందుటకుఁ గారణమయియున్నందున, నిద్రయందలి సుఖము దుఃఖప్రాయమై కన్పట్టుచున్నది. కావనే స్వప్నజాగ్రద్దశలలో జీవునకు నిద్రాసుఖస్మృతియున్నను, సుఖవిశేషములయొక్క జ్ఞప్తి లేదు. ఇదియే సుషుప్తి యనఁబడును. నిద్రలోనే యింద్రియసాయము లేకున్నను, సుఖము జీవుఁ డనుభవించును. కనుక

నే, నిద్రలోనుండి లేవఁగ సుఖజ్ఞప్తిగలుగును గాన జీవుఁడు జ్ఞానస్వరూపుఁడని స్పష్టమగు. కొన్నిశ్రుతులు జీవునకు నాడులు (నరములు) సుషుప్తిస్థానమని చెప్పుచున్నవి. కొన్నిశ్రుతులు హృదయము చుట్టునుండు మాంసఖండమను పురీతత్తును సుషుప్తిస్థానమనియు, మఱికొన్నిశ్రుతులు హృదయమందున్న పరమాత్మను సుషుప్తిస్థానమనియుఁ, జెప్పుచున్నవి. మేడమీఁద మంచముపైఁ బఱుపునఁ బరుండినట్లు, జీవుని శ్రుతులు వర్ణించినవి గాన నీమూఁడు వర్ణనములు సరియైనవియే కనుక, నీమూఁటిలో జీవునకు బ్రహ్మమే ముఖ్యసుషుప్తిస్థానము. నాడులు మేడవలె, పురీతత్తు మంచమువలె నుపాసింపవలయు. సుషుప్తిలోనుండి జాగ్రదవస్థకు జీవుఁడు వచ్చునపుడు, బ్రహ్మములోనుండి వచ్చుచున్నాఁడని శ్రుతులు చెప్పుచున్నవి గాన, బ్రహ్మమే నిద్రలో జీవుని ముఖ్యస్థానము. ఏజీవుఁడు నిద్రఁ జెందుచున్నాఁడో, యాజీవుఁడే జాగ్రత్తనుబొందుచున్నాఁడు గాని, మఱియొకఁడు నిద్ర లేచినాఁడని చెప్పఁగూడదు.

**80. మూర్ఛావస్థ.**

మూర్ఛావస్థలో జీవునకుఁ దెలివి, విషయజ్ఞానము, లేదు గాన, నదిసుషుప్తివంటిది. మఱియు నప్పుడువణఁకులోనగుగుణములుండును

గాన, మరణమువంటిది. ఉభయావస్థల ధర్మములుండుటం జేసి, మూర్ఛ వానిలో నంతర్భావమేకాని వానికంటె భిన్నావస్థగాదు.

81. త్వంపదార్థశోధనము.

జీవునకు బ్రహ్మమే సుషుప్తిస్థానమైనందున నచ్చటం జేరి జీవుఁడు సర్వదుఃఖనివృత్తి పూర్వకముగా విషయానుభవరహిత మగు సుఖమునుఁ బొందునని శ్రుతులు చెప్పుటచేతను, జాగ్రదవస్థలో దానియనుభవస్మృతి కొద్దిగ నుండుటచేతను, మూఁడవస్థలలో నేకరూపుఁడుగ నుండుటచేతను, జీవుఁడు సచ్చిదానందస్వరూపుఁడని నిరూపింపఁబడినది. ఇంతవఱకు నవస్థాత్రయమందుఁ గల సాంసారిక సుఖదుఃఖములు, వానికారణములు, బుద్ధియొక్కయు, నింద్రియములయొక్కయు, వానిధర్మములయొక్కయు, నధ్యాసమువలన జీవునకుఁ గలిగినవికాని, నిజముగ నవి జీవధర్మములు కావనియు, జీవుఁడు నిత్యుఁడు, స్వప్రకాశ (జ్ఞాన) స్వరూపుఁడు, సుఖస్వరూపుఁడు, అనియు, నిర్ణయింపఁబడినది. ఇట్లే "స్వతస్సర్వేపిచిద్రూపా స్సర్వదోష వివర్జితాః, జీవాస్తేషాంతుయేదోషాః తదుపాధికృతామతాః" అని ద్వైతులుగూడ జీవునకు దోషము లుపాధి

శృతములని యనుచున్నారు. ఇట్టిశోధనముచేఁగలుఁగు జ్ఞానము త్వం (జీవ)పదార్థశోధనమని యద్వైతులు, వివిక్తాత్మజ్ఞానమని విశిష్టాద్వైతులు నందురు.

82. తత్పదార్థ శోధనము.

ఇఁకఁ దత్పదార్థమగు బ్రహ్మస్వరూపము శోధింపఁబడి శుద్ధత్వంపదార్థమునకును, శుద్ధతత్పదార్థమునకును, భేదము లేదని నిర్ణయింపఁబడును. పరమాత్మస్వరూపమును జెప్పుశ్రుతులన్నియు, నతఁడుదృశ్యత్వాద్యాకారరహితుఁడనుటవలన,నిరాకారుఁడని నిశ్చయింపఁదగియున్నది.పృథివ్యాదిపదార్థములందు బ్రహ్మము సంబంధించియున్నను, వానిధర్మములతో బ్రహ్మమునకు సంబంధమేమియు లేదుగాన, బ్రహ్మమసంగుఁడు. శుద్ధమగు స్ఫటికమునకు, జపాకుసుమాది సంబంధము కలిగినప్పుడుకూడ, దానికినస్వచ్ఛతకలుగక పోయినను,నది యస్వచ్ఛతకలదియనుట భ్రాంతియగును. అట్లేస్వతస్సిద్ధముగ నిరాకారమగు బ్రహ్మమునకుఁగూడ సాకారత్వము కలుగదు. మఱియుఁ బ్రతివిద్య (ఉపాసనము) యందు బ్రహ్మము చతుష్పాదమనియు, త్రైలోక్యశరీరమనియు, షోడశకల (భాగము)మనియు, ననేకవిశేషములు (ఆకారములు) బ్రహ్మమునకు శ్రుతులు

చెప్పుచుండఁగ బ్రహ్మము నిరాకారమని నిశ్చయించుటకు శక్యము గాదని శంకింపఁదగదు. ఏలయన:—ప్రతివిద్య యందు, పృథివ్యాదులుగల తేజోమయ శరీరమందున్న తేజోమయపురుషుఁడొక్కఁడే యనియు, అతఁడే యాత్మ యనియు,నిరాకారత్వమునొక్క వక్కాణింపఁబడుచున్నది. ఇదిగాకకొన్నిశ్రుతులు,బ్రహ్మముకంటె నితరవస్తువులు గల వనితలఁచువాఁడు నిత్యసంసారియగునని భేదదృష్టిని నిందించి,యభేద బ్రహ్మదర్శనమునునిరూపించుచున్నవి. మఱియు, బ్రహ్మము సాకారమనికొన్నిశ్రుతులు, నిరాకారమనికొన్ని శ్రుతులు, బోధించుచుండఁగ, నిరాకామే బ్రహ్మమని పరిష్కరించుటకుఁగతమేమి యన, ననాకారమని బోధించు శ్రుతులకు బ్రహ్మముయొక్క స్వరూపమును బోధించుటయే తాత్పర్యముగాని యింకొకయర్థము లేదు. బ్రహ్మము సాకారమనిబోధించు శ్రుతులు బ్రహ్మోపాసనమునుఁ బ్రతిపాదించునవి కాన, నుపాసనమందుఁ దాత్పర్యము గలవిగాని, బ్రహ్మస్వరూపమును బోధించుట యందుఁ దాత్పర్యము గలవి కావు. ఆకారవిశేషములు బ్రహ్మమునకు నుపాధిచే సంప్రాప్తములు. అవి బ్రహ్మధర్మములుగా నేరవు. శాస్త్రము స్వభావసిద్ధమయిన యవిద్యను బుర

స్ఫురించుకొని, యుపాసనములనుఁ గర్మములను బోధించు చున్నది. అట్లె లోకవ్యవహారముకూడ నేర్పడినది.

మఱియు, నుప్పుకల్లు వెలుపల, లోపల, నేకరస మయియున్నట్లు, బ్రహ్మము జ్ఞానమై యున్నదనియు, నింకొక వస్తువు దానివెలుపలను, లోపలను, లేదనియు మఱియొకశ్రుతిబోధించుచున్నది. శ్రుతి స్మృతులు బ్రహ్మస్వరూపమును జెప్పునపుడు, ఇది కాదు, అది కాదు, అని నిషేధమునుమాత్రము చెప్పుచున్నవిగాని, ఇది, అది, యని నిర్దేశించి చెప్పలేదు. 'నసత్తన్నాస దుచ్యతే' (భగవద్గీతా 13 అ - 12 శ్లో). మోక్షధర్మములలో విశ్వరూపధరుఁడగునారాయణుఁడు, తన తత్త్వమును, నారదునకుపదేశించు నపుడు, నీకుఁజూపిన విశ్వరూపము మాయచేఁగల్పింపఁ బడినదికాని వాస్తవముకాదనియు, సర్వభూతగుణములతోఁ గూడినవానిగ నన్నుఁ దలఁపవలదనియు, సెలవిచ్చిరి:—'మాయా హ్యేషామయాసృష్టా, యన్మాంపశ్యసినారద, సర్వభూతగుణైర్యుక్తంనైవం మాంజ్ఞాతుమర్హసి'. శాంతిపర్వములో—339 అ. 45-46 శ్లోకములు. బ్రహ్మమునకాకారము, ఉపాధినిమిత్తమే కాని, స్వాభావికముకాదనియు, మోక్షశాస్త్రము

లగుశ్రుతిస్మృతులయందుఁ బ్రతిబింబసూర్యదృష్టాంతము చెప్పఁబడినది. అది యెట్లన:—సూర్యుఁ డొకఁడైనను, బహుజలపాత్రములందుఁ దానుబ్రతిఫలించి, యాజలపాత్రధర్మములు తనకున్నట్లుగన్పట్టుచున్నట్లు, పరమాత్మ కూడ ననేకాంతఃకరణములందుఁ బ్రతిబింబించి యంతఃకరణధర్మములు గలవానివలెఁగనఁబడుచున్నాఁడనివసిష్ఠాదిఋషులు చెప్పుచున్నారు. ఈసూర్యప్రతిబింబదృష్టాంతముసరిగాదని కొందఱాక్షేపింతురు. వారియాక్షేపణమేమన:—సూర్యుఁడు రూపవంతుఁడుగానఁ దనకువేఱుగ, దూరదేశముననున్న నీఁటికుండలలోఁబ్రతిఫలించు ననుట యుక్తము. బ్రహ్మమునకట్టురూపములేదు, సర్వదేశముల లోను వ్యాపించియుండును, దనకంటెభిన్నమయిన వస్తువులేదు, కాన బ్రహ్మమంతఃకరణములందుఁ బ్రతిబింబించుననుట యుక్తముగాదనియె. దీనికిసమాధానమేమన:-దృష్టాంతదార్ష్టాంతికము లన్నివిషయములలో సమానముగానుండవు; ఉండినచో రెండునేక మేకావలయుఁ గావున, బ్రహ్మముపాధులలోఁజేరి, యుపాధులధర్మములచేఁ దనకుధర్మములుగల వానివలెనుండును గాని, సహజముగ బ్రహ్మమునకు నాధర్మములు లేవను సంగతికి మాత్రమె యాసాదృశ్యమునంగీకరించి సూర్యప్రతిబింబదృష్టాంతము

శ్రుతిలోఁ జెప్పబడినది. సూర్యుఁడుకూడ నీఁటికుండలలోఁ బ్రతిబింబించినను, దనకు వృద్ధిచలనాదులు లేకున్నను, నాజలవృద్ధిచలనాదుల ననుసరించి తానుఁగూడ వృద్ధిచలనాదులు గలవానివలెఁ గనఁబడుచున్నాఁడుగద. ఇంత మాత్రము సామ్యమునే చూడవలయు. మఱియు, బ్రహ్మము, మనుష్యాదిశరీరములను, పశ్వాదిశరీరములను, సృజించి, వానియందుఁ దానుజీవరూపమునఁ బ్రవేశించి యుండు నని శ్రుతులు చెప్పుచున్నవి, కావున బ్రహ్మము సహజముగ నిరాకారముగాని, సాకారమునుగాదు, సాకారనిరాకారమగు నుభయరూపమును, గాదు.

83. తత్త్వంపదార్థైక్యము.

బ్రహ్మమందు నారోపింపఁబడిన ప్రపంచము రెండు తెఱఁగులనున్నది:—రూపము గలదిగను, రూపములేనిదిగను, నున్నది, రూపముఁగలఁది, పృథివి, జలము, తేజస్సు, వానివికారములు. వీనిపేరు మూర్తము, లేక సత్. వాయువు, ఆకాశము, వీనివికారములు, రూపములులేనివి. వీనిపేరు, అమూర్తము, లేక త్యత్. అధిలోకములో మూర్తసారము, ఆదిత్యమండలము. అమూర్తసారము, ఆదిత్యమండలమందు వ్యాపించియున్న హిరణ్యగర్భుఁ

డగు చతుర్ముఖబ్రహ్మయొక్క లింగశరీరము—అనఁగా, బ్రపంచముయొక్క సమష్టిలింగశరీరము. అధ్యాత్మము (దేహము) లో మూర్తసారము నేత్రము, అమూర్తసారము వ్యష్టిలింగశరీరము. సత్, త్యత్, అను నీ రెండు, పరమార్థములు గావనియు, బ్రహ్మమే పరమార్థమనియు, శ్రుతి చెప్పుచున్నది. మూర్తామూర్తప్రపంచముకంటె భిన్నమైన బ్రహ్మమింద్రియములకుఁ గోచరింపదు. ఈబ్రహ్మము శ్రుతిస్మృతులలో మొదటి తత్త్వముగ గణింపఁబడిన యవ్యక్తమను ప్రకృతికంటెఁ గూడ నవ్యక్తము, అనఁగా నత్యంతసూక్ష్మము. జప, నమస్కారాదులతోఁ గూడినవిశేష భక్తిచేతను, వాగ్భూమిని, మనోభూమిని, అహంకార భూమిని, మహత్తత్త్వభూమిని, క్రమముగ యోగముచే జయించి (గీతా 6, అ 18-24) నిర్వికల్పకసమాధిచేతను జిత్తమునుఁ బ్రత్యగాత్మయందు దృఢముగఁ జేర్చి, యోఁగులిట్టి సూక్ష్మమైన బ్రహ్మము నాత్మగఁ గనుఁగొనుచున్నారు. అనఁగా:—గురూపదిష్టనిధిధ్యాసన (ధ్యాన) సమాధులవలన బ్రహ్మాత్మైక్యసాక్షాత్కారముగలుఁగునని యీపాదములోను గీతలలోను జెప్పఁబడినది. గురూపదిష్టమగు వేదాంతవాక్య శ్రవణముచేతనే వామదేవులకు వలె, బ్రహ్మాత్మైక్యసాక్షాత్కారము గలుగునని ప్రథమా

ధ్యాయప్రథమపాదములోఁ జెప్పఁబడియున్నది. మొదటి పక్షములో శ్రవణ మననములు ధ్యానమునకు సాధనములు. రెండవపక్షములో మననధ్యానములు శ్రవణమునకుపకరణములు. కావున నీమూఁడు సాధనము లొండొరులకుసహకారులు. "అసాధ్యః కస్యచిద్యోగః కస్యచిద్జ్ఞానమాత్మనః, ఇతిసంచింత్యమార్గౌద్వౌజగాద పరమేశ్వరః" జ్ఞానము వాక్యజన్యమనియు, భావనాజన్యమనియుఁ, జెప్పఁబడును. వాక్యజన్యమనఁగా శ్రవణమువలనఁ దెలివికలుగుట. కొందఱికి శ్రవణమునలనను, మఱికొందఱికి ధ్యానమువలనను, దెలివికలుగును. కాన సూత్రకారులు, భాష్యకారులు, రెండుపక్షములను గనఁబఱచిరి. వార్తికకారులగు సురేశ్వరాచార్యులు, నిధిధ్యానమున, శ్రవణమననములవలనఁ గలుగు నిస్సంశయజ్ఞానమనిరి. (These are called Devotional and Intellectual Meditations in the "Path of Discipleship.") వీని వివరములు ముందుఁజెప్పఁబడును. ధ్యానముచేయువాఁడు ధ్యాత. ధ్యానముచేయఁబడువిషయము ధ్యేయము. ఈ రెంటినిఁజేర్చు వ్యాపారము ధ్యానము. ఈమూఁడు (ధ్యాతృ, ధ్యేయ, ధ్యానములు), ఒకదానికంటె మఱియొకటి వేఱైనట్లగపడుచున్నను, సూర్యకాంతి కిటికీచిల్లులఁగుండ

ప్రవేశింపఁగ, నాకాంతికి నితరసూర్యకాంతికిని గలభేద ము, ఉపాధిచేఁ గలిగినదికాని, ప్రకాశముయొక్క స్వభావ మంతయునొక్కటియే. అట్లే బ్రహ్మమునకు, నంతఃకరణ ములోఁ బ్రతిఫలించిన చిదాభాసుఁడగు, నుపాధివలనఁ గలిగినభేదమే కాని, వాస్తవభేదము లేదు. జీవునకు, జన్మాది షడ్భావవికారములులేవు గాన బ్రహ్మము నిత్యము, త్రికా లాబాధ్యముగాన సత్యము, జ్ఞానస్వరూపుఁడుగాన చైత న్యము, సుఖస్వరూపుఁడుగాన నానందము. మఱియు, అ నృత,జడదుఃఖములకు విరోధిస్వరూపుఁడుగాన బ్రహ్మము సచ్చిదానందము. దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యముగాన ననంతము. ఇట్లు బ్రహ్మమును శ్రుతులు వర్ణించుచున్నవి. మఱియు నిట్టిబ్రహ్మమునకు జీవునకు నైక్యముఁగూడశ్రు తులుచెప్పుచున్నవి. ఈప్రకారము నిరూపింపఁబడిన బ్రహ్మ ముకంటె నధికమగువస్తువు లేదు. అట్టివస్తువున్నచో బ్రహ్మ ము సర్వవ్యాపకము కానేరదు, సర్వవ్యాపకుఁడనియు బ్ర హ్మముకంటె నితరవస్తువు లేదనియుఁ గూడశ్రుతులుచెప్పు చున్నవి. కాన నిర్గుణబ్రహ్మము, అసంగమనియు, సత్యమ నియు, చిన్మాత్రమనియు, అనంతమనియు "అవ్యక్తాదవ్య క్తమ" నియు, ధ్యానజ్ఞానవేద్యమనియు, జీవునితోఁభిన్న ముకాదనియు, సర్వవ్యాపకమనియు, సర్వాత్మమనియుఁ

గూడనీపాదములో నిరూపింపఁబడియెను. దీనిచేఁద త్త్వంప దార్థశోధనము, తత్త్వమస్యాది మహావాక్యార్థములను, జెప్పఁబడినవి. వీనిసంగ్రహశ్లోకము:— 'ఏషోస్మీతివివిచ్య నేతిపరతశ్చిత్తేనసార్థంకృతే,తత్త్వానాం విలయేచిదాత్మని పరిజ్ఞాతేత్వమర్థేపునః, శ్రుత్వాతత్త్వమసీతి బాధితభవ ధ్వాంతంతదాత్మప్రభం, శాంతం జ్యోతిరనంతమంతరుది తానందఃసముద్యోతతే'.

ఈబ్రహ్మమునకు మాయోపాధిగలిగినపుడు, ఈశ్వరుఁడని చెప్పియుంటిమి. ఈయీశ్వరుఁడుసర్వజ్ఞుఁడు,సర్వశక్తిగలవాఁడు,నయినందున, జీవులచేఁ జేయఁబడు కర్మోపాసనాజ్ఞానములఫలములనువారిప్రయత్న తారతమ్యము ననుసరించి యిచ్చుచున్నాఁడని శ్రుతులు చెప్పుచున్నవి. జైమినిఋషి ధర్మమే ఫలమునిచ్చునని చెప్పఁగ నాధర్మము జడముగాన ఫలమునిచ్చుసామర్థ్య ముదానికి లేదుగావున, నీశ్వరుఁడే జీవులకర్మాదులననుస రించి ఫలమునిచ్చుసామర్థ్యము గల చైతన్యస్వరూపుఁడు గాన, నతఁడే ఫలదాతయని బాదరాయణుల తీర్పు. ఈవిషయములో విద్యారణ్యచరిత్రములో నిట్లు వ్రాసి

84. ఈశ్వరుఁడు జీవునికర్మము ననుసరించిఫలమిచ్చును.

తిని. జైమినిబాదరాయణ సిద్ధాంతములను ప్రశ్నప్రతి వచనరూపముగ నిందుఁ గొంతవ్రాసెద. తెనుఁగున శాస్త్రములు లేవు గానఁ దత్సంకేతపదములు సంస్కృతములోనివే వ్రాయవలసివచ్చినందులకు వగచెద.

| సంస్కృతము. | తెలుఁగు. |
| --- | --- |
| "ఇంద్రం మిత్రం వరుణ మగ్ని మాహురథోదివ్య స్స సుపర్ణో గరుత్మాన్ ఏకంస ద్విప్రా బహుధావదం త్య గ్నింయమం మాతరిశ్వాన మాహుః." | ఒక్కఁడానినే విప్రులు ఇంద్రుఁడని, మిత్రుఁడని, వరుణుఁడని, సుపర్ణుఁడగు గరుత్మంతుఁడని, వాయువగు సూత్రాత్మయనియుఁ బలుతెఱంగుల నందురు. |

ఈఋక్కు ఇంద్ర, మిత్ర, వరుణాదులు భిన్న దేవతలని తెలుపునుగాని యొకదేవతయని తెలుపనోపదని మీమాంసకుని యాశయము. ఏకమయినచో వరుణదేవత నుద్దేశించు యాగమున నింద్రప్రార్థనారూపమగు మంత్రము నుచ్చరింపనగు. దేవుఁ డొక్కఁడైనను మూర్తిభేదము లుండవచ్చునుగాన నిది దోషముకాదని వేదాంతియుత్తరము. శివుని కొక్కనికే ప్రాసాదదక్షిణామూర్తి చింతామణి మృత్యుంజయాది మంత్రములు శివమూర్తివిశేష

ములను స్వీకరించి శైవాగమములలోఁ జెప్పఁబడినవి. అటులే గోపాల వామనాదులగు మంత్రములును వైష్ణవాగమములలో నున్నవి. అట్లే వేదమందుఁ గూడ నెందుల నొక్క దేవునికే మూర్తిభేదము చెప్పఁబడియుండలేదు? అనినచో ద్రవ్య (పాలు, బియ్యము, పిండి, మొదలగునవి) దేవత (మిత్రాదులు) లే యాగమునకు స్వరూపములుగానను, ద్రవ్యస్వరూపము దేవతాస్వరూపముకంటె భిన్నముగానను, కర్మభేదము శ్రుతి చెప్పినదనినచో నొక దేవతకే కర్మదశయందు నుపాధిభేదముచే మూర్తిభేదమయ్యెనని వేదాంతి సమాధానము. ఇందుకుఁ బ్రమాణము వాజసనేయ బ్రాహ్మణములోని యిష్టిప్రకరణములోఁ గర్మానుష్ఠానభేద మనువదించి తుదకు దాని నపవాదముఁజేసి దేవత యేకమేయని యీతీరునఁ జెప్పఁబడుచున్నది:—"తద్యదీదమాహు రముంయజేతా ముంయజేతే త్యేకం దేవమేతస్యైవసా విసృష్టిరేష హ్యేవ సర్వే దేవాః". మఱియు వక్ష్యమాణశ్రుతియుక్తులచే దేవుఁడొక్కఁడైనను ఫలభేద ముండవచ్చునని వేదాంతి చెప్పుచున్నాఁడు:—"యథాయథోపాసతే తథైవ భవతి"అను శ్రుతిచే నుపాస్తిప్రకారభేదముచే ఫలభేదము గలుగునని తేలును. లోకములో రాజొక్కఁడైనను, అతనికి ఛత్ర

చామరాది సేవఁజేయు భిన్నసేవకులా సేవానుసారముగ
జీతము పుచ్చుకొనుటలేదా? అటులే దార్ష్టాంతికమందుఁ
జూడనగు. అంతట దేవత ఫలదాతకాఁదని వక్ష్యమాణ
ప్రమాణములచే మీమాంసకుని తలంపు. యాగముచే నా
రాధితమగు దేవత స్వర్గాదికము నిచ్చునా, లేక యాగాను
ష్ఠానజనితమగు నపూర్వము (పూర్వములేనిది క్రొత్తగాఁ
బుట్టినది) గుఁడో యాగమే ఫలదాయకమా? అని సంశ
యము రాఁగా, అయిదాఱు దినములలో ముగించుకర్మము
తత్కర్తకుఁ గాలాంతరమందుఁ గలుగు స్వర్గాదిక ఫలము
నకు సాధనము కానేరదు గాన నింకొక ద్వార మేదియే
నొకటి యవశ్యము కల్పింపనగు, నట్టిచో దేవతాప్ర
సాదమే యాగఫలమును బుట్టించు ద్వారమని కల్పింపఁ
గూడదా యనుటకు వక్ష్యమాణ శ్రుతియుక్తులు ప్రమా
ణములు. "తృప్త ఏవైన మింద్రః ప్రజయా పశుభి స్తర్ప
యతీతి శ్రుతిః"=యజమానుఁడు చేయుయాగముచేఁ దృ
ప్తుండైన యింద్రుండే యాతనికి సంతతిని బశువులనువృద్ధి
చేయును. యుక్తియేమన, కర్త క్రియచేఁదనకిష్టతమమగు
కర్మమును బొందునుగాన కర్మముప్రధానము. ఆకర్మమును
బోధించుసంప్రదానము (చతుర్థ్యంతము) దానికంటె ప్ర
ధానము. ఆచతుర్థ్యంతముచే బోధ్యములగు నింద్రాది దేవ

తలు దానికంటెఁ బ్రాధాన్యములు (ఏ దేవత నుద్దేశించిచే యుకర్మముకంటె దేవతయే ప్రధానమనుట). కాన నా దేవతలు పూజార్హులు. యాగము (యజ్=పూజా) పూజారూపముగాన భోజనముకంటె నతిథియెక్కువవలె దేవతకు యాగ మంగముగాన, రాజువలె దేవతయే ఫలదాతయని వేదాంతి పూర్వపక్షముచేయును. దీని కీతీరున మీమాంసకుఁ డుత్తరము చెప్పును. యాగ దేవతలకుఁ బూర్వోక్తమగు నంగాంగిభావము "స్వర్గకామో యజేత" యను శ్రుతి శబ్దాకాంక్ష ననుసరింపలేదు. 'యజేత' అను సకర్మకక్రియవలన "ఏమిచేయవలయు? దేనిచేఁ జేయవలయు? ఎట్లు చేయవలయు?" అను సంశత్రయము ఆకాంక్షితమగునుగద; దీనిచే శ్రుత్యర్థమేమన, స్వర్గమును గోరువాఁడు యాగమును భావనచేయవలయు నని యీ వాక్యము మూఁడుప్రశ్నోత్తరములను బుట్టించును. యాగమువలన నేమిచేయనగు (ఏమి ఫలము)? స్వర్గము పొందనగు ననియుత్తరము.(1) దేనిచేఁ జేయవలయు. (ఏపూజచేయవలయు)? యాగముఁ జేసిన స్వర్గమువచ్చును (2); ఎట్లుచేయవలయు? దేవతల నుద్దేశించి ప్రయాజాది హోమాంగములచే యజ్ఞముఁ జేయనగు (3). కాన స్వర్గము యజమాననిచేఁ బొందఁదగిన ఫలరూపమయినది. దానిని

బొందుటకుఁ గారణము యాగము, కాన యాగము చేసినఁ గాని స్వర్గము రానేరదు. అట్టి యాగమునకు, ఆజ్యపురోడాశా (పిండి) ది హోమద్రవ్యములు, ఎవరినుద్దేశించి హోమములు చేయఁబడునో యట్టి దేవతలు, ఇతికర్తవ్యములను పేరుగల యంగములు. కాన యాగమంగి (ప్రధానము), దేవత యంగము (అప్రధానము), కాన నతిథి దృష్టాంతము సరి కాదు. తృప్తుఁడగు నింద్రుఁడు యజమానునకుఁ బశుపుత్రవృద్ధిఁ జేయునను శ్రుతి దేవతలు ప్రత్యక్షముగ మనకగపడరు గనుక ప్రత్యక్షప్రమాణముచే బాధితముగాన నర్థవాదమనియు, దేవతకు విగ్రహము లేదు, హవిర్భోక్తృత్వము లేదు, తృప్తినొంది ఫలమునిచ్చు శక్తి లేదు, అని మీమాంసకుఁడు జవాబిచ్చి వేదప్రమాణముఁగూడఁ జెప్పుచున్నాఁడు. మండూకాది క్షుద్రజంతువులు, ఓషధి వనస్పతులగు నచేతనములు గూడ, హవిస్సును భక్షించి తృప్తిఁబొంది ఫలము నిచ్చుచున్నవని శ్రుతి చెప్పుచున్నను, వాని కట్టిసామర్థ్యము లేని సంగతి మనకుఁ బ్రత్యక్షమే కాన నిటులే దేవతలకు విగ్రహవత్త్వము, ఫలదాతృత్వము, లేదని యుపమాన ప్రత్యక్షప్రమాణములచే సాధింపనగు. మఱియు మంత్రార్థవా దేతిహాసపురాణములలో నా దేవతలుగూడఁ దప

శ్చరణక్రతత్వనుష్ఠానపురస్సరముగ బ్రహ్మాస్త్రాది మంత్రప్ర యోగములవలననే సిద్ధిఁ బడసిరని చెప్పఁబడినది కాన యాగమే ప్రధానము. అట్టియాగము, అల్పకాలమే జీవించునుగాన, స్వర్గాదిఫలములవఱకు యజమానునంటి వచ్చునట్టి యాగజన్యమయినట్టి యపూర్వము నర్థాపత్తిప్రమాణముచేఁ గల్పింపక తప్పదు. అట్టియపూర్వముచేతనే దేవతలకుఁ గూడ నిష్టతమసిద్ధియగును. కాన దేవుఁడు ఫలప్రదుఁడు కాఁడని పూర్వమీమాంసకసిద్ధాంతము. జైమినీయసూత్రములలో ద్వితీయనవమాధ్యాయమందీ విచారము సోపస్కరముగఁ జేయఁబడెను. (జై 2అ-1-పా 1,2అ; 6అ-1-3అ) - ఔపనిషదులను వేదాంతులును, నగు బాదరాయణానుయాయులుమాత్ర మీశ్వరునకు ఫలదాతృత్వముఁ జెప్పుదురు. ఇది బ్రహ్మసూత్రప్రథమ ద్వితీయ తృతీయాధ్యాయములందు విచారింపఁబడినది. (బా.1-3-8, 9అ; 2-1-12అ, 3-2-10అ). ధర్మము (కర్మము) ఫలము నిచ్చునా లేక యీశ్వరుఁడిచ్చునాయని సంశయము. మీమాంసకులు చెప్పినన్యాయములచే ధర్మమే ఫలప్రదమనిపూర్వపక్షము. సిద్ధాంతమేమన:- ధర్మమితరునిచే నధిష్ఠింపఁబడకయే ఫలము నిచ్చునా? లేక చేతనుఁ డగునింకొకనిచే నధిష్ఠితమయి ఫలమునిచ్చునా యని

వికల్పించుకొని సిద్ధాంతి సమాధానము చేయుచున్నాఁడు. అచేతనమగు ధర్మమునకుం దారతమ్యజ్ఞానము లేదు గానఁ గర్మమునకుఁ దగిన ఫలమునిచ్చుశక్తిలేదు. చేతనుఁ డాధర్మము నధిష్ఠించినచో నాచేతనుఁడే ఫలదాత కావచ్చును. ఇందుచే ధర్మము వ్యర్థమని తలఁపవలదు. కర్మాపేక్షలేక యీశ్వరుఁడు ఫలదాతయయినచో నతనియందు వైషమ్యనైర్ఘృణ్య (క్రూరత్వ) ము లాపాదింపవలసివచ్చును. కర్మమును జేయనిచో యొకరికి నుత్తమసుఖము, నింకొకరికి మధ్యమసుఖము, మఱియొక్కరికధమసుఖము, నీశ్వరుఁ డియ్యనగు. ఇచ్చినచో నతనికి వైషమ్యముపరిహార్యము. అటులేచిత్రమయిన దుఃఖము నిష్కారణముగ నియ్యనగు. ఇచ్చినచో నైర్ఘృణ్య మీశ్వరునకు వచ్చును. దుష్టశిక్షణ శిష్టరక్షణలను, జేయునీశ్వరున కట్టి దోషములు తగులవు గద. మాండూకవనస్పత్యాదిశ్రుతులర్థవాదములయి స్వార్థత్యాగు లయినను, దేవతావిగ్రహావత్వఫలదాతృత్వవాక్యములర్థవాదములయినను, భూతార్థవాదములు శబ్దప్రమాణేతరములచేత ననధిగతాబాధ్యములు గాన స్వార్థ త్యాగమును జేయవనియు, బాదరాయణులు, (శా-1-3-9 అ) దేవతాధికరణమందు

స్థాపించిరి. మఱియు నంతర్యామి బ్రాహ్మణానుసారముగ. "తృప్త ఏవైనమింద్రః ప్రజయాపశుభిస్తర్పయతీతి" అను శ్రుతికి నర్థము, ఇంద్రదేవత యందు నంతర్యామిగనున్న యీశ్వరుఁడు ఫలదాతయని చెప్పనగు. కావనే యీశ్వరప్రాసాదమే ఫలద్వారము. కావన నీక్రిందవివక్షఁ జేసినచో జైమినీయ బాదరాయణమతములకుఁ బరస్పరవిరోధము లేకుండ సమరసముఁ జేయనగు. వంటవాఁడు వంటవండినను, గట్టెలు బాగుగ వండినవి, అనులోక వాడుకవలెఁ బరమేశ్వరుఁడే ఫలప్రదుఁడైనను, దారతమ్యాపాదనముకొఱకు ధర్మము నవశ్యముగ నంగీకరింపవలెను గాన నాధర్మమే ఫలప్రదమని ప్రాధాన్యముగఁ జెప్పఁబడు వ్యవహార మెందులకుండఁ గూడదు? కాన ధర్మానుసారముగ నీశ్వరుఁడే ఫలమునిచ్చును. అతఁడే సర్వపూజనీయుఁ డగు దేవుఁడు. ఇంకను పుంఖానుపుంఖముగ శ్రుతి యుక్తిపుంజములతో మాధవాచార్యులు వ్రాసిరి.

## మూఁడవ అధ్యాయము—మూఁడవపాదము.

మూఁడవపాదమందు బ్రహ్మస్వరూపప్రాప్తికి సాధనములగునుపాసనా ప్రకారములువివరింపఁబడినవి. ఈ పాదమందు, ఉపాసనము, విద్య, ధ్యానము, నమానార్థకములు.

౮౫. అనుక్రమణిక.

ఉపాసనమనఁగ, గురుశాస్త్ర సంప్రదాయమున నను
రించి శ్రోత్రాదీంద్రియములను శబ్దాదివిషయములనుండి మరలించి, మనసునందుఁ జేర్చి, యామనస్సును బుద్ధియందుఁ జేర్చి, యాబుద్ధివృత్తిని శ్రుతిస్మృతులు బోధించిన ప్రకారముగ నుపాసింపఁదగిన వస్తువునందుఁ జేర్చి, మధ్యమధ్య నితరచింత లేక, దీర్ఘకాలము, నిరంతరము, నాదరముతో, నావస్తువును బుద్ధివృత్తియందు నిలుపుట యుపాసనము. నేను మనుష్యుఁడ ననునభిమానము మనకందఱకు సహజముగ నున్నట్లుపాసింపఁబడు దేవతను నేనను దృఢాభిమానముగలిగి యుపాస్యదేవతాసాక్షాత్కారముగలుగువఱకు నుపాసనముఁ జేయనగు.

86. ఉపాసనా లక్షణము.

ఇట్టి యుపాసనములు దహరవిద్యయనియు, శాండిల్యవిద్యయనియు, లోనుగాఁగలవి శ్రుతులలో 32 విద్యలు చెప్పఁబడినవని పెద్దలు చెప్పుదురు—వీనిలో నొకవిద్య, రెండు, మూడు, నాల్గు, ఉపనిషత్తులలో నున్నది. ఆ విద్య నుపాసించువారావిద్యకే యే విశేషము లేయే వేదాంతములలోఁ జెప్పఁ బడియు

87. బ్రహ్మ విద్యావిశేషములు.

స్నవో తెలిసియుపాసింపనగు— అన్నివిద్యలలో నుపాసింపఁదగిన బ్రహ్మచైతన్యమొక్కటియయినను, ఉపాసించు గుణములు మాత్రము భిన్నముగ నుండును. బ్రహ్మస్వరూప మొక్కటియె కాన దానిని నిరూపించునట్టి సత్యజ్ఞానానందములు, అస్థూల, అనణు, అహ్రస్వ, అదీర్ఘ, అలోహిత, అచ్ఛాయ, అస్నేహాదులను, నన్నిటిని నిర్గుణవిద్యల యందుఁజేర్చి యుపాసింపవలయు. సత్యకామత్వ, సత్య సంకల్పత్వ, భామినీత్వ, వామనీత్వాదిగుణములు, ఏవిద్య యందుఁ జెప్పఁబడునో యావిద్యయందే యుపాసింపవలయును. ఈ విద్యలు సగుణవిద్యలనియు, నిర్గుణవిద్యలనియు, రెండుభేదములు గలవి. సగుణవిద్యల యందు గుణములను బ్రహ్మముతోఁబాటు ప్రధానముగ నుపాసింపవలయు. నిర్గుణవిద్యలయందు బ్రహ్మమును మాత్ర ముపాసింపవలయు, గుణములు, ఉపలక్షణములు, అనఁగ నవివక్షితములు.

విద్యానిష్ఠులు దేహపాత సమకాలమందు (మరణానంతరమందు) తమపుణ్యపాపములను, గుఱ్ఱము జీర్ణరోమములను విదల్చివేయునట్లు, విడుతురనియు, విడువఁబడిన

పుణ్యపాపఫలములు. ఉపాసకులయొక్క స్నేహితులు, విరోధులు, క్రమముగ గ్రహింతురని యు, శ్రుతిచెప్పుచున్నది. ఉపాసనా కాలమందు నుపాసకు లీవిషయము

88. బ్రహ్మవేత్తలపుణ్య పాపదాయవిభాగము.

నుఁ జింతింపవలయునని కొందఱు, విద్యాప్రధానమునుఁ దెలియఁజేయు వాక్యములేకాని, చింతింపనవసరములేదని మఱికొందఱుం, జెప్పుచున్నారు. ఏలాగైనను, ఉపాసకుని పుణ్యపాపఫలములు వాని మిత్రశత్రువులయందు సంక్రమించును.—ఉపాసకునియందుఁ బ్రీతికలిగి పూజానమస్కారాదులు చేయువారు వానిమిత్రులు. ఆసేవచే నుపాసకుని పుణ్యమువంటి పుణ్యఫలము మిత్రులకుఁ గలుగును. అట్లె యుపాసకుని బాపమువంటి పాపము వాని విరోధులకుఁ గలుగును. ఇదియే వాని పుణ్యపాపములు వాని మిత్రశత్రువులయందు సంక్రమించుననుట కర్థము. కాన, బ్రహ్మవేత్తలయందుఁ బ్రేమకలవారై యుండవలెను, గాని యనాదరణ మున్నచో ననర్థము ప్రాప్తించును. నారదుని దృష్టాంతము భాగవతమం దరయనగును. ఉపాసకుని బ్రహ్మవిద్యా సమాప్తికాఁగా, నతనికిఁ బుణ్యపాపములు నశించును. ఇది నాలుగవ యధ్యాయ ప్రథమపాదములో వివరింపఁబడును.

కొన్ని బ్రహ్మవిద్యలలో నుపాసకునకుఁ బుణ్యపాప హాన్యనంతరమున దేవయానప్రాప్తి చెప్పఁబడినది. దేవ యానమున, నుపాసకుని దేహావియోగానంతరము, అర్చి(అగ్ని)రాది దేవతల య్యుపాసకుని (సూక్ష్మలింగ శరీరయుక్తజీవుని) సగుణబ్రహ్మలోకము వఱకుఁ దీసికొనిపోవుదురు. దీని వివరము నాల్గవయధ్యాయ తృతీయపాదమందుఁ జెప్పఁబడును. సగుణబ్రహ్మ విద్యానిష్ఠులు బ్రహ్మలోకములోనుండి బ్రహ్మభోగానుభవమును బొందఁదగినవారుగాన, వారికీమార్గ మావశ్యకము. కొన్ని విద్యలలో నీమార్గము చెప్పఁబడకున్నను, నన్ని సగుణవిద్యలలో నా దేవయానధ్యానము లేనిదే, యామార్గమునఁ బోఁజాలరు గాన నట్టిధ్యాన మావశ్యకము.

89. దేవయానధ్యానము, సగుణోపాసకుల కావశ్యకము.

సగుణనిర్గుణ బ్రహ్మ సాక్షాత్కారు లగుబ్రహ్మవేత్తలు, ప్రారబ్ధశరీరములు విడిచినవెంటనే ముక్తిని బొందుదురు. కాని కొందఱు దేవతలు, ఋషులు, బ్రహ్మ సాక్షాత్కారము గలిగిన పిదప, వారిశరీరములు పోయినతర్వాత, మఱికొన్ని శరీరములనుఁ బొంది, ప్రపంచమందు

90. ఆధికారికులు, వారివ్యాపారము.

వ్యవహరించుచున్నట్లు శ్రుతిస్మృతీతిహాస పురాణముల లోఁజెప్పఁబడుచున్నది. అదియెట్లన:—బ్రహ్మాండమందు నపాంతరతముఁడను బురాణర్షి వేద ప్రవర్తకుఁడుగనుండి, విష్ణునాజ్ఞవలన ద్వాపరకలియుగ సంధియందుఁ గృష్ణద్వైపాయనుఁడుగఁ బుట్టి వేదములనుఁ దిరిగి ప్రవర్తింపఁ జేసెను. వసిష్ఠమహర్షి బ్రహ్మమానసపుత్రుఁ డయ్యెను, నిమిచక్రవర్తిశాపమువలనఁ బూర్వదేహమును గోలుపోయి, బ్రహ్మాజ్ఞచే మిత్రావరుణుల వలన నూర్వశియందుఁ దిరిగిపుట్టె. భృగ్వాది ఋషులు బ్రహ్మమానసపుత్రులయ్యెను, వరుణదేవయజ్ఞమందుఁ దిరిగి పుట్టిరి. సనత్కుమారులుకూడ బ్రహ్మమానసపుత్రులైయును, సాంబమూర్తికి వరమిచ్చి వారికిఁగుమారస్వామిగఁబుట్టిరి. ఇట్లె దక్షనారదాదులుగూడఁ గొన్నికొన్నికారణములచేఁ బూర్వదేహములనువదలి దేహాంతరములనుఁ బొందినట్లుకన్పట్టుచున్నది. వీరిలోఁగొందఱు పూర్వదేహముపోయినతర్వాతనింకొకశరీరమునుధరించుచున్నారు. మఱికొందఱు పూర్వదేహముండఁగనే, యోగ ప్రభావముచే ననేకవిధశరీరములను ధరించుచున్నారు. వీరందఱకు సకలవేదార్థములు బాగుగఁ దెలియును. ఈయీశ్వరులు ప్రపంచరక్షణార్థమై పరమేశ్వరునిచే నియమింపఁబడిన వేదప్రవర్త

నాద్యధికారములు కలవారై యున్నందున, నాయధికారము సమాప్తినొందువఱకు నాశరీరములతోఁ గాని యితరశరీరములతోఁ గాని, తమయధికారములను నడుపుచుందురు. శరీరేంద్రియములకు హేతువగు ప్రకృతిని స్వాధీనపఱచుకొనుటచే నొక దేహమునుండి మఱియొక దేహమునకు, నొకగదినుండి మఱియొకగదికిఁ బోయినట్లు, స్వేచ్ఛతోఁబోవుదురు. అనేకశరీరములను గ్రమముగ నైనను, లేక, నేకకాలమున నైనను, సృజించి, వానియందుఁ దమజీవచైతన్యమును బ్రవేశపెట్టుదురు. వీరు, సులభవలె జాతిస్మరులుగారు. ఏలయన వీరికి మొదట నుపక్రమింపఁబడిన కర్మఫలము, విదేహకైవల్యమువఱకు నుండును. ఈయధికారముల ననుభవించునపుడు, వీరు జీవన్ముక్తులయినను, నాయధికారానంతరము విదేహముక్తు లగుదురు. వీరి కిట్టిమహాపదవి, యీకల్పమునఁ గలుగుటకుఁ బూర్వకల్పమందు వీరు చేసినయుత్కృష్ట పుణ్యకర్మాది విశేషములు మొదటి యధ్యాయములోఁ జెప్పియుంటిమిగద. వీరికిని సామాన్యజీవన్ముక్తులకును సహస్రాంశమువార యున్నది. వీరు కేవల లోకోపకారార్థము సృష్టిస్థితిసంహారకార్యములందుఁ బరమేశ్వరునకు సహాయము చేయుచున్నారు.

ఇట్టివారిలో 37 గురు దేవతలను నక్షత్రేష్టిలోఁ దైత్తిరీయ శ్రుతివర్ణించినది. వారెవరనః—అగ్ని, ప్రజాపతి, సోముఁడు, రుద్రుఁడు, ఋతు, బృహస్పతి, దేవాసురులు, పితరులు, అర్యముఁడు, భగుఁడు, సవిత, త్వష్ట, వాయువు, ఇంద్రాగ్ని, పౌర్ణమాసీ, మిత్రుఁడు, ఇంద్రుఁడు, ప్రజాపతి, ఆపః (వరుణుఁడు), బ్రహ్మ, (పుణ్యకీర్తిని గోరువాఁడు) విష్ణువు, వసువు, ఇంద్రుఁడు, అజుఁడు, అహిర్బుధ్నుఁడు, పూషుఁడు, అశ్వినులిద్దరు, యముఁడు, అమావాస్య, చంద్రుఁడు, అహోరాత్రులు, ఉపానక్షత్రము, సూర్యుఁడు, అదితి, విష్ణువు. వీరిలోఁ గొందఱు జీవుల కర్మానుసారముగ సుఖదుఃఖముల నిత్తురు. కొందఱనేకవిధముల సృష్టిస్థితిలయకర్మములనుఁ జేయుదురు. రాజోద్యోగస్థులవలె నీశ్వర నియుక్తములగు వ్యాపారముల నతిజాగ్రత్తతోఁ జేయుదురు. ఇట్లే బద్ధజీవులకు జ్ఞానోపదేశము నిమిత్తము సిద్ధేశులగు ఋషులు గుప్తవేషములతో సంచరింతురని శ్రీ భాగవతమందలి చిత్రకేతూపాఖ్యానములో (6-స్కం.15 అ.) నున్నది. వారెవరనః—

"సనత్కుమారులు, నారదుఁడు, ఋభు, ఆంగిరసుఁడు, దేవలుఁడు, అసితుఁడు, అపాంతరతముఁడు, వ్యా

నులు, మార్కండేయుఁడు, గౌతముఁడు,వసిష్ఠుఁడు, భగవంతులగు పరశురాములు, కపిలుఁడు,బాదరాయణి(ణుఁడు), రోమశుఁడు,చ్యవనుఁడు, దత్తుఁడు,ఆసురి, పతంజలి పరాశరుఁడు,మైత్రేయుఁడు, భరద్వాజుఁడు, వారుణి, దేవశిరాబోధ్యుఁడు, పంచశిఖుఁడు, హిరణ్యనాభుఁడు, కౌసల్యుఁడు, శ్రుతదేవుఁడు, ఋతధ్వజుఁడు. ఈమహర్షుల వ్యాపారము లోకులకు సుఖమును గలుగఁజేయుటయే! ఇట్టి జ్ఞానోపదేష్టలగు దేవతలు, ఋషులును, గలరని, బృహదారణ్యకములోనుగాఁగల వేదములందును, విష్ణుపురాణసూతసంహితాద్యార్ష గ్రంథములందు నున్నది. పితృయాన దేవయానములలో నుండు నాధికారికులగు 88 వేల పితృదేవతలు 88 వేల మునులు, భూలోకములోఁ గర్మజ్ఞానాభివృద్ధికొఱకుఁ బుట్టుచున్నా రని విష్ణుపురాణములోను యాజ్ఞవల్క్యస్మృతిలోను నున్నది. నిర్గుణ బ్రహ్మజ్ఞానులును సగుణబ్రహ్మోపాసకులును, ముక్తిఁ బొందిన పిదప, లోకోపకారార్థము సర్వలోకములందు సంచరించుచుఁ దమయనుభవమును జనులకు వెల్లడిఁ జేయుచు వారిని భవసాగరమునుండి తరింపఁజేయుదురని తైత్తిరీయభృగువల్లిలోఁగూడనున్నది. భగవంతులగు మహావిష్ణువుగూడ శ్రీరామకృష్ణాద్యవతారముల నెత్తి

ధర్మసంస్థాపనము చేయుదురని శ్రుతిస్మృతిప్రసిద్ధము. శ్రీమహావిష్ణువు సనాతనర్షి యగునారాయణావతార మెత్తి హిమవత్పర్వతదక్షిణపార్శ్వమందున్న బదరికాశ్రమమందు లోకహితార్థమై యీ కల్పాంతమువఱకుఁ దపస్సుచేయుచున్నట్లు భారతభాగవతప్రసిద్ధము. ఆయాశ్రమమునకుఁ జేరువ నుత్తరమున శంబళగ్రామమనియు, కలాపగ్రామమనియు, రెండు ఋషివాటికలు గలవు. వానిలోనున్న ఋషులుకూడ లోకరక్షణార్థము తపస్సు చేయుచున్నారు. వారిలో నిద్దఱు సూర్యసోమవంశస్థులగుమరు, దేవాపి, యను మహనీయులు రాజర్షులయి కలాపగ్రామములో నుండిరి. వారి తపోమహిమచే నిప్పుడు బ్రహ్మర్షులయి యున్నారు. వారివలన రాఁబోవు కృతయుగసృష్టిధర్మములు ప్రవర్తింపఁబడును. దానికిఁ గావలయు యత్న మిప్పటినుండి చేయుచున్నారు. ఈవిషయములో భాగవత విష్ణు కల్కిపురాణములు ప్రమాణములు. శ్రీకృష్ణపరాశరుల సాక్షాచ్ఛిష్యులయినట్టియు, భగవద్వ్యాససమానులునగు మైత్రేయర్షి సనాతనధర్మము నరసి కలియుగంబున జగద్గురుపదంబు నధిష్ఠించియున్నట్లు విష్ణుపురాణ భాగవతములు చెప్పుచున్నవి. వారియాశ్రమము హిమవత్పర్వతమున కుత్తరమని వారి శిష్యులు.

సెలవిచ్చిరి. మరు దేవాపిఋషులు దివ్యజ్ఞానసమాజము నీలోకమున స్థాపించి బ్రహ్మజ్ఞానమును వెల్లడిచేయుచు ధర్మసంస్థాపనముం జేయుచున్నారు. ఋషులలోఁ గొందఱు బ్రహ్మలోకాద్యైశ్వర్యముల నపేక్షించినచో నా యైశ్వర్యములనొంది యాలోకములందు సత్సంగమాదులచే వానియందువిరక్తియుక్తులయి జ్ఞానమునొంది కైవల్యమును బొందుదురు.

ఋషులలోఁ గొందఱు బ్రహ్మయొక్క మానసపుత్రులై యున్నారు. శ్లో. 'మరీచి రత్రి ర్భగవాన్ అంగిరాః పులహః క్రతుః । పులస్త్యశ్చ వసిష్ఠశ్చ సప్తైతే బ్రహ్మణస్సుతాః.' అని హరివంశములోని

90. (అ). ఋషులు, వారిచర్యలు.

సప్తమాధ్యాయగతాష్టమశ్లోకమును, శ్లో. 'మరీచిమత్ర్యంగిరసౌపులస్త్యం పులహంక్రతుం । ప్రచేతసంవసిష్ఠంచ భృగుం నారదమేవ చ । పతీన్ ప్రజానాం అసృజత్ మహర్షీనాదితోదశ' అను మనుస్మృతి ప్రథమాధ్యాయగతశ్లోకమును, నీయర్థమును జెప్పుచున్నవి. సనకసనందనాదులు కూడ బ్రహ్మవలనఁ బుట్టినారని పురాణములందుఁ జెప్పఁబడియుండుటయేగాక బృహదారణ్య ప్రథమాధ్యాయ చతు

ర్థ బ్రాహ్మణమునందు 'సైషా బ్రహ్మణోతి సృష్టిః' అను నాఅనవాక్యమునందు సనకాదుల సృష్టి బ్రహ్మవలన నయినదని రంగరామానుజభాష్యములో వ్రాయఁబడి యున్నది. శంకరభాష్యమును విమర్శించినను నీయర్థము గంభీరముగాఁగనపర్చినట్లు తోఁచుచున్నది. ఈ ఋషులలో మొదటి మరీచ్యాది ఋషులు ప్రాయశః ప్రవృత్తి ధర్మమును, అనఁగా వర్ణాశ్రమాది సామాన్య ధర్మముఁ, బ్రవర్తింపఁ జేసిరనియు, రెండవ సనకసనందనాది ఋషులు నివృత్తి ధర్మమును, అనఁగా నాత్మజ్ఞానరూపమైన విశేషధర్మమునుఁ, బ్రవర్తింపఁజేసిరనియు, గీతాభాష్యారంభగ్రంథమున శంకరులు వ్రాసిరి. మఱికొందఱు ఋషులు పూర్వోక్తమరీచ్యాది ఋషుల యొక్క సంతతి వారైయున్నారు. వారు పరాశర వేదవ్యాసదత్తాత్రేయప్రభృతులు. వీరలందఱుకూడఁ దమ తమ తపఃప్రభావముచే హిరణ్యగర్భునిచేఁ బ్రకటితములుకాకయున్న వేదములయొక్క మంత్ర బ్రాహ్మణ భాగముల నధ్యయనములేకయే గ్రహించి లోకములోఁ బ్రకటించిరి. ఇదియే ఋషిత్వము. 'యుగాంతేంతర్హితాన్ వేదాన్ సేతిహాసాన్ మహర్షయః, తపసా లేభి రేపూర్వం అనుజ్ఞాతాస్స్వయంభువా' అను

స్మృతి వచనమిందుకుఁ బ్రమాణము. వేదములందుఁ బ్రతిపాదింపఁబడిన నామధేయములు గల మను, వసిష్ఠ, యాజ్ఞవల్క్య, పారాశర్య, జనక, అజాతశత్రుప్రభృతులు, ఆధికారికపురుషులు. వీరు ప్రవాహనిత్యులుగాఁ బ్రతికల్పమునందు జన్మించి పరమేశ్వరాజ్ఞానుసారముగా ధర్మజ్ఞానములను లోకములందుఁ బ్రవర్తింపఁజేయుచున్నారు. వీనిలోఁ గొందఱు వసిష్ఠ సనకాదులు శాపాదులచేఁ బూర్వదేహములను విడిచి, ఊర్వశ్యాదులందు సమాన నామరూపములతో జన్మించి పూర్వమువలె ధర్మజ్ఞానములనుఁ బ్రవర్తింపఁ జేయుచున్నారని, 3-3-3౨ యావదధికార సూత్రభాష్యమునందు వ్రాయఁబడి యున్నది. రెండవతరగతి ఋషులలో శక్తి, పరాశరాదులు, బ్రాహ్మణపురుషులకు బ్రాహ్మణ స్త్రీలయందవతరించినను, వ్యాసాదులు జాత్యంతర స్త్రీలయం దవతరించినను, ఉత్పత్తి ప్రభృతిబ్రాహ్మణత్వము కలవారుగానే స్మృతీతిహాసపురాణములందు వ్యవహరింపఁ బడుచున్నారు. మఱి దేవాపి విశ్వామిత్రాది ఋషులు, ఉత్పత్తి మొదలుకొని క్షత్రియజాతిలో నుండినను దపోవిశేషముచేత నంతర్గతమైన బ్రాహ్మణత్వమును బహిర్గతముగాఁ జేసి బ్రహ్మర్షులైయున్నారు. కావున బ్రాహ్మణత్వమనునది, యదృష్ట

విశేషసంయోగమేకాని కేవలజాతిగాదు. ఈయర్థము దేవతాధికరణములోని 'తదుపర్యపి బాదరాయణ స్సంభవాత్,' అనుసూత్రముయొక్క రామానుజభాష్య వ్యాఖ్యాన శ్రుతప్రకాశికలో సయుక్తికముగా వ్రాయఁబడియున్నది. వీరందఱు అధికారికపురుషులని యావదధికార సూత్రభాష్యములోఁ జెప్పియున్నారు. అధికారికులనఁగా లోకమునందు సామాన్యవిశేషరూపధర్మద్వయ ప్రవర్తనార్థమై పరమేశ్వరునిచే నియమింపఁబడినవారు. వీర లాయాకాలములందు లోకులకు ధర్మజ్ఞానముల నుపదేశించుచు నిజరూపములతోఁగాని రూపాంతరములతోఁగాని పరమేశ్వరునివలె సంచరించు చున్నారు. పరమేశ్వరుఁడు శ్వేతద్వీపమందు నిజరూపముతో నారదాదులకుఁ దత్త్వోపదేశమును జేసిరని శాంతిపర్వనారాయణీయములోను, మత్స్యవరాహ రామకృష్ణాది రూపములతో వైవస్వతాదులకు నుపదేశించిరని భారతభాగవత మత్స్యపురాణాదులయందును, జెప్పఁబడియున్నది. అటులే నారదాదులుఁగూడ లోకులకు ధర్మజ్ఞానములను నిజరూపముతోను, రూపాంతరములతోను, నుపదేశించుచు సంచరించుచుందురు. ఈయర్థము శ్రీభాగవత షష్ఠస్కంధ 15-వ అధ్యాయములో, శ్లో. "కాయువాంజ్ఞాన

సంపన్నా మహిమ్నాచ మహీయసాం। అవధూతేన వేషేణగూఢా వివసమాగతౌ। చరంతిహ్యవనాకామం బ్రాహ్మణాభగవత్ప్రియాః. మాదృశాంగ్రామ్యబుద్ధీనాం బోధాయోన్మత్తలింగినః। కుమారో నారద ఋభురంగిరా దేవలోసితః" ఇత్యాది శ్లోకములును, దశమస్కంధము 8. అధ్యాయమునందు,— శ్లో. "మహద్విచలనం నృణాం మాదృశాం దీనచేతసాం। నిశ్శ్రేయసాయ భగవన్ నాన్యథాకల్పతే క్వచిత్" అనిగర్గమహర్షినిగూర్చి నందునిచేఁ జెప్పఁబడిన శ్లోకమును, ప్రతిపాదించుచున్నవి. నారద సనత్కుమారాది దేవర్షులును యాజ్ఞవల్క్య భృగు శ్వేతకేతుప్రభృతి బ్రహ్మర్షులును, జనకాజాతశత్రు ప్రవాహణాది రాజర్షులును, నధికారస్థానములయందుండి ధర్మజ్ఞాన ప్రవచనపరులై యున్నారు. బృహదారణ్య ఛాన్దోగ్యాది వేదాంతములు భృగుయాజ్ఞవల్క్యాదులు బ్రహ్మజ్ఞాన ప్రవర్తకులైనట్లును, పరాశర స్మృతి ప్రథమాధ్యాయ 15 శ్లోకము, దాని వ్యాఖ్యయు వసిష్ఠగర్గనారదాదులు ధర్మశాస్త్రప్రవర్తకులైనట్లునుఁ జెప్పుచున్నవి. ధర్మజ్ఞానప్రవర్తనాధికారమందు నియుక్తులైన పూర్వోక్త మహర్షులు ప్రతికల్పమునందు నావిర్భవించి సమాన నామరూప వ్యాపారములు గలవారై యుండుటవలననే

యనాది సిద్ధములైన పదములయందు వీరి నామధేయములు కూర్పఁబడి వారిచే జరిగింపఁబడిన వ్యాపారములు ప్రతిపాదింపఁ బడియున్నవి. దేవతాధికరణములోని 'శబ్దఇతిచేన్నాతః ప్రభావాత్ ప్రత్యక్షానుమానాభ్యాం' అనుసూత్రభాష్యమునందు, ఇంద్రాది దేవతావాచక శబ్దములు జాతివాచకములుగాని, వ్యక్తివాచకములుగావు, వ్యక్తివాచకములైనచోఁ దత్తద్వ్యక్తి వినాశానంతరము, తత్తద్వాచకములగు నింద్రాదిశబ్దములర్థశూన్యములై, యప్రమాణములగునని, నిరూపింపఁ బడియున్నది. ఇది యుక్తమే; లోకమునందు దేవదత్తుఁడనువానికిఁ గుమారుఁడు కలిగినపుడు వానికి యజ్ఞదత్తుఁడని నామమునుంచుదురు. యజ్ఞదత్తుఁడుండువఱకు నామమర్థయుక్తమైయున్నను వానిమరణానంతర మానామమర్థశూన్యమగును గదా! ఈన్యాయముచేతనే వేదములయందుఁ గల ఋషివాచకశబ్దములు గూడ జాతివాచకములే యని నిశ్చయింపవచ్చును. ఛాన్దోగ్యములోని 'సద్విద్య' 'భూమవిద్య' కఠవల్లిలోని 'నాచికేతవిద్య' తైత్తిరీయములోని 'భార్గవీవిద్య' బృహదారణ్యములోని 'అక్షరవిద్యా' ప్రభృతివిద్యలు నిర్గుణవిద్యలనఁబడును. వీనినిఁ బ్రకటింపఁజేసిన యుద్దాలక శ్వేతకేతు సనత్కుమారనారదులు మృత్యు

నచికేతులు, భృగువరుణులు, జనకయాజ్ఞవల్క్యాదులు నిర్గుణవిద్యానిష్ఠులు. అక్షివిద్య, దహరవిద్య, శాండిల్యవిద్య, పంచాగ్నివిద్య, మొదలగునవి సగుణవిద్యలు. వీనినిఁ బ్రవర్తింపఁజేసిన సత్యకామోపకోసలాదులు సగుణవిద్యానిష్ఠులని నిర్ణయింపఁదగియున్నది. దహరవిద్యారంభమందుఁ బ్రజాపతి యావిద్యనుఁ బ్రవర్తింపఁజేసినట్లగపడకపోయినను, దహరవిద్యాశేషమైన ప్రజాపతివిద్యయందుఁ బ్రజాపతిప్రవర్తకుఁడని తెలియఁబడుచున్నందున దహరవిద్య ప్రజాపతిచేతనే ప్రవర్తింపఁజేయఁబడినదని నిశ్చయింపఁదగియున్నది. వీరిలో శ్వేతకేతువు నిర్గుణసద్విద్యయందును, సగుణపంచాగ్నివిద్యయందును, ప్రవర్తకుఁడైనట్లు కనపడుచున్నను, సగుణవిద్యనిర్గుణవిద్యాప్రాప్తికి సాధనమైనందున ముందుఁగా సగుణవిద్య ననుష్ఠించి తర్వాతనిర్గుణవిద్యానిష్ఠుఁడైనట్లు చెప్పినవిరోధములేదు. శ్లో 'నిర్విశేషం పరంబ్రహ్మ సాక్షాత్కర్తుమనీశ్వరాః । యే మందాః తేనుకంప్యంతే సవిశేషనిరూపణైః. వశీకృతేమనస్యేషాం సగుణబ్రహ్మసేవనాత్ । తదేవావిర్భవేత్ సాక్షాదపేతోపాధికల్పనం' అని కల్పతరువులో సగుణవిద్యనిర్గుణవిద్యాప్రాప్తికి సాధనమని వ్రాయఁబడియున్నది. సత్యజ్ఞానానందములు, అస్థూలత్వాదృశ్యత్వాదులును, స్వరూప

నిరూపకధర్మములు. వీనినుపసంహరించుకొని చేయఁబడు నుపాసనము నిర్గుణవిద్యయనఁబడును. వీనిని, సత్యకామత్వ, సత్యసంకల్పత్వాదినిరూపిత స్వరూపవిశేషణములను, నుపసంహరించుకొనిచేయఁబడు నుపాసనము సగుణవిద్యయనఁబడును. నిర్గుణబ్రహ్మనిష్ఠులైన శ్రీశుక, వైశంపాయన, యాజ్ఞవల్క్య ప్రభృతులు తత్త్వజ్ఞానమును, పరీక్షిత్, జనమేజయ, జనకాదులకు నిర్హేతుకముగ నుపదేశించినందున, వీరికి పరహితాచరణమే యవశ్యమని యభిప్రాయముకల్గియున్నట్లు కనుపడుచున్నది. కావుననే గీ.12-అ.3,4,"యే త్వక్షరమనిర్దేశ్య,"మనుశ్లోకములందు అక్షరబ్రహ్మోపాసకులకు 'సర్వభూతహితేరతాః' అనివిశేషణమియ్యఁబడియున్నది. హితమనఁగాఁ దత్కాలమందుఁ గటువుగానుండి యుత్తరకాలమందు సుఖకరమైనది. నిర్గుణనిష్ఠులు సర్వభూతహితపరులై యుండుట స్వభావము. 'అమానిత్వా'ది గుణములు, ఆరురుక్షువుకుఁ బ్రయత్నసంపాద్యములైనందున సాధనములనియు, ఆరూఢులకు నప్రయత్నసిద్ధములైనందున స్వభావములనియు, మధుసూధనస్వామివారు గీతోపోద్ఘాతములోఁ జెప్పియున్నారు. కావున సాధనమైన సగుణవిద్య ననుష్ఠించువారును సాధ్యమయిన నిర్గుణవిద్య ననుష్ఠించువారును బరహితాచరణముగలవారై యుండుట యావశ్యకము. గీ. 18.

అ 68-69. శ్లో "య ఇదం పరమం గుహ్యం మద్భక్తేష్వభిధాస్యతి, భక్తింమయిపరాం కృత్వా మామేవైష్యత్య సంశయః.నచతస్మాన్మనుష్యేషుకశ్చిన్మేప్రియకృత్తమః,భవితానచమేతస్మాదన్యః ప్రియతరోభువి", ఆనువచనములయందుభగవత్తత్త్వజ్ఞానము నుపదేశించుటయే భగవదనుగ్రహసంపాదక కృత్యములలో నుత్తమోత్తమమనియు,నట్లుపదేశించువారలే యత్యంతభగవదనుగ్రహపాత్రులగుదురనియు,నతివిశదముగాఁ జెప్పఁబడియున్నది. కావున సజ్జనులైనవారలు యథాశక్తిపరహితాచరణపరులై యుందురుగాక (ఇది బళ్లారిలో 1915సం॥ ఆగస్టు నెలలో జరిగిన దివ్యజ్ఞానసభయందు నేనిచ్చిన యుపన్యాససంగ్రహము).

**91. బ్రహ్మోపాసనావిధానము.**

సగుణ బ్రహ్మోపాసనమందు బ్రహ్మమే నేను, నేనే బ్రహ్మము, అని రెండువిధములుగ (అనులోమవిలోమముగ) బ్రహ్మము నుపాసింపవలయు-నిర్గుణ బ్రహ్మజ్ఞానులుగూడ నిట్లుచేయవలయు ననుట సహజమే. సగుణోపాసనా కర్మాంగోపాసనావిధానవిశేషములు గూడఁ జెప్పఁబడినవి. కర్మాంగోపాసనములలోఁ గొన్ని యాగమగు కర్మమునకుఁ, గొన్ని యాగకర్తకు, నంగములు.

యాగకర్తయగు పురుషుఁడు చైతన్యముతోఁగూడిన దేహమా? లేక దేహముకంటె నత్యంత భిన్నుఁడగు చేతనుఁడా? అను సంశయము కలుగఁగ స్వర్గాదిలోకాంతరమును గోరువాఁడు యాగమును జేయవలయునని శాస్త్రములోఁ జెప్పియున్నందునను నీ శరీర మిచ్చటనే నశించును గనుకను, శరీరముకంటె నత్యంతము వేఱగువాఁడు పురుషుఁడని నిశ్చయింపఁ దగియున్నది. శరీరముండఁగనే చైతన్యము దానిని వదలిపోవుచున్నది. శరీరధర్మములని నిశ్చయింపఁబడిన తెలుపు, నలుపు, మొదలగు రంగులు శరీర ముండువఱకు నుండునుగాన, చైతన్యము దేహముకంటె వేఱు - ఈ లోనుగాఁగల యనేక యుక్తులతోఁ జార్వాకమగు నాస్తికమతము ఖండింపఁబడినది. ఆచైతన్యము గలవాఁడె పురుషుఁడు. ఈనిర్ణయము పూర్వోత్తరమీమాంసల మొదటఁ జేయఁ దగినది. అయినను సూత్రకారులు ప్రసంగవశమున నిచటఁ జేసిరి.

ఉపకోసల, దహర, శాండిల్యాది సగుణవిద్యల యందు నుపాస్యమగు బ్రహ్మమొకటియైనను గుణములు భిన్నములుగ నున్నందున నావిద్యలొకదానికంటె

నొకటి భిన్నములుగాని యేకముగావు. ఈవిద్యలన్నిటికి మోక్షమే ఫలముగాన ముముక్షువులు వీనిలో నొకవిద్యనేయుపాసింపవలయునుగాని, రెండుమూడుఁ జేర్చి యుపాసింపనగత్యములేదు. పశు పుత్ర స్వర్గాదులను గోరువారు కోరికపూర్తిచేయు కామ్యవిద్యలలో నొకటి కాని యెక్కువగాని యిష్టానుసార మనుష్ఠింపవచ్చును.

92. విద్యానుష్ఠాన విభాగములు.

ఈపాదములో నిర్గుణమోక్షమునకు నిర్గుణబ్రహ్మోపాసనము సాధనమనియు,నీవిద్యయొక్కటియే యనియు, సగుణమోక్షమునకు సగుణ బ్రహ్మోపాసనములు సాధనములనియు, నవిపెక్కులనియు, వానిలో నేదియైన నొకటియే యాచరింపఁదగుననియు, నిశ్చయింపఁబడినవి. శ్రౌతవిద్యావిధానములు వాసిష్ఠబ్రహ్మకల్పములలో సప్రకారముగ నిరూపింపఁబడినట్లు విద్యారణ్యులు, అప్పయదీక్షితులు, వ్రాసినను, నావిద్యల కంతవ్యాప్తిలేదు. ఒకటిరెండు విద్యలప్రచారముమాత్ర మగపడును. "నిత్యం స్మరేత్ జలదనీలతనుం హరింవా శార్దూలచర్మశశిఖండధరం హరంవా, గ్రీష్మే సుశీతలమివహ్రదమస్తశోకం బ్రహ్మప్రవిశ్యభజనిర్వృతి మాత్మనీనాం" అని కృష్ణమిశ్రులు చెప్పినట్లు హరిహరాదులను సగుణనిర్గుణరూపములతో

ధ్యానించి శాంతిని బొందుమహాత్ము లిప్పటికి విరళముగ నున్నారు.

## మూఁడవ అధ్యాయము - నాల్గవపాదము.

93. అనుక్రమణిక.

నాల్గవపాదములో నిర్గుణబ్రహ్మజ్ఞాన సగుణబ్రహ్మోపాసనములే మోక్షసాధనములనియు, వానికి యజ్ఞదానాదులగు వర్ణాశ్రమ ధర్మములు, శమదమాదులగు సాధనసంపత్తియు, శ్రవణత్రయము, అంగము లనియు, బ్రహ్మచర్యాద్యాశ్రమములందుండువారును, విధురస్నాతకులగు నిరాశ్రములును, నీరెండువిద్యలయం దధికారులనియుఁ, గాని సన్న్యాసులు ముఖ్యాధికారులు గాన వారి కతిశీఘ్రముగ ఫలించు ననియు, మోక్ష మేక స్వరూప మనియు నిరూపింపఁబడినవి.

ఆత్మజ్ఞాన మొక్కటియే మోక్షమునకు ముఖ్యసాధన మని బాదరాయణమతము. ఆత్మజ్ఞానముగలజనకాదులు వైదికకర్మముల నాచరించుట వలన, జ్ఞానము

తోఁగూడి చేయఁబడుచున్న కర్మమే ఫలవంత మని శ్రుతులు చెప్పుచున్నందునను, వేదవేదార్థములను దెలిసికొని కుటుంబము లందుండి యావజ్జీవము కర్మముఁ జేయవలయునని శ్రుతులు చెప్పుట వలనను, ఆత్మజ్ఞానము కర్మాంగముగాని స్వతంత్రసాధనముకాదని జైమిని తలంపు. దేహాతిరిక్తము, కర్తృత్వభోక్తృత్వాది సహితము, నగునాత్మజ్ఞానము, కర్మాంగమయినను, కర్తృత్వభోక్తృత్వరహితము, అసంగము, అగునాత్మజ్ఞానము ముక్తికి స్వతంత్రసాధన మని కావషేయాది ఋషులు మోక్షార్థమై కర్మత్యాగముఁ జేసినట్లుగూడ శ్రుతిలోనుండుటచే నట్టియాత్మజ్ఞానము కర్మాంగముగాదు! అట్లయినచో నాత్మజ్ఞానముగల వారందఱుఁ గర్మముఁ జేయవలసిన దే. అట్లుచేయుటలేదు. జీవితకాలమంతయుఁ, గర్మముఁ జేయవలయునను శ్రుతి యజ్ఞుల విషయము, లేదాజ్ఞానస్తుతికొఱకైన నుండనోపు. మఱియుఁ, గర్మమం దధికారము, భేదజ్ఞానముఁగలవారికిఁ గలదు. భేదజ్ఞానమునభేదాత్మజ్ఞానముచే నశించుచున్నది. కాన నాత్మతత్వజ్ఞానము గలవారు వేదోక్తకర్మములఁ జేయ నక్కఱలేదు, అనఁగ నాశ్రమధర్మములతో వారికిఁ బనిలేదు. మఱియు సర్వకర్మ

94. ఆత్మజ్ఞానము మోక్షసాధనము.

త్యాగముఁజేసిన సన్న్యాసులకు నాత్మజ్ఞానము గలదు గావున నాత్మజ్ఞానము మోక్షమునకు స్వతంత్రసాధనమని బాదరాయణులు తీర్మానించిరి.

**95. సన్న్యాసము.**

సన్న్యాసాశ్రమము శ్రుతిస్మృతులలో సుప్రసిద్ధము. సన్న్యాసులకు నితరాశ్రమములకువలె కర్మబాహుళ్యము లేదు గావునను, నితర ప్రతిబంధములు లేవు గావునను, నాత్మవిచారము, నాత్మజ్ఞానముఁ దృఢముగఁ గలుగ నవకాశము హెచ్చుగానున్నది, కాన సన్న్యాసులు బ్రహ్మవిద్యయందు ముఖ్యాధికారులు. కాని సన్న్యాసాశ్రమముఁ బొందినవారు తిరిగి పూర్వాశ్రమమునకు రాఁగూడదు. వచ్చినచో వేదాంతోపదేశముఁ బొందుటకుఁగాని, చేయుటకుఁగాని, వారికి యోగ్యతలేదు. వారు ప్రాయశ్చిత్తులయినను, బరలోకపాపము పోవును గాని, వారితో నీలోకమున సవ్యవహారము చేయఁగూడదు.

శ్రౌతస్మార్తలౌకికకర్మములు స్వప్రయోజనము కొఱకుఁ జేసినచో బంధకరములని శాస్త్రము చెప్పుచున్నది. దానికియుక్త్యనుభవములుసహాకారులు. ఆకర్మ

ములే (మానసిక, వాచిక, కాయికములు) యభిమానములేకయు, ఫలాపేక్ష లేకయు, భగవదర్పణ పురస్సరముగను, జేయఁబడినచో, రజస్తమోగుణముల వలనఁగలిగిన చిత్తమలమును బోఁగొట్టి, సత్వరూపమగు చిత్తమును శుద్ధిచేసి, యాత్మజ్ఞాన మాచిత్తమునందంకురించుటకు మాత్రము దానికి యోగ్యతను గలుగఁజేయునని శాస్త్రము చెప్పుచున్నది. కర్మము ఫలదాయకముగాన, నిరభిమానముతో ఫలము కోరక చేయఁబడు కర్మములును బరుల కుపచరింపక మానవు. ఆత్మజ్ఞానమవిద్యను నాశనముఁజేయుటలోఁ గర్మసహాయము నపేక్షింపదు. దీపము వెలిగించుటకు (పుట్టుటకు), వత్తి చమురు లగత్యమయినను, జీఁకటిని బోఁగొట్టుటలో వత్తి చమురులసాయము దీపమున కవశ్యకము లేనట్లు, ఆత్మజ్ఞానము కర్మసహాయములేకయే యవిద్యను నశింపఁజేయును. కాని భగవంతులు కుచేలున కిట్లు సెలవిచ్చిరి:—"కేచిత్కుర్వంతి కర్మాణి కామైరపహృతచేతనః। త్యజంతః ప్రకృతీర్దైవీ ర్యథాహంలోక సంగ్రహం". గీతలలో "మామేవ యే ప్రపద్యంతే మాయామేతాంతరంతితే, జ్ఞానేనతుతదజ్ఞాన మేషాం నాశితమాత్మనః", అని

96. కర్మము జ్ఞానోత్పత్తికి బహిరంగ సాధనము.

యర్జునునకు సెలవిచ్చిరి. వీని వలనను, భగవద్గీతా తృతీయాధ్యాయాద్యుపదేశము వలనను, మన మరయవలసిన విషయమేమన:—భగవద్రూపమగు జగత్తునకుపచరించు కర్మములఁ జేయుటయు, భగవచ్ఛరణాగతియు, బ్రహ్మైక్యజ్ఞానము,మాయాతత్కార్య నాశమును జేయును. కనుకనే కర్మభక్తి జ్ఞానములు మూఁడునొండొరులకు సహకారులు - కర్మభక్తులవలన నవిద్యాకార్యనాశమనియు, జ్ఞానమువలన నవిద్యానాశమనియు, నద్వైతాచార్యులగూఢాశయము. పరోపకారము కొఱకు, భగవదవతారములు, ఆధికారికులు, జీవన్ముక్తులు, నగు జనకాదులు చేయుకర్మము పరమార్థయోగము గాని, యజ్ఞులుచేయు కర్మము వంటిదిగాదని శంకరులు గీతాభాష్యములో వ్రాసిరి. కర్మాచరణప్రకారములు, వాని ఫలములు, 109, 110-పేరాలలోఁ జూడనగు.

బ్రహ్మైక్యజ్ఞానముపుట్టుటకు, శమ, దమ, ఉపరతి, తితిక్షా, శ్రద్ధా, సమాధానాదులు, ముఖ్యాపేక్షితములు. శమాదిషట్కమునకు షట్సంపత్తియనిపేరు. ఈసాధనము బ్రహ్మవిచారము(శ్రవణమననములు)చేయు కాలమందు గురువుచే నుపదేశింపఁబడు విషయములకు

శిష్యుండు పరాకులేక గ్రహించుటకుపయుక్తములే కాక, నిదిధ్యాసనమునకుఁ గూడ నివి ముఖ్య సాధనములు. ఆదిపదముచేఁ బూర్వోక్త నిత్యానిత్యవివేకము, వైరాగ్యము, ముముక్షయు, గ్రహింపనగు. శమమన లౌకిక వ్యాపారములనుండి మనస్సు నుపరమింపఁజేయుట. ఇది

97. శమదమాదులు జ్ఞానోత్పత్తికిని, జ్ఞానపరిపాకమునకును, నావశ్యకములు, అంతరంగ సాధనములు.

వైరాగ్యమువలనఁ గలుఁగుననియు, దీనిపేళ్లు వశీకార సంజ్ఞ, మనోజయము, లనియు, వైరాగ్యము నిత్యానిత్యవివేకజ్ఞానమువలనఁ గలుగుననియు, వాచస్పతియభిప్రాయము. దమమనఁ దనజీవనమున కనవసరమగు బాహ్యేంద్రియవ్యాపారోపరమణము. ఉపరతియన, సత్వశుద్ధికొఱకు విధిననుసరించి నిత్యాదికర్మపరిత్యాగము, లేక సర్వైషణా త్యాగరూపమగు సన్న్యాసము, అని శంకర సురేశ్వరానందగిరి రామానందాదుల తలంపు. దాని హేతువులు వార్త్తికములోఁ జూడనగు. ఉపరతియనవిషయోపరమణమని వాచస్పతియాశయము. తితిక్షయనఁ దనజీవనమునకు భంగములేని శీతోష్ణాది ద్వంద్వసహనము. గురుశాస్త్రపరలోకములందు విశ్వాసము శ్రద్ధ. నిద్రాలస్యాదులులేని చిత్తైకాగ్రత సమాధానము. వీని

లో శ్రద్ధాసమాధానములు వికల్పములుగఁ గూడ శ్రుతి లోఁ జెప్పఁబడినవి.సమాధానమీశ్వరభక్తి. అదియీశ్వ రానుగ్రహము వలనఁ గలుగు నని వృద్ధాభిప్రాయము.పర మానందస్వరూప మగు మోక్షలక్ష్మీదర్శనత్వరయే, ముముక్షు. ఈనాలుగుసాధనములు బ్రహ్మజిజ్ఞాసకే కాక బ్రహ్మజ్ఞానమునకుఁ గూడ సాధనములగుటంజేసి, జ్ఞాన పరిసమాప్తివఱకును ననుష్ఠింపఁదగినవి. జీవన్ముక్తిపర్యం తము నీసాధనసంపత్తి నావృత్తిచేయనగునని విద్యా రణ్యాదుల యభిప్రాయము. వీనిని యోగశాస్త్రకారులు యమాదిపంచకముగ వివరించిరి. వానిస్వరూపములు, ఫలములు,పతంజలియోగశాస్త్రమున నరయనగు. సన్యా సము బ్రహ్మవిచారమునకు నంగమయినచో నది వివిది షాసన్యాసమనఁబడును. మొదటిసన్యాసి యగు కుటీచ కుఁడు తనధర్మాచరణములచే జిజ్ఞాసాప్రతిబంధకపాప ములను బోఁగొట్టుకొనును. రెండవసన్యాసియగు బహూ దకుఁడు, జ్ఞానాంగములగుశాంతి దాంత్యాదులను దన యాశ్రమధర్మానుష్ఠానముచే సంపాదించును. హంస యగు మూఁడవసన్యాసి తన ధర్మాచరణముచే వేదాంత శ్రవణేచ్ఛను గలిగించుకొనును. నాల్గవసన్యాసియగు పర మహంస వేదాంతశ్రవణముచే బ్రహ్మజ్ఞానమును బొందు

ను. ఈవిషయము సూతసంహితలోనున్నది. నిత్యానిత్య వివేకములోనగు సాధన చతుష్టయము శుభేచ్ఛయను ప్రథమజ్ఞానభూమిక. గురువునొద్దఁ జేయు శ్రవణమనన ములు విచారమను రెండవభూమిక. ఆరెంటివలనఁ గలుగు నిశ్చయజ్ఞానము నిదిధ్యాసనము. అదియే తనుమానసి యను మూఁడవభూమిక. నాల్గవభూమిక తత్వసాక్షా త్కారమను సత్వాపత్తి. అయిదాఱేడు భూమికలు జీవన్ముక్తియవాంతరభేదములు. అయిదవభూమిక నె క్కువఱకు యమాదులు, నిత్యానిత్యవివేకాది సాధ నచతుష్టయము, వాసనాక్షయమనోనాశనములు, శ్రవ ణాదులు, యత్నసాధ్యములు; తర్వాత నవి జీవన్ము క్తునిలక్షణములు. మహోపనిషద్యోగవాసిష్ఠాదులలోను వీనివిశేషము లరయనగు. బ్రహ్మజ్ఞానాంతరంగసాధన సంగ్రహశ్లోకము:—"నిత్యానిత్యవిచారణాప్రణయినీ, వైరాగ్యమేకంసుహృత్, సన్మిత్రాణి యమాదయః, శమదమప్రాయాః సహాయామతాః, మైత్ర్యాద్యాః పరి చారికాః, సహచరీనిత్యంముముక్షా,బలాదుచ్ఛేద్యారిపవ శ్చమోహామమతా సంకల్పసంగాదయః"-ఈయంగముల తోఁగూడిన సద్గురుశాస్త్రోపదేశ పూర్వకమగు శ్రవణత్ర యముచే బ్రహ్మాత్మైక్య జ్ఞానమలవడును.

ప్రసంగసంగతి నాపత్కాలములో, భక్ష్యాభక్ష్య విచారము చేయఁబడినది. ప్రాణముపోవు నాపదవచ్చిన యెడల నభక్ష్యపదార్థములఁ బుచ్చుకొని ప్రాణరక్షణముఁ జేసికొనవచ్చును గాని, మద్యము నెప్పుడు గ్రహింపఁగూడదు. బ్రహ్మజ్ఞానియు నీనియమమునకుఁ గూడలోఁబడియే నడువవలయు. ఇప్పటికాలపు నవనాగరికులలోఁ గొందఱు దేశకాల జాత్యాదివ్యవస్థల నతిక్రమించి, యభక్ష్యములను దినుటయు, స్వదేశీయ విదేశీయ సురాపానముఁ జేయుటయుఁ గడు శోచనీయము.

98. ఆపద్ధర్మము.

వర్ణాశ్రమ ధర్మములాయా వర్ణాశ్రమములందుండు వారాచరింపవలయు. వారిలోఁ గొందఱకు మోక్షేచ్ఛ కలిగినచో మోక్షసాధనమగు చిత్తశుద్ధి నుద్దేశించి యాకర్మములాచరింపనగు. ఈ యాచరణ మొకటే కాని రెండుపర్యాయము లావశ్యకము లేదు. అగ్నిహోత్రాదికములు లేని స్నాతకులు, (బ్రహ్మచర్యసమాప్తినిబొంది వివాహము చేసికొనని వారు), విధురులు (భార్యలు పోయినవారు), స్త్రీలు, కూడ

99. సర్వాశ్రమ ధర్మములు బ్రహ్మజ్ఞానమున కంగములు.

బ్రహ్మవిద్యయందు యత్నముఁ జేయ నగు. రైక్వగార్గి సంవర్తాదుల చర్యలు నిదర్శనము లని శ్రుతిస్మృతులు చెప్పుచున్నవి. మానవసాధారణధర్మములగు జపోపవాస దేవతాపూజ లోనగు వర్ణధర్మముల నాచరించుటచే బ్రహ్మవిద్యకలుగును. మనువుకూడ (2 అ. 87 శ్లో.) బ్రాహ్మణునకు సర్వభూతములందు మైత్రిఁ గలిగియుండుట సహజముగాన, నితరకర్మములు చేసినను, జేయకున్నను, జపయజ్ఞముచేతనే యాత్మజ్ఞానము గలవాఁడగునని సెలవిచ్చెను. కావున జపమత్యావశ్యక మనియు, నితర హింసాప్రయుక్త కర్మము లనావశ్యకము లనియు, దీని తాత్పర్యము. భగవంతులుగూడ గీతలలో 5,6,12 అధ్యాయములలో సర్వభూత హితమందాసక్తిఁగలవాఁడు కర్మయోగులలో నుత్తముఁడనియు, నిర్గుణబ్రహ్మోపాసకుఁడనియు, మోక్షము నొందుననియు, సెలవిచ్చిరి. కానఁ బరోపకారబుద్ధి శ్రేయోదాయకము. ఆశ్రమ ధర్మము లీజన్మమందు విధురాదులు చేయలేకున్నను, పూర్వజన్మములలోఁ జేసియుందురుగాన, నవి యీజన్మమందు వారి బ్రహ్మజ్ఞానమునకు సహకారు లగును. జన్మాంతరమందుఁ జేయఁబడిన సన్న్యాసాదులగు సాధనసంపత్తి, శ్రవణాది త్రయము, నిట్టిసాయముచేయునని సర్వజ్ఞముని విద్యా

రణ్యాదుల యాశయము. సాధన చతుష్టయము, మైత్ర్యా దులు, యోగాంగములు, శ్రవణత్రయము, దృష్టాదృష్ట ప్రయోజనములు గలవని యద్వైతాచార్యుల గూఢా శయము. బ్రహ్మవిద్య యనుభవారూఢమగు ఫలము నిచ్చునుగాన, నిషేధింపఁబడని వారికెల్లరకు బ్రహ్మ విద్యా సాధనములగు వేదాంతముల శ్రవణాదులయందు నధికారము గలదు. పురాణాది శ్రవణాదులం దన్యులకుఁ గూడ నధికారముగలదు. అనాశ్రములకంటె నాశ్రము లుత్తములు. గృహస్థాశ్రములు, యజ్ఞాదులు, శమాదులు, శ్రవణాదులు చేయుటకు యోగ్యతగలవారని శ్రుతులు చెప్పుచున్నవి. ఛాందోగ్య బృహదారణ్యాదులలో విద్య లు ప్రాయికముగా గృహస్థులు గఱచినట్లున్నది. నాలు గాశ్రమములు బ్రహ్మవిద్యాధికారులని శంకరులు ప్రస్థానత్రయభాష్యములో సెలవిచ్చిరి. దాని నాచార మనుసరించుచున్నది. సన్యాసులు ముఖ్యాధికారులితె రుల ముఖ్యాధికారులని వారియభిప్రాయము. యాజ్ఞ వల్క్యస్మృతి ప్రాయశ్చిత్తకాండలోని 192-194 శ్లోక ములు ద్విజాతులలోని సర్వాశ్రములలో శ్రవణాదులచే నాత్మజ్ఞానము సంపాదించినవారును, శ్రద్ధతో సత్యబ్రహ్మ ము నుపాసించు వానప్రస్థయతులును, అర్చిరాదిమార్గ

మునఁబోయి క్రమముక్తిని బొందుదురని యున్నది:—
"సహ్యాశ్ర మైర్విజిజ్ఞాస్యః సమస్తైరేవ మేవతు, ద్రష్టవ్యస్త్వథమంతవ్యః శ్రోతవ్యశ్చ ద్విజాతిభిః । యఏన మేవం విందంతి యేచారణ్యకమాశ్రితాః, ఉపాసతే ద్విజాస్సత్యం శ్రద్ధయా పరయాయుతాః। క్రమాత్తే సంభవం త్యర్చిరహాశ్శుక్లం తథోత్తరం, అయనం దేవలోకంచ సవితారం స వైద్యుతం । తతస్తాన్ పురుషోఽభ్యేత్య మానసో బ్రహ్మలౌకికాన్ కరోతి పునరావృత్తి స్తేషామిహ న విద్యతే ॥" మఱియు నీ విషయమై యిట్లు శ్రీ విద్యారణ్యచరిత్రలో వ్రాసితిని:— సన్యాసులు వేదాంతశ్రవణము చేయుటకు నుత్తమాధికారు లయినను నితరాశ్రములుకూడ శ్రవణము చేయనగు. విధురాధికరణములోను ["అంతరాచాపితు తద్దృష్టేః; అపిచ స్మర్యతే; విశేషానుగ్రహాశ్చ" (3 - 4 - 36, 37, 38, సూ.] సూత్రకారులు స్నాతకవిధురులగు సనాశ్రములకుఁగూడ బ్రహ్మవిద్యయందు నధికారము కలదని సెలవిచ్చిరి. ప్రథమసూత్ర భాష్యములో "విధురాదీనాం ద్రవ్యాది సంపద్రహితానాంచాన్యతమాశ్రమ ప్రతిపత్తి హీనానా మంతరాళ వర్తినాం కిం విద్యాయామధికారోఽస్తి కిం వా నాస్తీతి సంశయే

నాస్తీతి తావత్ప్రాప్తం" అని పూర్వపక్షముఁ జేసికొని "అంతరాచాపితు నాశ్రమిత్వేన వర్తమానోపి విద్యాయా మధిక్రియతే। కుతః తద్దృష్టేః। రైక్వవాచక్నవీ ప్రభృతీనామేవం భూతానా మపి బ్రహ్మవిత్వశ్రుత్యుపలబ్ధేః" అని సిద్ధాంతముఁ జేసిరి. దీని తాత్పర్య మేమనః-బ్రహ్మచర్య గార్హస్థ్యాద్యాశ్రమకర్మములు బ్రహ్మవిద్యకు సహకారులయినను అనాశ్రములకట్టి యధికారము లేదని యాక్షేపణరాఁగా వివాహములేని రైక్వవాచక్నవి(గార్గి) లోనగు సర్వజ్ఞకల్పులు బ్రహ్మవేత్తలని ఛాందోగ్య బృహదారణ్యములలోనున్నది గాన, విధురాదులకు బ్రహ్మవిద్యయం దధికారముగలదని శ్రుతిచెప్పుచున్నది. అట్లే మహత్ సంవర్తోపాఖ్యానమాశ్వమేధికపర్వమందున్నది. 38వ సూత్రభాష్యములో "దృష్టార్థా చవిద్యా,ప్రతిషేధాభావమాత్రేణాప్యర్థినమధికరోతిశ్రవణాదిషు, తస్మాద్విధురాదీనామప్యధికారో నవిరుధ్యతే." అనువాక్యములో స్పష్టముగ నవశూద్రాధికరణమువలనఁ బ్రతిషేధింపఁబడని ద్విజులందఱకు బ్రహ్మవిద్యాధికారమున్నట్లు గమ్యమగు. ఈవాక్యమునకు రామానందు లిట్లు టీక వ్రాసిరిః-సన్వనాశ్రమిణాంకర్మ భవతువిద్యా హేతుః తథాపి తేషాం నశ్రవణా దావధికారః సన్న్యాసాభావాదిత్యతఆహ, "దృష్టా

ర్ధా" చేతి, బంధకాజ్ఞానధ్వ_స్తి ఫలకవిద్యాకామస్య శ్రవణే ఽధికారః సన్న్యాసోఽపి కదాచిత్కృతో జ్ఞానేఉపకరోతి, శ్రవణం ప్రత్యనంగత్వాత్." దీనివలనసన్న్యాసము స్వీకరించియే శ్రవణముచేయువలయు నను నియమము లేదని వారి తలంపు. వా_ర్తికకారులు త్రైవర్ణికుల కధికారమున్నదని స్పష్టముగ వ్రాసిరి. అప్పయ్యదీక్షితులుగూడ నంగీకరించిరి. "అత_స్త్వితరాజ్జ్యాయోలింగాచ్చ" (3-4-39) "కృత్స్న భావాత్తుగృహిణోపసంహారః (3-4-47). అనుసూత్రభాష్యములలో గృహస్థాదులగు సర్వాశ్రములకు బ్రహ్మవిద్యాధికారమున్నట్లు స్పష్టపఱుపఁబడినది. మఱియు శిక్షావల్లీభాష్యాంతమందు "అతస్సిద్ధా న్యాశ్రమాంతరాణి, సర్వేషాంచాధికారోవిద్యాయాం" అని యీయర్థమునే భాష్యకారులు నుడివిరి. "జన్మాంతరేషు యదిసాధనజాతమాసీత్ సన్న్యాసపూర్వకమిదం శ్రవణాదికంచ। విద్యామవాప్యజనకస్సకలోపి యత్రకుత్రాశ్రమాదిషువసన్నసివారయామః॥"అనిస్పష్టముగ సన్న్యాసము దృష్టప్రయోజనముగలదికాదనియు, నేయాశ్రమములోనున్నను, బ్రహ్మవిద్యాధికారము గలదనియు,సంక్షేపశారీరకక_ర్తలు,వా_ర్తికకారుల సాక్షాచ్ఛిష్యులు, అగు జ్ఞానో_త్తమ మునులు,అపశూద్రాధికరణానురోధముగ సెలవిచ్చిరి. విద్యారణ్యులు

స్పష్టముగ జీవన్ముక్తిలో వివిదిషాసన్యాసప్రకరణమందిట్లు చెప్పిరి. "శారీరకభాష్యేవాచక్నవీత్యాదిశ్రూయతే 1. విధురస్యాధికారః తృతీయాధ్యాయే చతుర్థపాదే చింతితః" అతఏవ మైత్రేయీవాక్యమామ్నాయతే— "యేనాహంనామృతాస్యాం కిమహం తేనకుర్యాంయదేవ భగవన్ వేత్థతదేవమే బ్రూహి" ఇతి. బ్రహ్మచారిగృహస్థవానప్రస్థానాం కేనచిన్నిమిత్తేన సన్యాసాశ్రమస్వీకార ప్రతిషిధ్యేసతిస్వాశ్రమధర్మేష్వనుష్ఠీయమానేష్వపి వేదవార్థోమానసః కర్మాదిత్యాగోనవిరుధ్యతే శ్రుతిస్మృతీతిహాస పురాణేషు లోకేచ తాదృశాం తత్త్వవిదాం బహూనాముపలంభాత్.' దీనికర్థము:— పైనుదహరించిన చొప్పున రైక్వవాచక్నవీ ప్రభృతులు బ్రహ్మవేత్తలని బాదరాయణులు స్థాపించిరి:—బృహదారణ్యము మొదలగు వేదాంతములయందును, గార్గి మొదలగు స్త్రీలు సన్యాసినులనియు, బ్రహ్మనిష్ఠులనియుఁ, జెప్పియున్నది. కనుక నేయాజ్ఞవల్క్య మహాముని తనభార్యయగు మైత్రేయీదేవికి బ్రహ్మవిద్యనుపదేశించిరి. బ్రహ్మచారి, గృహస్థ, వానప్రస్థాశ్రమములయందుండు పురుషులకు నాశ్రమరూపసన్యాసమును స్వీకరించుటకుఁ గొన్ని కారణములవలన ననుకూలము లేనియెడలఁ దమతమయాశ్రమధర్మముల నాచరించుచుఁ గామ్య

కర్మతత్ఫలపరిత్యాగమనెడి మానససన్యాసమును జేయుట యందు నేమి విరోధము లేదు. ఇటువంటి మానససన్యాసముచేతనే వేదాంతశ్రవణమును జేయవచ్చును. శ్రుతిస్మృతీతిహాసపురాణములయందును, లోకమునందును, మానససన్యాసపూర్వకముగా వేదాంతశ్రవణమును జేసిన మహానుభావు లనేకులు గనఁబడుచున్నారు. మధుసూదన సరస్వతులు భగవద్గీతాషష్ఠాధ్యాయములోని 40 వ శ్లోక వ్యాఖ్యలో సన్యాసేతరులు శ్రవణాదులు చేయనగు ననియు, వానివలన బ్రహ్మలోకప్రాప్తిగలదనియు, వ్రాసి వక్ష్యమాణస్మృతి నుదాహరించిరి.— "స్నాతం తేన సమస్తతీర్థసలిలే సర్వాపిదత్తావనిః యజ్ఞానాంచకృతం సహస్రమఖిలా దేవాశ్చ సంపూజితాః, సంసారాచ్చ సముద్ధృతాః స్వపితరస్త్రైలోక్య పూజ్యోప్యసౌ యస్య బ్రహ్మవిచారణేక్షణమపి స్థైర్యం మనఃప్రాప్నుయాత్." రామానందులు రత్నప్రభలో తృతీయాధ్యాయ చతుర్థ పాదములో "శమదమాద్యుపేతస్స్యాత్తథాపితుతద్విధే స్తదంగతయా తేషా మవశ్యానుష్ఠేయత్వాత్" - అను సూత్రవ్యాఖ్యలో శ్రవణమునకు సన్యాసము, నియతి పూర్వభావికాదని మీమాంసాన్యాయములతో నిట్లు

పరిష్కరించిరి. "యదితంలోకమిచ్ఛంతః ప్రవ్రజంతిజ్ఞానం పురస్కృత్యసన్న్యసేదిత్యాది శ్రుతి స్మృతిషుఫలత్త్వేనోత్పన్న సన్న్యాసస్యాంగత్వా యోగాత్ శ్రోతవ్య ఇతివిహిత శ్రవణానువాదేన అనేకశమాదివిధానే వాక్యభేధాపాతాత్ వక్ష్యేదితిపరిష్కృత్యా, శ్రవణలక్షణాదోషాచ్చ, సన్న్యాసేన శ్రవణాంగం, కింతు తతః ప్రాగనుష్ఠేయత్వేపి శ్రవణవత్ జ్ఞానార్థ ఇతి." ప్రాయశ్చిత్తస్మృతి గూడ గృహస్థునకు ననుదిన వేదాంతవ్యాసంగము ౪౦ కృచ్ఛ్రములతోఁ దుల్యమని చెప్పుచున్నది. అటులే శిష్టాచారమానేతు శీతాచలమువఱకు నున్నది. వాచస్పతిమిశ్రులు సూత్రభాష్యమునకు భామతి యనుటీక వ్రాసిరి. దానికి నప్పయ్యదీక్షితులు పరిమళ మనువ్యాఖ్యఁజేసిరి, మఱియు న్యాయరక్షామణి, సిద్ధాంతలేశసంగ్రహమును,గావించిరి. ఈయుభయ గృహస్థులు భాష్యాధ్యయనానంతర మేగద గ్రంథములను వ్రాసినది. కాశీలో గృహస్థులగు బ్ర॥కర్ణాటక సుబ్రహ్మణ్యశాస్త్రులవారియొద్ద నొక యతీశ్వరులు వాచస్పత్యాదులఁ జదువఁగ నేనుజూచితిని. మఱియు శ్రీజగద్గురువులు, శ్రీపరమహంస పరివ్రాజకాచార్యవర్యులు, నగుపరిష్కృత శృంగగిరిస్వాముల వారు (రెండేండ్లక్రింద సిద్ధిపొందిన మహనీయులు)

బళ్లారికి దయచేసినప్పు డనేకగృహస్థులకు భాష్యశాం తిఁజేయించిరని వారిలోఁ గొందఱగు నారాయణచెరువు వాస్తవ్యులు నాతోఁ జెప్పినారు. ఇందలిరహస్య మేమన, జనకాదులవలె సంసారమునీదుచు బ్రహ్మజ్ఞానమును సాధించెదమనినచోఁ బ్రతిబంధబాహుళ్యముచే నది మనకు దుస్సాధ్యముగాన,సన్న్యాసము స్వీకరించినఁగాని సాధనసంపత్తి పుష్కలముగ నలవడదని, ‘ఉపరతికి’ సన్న్యాసమని శంకరు లర్థమువ్రాసిరి. వివరణాచార్యులు, ఆనందగిరి, రామానందులు,సన్న్యాసస్వీకారము లేనిదే కేవలతత్త్వజ్ఞానము ఫలరూపమగు మోక్షమును సంపాదింప నేరదని నుడివిరి. భామతీ వేదాంతపరిభాషాకారులు ‘ఉపరతి’ యనిన విషయవైరాగ్య మనివ్రాసిరి. పరిభాషా వ్యాఖ్యాతలాగ్రహముతో సన్న్యాసులను దిట్టిరి. కాని యీగృహస్థులు చేసినయర్థము బృహదారణ్యకశ్రుతిలోని ‘శమ, దమ,పదములవలననే గతార్థముగానఁ బౌర్వాపర్య మాలోచించినచో నది మాఱియుండును. ఈవిషయములోఁ వార్తికముఁ జూడనగు. సూతసంహితలో స్పష్టముగఁ ‘ఉపరతి’యనిన కర్మత్యాగమనియున్నది.—‘తస్మాద్బ్రహ్మజ్ఞానలాభాయవిద్వాన్ శాంతోదాంతస్సత్యవాదీభవేచ్చ, కర్మత్యాగీసర్వవేదాంతసిద్ధం విద్యాహేతుం సతతంత్వ

భ్యపేయాత్."(బ్రహ్మగీతా 10వ అ. 47 శ్లో.) "కర్మత్యా
గీతిశ్రుతి గతో పరతపదస్య వ్యాఖ్యానం" అనిమాధవవ్యా
ఖ్య.విద్యారణ్యులు సన్న్యాసము,వివిదిషా సన్న్యాసము,విద్వ
త్సన్న్యాసము, అని ద్వివిధమనియు, నట్టిసన్న్యాసము మాన
వుఁడే జన్మమున స్వీకరించినను దానిఫల మా జన్మమునఁ
గాని, లేకజన్మాంతరమందుఁగాని బొందుననియు,స్త్రీలుగూ
డగార్గివలె సన్యసింపనగు ననియు,పరాశరస్మృతి వ్యాఖ్య
లోను,జీవన్ముక్తివివేకములోను, సప్రమాణముగ నుడివిరి.
స్త్రీసన్న్యాసులు గూడ నీయుగముననుండి రనుటకు మాళ
వికాగ్నిమిత్రమేదృష్టాంతము. అగ్నిమిత్ర నగరులోనుండు
విదుషియును, పరివ్రాజకయును, అగు, కౌశికి పాండిత్య
ము నరయనగు. గృహస్థాదులకువలె ప్రతిబంధములేమిం
జేసి యతులకుఁ దాముతిరించి యితరులఁ దరింపఁ జేయు
వీలు హెచ్చుగనున్నది. అందులకు బుద్ధ శంకరాదులేదృ
ష్టాంతము.'ప్రక్షాళనాద్ధి పంకస్య దూరాదస్పర్శనంవరం'
అడుసుఁద్రొక్కనేల కాలుఁగడుగనేల? అనున్యాయము
నూహింపనగు.మఱియుశంకరులుబ్రహ్మజ్ఞానవిచారమందు
శ్రవణవిధికిఁ బ్రాధాన్యముచెప్పి మనన నిదిధ్యాసములు
దాని కంగములని చెప్పుటచే యుక్త్యనుభవములు, అ
ష్టాంగయోగములు, బ్రహ్మవిచారమున కావశ్యకములు

కావని మందబుద్ధు లనుకొనెదరని తలఁచి భగవద్గీతా యోగవాసిష్ఠరామాయణ పతంజలియోగశాస్త్రములలోని యోగాంగములు మహోపనిషదాది శ్రుతుల కనుగుణ్యముగ వాసనాక్షయమనోనాశనతత్త్వజ్ఞానముల కవినాభావములని విద్యారణ్యులు నొక్కి నుడివిరి. గీతాభాష్యముగూడ వానిని బలపఱచుచున్నది.

100. శ్రవణాదులు జ్ఞానోత్పత్తికిని, జ్ఞానపరిపాకమునకు నత్యంతారంగ సాధనములు.

ఆత్మజ్ఞానమునకు శ్రవణమననములవలె నిదిధ్యాసనముఁగూడ నంగముగ విధింపఁబడుచున్నది. శ్రవణమననములచే నెవరికి నపరోక్షజ్ఞానము గలుగదో వారికిఁ దత్ప్రతిబంధమగు భేదవాసన నివర్తించుటకు మానసమను నిదిధ్యాసనము విధింపఁబడుచున్నది. శ్రవణము ప్రధానము, మనననిదిధ్యాసనములు దానికంగములని సామాన్యవిధి. ఇవి బ్రహ్మజ్ఞాన ప్రతిబంధ నివృత్త్యర్థ మత్యంతాంతరంగసాధనంబులుగ విధింపఁబడినవి. బ్రహ్మజ్ఞానము వేదాంతవాక్యజన్యము కాదు కావున విధింపఁబడుటకు వీలులేదు. "వేదాంతవాక్యమిహాకారణమాత్మబోధే । హేత్వంతరాణి పరిపంథినిబర్హణాని । యజ్ఞాదికాని దురితం క్షపయంతిబుద్ధే । స్తత్త్వంపదార్థవిషయంతమ ఉత్తరాణి॥"

బ్రహ్మజ్ఞాని దంభదర్పాదిరహితుఁడై యుండవలయు.

101. శ్రవణాదుల కాలఫలవిచారము.

శ్రవణాదుల నాచరించువారికిఁ బ్రతిబంధము లేనిచో, నీజన్మమందే జ్ఞానముకలుగును. ప్రతిబంధమున్నచో దానిని క్రమముగ నశింపఁ జేసికొని జన్మాంతరమందైనను శ్రవణాదులచే జ్ఞానము బొందును.

102. ముక్తిలోఁ దారతమ్యము లేదు.

విద్యాఫలమగు ముక్తియందాలస్యానాలస్యభేదముగాని, స్వరూపతారతమ్యముఁ గాని, లేదు. బ్రహ్మజ్ఞాన పరిపాకకాలమందే ముక్తికలుగును. ఆముక్తి బ్రహ్మస్వరూపమే కాన దానికి నెచ్చుతగ్గులు లేవు.

## తృతీయాధ్యాయము

౪. జీవుని గత్యాగతులను
భావిత 'తత్త్వం' పదార్థభావముఁ బిదపఁ
భావుకగుణోపసంహృతి
నావల నిద్యాంగఫణితి వ్యపదేశించెన్.

హరిః ఓం.

శ్రీగురుభ్యో నమః.

# బ్రహ్మసూత్రసారము.

యస్మాద్విశ్వముదేతి యత్ర రమతే
యస్మిన్ పునర్లీయతే
భాసా యస్య జగద్విభాతి సహజా
నందోజ్జ్వలం యన్మహః
శాంతం శాశ్వతమక్రియం యమపున
ర్భావాయ భూతేశ్వరం
ద్వైతధ్వాంత మపాస్య యాంతి కృతినః
ప్రస్తౌమి తం పూరుషం.

మోహాంధకార మవధూయ వికల్పనిద్రా
మున్మథ్యకోప్యజనిబోధతుషారరశ్మిః
శ్రద్ధావివేకమతి శాంతియమాదికేన
విశ్వాత్మకం స్ఫురతి విష్ణురహంసవమః.

## నాల్గవ అధ్యాయము (ఫలాధ్యాయము).

### మొదటి పాదము.

సోదరులారా,

103. అనుక్రమణిక.

నాలవ యధ్యాయమందు సర్వదుఃఖనివృత్తి పూర్వకమగుపరమానందరూపమయిన మోక్షమను ఫలము ప్రతిపాదింపఁబడినది. మొదటి పాదములో బ్రహ్మజ్ఞానోపాసనములకు ముఖ్యసాధనములు ఫలము పుట్టువఱకు బలుమాఱుతిరిగి యుపయోగింపనగు ననియు, నవియానందదాయకములుగాన ఫలసదృశము లనియు, వానిఫలములగు జీవన్ముక్తి, విదేహముక్తి, సగుణముక్తియు వర్ణింపఁబడినవి.

104. శ్రవణాదులు ఫలముగలుగువఱకుఁ బలుమాఱు చేయనగు.

నిర్గుణబ్రహ్మజ్ఞానసాధనములగు శ్రవణ మనన నిదిధ్యాసములు బ్రహ్మసాక్షాత్కారమను ప్రత్యక్షఫలము కలవిగాన ఫలోత్పత్తిపర్యంతము వానిని బలుమాఱాచరింపవలయును. ఒక శ్రవణముచేతనే బ్రహ్మసాక్షాత్కారము గలుగు పుణ్యపురుషుఁడగు ముఖ్యాధికారికిఁ దప్ప సంశయవిపరీతసంభావనాదోషములుగల యితరులకు శ్రవణాదులు తిరిగి తిరిగి

యాచరింపఁదగినవి. విషయభోగవాసనలను శ్రవణాదులకు సంగమగు శమాదికము నివారించును. శ్రవణమనఁగ సద్గురువుచే వేదాంతవాక్యములయొక్క తాత్పర్యము నరసి యుపక్రమాదిన్యాయములతో నావిషయమును మనస్సున గ్రహించుట. ఆశ్రవణముచే వేదాంతవాక్యములగు ప్రమాణములు జీవబ్రహ్మైక్యమును బోధించునా యను సంశయాదులు నివారింపఁబడును. భేదాది ప్రపంచము మిథ్యయనియు, తత్త్వంపదముల కైక్యమనియుఁ, దర్కాదియుక్తులతో నిర్ణయించి, బ్రహ్మమొక్కటియే పరమార్థమని మనస్సుతో గ్రహించుట మననము. ఇది, జీవబ్రహ్మైక్యము సంభవించునా యను ప్రమేయగత సంశయాదికమును వారించును. సమస్తజడవిషయాకారమును వదలి చిత్తము చిదాకారముగ నుంచుట యను ధ్యానమే నిదిధ్యాసము. శ్రవణ మననములచే నిరూపింపఁబడినను జీవబ్రహ్మములేకమా? కావా? యనుచిత్త (ప్రమితి) గత సంశయాదికము నిదిధ్యాసముచే నశించును. శ్రవణమననములచే నిరూపితమయిన జ్ఞానము, అనుభవమునకు రానప్పుడు దాని ననుభవమునకు మాఱ్చునిశ్చిత జ్ఞానమే నిదిధ్యాసమని సురేశ్వరాచార్యుల తలంపు. Devotional meditation అని శంకరాచార్యమతము ;

Intellectual meditation అని వారిశిష్యుల యభిప్రాయము. రెంటికి ఫలిత మొకటియె. వేదనము, ఉపాసనము, ధ్యానము, నిదిధ్యాసము, పర్యాయపదములని యరయనగు.

సచ్చిదానందాత్మక మగు బ్రహ్మము నేనేయను నిశ్చయంబుతో మనస్సున భావింపవలయు. మనోమయత్వాది గుణములుగల సగుణబ్రహ్మము నుపాసించునపుడు కూడ నాబ్రహ్మము నేనేయని యుపాసింపవలయు. ఇట్టి యుపాసనమును, అహంగ్రహమనెదరు. ఇట్లు నిర్గుణ సగుణ బ్రహ్మోపాసనావిశేషములను శ్రుతిసూత్రభాష్యాదులు బోధించుచున్నవి. వానిని గురూపదేశముచే నరయనగు.

105. అహంగ్రహోపాసనము.

అహంగ్రహము ప్రతీకోపాసనములందు లేదు. ప్రసిద్ధములగు నన్నాదులను నిర్దేశించి వానియందు బ్రహ్మత్వమను చింత ప్రతీక మనంబడు. తక్కువ వస్తువులగు నన్నాదులయం దెక్కువ పదార్థమగు బ్రహ్మమును జింతింపవలయుఁగాని వ్యతిరేకముగాఁ జింతింపఁగూడదు.

106. ప్రతీకోపాసనము.

ఘటాదిజ్ఞానమువలె నిర్గుణ బ్రహ్మజ్ఞానము ప్రమాణము ననుసరించి కలుగునుగాన, దానికి నాసనాది నియమములేదు. ఎట్లుచేసినను, జ్ఞానము కలుగవచ్చును. సగుణ బ్రహ్మోపాసనము, నడచువారికి, నిద్రించువారికి, విక్షేపవిలయ ప్రతిబంధకముచే సంభవింపదు గానఁ గూర్చుండియే యాచారింపనగు. కాన నితర విషయములను దలఁపక నిశ్చలముతో సగుణ బ్రహ్మమును ధ్యానింపవలయు. ఏకాలమందు నేచోటఁ జిత్తమునకు నాత్మయందు నిశ్చలత్వము (ఏకాగ్రత)గలుగునో యప్పుడే యాచోట ధ్యానము చేయనగు. నిర్గుణబ్రహ్మోపాసనము బ్రహ్మసాక్షాత్కారపర్యంతము మాత్రము చేయనగును, గాని సాక్షాత్కారమయినఁ బిదపఁ గూడ శరీరము నిలిచి యున్నను, నుపాసింపవలసిన యవసరములేదు. సగుణోపాసనము సగుణబ్రహ్మ సాక్షాత్కారమగు వఱకే కాక యుపాసకుని మరణకాలపర్యంతము నాచరింపవలయు. ఇట్లు చేసినచోఁ జరమకాలమం దుపాస్యస్వరూప స్మరణముతోఁగూడ బ్రహ్మలోకప్రాప్తి ద్వారా ముక్తి కలుగునని శ్రుతిస్మృతులు నుడువుచున్నవి. ఇంతవఱకు సాధనములు వివరింపఁబడినవి.

107. ఉపాసనా నియమములు, వాని కాలపరిమితి.

108. బ్రహ్మజ్ఞానముచే సంచితాగామి పుణ్యపాపకర్మములునశించును.

ఇఁక నిర్గుణసగుణబ్రహ్మజ్ఞానముల ఫలములు చెప్పఁబడును. బ్రహ్మ సాక్షాత్కారము కలిగినతోడనే యంతకు ముందు జ్ఞానిచేఁ జేయఁబడిన పాపము సర్వము నశించును. దాని తర్వాతఁ బ్రమాదముచేఁ జేయఁబడిన పాపమంటనే యంటదని శ్రుతి చెప్పుచున్నది. కర్మము ఫలము నియ్యకయే నశింపదనుమనూక్తి బ్రహ్మజ్ఞానికంటె నితర విషయము. ప్రాయశ్చిత్తము వలనఁ బాపకర్మములు ఫలమియ్యకయే నశించినట్లు సగుణనిర్గుణబ్రహ్మోపాసనముల వలనఁగూడ నాకర్మములు నశించును. ఈజ్ఞానమా పాపకర్మములకుఁ బ్రతిబంధకమయి వానిని నశింపఁజేయును. ఈయుభయ జ్ఞానములచేఁ బుణ్యముకూడ నశించును. పుణ్యము శాస్త్రోక్తమయినను, జ్ఞానఫలమునకు విరోధిగనుకను,సంసార బంధకారి కావునను, జ్ఞానిచే నవశ్యము విడువఁబడఁ దగియున్నది. కర్తృత్వభోక్తృత్వాద్యభిమానముచేఁ బుణ్యములు పాపములవలెఁ జేయఁబడినవి కానఁ గర్తృత్వాది రహితమగు నాత్మజ్ఞానము రెంటిని హరించు నను శ్రుతి సహేతుకముగ నున్నది. ఉపాసనాఫలమునకుఁ గూడఁ బుణ్యపాపఫలములు విరుద్ధములు గావున, నుపాసనా సా-

మర్థ్యముచే నవియుఁగూడ నశించునని శ్రుతి చెప్పుచున్నది. అదియు క్తిసహామే. సంచిత పుణ్యపాపకర్మములు బ్రహ్మ జ్ఞానముచే నశించును. ఆగామిపుణ్యపాపకర్మములు జ్ఞానో దయము తర్వాత జ్ఞానినంటవు. ఈయుభయకర్మములు కోరికతోఁ జేయఁబడినవి. విద్యకనుగుణమగు పుణ్యకర్మ ములుగాక యితర పుణ్యకర్మములు జ్ఞాని దేహము వదలు వఱకు నుండునని రామానుజుల యభిప్రాయము.

109. ప్రారబ్ధ కర్మనాశము.

ప్రారబ్ధ కర్మముచే నిర్మింపఁబడిన శరీరము నాశ్ర యించి బ్రహ్మజ్ఞానము పుట్టినందున నది యాకర్మమును నశింపఁజేయఁజాలదని సూత్రకారుల యభిప్రాయము. జీవన్ముక్తులు సమాధిచేఁ బ్రార బ్ధకర్మమునుగూడ నశింపఁజేయుదురని శంకరాచార్యులు వివేకచూడామణ్యాదులలో వ్రాసిరి. యోగమహిమచే సమాధివలనఁగాని కలలోఁగాని ప్రా రబ్ధకర్మమును జీవన్ముక్తులు నశింపఁజేసెదరని మాధవా చార్యులు పరాశరస్మృతివ్యాఖ్యలో వ్రాసిరి.

అగ్నిహోత్రాద్యాశ్రమనిత్యనైమిత్తిక కర్మములు బ్రహ్మజ్ఞానోత్పత్తికిసాధనములైనందునను, వానికి ఫలభూ

తమగు జ్ఞానము పుట్టినందునను, వానికి వేఱువిధముగ నాశనములేదు. మఱియు, సగుణోపాసనమునకు నగ్నిహోత్రాదులు సహకారులుగాన వానికి ఫలనాశము లేదు. అవియుపాసనమును బలపఱుచును, బ్రహ్మజ్ఞానికిని, బ్రహ్మోపాసకునకును, జిత్తశుద్ధిని గల్గించును. వార్తికకారులు, విద్యారణ్యులు, కామ్యకర్మములనుగూడ ఫలాభిసంధిలేక చేసినచో నవి చిత్తశుద్ధిని గలిగించుననిరి. లౌకికాలౌకికసర్వకర్మములు ఫలమును గోరక భగవదర్పణపూర్వకముగఁ జేసినచో నవి చిత్తములోని రజస్తమములవలనఁ గలిగిన మలమును బోఁగొట్టి యంతఃకరణము యొక్క స్వభావమగు సత్వమును బ్రకాశింపఁజేయునని భగవంతులు తమగీతలలో సెలవిచ్చిరి. ఇవి క్రియమాణకర్మములు, జ్ఞానమున కిటు లుపచరించుచు నశించును.

110. శ్రౌతాదినిత్యకర్మముల ఫలము.

శ్రౌతస్మార్తాది నిత్యకర్మములు, అంగోపాసనములతోఁ జేయఁబడినచో, శీఘ్రముగఁ జిత్తశుద్ధిని గలుగఁజేయును. అంగోపాసనములేక చేయఁబడినచో నాకర్మములు విళంబముగఁ జిత్తశుద్ధిని గలిగించును. జ్ఞానమునకు ముఖ్యసాధనము శ్రవణత్రయము. దానికంతరంగ సాధన

ములు శమాదులు. వానికి విషయవాసనలను దొలఁగించుటయే ఫలముగాన బాహ్యకర్మములవలె భగవదర్పణము వానికావశ్యకముగాదు. నిరభిసంధితోను,ఈశ్వరార్పణబుద్ధితోను, జేయఁబడిన లౌకికాలౌకిక బాహ్యకర్మములు జ్ఞానమునకు బహిరంగములు. ఈకర్మములను జేయ నుద్యమించునప్పు డవి భగవద్ధర్మములనియు,భగవత్ప్రీతికొఱకుఁ జేయఁదగినవనియు, భావించి తర్వాతి శ్రద్ధాభక్తులతోఁ జేసివానిఫలము భగవదధీనము చేయుట భగవదర్పణ మనఁబడును. ఇట్లు చేసినచో నహంకారము నశించును. భగవదర్పణము ముందుఁ జేసి, కర్మాచరణము వెనుకఁ జేయునగు. పృథుప్రహ్లాదు లిట్లొనరించినట్లు భాగవతమందున్నది. "నాహంకర్తా, సర్వమేతద్బ్రహ్మైవకురుతేతథా,ఏతద్బ్రహ్మార్పణంప్రోక్తం ఋషిభిస్తత్త్వదర్శిభిః" అనుమాత్స్యపురాణవచనముఁ జూడనగు, మనముచేయు ప్రతికార్యము, లౌకికముగాని యలౌకికముగాని, స్వామిభృత్యన్యాయము ననుసరించి శ్రద్ధాభక్తులతో భగవదర్పణ పురస్సరముగఁజేసినచో భగవదర్పణమగునని భగవద్గీతా భాగతములలోనున్నది.

111. సగుణముక్తి, జీవన్ముక్తి, దేహముక్తి.

సగుణముక్తుఁడీజన్మమందుఁగాని, పూర్వజన్మములయందుగాని, చేసినసంచితపుణ్యపాపములను, వానివిద్యాప్రభావముచే నశింపఁ జేసికొని బ్రహ్మసాక్షాత్కార మయినదిమొదలు దేహపాతమువఱకు నుండు మధ్యకాలమునఁబ్రారబ్ధకర్మశేషమనుభవించి స్థూలదేహమునువిడిచి ముందుపాదములలోఁ జెప్పఁబడుమార్గమున బ్రహ్మలోకమునుబొందును. ఆబ్రహ్మలోకాధిపతియగు హిరణ్యగర్భునితోఁగూడ నాలోకప్రళయమునందు నిర్గుణముక్తిని బొందును. నిర్గుణబ్రహ్మనిష్ఠుఁడు సంచితపుణ్యపాపములను దనజ్ఞానప్రభావముచే దహించి జీవన్ముక్తినిబొంది ప్రారబ్ధకర్మశేషమనుభవించి శరీరపాతమయిన వెంటనే బ్రహ్మముతో నైక్యముఁబొందును. ఇదియే విదేహముక్తి లేక కైవల్యము. ఇది సూత్రకారమతము. నిర్గుణబ్రహ్మసాక్షాత్కారమయిన తర్వాతఁగూడ వాసనాక్షయమనోనాశములను సంపాదించుకొనిన మీఁదటఁగాని జీవన్ముక్తుఁడుకానేరఁడు. ఈమధ్యకాలములో ననేకజన్మములుగా వలయు ననుట భగవన్మతము. See the 3rd chapter in "The Path of Discipleship" by Mrs. Annie Besant. ప్రారబ్ధమునకు రెండు శక్తులు గలవు:—ఒకటి దేహస్థితికిఁ గారణము. రెండవది సుఖదుఃఖానుభవము.

నకుఁ గారణము. ఈరెండవదానిని వాసనాక్షయమనో నాశములుఁ గొట్టును. జీవన్ముక్తుఁడు దృష్టసుఖదుఃఖముల ననుభవింపఁడు. ఇదియే శంకరవిద్యారణ్యాదులమతము. జీవన్ముక్తినిబొందిన జీవుఁడు ప్రారబ్ధక్షయానంతరము తన స్థూలదేహము పోఁగా విదేహకైవల్యము బొందునని శంకరుల యభిప్రాయము. ప్రారబ్ధకర్మ మొకదేహము ననే క్షయించునను నియములేదుగాన ననేక దేహముల యంతమందు కైవల్యము పొందు నని రామానుజుల తలంపు.

ఈ లోకమునందు మోక్షమొక్కటియే పరమ పురుషార్థమని మోక్షవాదు లందఱిచే నిర్వివాదముగ నంగీకరింపఁబడిన సిద్ధాంతమైయున్నది. ఆ మోక్షమునకు నవ్యవహితముగఁ గాని, వ్యవహితముగఁగాని, సాధనములు మూఁడుగలవు. (1)కర్మము,(2) ఉపాసనము,(భక్తి), (3) జ్ఞానము. ఈమూఁటిలో జ్ఞానమొక్కటియే యవ్యవహితసాధనము,మిగిలిన రెండు వేఱువేఱుగాఁగాని కలిసిగాని కావు. 'తమేవ విదిత్వా అతిమృత్యుమేతి, నాన్యః పంథా విద్యతేఽయనాయ' అను శ్రుతియీయర్థమునుదెలియఁజేయుచున్నది=ఆబ్రహ్మమును దెలిసికొనినవాఁడు

112. కర్మోపాసనాజ్ఞానవిశేషములు.

సంసారమును దాఁటును, ఇంకొక మార్గము మోక్షమునకు లేదు, అని యర్థము. 'అమృతత్వస్యతునాశాస్తి విత్తేన (బృ)=మోక్షమునకు ధనసాధ్యమైన కర్మముచేత నాశ లేదు, కర్మముచేత మోక్షము సిద్ధింపదని భావము. 'ప్లవాహ్యేతే అదృఢా యజ్ఞరూపాః, అష్టాదశోక్తమవరం యేషు కర్మ, ఏతచ్ఛ్రేయోయే ఽభినందంతిమూఢాః జరామృత్యుం తేపునరేవాపియన్తి (ముం)=పదునెనిమిది ఋత్విక్కులచే నిర్వహింపఁ దగినక్రియ దేనియందు గలదో యాయజ్ఞములు, ఓటిగోడలు, ఈయజ్ఞములే శ్రేయస్సాధనములని నమ్మియుండువారు మూర్ఖులు, వారుమాఁటిమాఁటికి జరామృత్యువులను బొందుచుందురు, అను శ్రుతివాక్యములు కర్మములు మోక్షసాధనములు గావని తెలియఁ జేయుచున్నవి. ఇటులే 'యోన్యాం దేవతాముపాస్తే, అన్యోసావన్యోహమస్మీతి న స వేద యథా పశురేవంస దేవానాం' (బృ)=ఎవఁడు దేవత వేఱు, నేను వేఱు, అను భేదబుద్ధితో నుపాసనము చేయునో వాఁడజ్ఞుఁడు, పశువువంటివాఁడు, దేవతలకుఁ బశువువలెనుపకరించుచుండును; అనుశ్రుతి యుపాసననిష్ఠునకుఁ బశుభావము నివృత్తము కాదని చెప్పుచున్నదై, ఉపాసనము మోక్షసాధనము కాదని తెలియఁజేయు చున్నది. 'దూరేణహ్యవరం

కర్మ బుద్ధియోగా ద్ధనంజయ, బుద్ధౌ శరణ మన్వి
చ్ఛ కృపణాః ఫలహేతవః, (గీ. 2-49) జ్ఞానయోగము
కంటె కర్మము చాల నికృష్టమైనది, కావున జ్ఞానమే రక్షక
మని తెలియుము. అన్యఫలములను గోరువారు దీనులు,
అను స్మృతియు నుక్తార్థమును నిరూపించుచున్నది. సూత్ర
కారులుగూడ జ్ఞానము పురుషార్థసాధనమని ప్రతిపాదించు
నపుడు 'అతయేవ చాగ్నీంధనాద్యనపేక్షా' (3అ.-4పా.-
24-సూ)=జ్ఞానమునకుఁగాని మోక్షమునకుఁగాని యగ్ని
సాధ్యమైన కర్మముల యపేక్ష లేదని చెప్పుచు, నీయర్థ
మునే తెలియఁజేసిరి. ఉపాసనముగూడ జ్ఞానముతో
సమానఫలము నియ్యదని యుత్తరమందు స్పష్టముకాఁ
గలదు. కర్మోపాసనములు రెండును జ్ఞానమునకు సాధన
ములు కావచ్చును, ఈయర్థమందు 'తమేతం వేదానువ
చనేన బ్రాహ్మణా వివిదిషంతి; యజ్ఞేన దానేన తపసా అనా
శకేన' (బృ)=ఈపరమాత్మను బ్రాహ్మణులు (ద్విజాతులంద
ఱకు నుపలక్షణము) వేదపారాయణముచేతను, యజ్ఞము
చేతను, దానముచేతను, దేహనాశకముకాని తపస్సుచే
తనుఁ దెలియ నిచ్ఛయించుచున్నారు. 'యస్య దేవే పరా
భక్తిః యథా దేవే తథా గురౌ, తస్యైతే కథితా హ్యర్థాః
ప్రకాశ్యంతే మహాత్మనః'=ఎవనికిఁ బరమేశ్వరునియందుఁ

బరమభక్తికలదో, పరమేశ్వరునియందువలె గురువునం దుఁగూడఁ బరమభక్తిగలదో, యామహాత్మున కీచెప్పఁ బడిన వేదాన్తార్థములు ప్రకాశించును, అనుశ్రుతులు ప్రమాణమైయున్నవి. 'ఏషా తేభిహితా సాంఖ్యేబుద్ధిర్యోగే త్విమాంశృణు, బుద్ధ్యాయుక్తోయయాపార్థ కర్మబంధం ప్రహాస్యసి' (గీ. 2- 39)=జ్ఞానయోగమును జెప్పితిని, కర్మ యోగమును జెప్పుచున్నాను,కర్మయోగములోఁ గూడిన వాఁడవై కర్మబంధమును విడువగలవు. 'మద్భక్త ఏత ద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే' (గీ-13-18)=నాయం దు భక్తిగలవాఁ డీయర్థమునుఁ దెలిసికొని బ్రహ్మభావ మును బొందును. 'చతుర్విధాభజంతేమాం' అను 7అ-16శ్లోకమందలి 'జిజ్ఞాసుః' = జ్ఞానేచ్ఛగలవాఁడు భక్తినిజే యును. 'సర్వాపేక్షా చయజ్ఞాది శ్రుతేరశ్వవత్' (3-4-26)=బ్రహ్మజ్ఞానము సర్వకర్మముల నపేక్షించి యుండును; యజ్ఞాదికర్మములు జ్ఞానేచ్ఛా సాధనము లని శ్రుతిచెప్పు చున్నది, 'కార్యాత్యయే తదధ్యక్షేణసహాతఃపరమభిధా నాత్' (4-3-10)=కార్యబ్రహ్మలోకము (సత్యలోకము) నశించునపు డా కార్యబ్రహ్మలోకాధిపతియగు హిరణ్య గర్భునితోఁగూడఁ గైవల్యమును బొందునని చెప్పుచు న్నది, యనుశ్రుతి స్మృతిసూత్రములు కర్మోపాసనములు

రెండును జ్ఞానమును బుట్టించి తద్ద్వారా ముక్తియం దుపయోగపడునని నిరూపించుచున్నవి. ఇట్లుండఁగాఁగొన్ని శ్రుతిస్మృతులయందుఁ గర్మోపాసనములు సాక్షాన్మోక్షసాధనములైనట్లు కన్పట్టుచున్నను, జ్ఞానద్వారామోక్షసాధనములనిచెప్పిన ట్లన్వయించుకొనవలెను. ఈకర్మోపాసనములలోఁ గర్మముచిత్తశుద్ధికిమాత్రము సాధనమై జ్ఞానమునకు బహిరంగసాధనమైయుండును. ఉపాసనము బ్రహ్మవిషయ వేదాన్తశ్రవణాదికాలములందుఁగూడ ననువర్తించియుండి బ్రహ్మజ్ఞానమున కంతరంగ సాధనమైయున్నది. ఇదియే కర్మోపాసనములకుఁ గలవిశేషము.

ఈప్రకారము కర్మోపాసనములు పరంపరగను, జ్ఞానము సాక్షాత్తుగను, పరమాత్మప్రాప్తి రూపమోక్షమునకు సాధనములని యనాది సిద్ధములైన వేదములు ప్రతిపాదించుచున్నవి. కావుననే కర్మకాండము, ఉపాసనకాండము, జ్ఞానకాండము, అని మూఁడువిధములుగ సర్వవేదములు ప్రకారభేదముచేఁ బరమాత్మయందుఁబర్యవసానము పొందుచున్నవి. 'సర్వే వేదాయత్పదమామనన్తి'=సకలవేదములే స్వరూపమును బ్రతిపాదించుచున్నవో యను కారకశ్రుతి యీయర్థమునకుఁబ్రమాణము. పరంపరగా మోక్షసాధనమైన కర్మముయొక్క

స్వరూపఫలాదులు జైమినిమహర్షిచేఁ జేయఁబడిన పూర్వమీమాంసాశాస్త్రములోఁ జక్కఁగ నిర్ణయింపఁబడినందున, నాకర్మనిర్ణయమునకై మఱియొకశాస్త్రమావశ్యకము లేదు. శేషించిన యుపాసనజ్ఞానములను నిరూపించుటకై భగవంతులైన బాదరాయణాచార్యులు నాలుగధ్యాయములుగల శారీరకమీమాంసాశాస్త్రమును రచియించిరి. ఈశాస్త్రమునకుఁ బరమతాత్పర్యము జ్ఞానమైనను, ఉపాసనముగూడ జ్ఞానోపయోగియగుటచే విచారింపఁబడినది కాని స్వతంత్రముగ విచారింపఁబడలేదు. కావుననే యీశాస్త్రమునకు మూలభూతములైన యుపనిషత్తులకుఁగూడఁ బరమతాత్పర్యము జ్ఞాననిష్ఠయందే యనియు, నవాంతరతాత్పర్యము ఉపాసనమందుఁ గలదనియు, నిశ్చయింపఁదగి యున్నది.

(పూర్వపక్షి) :—ఉపాసనమునకును జ్ఞానమునకు నేమిభేదము? రెండును బ్రహ్మవిషయములే యని శాస్త్రిమే ప్రతిపాదించుచున్నది. కొందఱాచార్యవర్యులుగూడ నుపాసనజ్ఞానముల కభేదమునే యంగీకరించుచున్నారు.
(సిద్ధాంతి):—నీవు చెప్పినదిసరియేకాని, జ్ఞానోపాసనములు రెండును, హేతువులనను, విషయమువలనను,

ఫలమువలనను, స్వరూపమువలనను, నత్యంతభిన్నములై యున్నవి. అదియెట్లన:—జ్ఞానము ప్రమాణమాత్రము చేతనే పుట్టుచున్నది, పుట్టుచున్నదై పురుషునియొక్క ప్రయత్నబలమువలన నివారించుటకుఁగాని మఱియొక విధముగాఁ జేయుటకుఁగాని శక్యమైయుండదు. దృష్టాంతము:—కంటిచేనొక చెట్టగపడినను, దానిని మాఱ్చుటకుఁ గంటికి శక్యమెటులుకాదో, యట్లే జ్ఞానమువలన మోక్షస్వరూప మెట్లున్నదో యట్లే తెలియఁబడునుగాని మాఱ్పంబడ వీలులేదు. భక్తిధ్యానములని చెప్పఁబడు నుపాసన మిందుకు విపరీతమై యుండును. కనుకనే 'తస్మై మృదితకషాయాయ తమసః పారందర్శయతి సనత్కుమారః'(ఛాం-7)=చిత్తదోషము నివర్తించిన యా నారదునికొఱకు సనత్కుమారుఁడు, అజ్ఞానాతీతమైన స్వరూపమును జూపిరని యుపదేశనమానకాలమందే జ్ఞానము సిద్ధమై యున్నట్లు తెలియఁ జేయుచున్న ఛాన్దోగ్యశ్రుతి ప్రమాణమాత్రముచేతనే జ్ఞానము పుట్టినట్లు కనుపఱుచుచున్నది. అట్లే 'త్వం హి నః పితా యోఽస్మాక మవిద్యాయాః పరంపారం తారయసి' (ఛాం-6)=మమ్మునజ్ఞానముయొక్క యవతలియొడ్డును బొందింపుచున్నందున 'నీవు మాకుఁ దండ్రివి, యనుశ్రుతి, యజ్ఞానతరణముప

కుపాయభూతమైన జ్ఞానము, దాని యుపదేశకాలమందే కలదనియు, జ్ఞానము ప్రమాణమాత్రజన్యమనియు, స్పష్టముగాఁ దెలియఁజేయుచున్నది. అట్లే 'తద్ధాన్య విజిజ్ఞావితి, విజిజ్ఞావితి' (ఛాం-౮)=ఆబ్రహ్మమును దెలిసికొనెను, అను మొదలగు శ్రుతులనుగూడ నిచట నుదహరింపవలయును. ఉపాసన శాస్త్రము ముపాసనము కర్మమువలెఁ బురుష ప్రయత్నసాధ్యమనియే యుపదేశించుచున్నది. 'ఉపాసీత' 'సక్రతుం కుర్వీత' 'అన్వేష్టవ్యం' 'విజిజ్ఞాసితవ్యం' = ఉపాసింపవలయును, సంకల్పింపవలయును, వెదకవలయును, తెలిసికొనవలయును, అని విధి ప్రత్యయముతోఁ గలసి యుపాసనమును బోధించుచున్నవి. ఇదియుఁ గాక యుపాసనను బోధించునట్టి వాక్యములచే జన్మించిన జ్ఞానము, ఉపాసనము చేయవలసినదని ప్రవర్తింపఁ జేయునదేగాని, ఉపాసనారూపమే కాదు. ఉపాసనము చేయవలయుననే జ్ఞానము, ఉపాసనము కాదు గదా! ఆయుపాసనము జ్ఞానోత్తరకాలమందుఁ బురుషుని యొక్క ప్రవృత్తిచేత సాధింపఁదగినదై యుండును. ఉపాసనాది శబ్దములుగూడ నేకార్థవిషయమై యవిచ్ఛిన్నమైన యంతఃకరణ వృత్తి ప్రవాహమును జెప్పుచున్న

ద్వైతమయొక్క స్వరూపము పురుషప్రయత్న సాధ్యమని స్థిరపఱచుచున్నవి. సూత్రకారులు గూడ 'శాస్త్రయోనిత్వాత్' 'తత్తుసమన్వయాత్' (1-1-3-4) అను సూత్రములచేఁ బ్రథమసూత్రమందుఁ బ్రతిజ్ఞ చేయఁబడిన బ్రహ్మజ్ఞానము ప్రమాణమాత్ర జన్యమనియు, విధివాక్యజన్యము కాదనియు, స్థిరపఱిచి తిరిగి తృతీయాధ్యాయమందు 'సర్వవేదాంతప్రత్యయంచోదనాద్యవిశేషాత్' (3-3-1) అను సూత్రముచే నుపాసనమని చెప్పఁబడెడు జ్ఞానము విధివాక్యజన్యమని నిరూపించుచు, ఉపాసనజ్ఞానముల కింతకుముందుఁ జెప్పినభేదము నంగీకరించిరి. కావున జ్ఞానము ప్రమాణ మాత్రజన్యమనియు, ఉపాసనము పురుషప్రయత్న సాధ్యమనియు, నిట్టి భేద ముపాసనజ్ఞానములకుఁ గారణభేదమునుబట్టి కనుపడుచున్నది. ఆప్రకారమే జ్ఞానము యథావస్థితమైన వస్తువును వస్తువెట్లున్నదో యట్లుదెలియఁజేయుచున్నది. ఉపాసనమటువంటిది కాదు. అది యెట్లన? 'యద్వైతన్నపశ్యతి, పశ్యన్వై తన్నపశ్యతి' 'నహితద్ద్వితీయమస్తి, తతోఽన్యద్విభక్తం, యత్ పశ్యేత్' (బృ)=ఎప్పుడు ద్వైతమగుప్రపంచమును జూడఁడో, అప్పుడుచూచుచునే

దానిని జూడఁడు, అపుడాత్మకంటె భిన్నమైన రెండవ వస్తువు లేదు గదా, అను శ్రుతి సుషుప్త్యవస్థయందు విశేషవిజ్ఞానము లేక పోవుట వస్త్వంతరము లేక పోవుటచే సంభవించిన దనినిరూపించుచు, జ్ఞానము యథార్థ వస్తువు నవలంబించి యుండునని దృఢముగా స్థాపించుచున్నది. ఉపాసనమయిననో, 'అథఖలు క్రతుమయః పురుషః, యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి, తథేతః ప్రేత్యభవతి' (ఛాం) = పురుషుఁడు సంకల్పప్రధానుఁడు; ఈలోకమందెటువంటి సంకల్పముగలవాఁడగునో మృతినొందిన తరువాత సంకల్పానుసారమైన రూపము గలవాఁడగును, అనుశ్రుతి తత్క్రతున్యాయము నుదహరించి, యుత్తరకాలఫలము సంకల్పాధీనమని చెప్పుచున్నందున నుపాసనమం దాత్మభిన్నమైన వస్తువునుగలిగి యుండవలెనను నియమము కనఁబడుచున్నది. మఱియు 'తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదంయదిదముపాసతే' (కేన)=ఉపాసింపఁబడు వస్తువు బ్రహ్మముకాదనియు, నుపాసింపఁదగనిదియే బ్రహ్మమనియుఁ దెలియుము, అను శ్రుతి యుపాసనమునకుఁ గోచరమైనది బ్రహ్మము కాదని నిరాకరించుచు, నుపాసనము సిద్ధవస్తువును గోచరింపఁజేయు నదికాదని దృఢపఱచుచున్నది. 'యేయథామాం ప్రప-

ద్యంతే, తాం స్తథైవ భజా మ్యహం' (గీ-4-11)=ఎవరు నన్నేప్రకారముగా భావించి సేవించెదరో, వారి నాప్రకారమే నేను సేవించెదను, అను స్మృతి యీశ్వర స్వరూప ముపాసకుని యొక్క భావన ననుసరించియుండు నని చెప్పుచున్నది. ఉపాసనము సిద్ధవస్తువును గోచరింపఁ జేయుచున్నచో నీస్మృతి వచనము యుక్తము కాదు. పురుషులయొక్క బుద్ధులయందుఁ గలిగెడు కల్పనములు నానావిధములుగా నుండునుగాని, యేక విధముగ నుండవుగదా. కానిపరమేశ్వరుని స్వరూపము నిర్వికారమై నందున నేకవిధముగనేయుండును. ప్రశ్న:— జ్ఞానము సిద్ధ వస్తువునే గోచరింపఁ జేయుచో, స్వప్నజ్ఞానము గూడ జ్ఞానమేయయినందున, నాజ్ఞానమునకు గోచరించు నట్టి విషయములు సత్యములే కావలసి యుండును. ఉత్తరము:—ఇది యొక దోషముకాదు. విషయమున్న మాత్రముచేతనే సత్యము కానేరదు. కాని దేనిచేత సత్యమగుననిన, బాధింపఁబడక పోవుటచే సత్యమగును. స్వప్నమందుఁ గనుపడెడు విషయములు మేలుకొన్న తోడనే బాధింపఁబడి యగపడనందున నవి సత్యములు కానేరవు. కావుననే, స్వప్నకాలమందు భాసించుచున్న

యాత్మ ప్రబోధకాలమందు బాధింపఁబడక పోవుటచే నన్నృతము కానేరదు. కావున జ్ఞానము సిద్ధవస్తువును గోచరింపఁజేయునది యనుటకు విరోధములేదు. 'అర్భకౌకస్త్వాత్ తద్వ్యపదేశాచ్చనేతిచేన్న, నిచాయ్యత్వాదేవం' (1-2-8) అనుసూత్రమందు శాండిల్య విద్యలోనుపాసింపవలసినట్లు వినఁబడుచున్న యత్యల్పస్థానస్థితి, అల్పరూపత్వము, అనుగుణములు, వ్యాపకమైన పరమాత్మయందు సంభవింపవనియాక్షేపమురాఁగా నుపాసనార్థమై చెప్పఁబడినందున నీదోషము రాదని పరిహారమును జెప్పుచు, నుపాసనమందు గోచరించునది సిద్ధరూపముగాదని సూత్రకారులు నిరూపించిరి. ఆప్రకారమే 'ఈక్షతికర్మవ్యపదేశాత్' (1-3-13) అనునధికరణమునందు ధ్యానవిషయముగాఁ జెప్పఁబడినపురుషునకు బ్రహ్మత్వమును సాధించుటకై జ్ఞానగోచరత్వమును హేతువు[illegible] సూత్రకారులు ధ్యానజ్ఞానములకు విష[illegible] కలదని భేదమును స్పష్టపఱచిరి. కావున నుపాసనమందు విశేషణముగాఁ జెప్పఁబడినధర్మము విశేష్యమందు నియతముగా నుండవలెననెడు నియమము లేదుగనుక నిదిన్యాయమే. ఒకానొక శాస్త్రవిశేషము నవలంబించి సాలగ్రామశిలయం దుపాసకుఁడు విష్ణురూపమును భావించినప్పు

సూత్రమునందు మరణకాలమువఱకు నుపాసన మవిచ్ఛిన్నముగాఁ జేయఁదగినదని స్థాపించుచు, మరణానంతర కాలమందే యుపాసనఫలము ప్రాప్తించునని యభిప్రాయులయిరి. 'అథమర్త్యోఽమృతో భవతి అత్రబ్రహ్మసమశ్నుతే' =జ్ఞానానంతరమందు మనుష్యుఁడు మృతినొందఁడు; ఇచ్చటనే బ్రహ్మస్వరూపమును బొందును; 'నతస్యప్రాణాఉత్క్రామంతి, అత్రైవసమవనీయంతే' బ్రహ్మజ్ఞానియొక్క ప్రాణములుత్క్రాంతిని బొందవు; శరీరమందవిలీనములగును, అనుశ్రుతులీలోకమందే బ్రహ్మభావమును బొందుట జ్ఞానమునకు ఫలమనియు, అదిలోకాంతరగమనము నపేక్షింపదనియుఁ, దెలియఁజేయుచున్నవి. ఆప్రకారమే 'అభయంవై జనకప్రాప్తోసి' =ఓజనకుఁడా ముక్తిని బొందితివి. యనుశ్రుతియందు జ్ఞానఫలమైన బ్రహ్మభావమీలోకమందే సిద్ధమై యున్నదని చెప్పుచున్నందున, నది దేశాంతర సంబంధముకలదని కల్పింపఁదగదని చెప్పుచున్నది. ఈశ్రుతులు బ్రహ్మజ్ఞానమునకు ఫల మవశ్యము కలుగుననునభిప్రాయముతోఁ బ్రవర్తించినవిగాని దేశాంతరగమనమును నివారించునవి కావనిచెప్పఁదగదు; నివారించుననిచెప్పినచో 'అత్రబ్రహ్మసమశ్నుతే'=ఇచ్చట నే

బ్రహ్మమును బొందును, అనునింకొకశ్రుతికి విరోధము కలుగును. బాధకవచనము లేనప్పుడు ప్రమాణవచనమున కముఖ్యార్థమును గల్పించుట యుక్తముగాదు. 'ఇహైవ తైర్జితస్సర్గో యేషాంసామ్యే స్థితంమనః, నిర్దోషంహిసమం బ్రహ్మ తస్మాత్ బ్రహ్మణి తేస్థితాః' (గీ-5-19)=ఎవరియొక్క మనస్సు బ్రహ్మనిష్ఠమైయున్నదో వారవిద్యాతత్కార్య ప్రపంచము నీలోకమందే నివర్తింపఁ జేసికొనినవారు, అను స్మృతియు నీయర్థమునే స్థాపించుచున్నది. సూత్రకారులు గూడ 'స్పష్టోహ్యేకేషాం' (4-2-13) అనుసూత్రముచే బ్రహ్మజ్ఞానికి నుత్క్రాంతి లేదని సిద్ధాంతీకరించి, జ్ఞానఫలము దేశాంతర సంబంధము కలది కాదని నివారించిరి. 'ఏచామీ అరణ్యే శ్రద్ధాం సత్య ముపాసతే' (ఛా-5) అనియారంభించి, అర్చిరాదిమార్గముచే నుపాసకులందఱు బ్రహ్మలోకమునకు బోదురనియు, నచట తల్లోకైశ్వర్యము ననుభవించుదురనియుఁ, బ్రతిపాదించుచున్న శ్రుతులు కర్మమునకువలె నుపాసనమునకుఁ గూడ నాముష్మికఫలముగలదని ఘోషించుచున్నవి. మరణానంతరమం దుపాసనఫలమును జూపునట్టి పూర్వోదాహృతశ్రుతు లీయర్థమునే బలపఱచుచున్నవి. 'అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః, షణ్మాసా ఉత్తరాయణం, తత్రప్రయాతా గచ్ఛంతి, బ్రహ్మబ్రహ్మ

విదోజనాః'(గీ8-24)=అగ్న్యాది దేవతలతోఁ గూడియున్న మార్గముగుండా బ్రహ్మవేత్తలు బ్రహ్మలోకమును బొందుదురను స్మృతివచనముగూడ నుపాసకులుత్తరమార్గముగుండా బ్రహ్మలోకమును బొందుచున్నారని తెలియఁజేయుచున్నది. సూత్రకారులుగూడ 'అర్చిరాదినాతత్ప్రథితేః' (4-3-1) మొదలగుసూత్రములచే బ్రహ్మలోకమార్గములను నిరూపించి 'సమానాచాసృత్యుపక్రమాత్' (4-2-7) అనుసూత్రమందుఁ గర్మనిష్ఠులకును, ఉపాసకులకును, ఉత్క్రాంతిసమానమని చెప్పినందున, నుపాసనముయొక్క ఫలానుభవము దేశాంతరగమనము నపేక్షించియున్నదని స్థాపించిరి. కావునజ్ఞానముయొక్క ఫలమిహలోకమునందే పొందఁదగియున్నది, ఉపాసనముయొక్క ఫలముపరలోకమందుఁ బొందఁదగినది, కావుననే 'గతేరర్థవత్త్వముభయథా' (3-3-29) అనుసూత్రమునందు దేశాంతరగమనము, ఉపాసకులకు మాత్రమేగాని, జ్ఞానులకులేదని, సూత్రకారులు సిద్ధాంతీకరించిరి. మఱియు బ్రహ్మస్వరూపము నిర్విశేషముగనుక జ్ఞానఫలమైన బ్రహ్మభావమందొకానొక తారతమ్యమును గల్పించుటకు శక్యముగాదు. 'యోయో దేవానాం ప్రత్యబుధ్యత, సఏవతదభవత్, అధర్షీణాం తథా మనుష్యాణాం'(బృ)= దేవతలలో నేయే దేవత

బ్రహ్మమును దెలిసికొనెనో యాయాదేవత యా బ్రహ్మమే యాయెను ; ఋషులలోపలను మనుష్యులలోను బ్రహ్మమును దెలిసికొన్నవారు బ్రహ్మమే యయిరి, అను శ్రుతి జ్ఞానుల కందఱకును దారతమ్యహీనముగా నేకరూపమైన బ్రహ్మభావమే ఫలమని చెప్పుచున్నది. 'యత్రత్వస్యసర్వమాత్మైవాభూత్'=ఎపుడు జ్ఞానికి సర్వమాత్మగానే భాసించెనో, యనుశ్రుతిగూడ జ్ఞానఫల మేకరూపమైన బ్రహ్మభావమే యని ప్రతిపాదించుచున్నది. 'నహిగతి రధికాస్తి కస్యచిత్ సతిహి గుణే ప్రవదంత్యతుల్యతాం'=బ్రహ్మజ్ఞానికిఁ దారతమ్యముగల ఫలములేదు గుణములుండినచోఁ దారతమ్యముండునను స్మృతియు నీయర్థమునే తెలియఁజేయుచున్నది. ఉపాసనమునకుపాసనానుసారముగా ఫలములు భేదించియుండును. 'తం యథాయథోపాసతే తథేతః ప్రేత్యభవతి' = ఆ బ్రహ్మమునే యేవిధముగా నుపాసించునో యాయా విధమైన బ్రహ్మము నుపాసకుఁడు మరణానంతరమందుఁ బొందు ననుశ్రుతి యుపాసకులకు ఫలభేదము గలదని నిశ్చయించుచున్నది. ఉపాసనములయందు గుణభేదము సుప్రసిద్ధమైయున్నదిగదా! 'తే బ్రహ్మలోకేషు పరాః పరావతోవసంతి' = ఆయుపాసకులు బ్రహ్మలోకముల

యం దనేకబ్రహ్మకల్పములుందురు, అను శ్రుతి బ్రహ్మ లోకశబ్దమును బహువచనముతో నిర్దేశించి బ్రహ్మలోక మునందుఁ గూడఁ దారతమ్యముగల భోగములను సూచించుచున్నది. భోగభూమిని దెలియఁ జేయులోక శబ్దమిచటఁ బ్రయోగింపఁ బడియున్నందున భోగస్థానమే యాశబ్దమున కర్థమని చెప్పుట సమంజసమైయుండును. 'విశేషితత్వాచ్చ' (4-3-8) అను సూత్రము నందు సూత్రకారులుగూడ బ్రహ్మలోకమం దవాంతరభోగ భేదము గలదని ప్రతిపాదించిరి. పూర్వపక్షము:—వికల్పోఽ విశిష్టఫలత్వాత్, (2-3-5-9) అను సూత్రము నందు నుపాసనముల నన్నిఁటికి సమానఫలత్వమును సూత్రకారులు నిరూపించియున్నారు గదా! సిద్ధాంతము:—నిరూపించినది సత్యమే, అయినను, నొకబ్రహ్మ లోకమును బొందుదురనే యభిప్రాయ మా సూత్రము నకు నిశ్చయింప వలయునుగాని యచట యవాంతర విశేషమును నిరాకరించిరని చెప్పఁగూడదు. ఈప్రకారమే యవశ్యమంగీకరింపవలయును. ఆప్రకార మంగీకరింపక పోయినచోఁ దత్క్రతున్యాయమును గనపఱచిన స్మృతి విరోధించును. ఇదియుక్తియుక్తము గూడఁగాదు. ఒక యుపాసనమును జేసినవానికి మఱియొక యుపాసనము

రొక్క ఫలము ప్రాప్తించుననినచో నతిప్రసంగము గలుగును అనఁగా నొకకర్మమును జేసినవానికి మఱియొక కర్మఫలముగూడసంప్రాప్తముగావచ్చును. ఇదిగాక న్యూనాధికభేదములుగలయుపాసనముల నాచరించువారి కుపాసనానుసారముగా క్రమతారతమ్యావశ్యక ముండఁదగియున్నందున సర్వోపాసనములకు, సమానఫలత్వము చెప్పుట యుక్తముగాదు. అధికాయాససాధ్యములైన యుపాసనముల ననుష్ఠించువారలే లేకపోవుదురు. కావున నుపాసనాభేదములయందు సవిశేషబ్రహ్మభావ మేకమయినను, భోగతారతమ్య మపరిహార్య మని తెలియఁ దగినది. కావున జ్ఞానము, ఫలమును బట్టి చూచినను, ఉపాసనముకంటె నత్యంతవిలక్షణమై యున్నదనినిశ్చయింపఁ దగినది. ఈయర్థమునంతను హృదయమందుంచుకొని భాష్యకారులుజ్ఞానముమానసమైనను,నుపాసనముకంటెఁ జాలభేదముగలదని సమన్వయాధికరణభాష్యమునందిట్లు నుడివిరి. ధ్యానము, జ్ఞానము, మానసిక్రియలయినను, నొండొరులకు భేదము గలదు. ధ్యేయవస్తుస్వరూపమెట్లున్నను, ధ్యాతయొక్కచిత్తాధీనవ్యాపారము ధ్యానము. అదిపురుషాధీనముగాన ధ్యానయోగ్యమగు వస్తు

వురియొక్క యాకారమును, నతని కిచ్ఛవచ్చినట్లు మనస్సునందుఁ గల్పింపవచ్చును, లేదా కల్పింపకపోవచ్చును, లేక నింకొకతీరున మార్చవచ్చును. జ్ఞానమైననో, ప్రమాణజన్యము. ప్రమాణమున,విషయమెట్లున్నదో యట్లే యరయుట. అదిన స్త్వధీనముగాని, జ్ఞాతి కిష్టము వచ్చినట్లు కల్పించుటకు వీలులేనిది. ఈప్రకార మత్యంత భిన్నములైన జ్ఞానోపాసనముల కేకరూపత్వమును దలచినవారై కొందఱాచార్యులు మోక్ష మనునది యుపాసనా ఫలమని యంగీకరించిరి. వారు శాస్త్రతాత్పర్యము నతిక్రమించినవారలై న్యాయమార్గము ననుసరించినవారలుగారు. మోక్షమనిత్యమనికూడఁ గల్పించెదరు. ఇట్టికల్పనము మోక్షవాదుల కెవ్వరికిని సమ్మతముగాదు. కావున నుపనిషత్తులయందుపాసనకాండజ్ఞానకాండలన్యోన్య సంకీర్ణములై యున్నను, హంసము నీరక్షీరములను విభజించినట్లు పరమహంసాశ్రమప్రతిష్ఠాపకులును, శంకరాంశసంభూతులును, నతిదయాళువులును, నగు శ్రీశంకరభగవత్పాదాచార్యులవారు విభజించి యతిస్పష్టముగను నిస్సంశయముగను పారమార్థికమైన మోక్షద్వారమును దెఱిచి చూపించిరి. భగవంతులైనబాదరాయణాచార్యులు గూడశారీరకశాస్త్రమందు మొదటినాలుగధికరణములచే

బ్రహ్మజ్ఞానమే మోక్షసాధన మనియు, బ్రహ్మ మిటువంటి లక్షణముగలదనియు, నాబ్రహ్మమునందు శాస్త్రమే ప్రమాణమనియు, నాశాస్త్రమునకు మఱియొకతాత్పర్యమును వర్ణించుట శక్యముగాదనియు, నీయర్థములను స్వాభిమతముగాస్థాపించి, తిరిగి యయిదవయధికరణముచే నితరపక్షములను నిరాకరించి సకలవేదాంతములకును బ్రహ్మమందు గతిసామాన్యమునుపపాదింపుచుఁ బిదపఁ జెప్పవలసిన మఱియొకవిషయము లేకపోయినను, నధ్యాయముయొక్క మిగిలినభాగమీయర్థమునందే తాత్పర్యము కలదిగానే యారంభించిరి. ఈ ప్రకరణము సగుణబ్రహ్మపరమయి ధ్యానయోగ్యమనియు, నింకొకప్రకరణము నిర్గుణ బ్రహ్మపరమయి జ్ఞానయోగ్యమనియు విభజించిరి. ఈయర్థమానందమయాధికరణారంభమునందు భాష్యములో స్పష్టమైయున్నది. కావున నుపాసనముకంటె విలక్షణమైన జ్ఞానమే మోక్షసాధన మనుటయందు నుపనిషత్తులకును, సూత్రకారభాష్యకారులకును గలిగియున్న యైకమత్య మతిదృఢమై యున్నందున దీనిని భేదించుటకు శక్యముగాదు, యుక్తమునుగాదు. ఆజ్ఞానము జీవబ్రహ్మములయొక్క యభేదమే విషయముగాఁ గలదై యున్నది. ఉపాసనమయిననో బ్రహ్మ

మునందు నానాగుణభేదముల నంగీకరించి ప్రవర్తించు చున్నది. కావుననే జ్ఞానోపాసనముల కింతకుముందుప పాదించిన భేదత్రయమును హృదయమందుంచుకొని తస్కరదృష్టాంతముచే శ్రుతి బంధమోక్షాధికారులను నిరూపించియున్నది. అసత్యమందుఁ దాత్పర్యముగల వాఁడు బద్ధుఁ డగుననియు, సత్యమం దభిసంధిగలవాఁడు ముక్తుఁడనియు ఛాందోగ్యశ్రుతి నుడువుచున్నది. ఇచట ననృతమనఁగ నేమి? అది ప్రకృతమం దెటువంటిరూపము గలది? దానియందుఁ బట్టుదలగలవానికిఁ గలుగుబంధ మెటువంటిది? అను విచారము కలుగునపుడు మఱి యొకశ్రుతి స్వయముగనే యీయర్థములను వివరించు చున్నది:— 'మనసైవేదమాప్తవ్యం నేహనానాస్తి కించన, మృత్యోస్సమృత్యుమాప్నోతి య ఇహనానేవ పశ్యతి.' అను శ్రుతి యీపరమాత్మయందు భేద మేమి యుఁగాని, లేక కొంచమైననుగాని లేదు; ఈప్రకారము వాస్తవముగా భేదశూన్యమైన బ్రహ్మమునం దెవఁడుభేద మున్నట్లు చూచునో వాఁడు మాటిమాటికి మరణప్రవాహరూపసంసారమును బొందునని చెప్పుచున్నది. ఇచ్చట, 'ఇవ' శబ్దము భేద మనృతమని స్వాభిప్రాయమును వెల్లడించుచున్నది. (గీత. 13-17) శ్లోకములోని 'అవి

భ_క్తం విభ_క్తేషు విభ_క్త.మివచ స్థితం' అను వాక్యము దీని ననుకరించుచున్నది. ఇచ్చట నీయర్థము చెప్పఁబడుచున్నది.వా_స్తవముగాఁ దాను లేనిచోటఁ దానుభాసించుటయే మిథ్యాత్వమునకు లక్షణము. అప్రకారమే బ్రహ్మమందు భేదములేకున్నను, దానుండునట్లు దోఁచుటయే యనృతమని చెప్పఁదగియున్నది. ఇట్టి యనృతమందు సత్యత్వబుద్ధిగలవాఁడే యనృతాభిసంధిగలవాఁడు. వానికి జననమరణప్రవాహరూపమైన బంధము సంప్రా_ప్త మగును. దీనిచేత ననృతబంధములకు విరోధులగు సత్యాభిసంధియు మోక్షమును వివరింపఁబడినవి. భేదశూన్యమైన బ్రహ్మమే సత్యము. ఆబ్రహ్మదర్శనమే సత్యాభిసంధి. పునరుత్ప_త్తి శూన్యమైన జననమరణప్రవాహవిచ్ఛేదమే మోక్షమని తాత్పర్యము. ఇందుచేత భేదాంశమును బురస్కరించుకొని ప్రవ_ర్తించిన యుపాసనముకంటె విలక్షణమై, పరమార్థవిషయమై, ప్రమాణపరతంత్రమైన యద్వైతజ్ఞానమే, మోక్షసాధనమని శ్రుతుల నిశ్చితాభిప్రాయము. మఱియు నద్వైతజ్ఞాన మపరోక్షసాక్షాత్కారముగాఁ బరిణమించి మోక్షసాధనమగునుగాని మఱియొకవిధముగాఁ గానేరదు. ఈయద్వైతజ్ఞానమునకు హేతుభూతములైన యుపనిషద్వాక్యములు పదార్థప్రతిపాద

కములనియు, వాక్యార్థప్రతిపాదకము లనియు, రెండు విధములుగా నున్నవి. పదార్థమనునది జీవుఁడనియు, బ్రహ్మమనియు, రెండువిధములుగనున్నందునఁ దత్ప్రతిపాదకవాక్యములుగూడ త్వంపదార్థప్రతిపాదకములనియు, తత్పదార్థప్రతిపాదకములనియు, రెండువిధములుగ నున్నవి. ఈ యుభయవిధములైన వాక్యములు పారమార్థికమైన జీవబ్రహ్మైక్యరూపమైన వాక్యార్థము ననుభవింపఁజేయుచు నైక్యానుభవమున కుపయోగించునట్టి పదార్థజ్ఞానమును బుద్ధియందుఁ జేర్చుచు నుపకరించును. అట్లు కానిచోఁ బ్రత్యక్షప్రమాణముచే త్వం పదార్థమైన జీవుఁడు కర్తృత్వభోక్తృత్వాదిధర్మములు గలవాఁడై, కలుషముగాఁ గనపడుచున్నందునను, నావిధముగనే యుపాసనాప్రతిపాదకములైన శ్రుతులచేత, తత్పదార్థమైన బ్రహ్మము సర్వజ్ఞత్వాదిధర్మములు గలిగియున్నట్లును గనపడుచున్నందున నా జీవబ్రహ్మములకు, తత్త్వమస్యాదివాక్యములచేఁ బ్రతిపాదింపఁబడు నైక్యమనుభవగోచరము కానేరదు. ఐక్యానుభవమునకు విరుద్ధమైన జీవగతకర్తృత్వాదిజ్ఞానమును బ్రహ్మమునందు సర్వజ్ఞత్వాదివిశిష్టజ్ఞానమును గలిగి యుండునుగదా. కావున నాజీవబ్రహ్మములయందుఁ బ్రత్యక్షప్రమాణము

చేతను, ఉపాసనవాక్యప్రమాణముచేతను, ప్రసక్తమైన విపరీతానుభవమును నిరాకరించి, ఐక్యమున కుపయోగించునట్లు స్వరూపమాత్రజ్ఞానమును మొట్టమొదట పదార్థప్రతిపాదకములైన యుపనిషద్వాక్యములు పుట్టించుచున్నవి. వానిలో జీవాత్మయందుఁ బ్రత్యక్షాది ప్రమాణాభాసములచే నగపడు కర్తృత్వభోక్తృత్వాది ధర్మనముదాయమన్యతమని పరస్పరసాంగత్యములేని జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలను నిరూపించుచుఁ బిదప నిరాకరించి యాజీవాత్మస్వరూపమఖండజ్ఞానైకరసమని త్వం పదార్థప్రతిపాదకములైన 'సయత్త్ర కించి త్పశ్యతి అనన్వాగత స్తేనభవతి, అసంగోహ్యాయం పురుషః' లోనగు వాక్యము లుపపాదించుచున్నవి. జాగ్రదవస్థయందే పదార్థమును జూచునో యాపదార్థముతోఁటి స్వప్నసుషుప్త్యవస్థలయందు సంబంధించువాఁడు కాఁడు; ఈజీవాత్మ యసంగుఁడు కదా యని శ్రుత్యర్థము. ఈప్రకారమే 'సఏష నేతి నేత్యాత్మా అథాత ఆదేశో నేతినేతీతి'=ఈ యాత్మ ఇట్టివాఁడుకాఁడు, ఇట్టివాఁడుకాఁడు, అని చెప్పఁదగినవాఁడు. ఇదికాదు, ఇదికాదు, అని చెప్పఁబడునదియే బ్రహ్మోపదేశము, అను మొదలైన తత్పదార్థబోధకములైన యుపనిషద్వాక్యములుపాసనాపరములై

లగు నితరశ్రుతివాక్యములచే బోధింపఁబడుచున్న బ్రహ్మముయొక్క సవిశేషత్వము పారమార్థికము గాదనియు, బ్రహ్మమందుఁ బ్రసక్తమైన విశేషాంశములను నిరాకరించుచు, అఖండచిదానందస్వరూపము బ్రహ్మమని యనుభవింపఁజేయుచున్నవి. ఈవిధముగా, తత్పదార్థత్వంపదార్థములయొక్క యథార్థస్వరూపముదాహృతవేదాంతవాక్యములచేత మొదట నిస్సంశయముగా ననుభవములోనికిఁ దెచ్చికొనిన పుణ్యపురుషునకే మహావాక్యశ్రవణమైక్యసాక్షాత్కారమును బుట్టించునుగాని, యన్యునకుఁ బుట్టింపనేరదు. కావుననే మహావాక్యశ్రవణముచే వాక్యార్థసాక్షాత్కారమపేక్షించునట్టి పురుషులు ముందుగా వాక్యార్థజ్ఞానోపయుక్తమైన పదార్థశ్రవణముఁ జేయవలసియుండును. ఈవిధముగా వేదాంతశ్రవణముగూడఁ బదార్థశ్రవణమనియు, వాక్యార్థశ్రవణమనియు, రెండువిధములుగా నేర్పడుచున్నది. అందులో మొదటిపదార్థశ్రవణమును జేసినను, ప్రత్యక్షాదులచేత సిద్ధమైన విపరీతానుభవవాసనచే నెవుడు తత్త్వంపదార్థములయొక్క వాస్తవస్థితి యనుభవమునకు రాదో యందుఁ జెప్పఁబడిన యర్థమనుపపన్నమని తలంపు గలిగి, విపరీతానుభవమే ప్రసరించునో యట్టివారి కీ

రెండుదోషములు పోవుటకై పదార్థశ్రవణముచేసినతరువాత మనననిదిధ్యాసములనురెండుసాధనములను విధించుచున్నది. వానిలో గురుముఖముగా వినిన వేదాంతార్థమును యుక్తులచేఁజింతించుట మననమనఁబడును. అది శ్రుత్యర్థమనుపపన్నమనెడు మొదటిదోషమును బోఁగొట్టును. అనంతరము శ్రుతులయందుఁ జెప్పఁబడిన జీవాత్మపరమాత్మస్వరూపయాథార్థ్యము నంతఃకరణమునందు నిరంతరము భావించుట నిదిధ్యాస మనఁబడును. అది కర్తృత్వాదివిపరీతభావనారూపమైన రెండవదోషమును నివర్తింపఁజేయును. కనుక నే మనన నిదిధ్యాసములను నెంతకాలము చేయవలయు ననుసంశయమున కవకాశము లేదు. ఏపురుషుఁ డెంతకాలము మనననిదిధ్యాసములను జేసినచో వెనుకటి రెండుదోషములు నివర్తించినట్లు తన యనుభవమునకు గోచరించునో యాపురుషుఁ డంతకాలము మనననిదిధ్యాసముల ననుష్ఠింపవలయునని శాస్త్రముయొక్క తాత్పర్యము. ఏపురుషశ్రేష్ఠుఁడు జన్మాంతరకృతపుణ్యవిశేషముచే నసంభావనావిపరీతభావనారూపమైన దోషద్వయము లేనివాఁడై యుండునో వాని కొకమాఱు వేదాంతవాక్యశ్రవణముచేసిన మాత్రముచేతనే, సందేహావిపర్యయశూన్యమైన తత్త్వం

పదార్థయాథార్థ్యానుభవము కలుగును. అట్టి పురుషుని గూర్చి మనననిదిధ్యాసములనావశ్యకము లనుట సమ్మతమే. ఈయర్థము 'ఆవృత్తిరసకృదుపదేశాత్' (4-1-1) అనుసూత్రమందు శ్రీశంకరభగవత్పాదాచార్యులవారు నిర్ణయించిరి. ఏమని నిర్ణయించిరనిన, నేపురుషుల కుఁ దత్త్వంపదార్థములజ్ఞాన సంశయాదిదోషగ్రస్తములై యుండునో వారికి, తత్త్వమసియను వాక్యము జీవబ్రహ్మైక్యమును దెలియఁజేయఁజాలదు. వాక్యార్థజ్ఞానము పదార్థజ్ఞానపూర్వకమై యుండును గదా. కావున నట్టిపురుషునిగూర్చి పదార్థసాక్షాత్కారమును గలుగఁజేయు శాస్త్రయుక్త్యభ్యాసమవశ్య మంగీకరింపఁ దగియున్నది. ఎవ్వరు శుద్ధాంతఃకరణముగలవారైయుండి, అజ్ఞానసంశయాదిదోషములు తత్త్వంపదార్థములయందు లేక యుందురో, వారొకమాఱు వినినఁ దత్త్వమసి వాక్యార్థమును సాక్షాత్కరింపఁ జేసికొనఁగలరో, వారికి శ్రవణమననాదులయొక్క పునఃపునరనుష్ఠానము వ్యర్థమే య ని భాష్యమందు స్పష్టమైయున్నది. పూర్వపక్షము:— పదార్థమును నిశ్చయముగాఁ దెలిసిన తరువాత వాక్యార్థమును దెలియవలయునని యెందు కంగీకరింపవలయును? పదార్థదర్శనమే నిష్కృష్టమగు నాత్మ విషయమైయున్న

బిగదా. సిద్ధాన్తము:—సరియేకాని, యంతమాత్రము చేతనే జీవపరమాత్మల కనాదిగాఁ గనపడుచున్న భేదభ్రాంతి నివర్తింపదు. భేదభ్రాంతి నివర్తించినఁగాని 'యత్రత్వస్య సర్వమాత్మైవాభూత్, తత్కేనకంపశ్యేత్'=ఏకాలమందు జిజ్ఞాసువునకు సమస్తమాత్మాకారానుభవము గలుగునో, యాకాలమందతఁడు దేనిచేత దేనిని జూడఁగలుగును? మొదలగు శ్రుతిసిద్ధమైన మోక్షదశ సిద్ధింపదు. మహావాక్యశ్రవణముచేఁ గలిగిన యపరోక్షానుభవము లేనిచో భేదభ్రమనివృత్తికి మఱియొక సాధనము కనపడదు. కావున వాక్యార్థానుభవమే పురుషార్థమునకుఁ బరమసాధనము. వాక్యార్థానుభవము గలుగుటకై పదార్థానుభవ మవశ్య మపేక్షితమై యున్నది; కావున భగవదర్పణ పురస్సరముగా నిష్కామకర్మానుష్ఠానముచే నంతఃకరణశుద్ధికలిగినగుణబ్రహ్మోపాసనముచే సర్వప్రతిబంధనివృత్తిగలిగి, భగవదనుగ్రహపాత్రుఁడగుపురుషున కనాయాసముగ నిస్సంశయమైన తత్త్వంపదార్థజ్ఞానము, తత్పూర్వకముగ జీవబ్రహ్మైక్యసాక్షాత్కారరూపమైన మహావాక్యానుభవమును గలుగును. అందువలన సర్వానర్థమునకు నిమిత్తమయిన యజ్ఞానము నివర్తించి పరమానందస్వరూపబ్రహ్మభావరూపమయిన మోక్షము సిద్ధించి.

కృతకృత్యత గలుగును. ఇట్లు స్మన్మిత్రులునగు బ్రహ్మశ్రీ పండిత గణపతిశాస్త్రిలవారు వ్రాసిరి.

ఈబ్రహ్మసాక్షాత్కారహేతువగు మహావాక్యార్థ జ్ఞానము "శాస్త్రదృష్ట్యాతూపదేశో వామదేవవత్" (1-1-30) అను సూత్రానుసారముగ వాక్యశ్రవణమువలననే గలుగునని వివరణాచార్యుల మతము. వారి పక్షములో మననిదిధ్యాసములు, శ్రవణమున కంగములు, శ్రవణమునకు విషయముగాఁ జేయఁబడిన తత్త్వ మస్యాదివాక్యమే బ్రహ్మపరోక్షమునకు హేతువు. "మనస్సర్వేంద్రి యాణి చ" అనుశ్రుతి ననుసరించి మనస్సింద్రియముకంటె వేఱని తలంతురు. వాచస్పతి మిశ్రుల పక్షములో శ్రవణ మననములు, నిదిధ్యాసమునకు నంగములు. "తతస్తుతంపశ్యతేనిష్కలంధ్యాయమానః", "అపిచ సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యాం" (3-2-24) అను శ్రుతి సూత్రానుసారముగఁ దీవ్రనిదిధ్యాసమువలన సంస్కృతమగుమనస్సుచే బ్రహ్మసాక్షాత్కారము గలుగును. "దృశ్యతే త్వగ్ర్యయాబుద్ధ్యా", "మనసైవానుద్రష్టవ్యః" లోనుగాఁగల శ్రుతులు ప్రమాణములు. "ఇంద్రియాణాంమనశ్చాస్మి" అను గీతావాక్యాదుల ననుసరించి మనస్సింద్రియమని గూడ

వాచస్పతి మిశ్రులతలంపు; ఈయుభయజ్ఞానములు వరుసగ వాక్యజన్య మనియు, భావనా జన్యమనియు, 83 పేరాలోఁ జెప్పఁబడినవిగద. వీని విశేషములు వివరణభామత్యాదులలోఁ జూడనగు. దీనివలనఁ దేలినసంగతి యేమన, జ్ఞానము శ్రవణజనితమనియొకరు, ధ్యానజనితమని మతియొకరు తలంచిరి. బ్రహ్మసూత్ర గీతాభాష్యములను సూక్ష్మముగ నరసినచో నీయుభయమతములకుఁ బ్రమాణము లగపడును. ధ్యానమగునుపాసనము నిర్గుణము, సగుణము అని ద్వివిధము; గణపతిశాస్త్రిలవారు పన్యసించినది సగుణబ్రహ్మోపాసనము. దానికిని, నిర్గుణబ్రహ్మోపాసనమునకును, హేతు, విషయ, స్వరూపఫలములలో భేదములుగలవు. నిర్గుణోపాసనప్రక్రియ కఠ, ప్రశ్న, మాండూక్య, బృహదారణ్య, నృసింహతాపనీ, లోనగు నుపనిషత్తులలోను, భగవద్గీతా భాగవ తాదులలోను, సూచింపఁబడియున్నది. దానివిశేషములు, ధ్యానదీపవార్తికసారములలో శ్రీభారతీ తీర్థవిద్యారణ్యులు వివరించిరి. దానిని సిద్ధాంతలేశసంగ్రహములో నప్పయ్యదీక్షితులు సంగ్రహించిరి. నిర్గుణోపాసనానుష్ఠానము, వేదాంతవిచారము చేయలేనివారు చేయనగునని ధ్యానదీపములో నున్నది. కాని నిదిధ్యానము ధ్యానమయినచో

నది విచారము కంటె నెక్కువయగు. (గీ.13-24) 'ధ్యానే నాత్మనిపశ్యంతి' యను శ్లోకభాష్యవ్యాఖ్యలో నానందగిరు లుధ్యాననిష్ఠులుత్తమాధికారులనియు, విచారనిష్ఠులు మధ్యమాధికారులనియు, వ్యవస్థఁజేసిరి. గీ. 18. 69 శ్లోకటీక గూడ దాని ననువదించుచున్నది. గీ. 12-1-13-20 శ్లోక భాష్యములలో "అక్షరోపాసకానాం సమ్యగ్దర్శననిష్ఠానాం సన్యాసినాం త్యక్తసర్వైషణానాం", "అద్వేష్టాసర్వభూతానాం మైత్రః" లోనుగాఁగల 22 గుణములు వర్ణింపఁబడినవి. ఈలక్షణములు నిర్గుణజ్ఞాన్యుపాసకులకు సమానములని చరమశ్లోకభాష్యము వలనఁగూడ స్పష్టమగు. "కించ లక్షణభేదోహి వస్తుభేదస్యకారణం, నభక్తజ్ఞానినోః దృష్టా శాస్త్రేలక్షణ భిన్నతా. విరాగశ్చవిచారశ్చ శౌచమింద్రియనిగ్రహః, ద్వైవేచ పరమాప్రీతిః తదేకం లక్షణం ద్వయోః" అను బోధసారోక్తి దీనినే దృఢపఱుచుచున్నది. వీనికి సమానగీతాశ్లోకములు 7-18-12-4. మఱియు బ్రహ్మజ్ఞానిముముక్షువనియు, వాఁడు ననన్యభజనముచేఁ బరిపాకజ్ఞానవంతుఁడగుననియు, 7 అ-16-19 శ్లోకములలో భగవంతులు సెలవిచ్చిరి. అట్లే గీ.18-అ-51-55 శ్లోకములలో సంగయుక్తమగు జ్ఞాననిష్ఠవివరింపఁబడియున్నది. 18-అ. 55 శ్లోకభాష్యములో 'ప్రత్యగాత్మ

విషయపరిత్యాగసంతానకరణాభి నివేశశ్చ జ్ఞాననిష్ఠా' యని జ్ఞాననిష్ఠయొక్క నిర్వచనమున్నది. అది 12 అ.3 శ్లోకభాష్యములో నున్న యుపాసనాలక్షణము ననుకరించుచున్నది. మఱియు, 8 అ. 22 శ్లోకములోని 'అనన్యభక్తిః'=జ్ఞానలక్షణమని భాష్యము.10అ. 9-10-11ల టీకలనుఁగూడఁ జూడనగు.వీనివలన నిర్గుణబ్రహ్మజ్ఞానమునకు ననన్యభక్తియగు నిర్గుణోపాసనము పర్యాయపదముగ శంకరులు గీతాభాష్యములో వాడిన ట్లగపడును. మఱియు,'తదేవబ్రహ్మత్వం విద్ధినేదం యదిదముపాసతే' అను శ్రుతివలె 'అన్యదేవ తద్విదితాత్'అను వాక్యము వలన బ్రహ్మము జ్ఞానమునకుఁగూడ గమ్యము గాదని తేలునుగాన నీయుభయ శ్రుతులు బ్రహ్మజ్ఞానపరికర్షమును బోధఁజేయునని యూహింపవలయుఁగాని ౨౬౧ పుటలోవ్రాసిన రీతిని నిర్గుణోపాసనమువలనబ్రహ్మము వేద్యము గాదని యరయఁదగదు. మఱియు, భూమికలో ౪౩-పుటలో వ్రాసినరీతిని వ్యాసమతప్రకారము జ్ఞానభక్తులకు భేదము లేదు.

మఱియు నింకొకతీరున సమాధానము చెప్పనగు. జ్ఞానమునకును, ఉపాసనమునకును, భేదము విషయస్వరూపఫలములను బట్టి కలదుగాని, ఉపాసనము నిర్గుణమనియు సగుణమనియు ద్వివిధమైయున్నది. దహర

శాండిల్యాదులు సగుణోపాసనములు; సద్విద్యా, భూమవిద్యా,అక్షరవిద్యాదులు నిర్గుణోపాసనములు. భాష్యకారులు కనుపఱిచిన జ్ఞానోపాసనాభేదము సగుణవిద్యాజ్ఞానములను గూర్చిగాని,నిర్గుణవిద్యాజ్ఞానములను గూర్చిగాదు. నిర్గుణోపాసనమునకును జ్ఞానమునకు నీషద్భేదమేగాని విశేషభేదము లేదు. జ్ఞానము శ్రవణమాత్రముచే నావిర్భవించును. అదిగలవాఁ డుత్తమాధికారి. ఎవనికి శ్రవణమాత్రముచే జ్ఞానమావిర్భవింపదో వాఁడు మందాధికారి, వానికి శ్రవణజనిత పరోక్షజ్ఞానమపరోక్షజ్ఞానముగాఁ బర్యవసించుటకై మనననిదిధ్యాసము లావశ్యకములు. ఈయర్థము 'ఆవృత్తిరసకృదుపదేశాత్'(4-1-1) అనుసూత్రభాష్యమునందు స్పష్టమైయున్నది. నిదిధ్యాసమే నిర్గుణోపాసనమనంబడును. "ఆనందాదయః ప్రధానస్య"(3-3-11)అను సూత్రభాష్యమునందు నిరుపాధికబ్రహ్మస్వరూపసాక్షాత్కారమునకై తత్తచ్ఛాఖాగతానందాదికల్పితధర్మము లనేకవాక్యముగాఁ జేర్చియనుసంధింపవలయునని రత్నప్రభాదివ్యాఖ్యానములలో జెప్పఁబడియున్నది. ఆనందాదిధర్మములు స్వరూపాంతర్గతములై నిర్గుణబ్రహ్మప్రతిపత్తి సంపాదకములైనందున, ప్రతిపన్నబ్రహ్మముసగుణముగానేరదు. ఈవిషయమంతయు శ్రీభారతీ

తీర్థులు ధ్యానదీపములో స్పష్టముగాఁ జెప్పియున్నారు. గీ-12-3 శ్లోకములోని 'యేత్వక్షర' మను శ్లోకభాష్యమునందు 'ఉపాసనం నామ యథాశాస్త్రముపాస్యస్యార్థస్య విషయీకరణేన సామీప్యముపగమ్య తైలధారావత్ సమాన ప్రత్యయ ప్రవాహేన దీర్ఘకాలం యదాసనం తదుపాసనమాచక్షతే' అని నిదిధ్యాసమే నిర్గుణోపాసనమని తెలియఁజేసిరి. ఆనందగిరులీవాక్యమునకు "నిరుపాధికేఽక్షరే కథముపాసనేతి పృచ్ఛతి ఉపాసనమితి. శాస్త్రతోఽక్షరంజ్ఞాత్వా తదుపేత్య ఆత్మత్వేనోపగమ్య ఉపాసతే తథైవతిష్ఠంతి, పూర్ణచిదేకతానమక్షరమాత్మానమేవసదాభావయంతి' అని టీకవ్రాసిరి. ఇచట 'జ్ఞాత్వా' యని శ్రవణము, 'ఆత్మత్వేనోపగమ్య' యని మననము, 'భావయంతి' యని నిదిధ్యాసము చెప్పఁబడినట్లు స్పష్టము. చిత్రదీపమునందు ధౌతఘట్టితపటములకుఁ జెప్పఁబడిన భేదమువలె జ్ఞాననిర్గుణోపాసనములకత్యల్పభేద మూహింపఁదగియున్నది. నిర్గుణోపాసనము శ్రవణావగతనిర్గుణబ్రహ్మవిషయమైనను, నీషత్పురుషప్రయత్నసాపేక్షమై యుండును. జ్ఞానము కేవలశ్రవణజనితమై పురుషప్రయత్ననిరపేక్షమై యుండును. ఇట్టి భేదము సూక్ష్మదృష్టిచేఁ గనిపెట్టఁదగియున్నది.

సగుణోపాసనము సత్యకామాదిగుణవిశిష్టవస్తువిషయ
మైనందునను, జ్ఞానముకేవలవస్తువిషయ మైనందునను,
నారెంటికి విషయప్రయుక్త వైలక్షణ్యముగలదు. నిర్గు
ణోపాసనజ్ఞానములకు నట్టి వైలక్షణ్యము లేదు. రెంటి
కిని నిర్విశేషబ్రహ్మమే విషయము. సగుణోపాసనము
నకు నర్చిరాదిమార్గద్వారా ప్రాప్యమైన బ్రహ్మలోక
ములు ఫలమైనందున నవిద్యానివృత్తిపూర్వకాత్మస్వ
రూపావిర్భావఫలకమైన జ్ఞానముకంటె భేదము గలదు.
కాని నిర్గుణోపాసనమునకు నవిద్యానివృత్తిపూర్వకస్వ
రూపావిర్భావమే ఫలమైనందున జ్ఞాననిర్గుణోపాసనము
లకు ఫలమునుబట్టి వైలక్షణ్యము లేదు. కావుననే సద్వి
ద్యా భూమవిద్యాక్షరవిద్యాది నిర్గుణవిద్యలయందు స్వ
రూపావిర్భావాతిరిక్తఫలము చెప్పఁబడలేదు. 'గతే
రర్థవత్త్వ' (3-3-29)మను సూత్రభాష్యమునందు సగుణ
నిర్గుణవిద్యలయందుఁ బుణ్యపాపహాని చెప్పఁబడినను సగు
ణవిద్య, గతిసాపేక్షమనియు, నిర్గుణవిద్య, గతినిరపేక్షమ
నియు ఫలస్వభావమునుబట్టి నిశ్చయింపవలయునని భాష్య
కారులు నిశ్చయించిరి. ఇదియుఁగాక శ్రవణమనన నిది
ధ్యాసములవిధిప్రధానము లని సమన్వయసూత్రభాష్య
ములోఁ జెప్పఁబడియున్నందున నిదిధ్యాసనాపరపర్యాయ

నిర్గుణోపాసనముగూడ విధిప్రధానము గానేరదు. కావు
వనే నిర్గుణోపాసనజ్ఞానములకుఁ గారణప్రయుక్తమైన భేద
ముగూడ లేదు. సగుణవిద్యల కన్నిటికి బ్రహ్మలోకప్రాప్తి
ఫలమైనను గొన్నిటికి బ్రహ్మలోకమునందు బ్రహ్మసాక్షా
త్కారము గలిగి పునరావృత్తిశూన్యముగా బ్రహ్మణాస
హ కైవల్యప్రాప్తిఫలమనియుఁ గొన్నిటికిఁ గల్పాంతర
మునందుఁ బునరావృత్తికలుగుననియు, 'తేషామిహనపున
రావృత్తి రిత్యాది' వాక్యభాష్యమునందుఁ జెప్పఁబడినం
దున బ్రహ్మలోకప్రాప్తి మాత్రమే ఫలమనిచెప్పఁదగి
యున్నది. అటులే సద్విద్యాదనిర్గుణవిద్యలకుఁ గూడ
నవిద్యానివృత్తిపూర్వకస్వరూపావస్థానము ఫలమైనను,
త్రిమాత్రప్రణవోపాసనాఖ్యనిర్గుణ విద్యకు బ్రహ్మలోక
ప్రాప్తికి నవ్యవహితక్షణమునందే యవిద్యానివృత్తిపూ
ర్వకాద్వితీయాఖండబ్రహ్మస్వరూపసాక్షాత్కారము ఫల
మని 'నసామభిరున్నీయతే బ్రహ్మలోకం, పరాత్పరం పురి
శయం పురుషమీక్షతే' అనుతద్విద్యాగతవాక్యప్రామా
ణ్యముచే నంగీకరింపవలయు. కాన నుపాసనాజ్ఞానములకు
భాష్యకారులచేఁ బ్రతిపాదింపఁబడిన నత్యంతభేదము సగుణ
విద్యాజ్ఞానములకేనని యంగీకరింపవలయు. అట్లంగీకరింప
కనిర్గుణవిద్య లేదని చెప్పినచోఁ బూర్వోదాహృతప్రమాణ

ములకు విరోధము ప్రాప్తించును. కాన ముముక్షువు పురుషప్రయత్నసాధ్యములగు కర్మభక్తులనాచరింపనిచో వస్తుతంత్ర మగు బ్రహ్మాత్మైక్యజ్ఞానము స్ఫురింపదు.

## నాల్గవ అధ్యాయము - రెండవ పాదము

బ్రహ్మజ్ఞానఫలానంతరము సగుణబ్రహ్మోపాసనాఫలము చెప్పఁదగి యున్నది. అది (అగ్ని) అర్చిరాదిమార్గము చేఁ బొందఁదగియున్నది. శరీరమునుండి

113. అనుక్రమణిక. జీవుఁడు వెడలిన (అనఁగ నుత్క్రాంతినిఁ బొందినఁ బిదప) నాత్రోవను బోఁదగినది. కావున నజ్ఞులకును, సగుణోపాసకులకును, గలుగు నుత్క్రాంతిక్రమము ముందుఁ జెప్పఁబడినది. తర్వాత నిర్గుణబ్రహ్మనిష్ఠునకు నుత్క్రాంతిలేకయే బ్రహ్మస్వరూపప్రాప్తి కలుగుననియుఁ గూడ రెండవపాదములో నిరూపింపఁబడినది.

జీవుఁడు శరీరమునుండి లేవనుద్యుక్తుఁడయిన వెంటనే, వాక్కులోనగునింద్రియములయొక్క వృత్తులు

మనస్సు నలయించును. అనఁగ మనోవృత్తులుండుఁ గాని యింద్రియవృత్తులుమరణమునకు ముందే శమించునుగాని యింద్రియములు లయమును బొందవు. మనోవృత్తి ప్రాణమందు లయించుననఁగ, శ్వాస (ఊపిరి) యుండఁగనే మనోవృత్తి యగుజ్ఞప్తి పోవును. మన కిది యనుభవమే కద. స్మృతియున్నదిగాని చూపు, మాటలేవనియు, స్మృతిపోయినదిగాని, శ్వాసయున్నదనియు, మనకుఁ దెలియునుగద. ప్రాణవృత్తి కూడ నవిద్యాపుణ్యాపాపకర్మములయొక్కయు, ఉపాసనముల యొక్కయు, సంస్కారము గలజీవునియందు లయించును. శ్వాస నిలిచినదిగాని, జీవుఁడింక దేహమునుండి లేవ లేదనువ్యవహారముకూడఁ గలదు. జీవుఁడు స్థూల దేహమునుండి రాఁబోవుదేహమునకుఁ గారణములగు పంచీకృతపంచమహాభూతసూక్ష్మశరీరములతో వెడలును. ఇది శంకరమతము. రామానుజాభిప్రాయమేమన:—

114. జీవునియుత్క్రాంతి ప్రకారము (జీవుఁడుదేహమునుండివెడలిపోవు రీతి.)

తమవృత్తులతోఁగూడ వాగాదీంద్రియములు మనస్సునందును, వృత్తిసహిత మగుమనస్సు ప్రాణమందును, ప్రాణము తనవృత్తితోఁగూడ జీవునందును సంయో

గమును బొందునుగాని లయింపవు. వీనితోఁ గూడిన జీవుఁడు భూతసూక్ష్ములందుండి స్థూలదేహమునుండి లేచిపోవుటకు సిద్ధముగనుండును. ఇక్కడ వివరింపఁబడిన యుత్క్రాంతి, నాడీప్రవేశమువఱకుఁ బండితులకుఁ బామరులకుఁ దుల్యమే. నాడినిఁ బ్రవేశించునపుడజ్ఞుఁడైనజీవుఁడు హృదయముననున్న సుషుమ్నానాడిగాక యితరనాడులలో దేనినుండియయినను లేచిపోయి కర్మానుగుణమైన దేహాంతరమును బొంది సంచరించును. సగుణబ్రహ్మోపాసకుఁడు తనయుపాసనా ప్రభావముచే నవిద్యాదిక్లేశములను జాలభాగము నశింపఁజేసికొని సుషుమ్నానాడీద్వారమున దేహమునుండివెడలి పరమమోక్షము కంటెఁ గొంచెము తక్కువ యగు బ్రహ్మలోకప్రాప్తిరూప మోక్షమును బొందును. శరీరాధ్యక్షుఁడైనజీవుఁడు ప్రాణేంద్రియములతోను భూతసూక్ష్మములతోను హృదయమందున్నయీశ్వరునితో నిద్రాదులలోవలె సంయోగముఁ బొందును.

బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలుగువఱకు జీవునిభూతసూక్ష్మములు వదలియుండవు.వదలియున్న చో నెల్లవారికి మరణా

నంతరము మోక్షము ప్రాప్తింపనగు. అట్లనుభవము లేదు. ఇతరభూతములతోఁగూడిన తేజస్సునాడికంటె స్వరూపమునను, పరిమాణమునను, దక్కువదిగాన దేహమునుండి లేచినవుడు యోగులకు, జ్ఞానులకుఁదప్ప నితరుల కా తేజస్సగపడదు. కనుక స్థూల దేహము కాల్చినను నది తగులఁబడదు. స్థూల దేహమును దాకినచో మనము గనుఁగొను వేడిమి తేజఃప్రధానమైన సూక్ష్మశరీరధర్మము గాని స్థూలశరీరధర్మముగాదు. కావున నేమృతకళేబరము మన దేహములవలె వేడిమిలేక చల్లగ నుండును. కాని నిర్గుణబ్రహ్మజ్ఞానికి నిట్టి యుత్క్రాంతిలేదు. సర్వగతబ్రహ్మస్వరూపుఁడగు నాజ్ఞాని యతని దేహము లోనుండి బయలువెడలి మఱియొక దేహమునకుఁబోఁడు. శుకమహర్షి తనయోగప్రభావమును జనులకుఁ దెలియ పఱచుటకు నాదిత్యమండలమునకుఁ బోయి యక్కడ శరీరమునువిడిచి సర్వగతబ్రహ్మస్వరూపుఁడయ్యెనని భారతములోనున్నది. ప్రాణేంద్రియములు బ్రహ్మయందజ్ఞానముచే నారోపితములు గాన బ్రహ్మాత్మైక్యజ్ఞానము కలుగగనే యజ్ఞానము బ్రహ్మమందు లయించును. దీనికి నిదర్శనము శుక్తియందుఁ గలిగినరజతజ్ఞానము శుక్తిజ్ఞానము కలుగఁగనే దానియందే రజత జ్ఞానములయించును.

115. నిర్గుణముక్తునకుత్క్రాంతిలేదు. (జీవుఁడు దేహము నుండి లేచిపోఁడు.)

116. సగుణముక్తుఁ డెప్పుడు దేహమును విడచినను దేవయానమునఁ బోవును.

ప్రాణేంద్రియములనుపసంగ్రహించుకొని హృదయస్థానమును బ్రవేశించిన యుపాసకుఁడు రాఁబోవుఫలము చిత్తమందు స్ఫురించినతోడనే బ్రహ్మోపాసనాసామర్థ్యముచే నంతకుముందుఁ జింతింపఁబడిన మార్గమప్పుడు జ్ఞప్తికి రాఁగా నాహృదయమందున్న బ్రహ్మముచే ననుగ్రహింపఁబడి బ్రహ్మముతోఁ దాదాత్మ్యమునుబొంది బ్రహ్మానుగ్రహముచేఁ బ్రకాశింపఁజేయఁబడిన వెలితోవగలవాఁడై సుషుమ్నానాడినుండి బయలువెడలును. బయలువెడలిన యుపాసకుఁడు రాత్రిగాని పగలుగాని దక్షిణాయనమునఁగాని యుత్తరాయణమునఁగాని మృతిఁబొందినను సుషుమ్నానాడితో సంబంధించినకిరణము ద్వారా మనోవేగముతో బ్రహ్మలోకమునకుఁ బోయి యక్కడ హిరణ్యగర్భునితోఁ గూడ ముక్తినిబొందునని శ్రుతిచెప్పుచున్నది. భగవద్గీతాష్టమాధ్యాయమందుఁగూడ నట్లేయున్నది.

## నాల్గవఅధ్యాయము - మూఁడవపాదము.

---

117. అనుక్రమణిక.

సగుణబ్రహ్మోపాసకులు, అర్చి (అగ్ని) రాదిమార్గద్వారమునఁబోవుటచే నామార్గస్వరూపము,బ్రహ్మలోకప్రాప్తియు,మూఁడవపాదమందుఁ జెప్పఁబడినవి.

118. అర్చిరాది మార్గము (దేవయానము).

సగుణోపాసకుఁడు సుషుమ్నానాడి గుండా దేహమునుండి బయలువెడలి,యానాడితో సంబంధించిన సూర్యకిరణము నవలంబించి, దానివెంబడి నున్న యగ్ని దేవతను, శుక్లపక్షాభిమాన దేవతను, ఉత్తరాయణాభిమాన దేవతలను,సంవత్సరాభిమాన దేవతను, దేవలోకాభిమాని దేవతను,వాయు దేవతను,సూర్య దేవతను,చంద్రుని, వరునగఁబొంది,విద్యుల్లోకమందున్న అమానవ(బ్రహ్మమానస)పురుషునిఁ బొందును.ఆయమానవపురుషుఁడు నాయుపాసకుని వరుణేంద్రప్రజాపతి లోకములమీఁదుగ బ్రహ్మలోకమును జేర్చును. ఈమార్గమున రామానుజమతములో దేవలోకమే వాయులోకము. అగ్న్యాది దేవతలు ముక్తపురుషునిఁ దమతమసరిహద్దులవఱకుఁ దీసికొనిపోవు నాతివాహికులనుసంజ్ఞబోయలు. అమానవపురుషుఁడు

బ్రహ్మలోకమువఱకుఁ దీసికొనిపోవుఁగాన మధ్యను జెప్పఁబడిన వరుణేంద్రప్రజాపతులు మార్గమున కనుగ్రాహకులుగాని యాతివాహికులుగారు.

119. సగుణముక్తుఁడు పొందఁదగు ఫలమును గూర్చి జైమినిమతము.

బ్రహ్మశబ్దమునిర్గుణ (పరం) బ్రహ్మమును ముఖ్యముగ బోధించును గావునను నర్చిరాదిమార్గమునఁ బోయిన సగుణోపాసకులు మోక్షస్వరూపమగుసర్వాత్మను బొందుదురని శ్రుతులుచెప్పుటచేతను(అపరం) కార్యబ్రహ్మమున కెప్పుడైనను లయముగలదు గావునను, వారు పరంబ్రహ్మమునే బొందుదురుగాని కార్యబ్రహ్మమును బొందరని జైమిని యభిప్రాయము.

120. ఈవిషయములో బాదరిమతము.

అర్చిరాదిమార్గమున బ్రహ్మలోకమునకుఁబోవువారినమానవపురుషుఁడు సగుణ (కార్య) బ్రహ్మలోకమును బొందించునుగాని, పరం (నిర్గుణ) బ్రహ్మమునుబొందింపనేరఁడని బాదరిఋషియభిప్రాయము. నిర్గుణబ్రహ్మము సర్వాత్మకము, సర్వవ్యాపకము నయినందునను,జీవుని నిజస్వరూపమయి జీవునకెల్లప్పుడు ప్రాప్తమయినందునను, నట్టి బ్రహ్మమును బొందుటకు జీవుఁడు బ్రహ్మలోకమునకుఁ బ్రయాణముచేయ

నవసరము లేదు. జీవుఁడు ఘటజలాకాశమువలె నంతః కరణమందుఁ బ్రతిఫలించినబ్రహ్మప్రతిబింబమని యిదివరలోఁ జెప్పియుంటిమి. ఘటము నష్టముకాఁగా దానినీటిలోఁ బ్రతిఫలించిన యాకాశమచ్చటనుండుమహాకాశముతో నైక్యముఁ బొందునుగాని దేశాంతరమునకుఁబోవనక్కఱలేదుగద, అట్లే తత్త్వజ్ఞానముచే నంతఃకరణము విలయముకాఁగా, జీవుఁడు బ్రహ్మముతో నైక్యముఁబొందును గాని వేఱగు లోకాంతరమునకుఁ బోనక్కఱలేదు. జీవుఁడు బ్రహ్మము యొక్క యవయవముగాఁగాని లేక వికారముగాఁగాని, లేక బ్రహ్మముకంటె భిన్నుడుఁగాఁగాని యుండఁదగును. అవయవము, అవయవితోను, గార్యము కారణముతోను, నెల్లప్పుడుసంబంధించి యుండునుగాన బ్రహ్మమును బొందుటకు జీవునకు గమనమనావశ్యకము. జీవుఁడు బ్రహ్మముకంటె నన్యుఁడనుట శ్రుతికి విరుద్ధము. ఇట్టిబహుదోషములు జైమిని మతమందుండుటంబట్టి బాదరిమతమును శంకరులు స్వీకరించిరి. మఱియు పరంబ్రహ్మమునకు శుద్ధసత్త్వమయమగు మాయోపాధిచే నపరబ్రహ్మమనియుఁ గార్యబ్రహ్మమనియు శ్రుతిలో నున్నది. దానినే వికారధర్మములగు మనోమయత్వాదిధర్మ గుణములతోఁగూడ నుపాసింపవలయుః

ఈయుపాసకులచే మనోమయత్వాదిధర్మములుగల యపరబ్రహ్మమే పొందఁదగినది. దీనిఁ బొందినవారు బ్రహ్మలోకమునందు శ్రవణాదులు చేసి పరంబ్రహ్మాత్మైక్యానుభవముగలవారై కార్యబ్రహ్మలోకాధిపతియగు హిరణ్యగర్భునితోఁగూడ మహాప్రళయమందు విదేహకైవల్యముఁ బొందుదురుగాని తిరిగి యీమానవ (మహాకల్ప) సృష్టికి రారని ఛాందోగ్యబృహదారణ్యశ్రుతులు చెప్పుచున్నవి.

121. బ్రహ్మాదినామరూపవివరములు.

నిరుపాధికమగు నాత్మయె నిర్గుణబ్రహ్మము. అదియే యత్యంతవిశుద్ధమాయోపాధికలదియై సర్వజ్ఞత్వాదిగుణములుగలిగినచో సగుణ (అపర) బ్రహ్మ మనఁబడును. అదియే సర్వజగద్బీజమగు ప్రకృతినిఁ బరిణమింపఁ జేయుచున్నందున నీశ్వరుఁడనియుఁ, గార్యవస్తువుల నన్నింటిని నియమించుటచే నంతర్యామి యనియుఁ జెప్పఁబడును. కనుక నీయీశ్వరుఁడు జగత్తునకు నభిన్ననిమిత్తోపాదానకారణము. ఆ యాత్మయే స్థూలభావమును బొందిన ప్రపంచమునకుఁ గారణమైన పంచీకృతముగాని పంచమహాభూతములవలనఁ బుట్టిన సమష్టి లింగశరీర (బుద్ధియను పేరుగూడఁ గలదు)

మం దభిమానము కలిగి జ్ఞానశక్తికలిగినచో హిరణ్యగర్భుఁ డని చెప్పఁబడును. ఆయాత్మయే లింగ దేహములోని ప్రాణమం దభిమానముగలిగి క్రియాశక్తి గలిగినచో సూత్రాత్మ యని చెప్పఁబడును. ఆయాత్మయే పంచీకృతమయిన పంచమహాభూతసంఘాతముచే నేర్పడిన చతుర్దశ భువనాత్మకమగుసమష్టిస్థూలశరీరమం దభిమానము కలిగినచో విరాట్టు లేక ప్రజాపతి యనఁబడును. ఆయాత్మయే బ్రహ్మాండమందుఁ బుట్టిన వ్యష్టిదేవమనుష్యతిర్యగాది శరీరాభిమానములు గలిగినచో నాయానామరూపములతో వ్యవహరింపఁబడును. దీని వివరములు, ఐతరేయభాష్యములోను, బృహదారణ్య వార్తికములోను, భగవద్గీతలలోని 18- అ.20-శ్లో. 13-అ. 15, 16, 17-శ్లోకాదులలోను, జూడ నగు.

ప్రతీకోపాసకులనఁగ, సాలగ్రామమునందు విష్ణువను బుద్ధితో ధ్యానముచేయువారివంటి యుపాసకులు. వీరు ధూమాదిమార్గమునఁబోరు గాని, అర్చిరాదిమార్గమున విద్యుల్లోకమునకుఁబోయి, యక్కడ నుపాసనాఫలమను భవించెదరు. సగుణోపాసకులనర్చిరాదిమార్గమున దేవతలు,అమానవపురుషుఁడు,బ్రహ్మలోకమును బొందించు-

ను. పంచాగ్నివిదులు బ్రహ్మోపాసకులు గాకున్నను శ్రుతిబలముచే నశ్వమేధాదికర్తలవలె బ్రహ్మలోకమును బొందుదురని చెప్పనగు. ఇది శంకరాభిప్రాయము.

122 ప్రతీకోపాసకులయొక్కయు, పంచాగ్నివిదులయొక్కయు, మార్గములు.

కాని హిరణ్యగర్భోపాసకు లర్చిరాదిమార్గమున బ్రహ్మలోకమును బొందుదురని బాదరియు సగుణబ్రహ్మోపాసకులు బొందుదురని జైమినియు, ప్రతీకోపాసకులుగానివారును, ప్రకృతివియుక్తశుద్ధజీవు నుపాసించువారగు పంచాగ్నివిదులును, బ్రహ్మోపాసకులును గూడ బ్రహ్మలోకమును బొందుదురని బాదరాయణు లభిమతమని రామానుజు లభిప్రాయపడిరి.

---

## నాల్గవఅధ్యాయము-నాల్గవపాదము.

ఈపాదములో మొదట నిర్గుణబ్రహ్మవిద్యానిష్ఠుని విదేహకైవల్యస్వరూపము, పిదప సగుణబ్రహ్మవిద్యానిష్ఠుఁడు బ్రహ్మలోకమునకుఁ బోయి యచటనీశ్వరునితో

సమానమగు భోగము లనుభవించి క్రమముగ నిర్గుణ

123. అనుక్రమణిక. బ్రహ్మజ్ఞానము గలిగి, విదేహముక్తిని బొందునుగాని, తిరిగి యీసృష్టికిరాఁ డని చెప్పి సర్వజ్ఞులగు భగవద్బాదరాయణాచార్యులు బ్రహ్మసూత్రశాస్త్రమును ముగించిరి.

నిర్గుణబ్రహ్మవేత్తకుఁ బ్రారబ్ధావసానమం దంతఃకరణ మను నుపాధిపోయినతోడనే తాను నిష్కల్మషమయిన యాత్మస్వరూపముతో నుండును. ఈ యవస్థను ముక్తి

124. నిర్గుణముక్తుని స్వరూపము, అనుభవము. యనియు, కైవల్యమనియు నందురు. ఇంతదనుక జాగ్రత్స్వప్నసుషుప్తులయందు వానిధర్మములతోఁ గలిసి వానినిఁ దన గుణములేయని యనుకొనును. అంతఃకరణోపాధి లయించిన పిదప శుద్ధమగు నాత్మస్వరూపముతో నుండును. నిర్గుణబ్రహ్మజ్ఞాని మంచినీళ్లలో మంచినీఁటిబొట్టు కలిసియున్నట్లు జీవుఁడు బ్రహ్మమునం దత్యంతైక్యమును బొందునను శంకరమతము, 'అవిభాగేనదృష్టత్వాత్' అనుసూత్రము ననుసరించుచున్నది. అపహతపాప్మత్వాదిగుణములుగలిగి చిదాత్మకమయి బ్రహ్మమునకు విశేషణమయి (శరీరప్రాయమై)న, నిజమైనయాత్మస్వరూపముతో జీవుఁ డభివ్యక్తుఁ

డగునని రామానుజమతము. ఈయర్థము. సూత్రములను, వేదాన్తములను,ననుసరింపలేదని థీబోగూడనభిప్రాయపడెను.

విదేహముక్తునిస్వరూపమిట్లుజైమినివర్ణించుచున్నారు. అపహతపాప్మత్వాదినిషేధరూపగుణములతోను సత్యసంకల్పత్వాదివిధిగుణములతోను ముక్తస్వరూపము స్ఫుటమగును. ఔడులోమి మతమేమనఁ జైతన్యమాత్రస్వరూపముతోనే ముక్తుఁడావిర్భవించునుగానఁ బూర్వోక్తగుణములు గలవాఁడు కాఁడు. ముక్తుఁడు చైతన్యమాత్రస్వరూపుఁడైనను, గుణములు కలిగియుండవచ్చుననియు, నుభయుల పక్షములను బాదరాయణు లంగీకరించిరి. ముక్తునిదృష్టిచేఁ జైతన్యమాత్రమేయనియు, నితరులగు బద్ధులదృష్టిచే నపహతపాప్మత్వాదిగుణములు ముక్తునియందు వ్యవహరింపఁ బడుచున్నవనియు, శంకరాభిప్రాయము. ఉభయరూపములు చైతన్యస్వరూపములు గానఁ బరస్పర విరోధములేనందున రెండు రూపములు ముక్తునిస్వరూపములని రామానుజమతము. సర్వదుఃఖశూన్యమై పరమానందానుభవాత్మకమైన చైతన్యస్వరూపుఁడను, నేనను అనుభవము ముక్తునకుఁ గలదని, అధికారికావృత్త్యధికరణాదులందు శంకరులు

వ్రాసిరి. ఇట్టిస్వానుభవము ముక్తునకు లేదనియుఁ జైతన్య మాత్రముగ నుండునని యనినచోఁ దార్కికులు నుదువు సుఖదుఃఖాదిసర్వధర్మవిహీనమై పాషాణజడస్వరూపమో క్షముకంటె విశేషభేదము కాన్పింపదు. ముక్తుఁడనుభవస్వరూపుఁడు, అనుభవముగలవాఁడు, బ్రహ్మజ్ఞానులగు తల్లాప్రగడసుబ్బరావుగారు, అనుభవము ముక్తునకుండు ననియు, నది సంసారుల యనుభవమునకు విలక్షణముగాన దానిని శబ్దరూపమునవివరించుటకు సాధ్యముగాదనియు, శ్రుతియుక్తిపుంజములతో దిథియాసఫిస్టు(The Theosophist) అనుమాసపత్రికలో నొకగొప్పవ్యాసము 30 ఏండ్లక్రింద నింగ్లీషునఁ బ్రకటించిరి. ముక్తుని యనుభవము తనికే తెలియును. అది మనయనుభవముకంటె నత్యంతవ్యతిరేకముగాన దానియున్నరూపును వైఖరీవాక్కున వివరించుట సాధ్యముకాదు.

•

ఇఁకను సగుణబ్రహ్మవిదులముక్తి విచారింపఁబడును. బ్రహ్మలోకమును బొందినముక్తుఁడు సంకల్పమాత్రముచేతనే భోగసామగ్రిని సంపాదించి సకలలోకములలోను స్వేచ్ఛతో సంచరించును. వానిసంకల్పముల కీశ్వ

123. సగుణముక్తుని స్వరూపము, ఐశ్వర్యము, భోగము.

రుడుభంగముఁ గలుగఁజేయఁడు.ఇతరులగు లోకపాలురగు నాధికారికులుగూడ భంగ మొనరింపఁజాలరు. ముక్తులు, ఈశ్వరునివలె, నపహతపాప్మత్వసత్యసంకల్పత్వాదికము కలవారైయుందురు. శరీరేంద్రియములు కావలయునని సంకల్పముండినచో నవియుండును, లేనిచో నుండవు. ఉన్నపుడు జాగ్రదవస్థవలె విషయానుభవము గలుగును. లేనిచోఁ గలలోవలెఁ గోరినవిషయముల యనుభవము కలుగును. ఇది బాదరాయణాభిమతము. మనస్సుమాత్రమే యుండునని బాదరితలంపు. మనస్సుతోఁ గూడ నింద్రియములు నియతముగ నుండునని జైమినితలంపు. మఱియు,సగుణముక్తుఁడు తనయైశ్వర్య ప్రభావముచే బ్రహ్మలోకమం దనేక దేహములను సృజించి, తనకభిమతములగు నర్థముల ననుభవించుచుండు. యోగులుకూడ ననేకనిర్మాణ కాయములను సృజిరచి వానినిఁ బ్రవేశించు మార్గమిట్లే.నిద్రయందును, నిర్గుణముక్తియందును,నిట్టివిశేషజ్ఞాన ముండదని శంకరాభిప్రాయము. నిద్రామరణము లందిట్టిది కలుగదనియు, జీవుఁ డన్ని దేహములలోఁ బ్రవేశింపకున్నను, దనధర్మభూతజ్ఞానమను చైతన్యముచే నా దే

హాములం దంతట వ్యాపించుననియు, రామానుజాభిప్రాయము. సగుణముక్తులకు విశేషజ్ఞానము కలదనుట యుభయాచార్యులకు సమ్మతమే.

ప్రపంచసృష్టిస్థితిలయనియమనప్రవేశవ్యాపారములు గాక శేషించిన యణిమాద్యైశ్వర్యము లీశ్వరునివలె సగుణముక్తునకుఁ గూడఁ గలవు.

126. ఈశ్వరాధికారము.

జగద్వ్యాపారమందనాదిసిద్ధుఁడగు నీశ్వరుఁడే యధికారిగ నియమింపఁబడెను. 'అధికృతః' అనిశంకరభాష్యము. సూర్యమండలాదులగు విశేషస్థలములలో నుండునట్టియు, నాధికారికుఁడుగ నియమింపఁబడినట్టి మహనీయుఁ డీశ్వరుఁడే (The Solar Logos). ఇట్లు శంకరులు జగద్వ్యాపారాధికరణములోని ఆధికారికాదిపదముల కర్థము వ్రాసిరి. ఈయన్వయము నక్షత్రేష్టి, గోపాలతాపినీ, పురుషసూక్త, భగవద్గీతలను, ఆధికారికాధికరణమందలి యాధికరికశబ్దార్థమును, అనుకరించుచున్నది. అనేకమహాకల్పములకుఁ బూర్వమగు ననాదికాలమునఁ జేయఁబడిన ప్రకృష్టకర్మోపాసనలచే నొకానొకపుణ్యజీవుఁ డీకల్పమం దీశ్వరత్వముఁ బొంది యీశ్వరాధికారము చేయుచున్నట్లున్నది. మహానారాయణ

మను త్రిపాద్విభూత్యుపనిషత్తులో బ్రహ్మవిష్ణుమహేశ్వ రులగు ననేకాధికారు లున్నట్లున్నది. యోగవాసిష్ఠరా మాయణ ముముక్షుప్రకరణములో (అ 4-14-15-16 శ్లో.) బ్రహ్మవిష్ణుమహేశ్వరులు కర్మముచే వారిపదవులఁ బొంది రని యున్నది. నిర్వాణప్రకరణపూర్వభాగములో (21 అ. 52 శ్లో.) బ్రహ్మవిష్ణుమహేశ్వరులు సృష్టిస్థితిలయముల న్యతికరముగఁ జేసినట్లున్నది. "సురత్వం చ మనుత్వం చ రాజేంద్రత్వం లభేన్నరః, కర్మణా చ శివత్వంచ గణేశ త్వం తథైవచ" అని దేవీభాగవతములోనున్నది. భగవ ద్గీతలలోని 4-వ యధ్యాయములోని "బహూని మే వ్యతీ తాని జన్మాని త వచార్జున, తా న్యహం వేద సర్వాణి నత్వం వేత్థపరంతప" అను 5-వ శ్లోకార్థము నీతీరున ఆని బెసంటమ్మగారు సోపస్కరముగను సయుక్తికముగను సెలవి చ్చిరి. (See her 'Avataras' and 'Wisdom of Upanishads'). ప్రాకృతజనుల కీయర్థము బోధకాదు గాన దీని నాచార్యులువివరింపలేదు. రామానుజ శ్రీకంఠాచార్యులు హిరణ్యగర్భాదులధికారములందు నియుక్తులుగాన నాధి కారికులని వ్రాసిరి గాని యీశ్వరుఁడాధికారికుఁడని వ్రాయలేదు. శంకరభాష్యటీకాకారులగు నానందగిరి రామానందులు సూర్యమండలమందుండి యాదిత్యా

దుల నధికారములందు నియమించునట్టి యీశ్వరుఁ డాధికారికుఁడని వ్రాసిరి. ఈయర్థమాధికారికాధికారణ సూత్రములోనున్న 'ఆధికారిక' శబ్దార్థమునకు విరుద్ధముగ నున్నది. కాని యాధికారికులెట్లు వారి పదవినిఁబొందిరో యట్లేయీశ్వరుఁడు ననాదికాలమున నీశ్వరాధికారమును బొందియుండనగునని యూహఁజేయుటకు శ్రుతిస్మృతి తర్కము లనుకూలించును. ఎట్లయినను, సృష్టియనాదిగాన నీశ్వరుఁడీసృష్టియందు నిత్యసిద్ధుఁడని చెప్పుట గూడ యుక్తిసహమే.

బ్రహ్మాదిలోకమందుఁగల భోగములు పరమేశ్వరాయత్తములుగాన, వాని నుపాసించు వారాభోగములను వాని యాజ్ఞానుసార మనుభవింతురని చెప్పుట యుక్తమని రామానుజుల తలంపు. ప్రపంచాతీతమగు నిర్గుణ బ్రహ్మమెట్లు సగుణబ్రహ్మోపాసకులకుఁ గలుగదో యట్లే జగద్వ్యాపారరూపమగు నఖండైశ్వర్యముకూడ వారికిఁ గలుగదని శంకరాభిప్రాయము. ఏలయన, సగుణబ్రహ్మము నుపాసించునపుడు సత్యకామత్వాదిగుణముల నుపాసించునట్లు జగత్కారణత్వాదిగుణ

127. ఈశ్వర వ్యాపారము సగుణ ముక్తులకుఁ గలుగదు.

ముల నుపాసింపనందున జగద్వ్యాపారము వారికిఁ గలుగదనుట న్యాయమే. బ్రహ్మాదిలోకములలోని భోగములను, జన్మాదివికారరహితమగు పరమేశ్వరరూపమును, తదీయగుణములను, విభూతులను, గూడ ముక్తులనుభవింతురని రామానుజమతము. ఈశ్వరునితో సమానమగు నానందాద్యనుభవము సగుణముక్తునకుఁ గలుగునని శ్రుతులు చెప్పుచున్నందున నతనిజగద్వ్యాపారము మాత్రము ముక్తునకుఁ గలుగదని శంకరమతము. పరమేశ్వరస్వరూపానుభవములు మాత్రము ముక్తునకుఁ గలుగునని రామానుజమతము.

సగుణమోక్షములు నాలుగు విధములు:—సాలోక్యము, సామీప్యము, సారూప్యము, సాయుజ్యము.

128. సగుణముక్తి వివరము.

బ్రహ్మలోకమున నివసించుట సాలోక్యము. బ్రహ్మ సమీపముననుండుట సామీప్యము. బ్రహ్మరూపము వంటి రూపముఁ గలిగియుండుట సారూప్యము. బ్రహ్మగుణముల వంటి గుణములు గలిగియుండుట సాయుజ్యము. ఈనాలుగు ప్రకారములు కౌషీతక్యుపనిషత్తులోను, పురాణములలోను వివరింపఁబడినవి.—"సారూప్యం తవ పూజనే

శివమహాదేవేతి సంకీర్తనే, సామీప్యం శివభక్తిధుర్యజనతా సాంగత్య సంభాషణే, సాలోక్యంచ చరాచరాత్మకతనుధ్యానే భవానీపతే, సాయుజ్యం మమసిద్ధ మత్రభవతి స్వామిన్ కృతార్థోస్మ్యహం" అను శివానందలహరీ శ్లోకము సగుణముక్తివిభాగములను, సాధనములను, నను వదించుచున్నది.

బ్రహ్మసూత్రములలో వివరింపఁబడిన ముఖ్యాంశములను శ్రీరామానుజాచార్యులిట్లు చరమసూత్ర భాష్యములో సంగ్రహించిరి:—ఎట్టి దోషములు లేనివాఁడును, సకల కల్యాణగుణములకు నివాసస్థానమును, జగజ్జన్మాదులకుఁ గారణమును, ఎల్లవస్తువులకంటె నన్యుఁడును, సర్వజ్ఞుఁడును, సత్యమగు సంకల్పముగలవాఁడును, ఆశ్రయించినవారియందమితవాత్సల్యము కలవాఁడును, అందఱియందును మిక్కిలి దయగలవాఁడును, తనకంటెఁ దుల్యుఁడుకాని యధికుఁడుగాని లేనివాఁడును, నగు పరబ్రహ్మమను పేరుగలవాఁడు పరమపురుషుఁడని శ్రుతులు నుడువుచున్నవి. మఱియు నాపరమపురుషు ననుదినము స్వధర్మానుష్ఠానముచేతను, ఉపాసనముచేతను,నారాధించినచోఁ బ్రీతుఁడై యుపాసకులకు ననావృ

129. సగుణముక్తునకు ననావృత్తియని రామానుజాభిప్రాయము.

కాలమునుండి యున్నట్టియు, ధరింప శక్యముకాని య విద్యాకార్యములగు కర్మబంధములను నివారించి, తన నిజస్వరూపానుభవమువలనఁ గలిగిన నిరవధికమగు నానం దము వారికిఁ గలిగించి, మరల వారినిఁ బుట్టింపకుండఁ జేయుననియు శ్రుతులు చెప్పుచున్నవి. భగవద్గీతలలోని 8 అ. 16 శ్లో "ఆ బ్రహ్మభవనాల్లోకాః పునరావర్తినోర్జు ర్జున, మాముపేత్యతు కౌంతేయ పునర్జన్మనవిద్యతే" లో భగవంతులు స్వయముగ సెలవిచ్చిరి. మఱియుఁ, గర్మ బంధములనెల్ల నశింపఁజేసికొని పూర్ణజ్ఞానముఁ గలిగి తదేకప్రియుఁడై నిరవధికమగు నానందమనుభవించు వానికి మఱియొకదానియందుఁ బ్రేమగాని, యత్నము గాని, కలుగదుగానఁ, దిరిగి యీలోకమునకు వచ్చు నేమొ యనిశంకయే కలుగదు. సత్యసంకల్పుఁడగు పరమ పురుషుఁడు తనకు మిక్కిలి ప్రియుఁడును, ఆత్మస్వరూపుఁ డును, నయినజ్ఞాని,తిరిగిపుట్టఁడని భగవంతులుస్వయముగ 7 అ. 18-19 శ్లోకములలో నిట్లుసెలవిచ్చిరి:—"ఉదారా స్సర్వఏవైతే జ్ఞానీత్వాత్మైవమేమతం, ఆస్థితఃసహియు క్తాత్మామామేవానుత్తమాం గతిం. 18. బహూనాం జన్మ నామంతేజ్ఞానవాన్ మాంప్రపద్యతే, వాసుదేవస్సర్వమితి స మహాత్మాసుదుర్లభః. 19."

బ్రహ్మలోకమును బొందిన సగుణముక్తులు తిరిగి యీసృష్టికి రారనియు, బ్రహ్మలోకమున హిరణ్యగర్భుని వలన నిర్గుణ బ్రహ్మోపాసనోపదేశ ముఁబొంది వానితోఁగూడ విదేహకైవల్యముఁ బొందుదురని శ్రుతులు చెప్పఁగ, నిర్గుణబ్రహ్మనిష్ఠులకు నిక్కడనే విదేహకైవల్యమును గలుగుననియు, వారికిఁ దిరిగి జన్మము లేదనియు, వేఱె చెప్పనక్కఱ లేదనిశంకరులతలంపు. మఱియు, అశ్వమేధయాజులు, పంచాగ్నివిదులు, బ్రహ్మలోకమునకుఁబోయి యక్కడభోగముల ననుభవించి తిరిగి యీలోకమునకు వత్తురనుటయుక్తినహము. సగుణోపాసకు లీమానవసృష్టియను మహాకల్పములోఁ దిరిగి పుట్టరని శ్రీశంకరాచార్యుల యభిప్రాయము.

130. సగుణనిర్గుణముక్తులకుఁ దిరిగి జన్మములేదని శంకరాభిప్రాయము.

చతుర్థాధ్యాయము:—

క. జీవన్ముక్తివిధంబును
జీవోత్క్రాంతిక్రమంబుఁ జెప్పినగుణవి
ద్యావంతునియుత్తరగతి
కైవల్యబ్రహ్మలోకగతులం ²దెల్పెన్.

1. మార్గము. 2. దశలను=స్థితులను.

శ్రీశంకరాచార్యులు, బ్రహ్మము నిర్గుణము, సగుణము, అని రెండువిధముల శ్రుతిశిరోమణులు బోధించుచున్నవనియెదరు. ప్రశ్నముండకబృహదారణ్యఛాందోగ్యాదులఁ జూడనగు. నిర్గుణబ్రహ్మమే శుద్ధసత్వమాయోపాధివిశిష్టమయినచో సగుణబ్రహ్మమనఁబడునని చెప్పియుంటిమిగద. ఈయుభయబ్రహ్మములను "విష్ణోః పరమం పదం, నారాయణః, వాసుదేవః, పురుషోత్తమః," అని శ్రుతిస్మృతులను, వ్యాసాదిమహర్షులగ్రంథములను, ననుసరించి సూత్రభాష్యాదిత్రయములో శంకరులు వ్యవహరించిరి. (1 అ. 1 పా. 26 సూ.) "భూతాదివ్యపదేశోపపత్తేశ్చైవం" అనుసూత్రమునకు భాష్యము వ్రాయుటలో "పాదోఽస్యసర్వాభూతాని త్రిపాదస్యామృతందివి' అని ఛాందోగ్యశ్రుతి (3-12-5) ని, సర్వవేదములలోనున్న పురుషసూక్తవాక్యమును, దానిననుసరించు "విష్టభ్యాహమిదంకృత్స్నమేకాంశేనస్థితోజగత్" (భగవద్గీతా-10-42) శ్లోకము నుదాహరించి, యాపురుషుఁడును, బ్రహ్మమని సమన్వయము చేసిరి. ప్రాయికముగఁ బురుషసూక్తములోఁ బ్రతిపాదింపఁబడిన పురుషుఁడు నారాయణుఁ

131. బ్రహ్మమునకు శ్రీకృష్ణః విష్ణోః పదం, వాసుదేవః, పురుషోత్తమః, నారాయణః, అనుపేర్లుగలవని శంకరుల యభిప్రాయము—

డనుట నిర్వివాదముగద. మఱియు నాపురుషుఁడే శ్రీకృష్ణులగు భగవంతులని శంకరాభిప్రాయము. మఱియు (1 అ. 2 పా. 25 సూ.) "స్మర్యమాణ మనుమానం స్యాత్" అను సూత్రమునకు భాష్యము వ్రాయునపుడు బ్రహ్మము త్రైలోక్యాత్మయని ముండకశ్రుతి చెప్పుచున్నదనియు, దానికి గమకము శ్రీకృష్ణులఁ గూర్చి భీష్మాచార్యులు (శాంతిపర్వములో) శరతల్పమందుండి చేసిన స్తుతిలోని "యస్యాగ్నిరాస్యం, ద్యౌర్మూర్ధా, ఖంనాభి, శ్చరణౌ క్షితిః, సూర్యశ్చక్షు, ర్దిశః శ్రోత్రం, తస్మై లోకాత్మనే నమః. (దీనికిఁ దిక్కన సోమయాజికృత తెనుఁగు పద్యము. 'చరణనాభిశీర్షంబులు ధరయు నంతరిక్షమును దివమును జగచ్చక్షు రగ్ని దిశలు దృఙ్ముఖ శ్రోత్రముల్ దీప్తు లెవ్వమహాంగునకు నట్టిహరిని లోకాత్ముఁ దలతు)", అను శ్లోకమ్ము నుదాహరించి, యది శ్రుతిమూలముగాన యథార్థమని కూడ నుడివిరి. గీతాభాష్యములో శ్రీకృష్ణులు నారాయణులని యనిరి. కాన శ్రీకృష్ణులు పరమాత్మయని శంకరులు నమ్మినట్లగపడును. ఈరెండు సూత్రములలో వివరింపఁబడినది సగుణబ్రహ్మము. కాని (3 అ. 2 పా. 24 సూ). 'అపిసంరాధనే ప్రత్యక్షానుమా

నాభ్యాం' అనుసూత్రముయొక్క భాష్యములో నిర్గుణ బ్రహ్మము సమాధిలో యోగిచే ననుభవింపఁబడు నని శ్రుతిఁజూపి దానికి బలముగ శ్రీకృష్ణునిగూర్చి భీష్మాచార్యులుచేసిన స్తోత్రములోని "యం వినిద్రా జితశ్వాసాః సంతుష్టాః సంయతేంద్రియాః, జ్యోతిః పశ్యంతియుంజానా స్తస్మైయోగాత్మనేనమః" అనుశ్లోకము శంకరు లుదాహరించిరి. దీనినింబట్టిచూడ నిర్విశేష బ్రహ్మమునకు, శ్రీకృష్ణులకు, తత్వములో భేదమున్న ట్లగపడదు.

మఱియు (3 అ. 2 పా. 26 సూ.) "అతోఽనంతేన తథాహి లింగం" అనుసూత్రములోని 'అనంత' శబ్దము పరుఁడగు బ్రహ్మమును బోధించునని శంకరులువ్రాసిరి. సాధారణముగ "అనంత" శబ్దము విష్ణువునకుఁ బర్యాయ పదముగ వాడుదురు. కాని (3 అ. 3 పా. 44 సూ.) "లింగభూయస్త్వా త్తద్ధి బలీయ స్తదపి" అనుసూత్రము సర్వ బ్రహ్మవిద్యలు నారాయణోపాసనమును బోధించుననిరామానుజులు శ్రుతిలింగవాక్యస్థానాదిపూర్వమీమాంసా సూత్రన్యాయమునకు విరోధముగ నర్థమువ్రాసిరి గాన నది చింత్యము.

నారాయణుఁడు శ్రీకృష్ణాద్యవతారము లెత్తినం దులకు శ్రుతిస్మృత్యాదులు ప్రమాణములు. 2 అ. 1 పా. 1 సూత్రముపై భాష్యములో "అతశ్చసంక్షేప మిమంశ్రుణుధ్వం నారాయణస్సర్వ మిదంపురాణః, ససర్గకాలేచ కరోతిసర్వం సంహారకాలేచ తదత్తిభూయః" అను పురాణ శ్లోకమును, శాంతిపర్వములోని చతుర్ముఖబ్రహ్మశివ సంవాదములోని సర్వాంతరాత్మ రూపముగల బ్రహ్మ. మును వర్ణించు శ్లోకములను, శంకరులు గ్రహించిరి. అవి యీశ్వరుఁడు నారాయణుఁడని చెప్పును. (2 అ. 2 పా. 42 సూ) "ఉత్పత్త్య సంభవాత్" అనుసూత్రముయొక్క వ్యాఖ్యలో నారాయణుఁడు, అవ్యక్తముకంటెఁ బరుఁడు, పరమాత్మ, సర్వాత్మ, వాసుదేవుఁడు, నిరంజన జ్ఞానస్వరూపుఁడు, పరమార్థతత్త్వము, అనియు, అతఁ డనేకవ్యూహరూపములతో నున్నాఁడనియు, అతని పూజావిధానము శ్రుతిస్మృతులలోఁ జెప్పఁబడినదిగాన నిరాకరింపమనియుఁ, గంతోక్తిగ శంకరులు పాంచరాత్రాధికరణములో సెలవిచ్చిరి (56 పేరా). మఱియు, "నారాయణః పరోఽవ్యక్తా దండమవ్యక్తసంభవం, అండస్యాం తస్త్వి మేలోకాః సప్తద్వీపాచ మేదినీ" అను

బ్రహ్మాండపురాణ శ్లోకమును దమ గీతాభాష్యములో మొదట గ్రహించిరి. దీనినింబట్టి నారాయణుఁడు అవ్యక్తాత్పరుఁడు గాన ను, (8 అ. 2 శ్లో.) అవ్యక్తముకంటే సనాతనుఁడైన యవ్యక్తుఁడని యుండుటచేతను, నారాయణశబ్దము నిర్గుణబ్రహ్మపరమని తేలును. నారాయణుఁడు శంకరుల యిష్టదేవతయనియు, సర్వపురాణేతిహాసములలోఁ బ్రతిపాదింపఁబడిన పరమార్థతత్త్వము నారాయణుఁడనియు, అతఁడంతర్యామియనియుఁ గూడ, గీతాభాష్యవ్యాఖ్య ప్రథమమున నానందగిరులు వ్రాసిరి. గీతలలోని 15 అ. 16, 17 శ్లోకముల భాష్యములో నిత్యబుద్ధముక్తస్వభావుఁడైనట్టియు, క్షరాక్షరోపాధిదోషములు లేని వానినే పురుషోత్తముఁడనియు, ఈశ్వరుఁడనియు, నారాయణుఁడను పేరు (నారాయణాఖ్య) గలవాఁడనియు, శంకరులు నుడివిరి. మఱియు గీతలలోని 5 అ. 29 శ్లో. 18 అ. 61 శ్లోకవ్యాఖ్యలలోఁ గూడ నీశ్వరుఁడు నారాయణుఁడని వ్రాసిరి. గీతాభాష్యములో వాసుదేవుఁడు పరమార్థతత్త్వమని వ్రాసిరి. మఱియు "విష్ణోఃపరమంపదం" అను కఠవల్లీ వాక్యములలోని "విష్ణోః" పదమునకు "వ్యాపనశీలస్య, బ్రహ్మణః, పరమాత్మనః, వాసుదేవాఖ్యస్య" అని భాష్యము. దీనివలన వాసుదేవ,

విష్ణుపదములు, నారాయణపదములవలె నిర్గుణబ్రహ్మమందుఁగూడ శంకరులు వాడిన ట్లగపడుచున్నది. గీతలలో 7 అ. 19 శ్లోకవ్యాఖ్యఁగూడఁ జూడనగు. అధికారి కాధికరణభాష్యములో విష్ణువు పరమేశ్వరుఁడనియు, వ్యాస, రుద్ర, సనత్కుమారాదు లీశ్వరులనియు, నుడివిరి. "సాలగ్రామే విష్ణుః" అను దృష్టాంతముఁ బలుమాఱు శంకరభాష్యములందుఁ గన్పట్టును.

మఱియు బృహదారణ్యములోని యంతర్యామిబ్రాహ్మణములో నెట్టిగమకముపైనఁ గనఁబడకున్నను, దాని మొదటి యనువాకమును వివరించి "ఈదృగీశ్వరః నారాయణాఖ్యః" అని శంకరులు టీకవ్రాసిరి. వేదస్వరూపులును, అజ్ఞాననాశకులును, అగు కృష్ణద్వైపాయనులను వ్యాసులు, లోకహితముకొఱకు నట్టి యీశ్వరుఁడు నారాయణుఁడని చెప్పిరనియు వేదవేత్తలు, ప్రాజ్ఞులు, నగు మహర్షులును, వేదములుఁగూడ, నట్లే చెప్పుచున్నవనియు, సురేశ్వరాచార్యులు శంకరవాక్యమున కిట్లు వార్తికము వ్రాసిరి:—

అంతర్యామీపరస్స్వాత్మా దీశ్వరోఽగుణోఽద్వయః
విలక్షణోఽతో విజ్ఞేయః పృథివీ దేవతాత్మనః.

చతుర్ధాప్రవిభజ్యైనం సాత్వతాః పర్యుపాసతే,
తధా హైరణ్యగర్భీయా స్తథాపాశుపతాదయః.
కృష్ణద్వైపాయనో వ్యాసో వేదాత్మాధ్యాంతహానికృత్,
ప్రాహేమమేవబహుశః ప్రాణినాం హితకామ్యయా.
నారాయణః పరోఽవ్యక్తా దండమవ్యక్త సంభవం,
అండస్యాంత స్త్విమేలోకాః సప్తద్వీపా చ మేదినీ.
తస్మైనమోస్తు దేవాయ నిర్గుణాయ గుణాత్మనే,
నారాయణాయ విశ్వాయ దేవానాం పరమాత్మనే.
ఏతమేవసముద్దిశ్య మంత్రో నారాయణ స్తథా,
వేదవిద్భిః మహాప్రాజ్ఞైః పురుషైః వినియుజ్యతే.

ఈభాష్యవార్తికములు సుబాలోపనిషత్తుననుసరించుచున్నవి. దానిలో నారాయణుఁడు తనతత్త్వమును, సంతర్యామిరూపమును, అపాంతరతముఁడను వ్యాసుల కుపదేశించినట్లు స్పష్టముగ నున్నది. కాన శంకరభాష్యము శ్రుతి స్మృతుల ననుకరించుచున్నది. కాని యింకొకచోఁట వార్తికములో నిట్లున్నది.—

"యఃపృథివ్యామితిశ్రో సావంతార్యామీజగద్గురుః,
హరిఃబ్రహ్మాపినాకీతి బహుధైకోపిగీయతే!"

వార్త్రికసారములో విద్యారణ్యులు "పంచాక్షరేణ మంత్రేణ శివఇత్యేమగీయతే, హిరణ్యాగర్భం హైరణ్యాగర్భీ యూపనమూచిరే, వ్యాసస్తత్తత్స్వరాణేషు తత్తద్రూపత యోచివాగ్" అనిరి. కాని యుదాహృత సుబాలశ్రుతినిసీ యోజనమనుసరింపదు. ఓంకారము, గాయత్రీ, పురుషసూక్తము, వేదములు, భారతము, భాగవతము, ద్వాదశాక్షరీమంత్రోపపాదకములని పెద్దలిట్లనుదురు. "వేదాదిర్వేదమాతాచ పౌరుషంసూక్తమేవచ, తథాభాగవతంచైవ ద్వాదశాక్షరఏవచ". "కాననారాయణపదము నిర్గుణసగుణ బ్రహ్మములకును, ఈశ్వరునకును, అంతర్యామికిని, బర్యాయముగ శ్రుతికిని, కృష్ణద్వైపాయనాదిమహర్షులవాక్యములను, ననుసరించి, శంకరులు భాష్యత్రయములో వాడినట్లగపడును. నిర్గుణబ్రహ్మమునకు నామరూపములు లేకున్నను, విష్ణు, నారాయణ, వాసుదేవ, శబ్దములు యోగముచే నిర్గుణ బ్రహ్మపదమునకు సమానార్థకములు గాన సువలక్షణములుగఁ బ్రవర్తింపనగును. నారాయణాఖ్యసగుణబ్రహ్మమే దహరాదరశాండిల్యాదివిద్యలయందు ముముక్షువులకు నుపాస్యమనియు, సన్యాసులకుఁగూడఁ బ్రా

ప్యమనియు, జగజ్జన్మస్థితిభంగకర్తయనియు, జగత్తునకున భిన్న నిమిత్తోపాదాన కారణమనియు, పుండరీకాక్షత్వ, హిరణ్మయత్వాదిగుణములతోఁ గూడినదివ్య(అప్రాకృత), మంగళవిగ్రహుండనియు, నదిపాంచభౌతికము కాదనియు, మాయామయమనియు, నధర్మనివారణపూర్వక ధర్మసంస్థాపనము కొఱకు నాయాకాలములందు నావిర్భావతిరోభావములనొందుననియు, శంకరభాష్యత్రియమందును, తన్మతప్రవర్తకులగు సురేశ్వరసర్వజ్ఞముని మొదలునానందగిరి, శ్రీధరమధుసూదన సరస్వతీ గౌడబ్రహ్మానందాదుల గ్రంథములందును గన్పట్టును. శివభక్తాగ్రేసరులయిన అప్పయదీక్షితులుగూడ నారాయణుఁడు పరబ్రహ్మమని శ్రుతిస్మృతులునొక్కి చెప్పుచున్నవనియు, నందులకు భిన్నముఁ జెప్పినచోఁ దనశిరస్సు నూరుతునకలగుననియు, శపథములో నానందలహరిలో "అస్మాకంతు సైద్ధాంతికసరణిరియంయత్పరబ్రహ్మకోటిః శ్రీమన్నారాయణస్సన్మహితఇతిభారతాదిప్రసిద్ధేః" అని వ్రాసి, దానికనేక ప్రమాణములతోఁ డీక వ్రాసిరి. మఱియు, విష్ణుసహస్రనామభాష్యములో శ్రుతిస్మృతిహరివంశాదుల ననుసరించి శివకేశవులకావంతయైన భేదము లేదనియున్నది. శివ, శక్తి, దక్షిణామూర్తి, విష్ణు, హరి, లక్ష్మీనృసింహ, గోవిందాదిస్తుతులుగూడఁ

శంకరులు కావించి రని పెద్దలు చెప్పుచున్నారు. శ్రీదక్షి
ణామూర్తిస్తుతిలో నాత్మకు, గురువునకు, నీశ్వరునకు
నభేదభావనము చేయుమని యున్నది. అది భాగవతజా
యంత్యుపాఖ్యానములోని "ఆభజేత్తం భక్త్యైకయేశం గు
రు దేవతాత్మా" యను నుపదేశము ననుకరించుచు
న్నది. నేఁటివఱకు శంకరపీఠములలో శివశక్తుల యారా
ధనము పొందుగనున్నది. శివుఁడు విద్యాగురువని భాగవ
తములోఁగూడ నున్నది. పీఠములు విద్యాస్థాపనముకొఱకు
నేర్పడినవి. ఆదిశంకరాచార్యులకాలమునుండి శివశక్త్యా
రాధనము వచ్చుచున్నదియో, లేక శివభక్తులగు విద్యా
రణ్యులకాలమునుండి వచ్చినదియో, చరిత్రకారులు యో
చింపవలయు. దక్షిణామూర్తిస్తోత్రమునకు విపులమగు
మానసోల్లాసమను టీకను సురేశ్వరాచార్యులు వ్రాసిరి.
అందునద్వైతమును, శైవశాక్తాగమప్రకారముతత్త్వవివేచ
నమును, సొంపుగఁ జేయఁబడినవి. కాన వారికాలమునుండి
యైన శివాదిపూజయుండనోవు. శంకరకృతహరిస్తుతి ప్రస్థా
నత్రయసారము, భావగంభీరము. దీనిని, నృసింహతాపనీభా
ష్యమును, భాష్యత్రయాదులను, శ్రద్ధాభక్తులతోఁ జదివిన
చో వైష్ణవాచార్యులకువలె శంకరులకుఁగూడ నారాయ
ణభక్తి యమితమని చెప్పకతప్పదు. కాన శ్రీశంకరభగవ

త్వాదులు నారాయణుఁడు పరబ్రహ్మమనియు, వారియనన్య భక్తియను జ్ఞానమువలన సంసారమోక్ష మవశ్యము గలుగుననియు, నమ్మిన ట్లగపడును.

యుక్త్యాలోడ్యవ్యాసవచాంస్యత్రహిలభ్యః, క్షేత్రక్షేత్రజ్ఞాంతరవిద్భిః పురుషార్యైః, యోహంసోసాసో స్మ్యహమేవేతి విదుర్యం, తం సంసారధ్వాంతవినాశం హరి మీడే. యోనిత్యః యముపాసతేఽఖిలజనాః, యేనేదమావాస్యతే, యస్మైకర్మకరోతి సాత్వికకులం, యస్మాదిదంజాయతే, యస్యైశ్వర్యమవేద్య నైజవిభవం, యస్మిన్ హి విశ్వంస్థితం, తం దూరేపునరంతి కేపివిదితం ధ్యాయామి నారాయణం. అవిస్మృతిః కృష్ణపదారవిందయోః క్షిణోత్యభద్రాణిశమంతనోతిచ, శుద్ధస్య సత్వం పరమాంచభక్తింజ్ఞానంచ విజ్ఞాన విరక్తి యుక్తం. యూయం ద్విజాగ్ర్యాః బతభూరిభాగా యచ్ఛశ్వదాత్మ న్యఖిలాత్మభూతం నారాయణందేవమదేవ మీశమనన్యభావా భజతాధివేశ్య. ఇతి శివమ్.

132. నిగమనము. సర్వజ్ఞులగు భగవద్బాదరాయణశంకరాచార్యాదులచే సంస్కృతంబున వివరింపఁబడినను బ్రహ్మాత్మైక్య మవాఙ్మానసగోచరము. మఱియు, గురుప్రసాదైకసాధ్యము.

దాని సంగ్రహముగఁ దెలుఁగున వ్రాయుటకు నే నెంత వాఁడను.

అహో! క్వ యం క్వాపి కృశమనః శ్రుతీనాం
విహారదూరం పరమాత్మతత్త్వం,
అహో గురూణాం చరణారవింద
ప్రసాదభాజాం సులభం సమస్తమ్.

ప్రార్థయే సర్వవిదుషో క్షంతుం మంతు శతానిచ,
యద్యత్ర కుత్ర చి ద్దోషో నిర్మలంకురుతాదరాత్.

133. బ్రహ్మసూత్రమహాసూత్రైః
శ్రీమద్బ్రహ్మవిదాదృతైః
మంగళం. అమరైరర్చితః శంభు
ర్లుబ్ధకపూజితః.

క్షీరాబ్ధిశాయినః కించిత్ క్షీరనైవేద్యకల్పనం,
యద్వద్వ్యాఖ్యావిదామేతదల్పజ్ఞస్య వచోమమ.

అశుభానినిరాచష్టే తనోతి శుభసంతతిం,
స్మృతిమాత్రేణయత్పుంసాంబ్రహ్మతన్మంగళంస్మృత
ఓం తత్స దితి నిర్దేశ్య చిదానందఘనాత్మనే,
వ్యాస శంకరరూపాయ శ్రీగురు బ్రహ్మణేనమః.

ఓమ్.

సికందరాబాదు.
28-3-1915.

# అనుబంధము. ౧.

---

**134. శ్రీ శంకర దిగ్విజయము.**

శ్రీవిద్యారణ్యచరిత్రములో శ్రీశంకరచరిత్రము నిట్లు 16 ఏండ్ల క్రింద సంగ్రహించితిని. శ్రీమచ్ఛంకర దిగ్విజయమను మహాకావ్యము విద్యారణ్యు లొనరించి యద్వైతమత ప్రవర్తకులగు శ్రీశంకరాచార్యుల విజయమును వర్ణించి జన్మసాఫల్యము నొందితి మని యిట్లు వ్రాసిరి. "క్వేమే శంకర సద్గురోర్గుణగణా దిగ్జాలకూలంకషాః, కాలోన్మీలితమాలతీ పరిమలా వ్యష్టంభముష్టింధయాః, క్వాహం హంత తథాపి సద్గురు కృపా పీయూషపారంపరీ,మగ్నోన్మగ్న కటాక్షవీక్షణఖిలా దస్తి ప్రశస్తార్హతా. పీయూషద్యుతి ఖండమండన కృపారూపాంతర శ్రీగురు, ప్రేమస్థేమసమర్హణార్హ మధురవ్యాహార సూనోత్కరః, ప్రౌఢోయం నవకాళిదాస కవితా సంతాన సంతానకో, దద్యాదద్య సముద్యతస్సుమనసా మామోద పారంపరీం." కవిత్వమందు కాళిదాసునితో సమానులగుటంజేసి నవకాళిదాసులని బిరుదు వడసినట్లు కాన్పించు. మఱియు,నీరెండు శ్లోకములు విద్యారణ్యులకు బుక్కరాజునకు మనోవైకల్యముకలిగినపుడు గ్రంథము రచియింపఁబడినదని సూచించుచున్నవి. అది లోకగాథ ననుసరించియున్నది:—'ధన్యంమన్య వివేకశూన్యసుజనం మన్యాబ్ధికన్యానటీ,నృత్యోద్యన్మత్తనరాధమాధమకథాసమ్మర్దగుమ్ఫర్దమైః, దిగ్గాంయేగిరమధ్యశంకరగురుప్రీడాసముద్యద్యశః,పాశా

వార సముచ్చల జ్జల ఝర్ఝరైః సంక్షాలయామిస్ఫుటమ్. వంధ్యాసూనుఖరీవిషాణ సదృశక్షుద్రక్షితీంద్రక్షమా, శౌర్యౌదార్య దయాదివర్ణనకలా దుర్వాసనా వాసితామ్, మద్వాణీమధివాసయామి యమిన స్త్రైలోక్య రంగస్థలీ, నృత్యత్కీర్తి నటీపటీరపటలీ చూర్ణై ర్దిక్పూర్ణైః క్షితా.'' ఈకావ్యము 16 అధ్యాయములు గలది. ఇందు, ఉపోద్ఘాతము, శంకరావతారము, దేవతలు వారికి సహాయులుగ నవతరించుట, ఎనిమిదేండ్లలోని చరితము, సన్న్యసాశ్రమస్వీకారము, విచ్ఛిత్తి నొందిన సాంప్రదాయకమగు శుద్ధాత్మ విద్యాప్రతిష్ఠాపనము, కాశిలో వ్యాసాచార్యుల సందర్శనము, సర్వజ్ఞస్థాపనము కొఱకు యోగశక్తిచే భూపతి కాయప్రవేశము, కళాశాస్త్రప్రపంచము, ఉగ్రభైరవనిర్జయము, హస్తామలకతోటకాచార్య సంశ్రయము, భాష్యవార్తిక ప్రకటనము, పద్మపాదతీర్థయాత్ర, శంకరదిగ్విజయము, తుదకు శారదా పీఠనివాసము, అను బహువిషయములున్నవి. దీనిశైలి యితర మాధవ గ్రంథములకన్న భిన్నముగాన దీనిని మాధవనామధారు లగు నితరులు వ్రాసియుండవచ్చునని రాజశేఖరచరిత్రశోధకులగు వామన శివరామ ఆప్తెగారు నుడివిరని కావ్యమాలలోనున్నది. రాజశేఖరకృతనాటక ద్వయ (కర్పూరమంజరి, బాలభారతము) శోధకులు కూడ నట్టి యభిప్రాయమిచ్చిరి కాని కారణములు వ్రాయలేదు. జడ్జీతెలంగు, పండిత శిరోమణి భండార్కరు, జ్ఞానులగు తల్లాప్రగడ సుబ్బరావుగారు, మాధవాచార్యులే కర్తలని తలంచిరి. శంకరసకాలీనులును, కేరళరాజులును, అగు రాజశేఖరులు నాటకకర్తలును, శివభక్తులును, అయినట్లు శంకరవిజయములోనున్నది.(2 అ. 2 శ్లో; 5-11, 26; 14-72). ఆ రాజశేఖరులు పూర్వోక్త నాటకకర్తలు కాకున్నను, నాటకత్రయాంతర కర్తలయి యుండనోపు. మఱియు, శ్రీవిద్యాతీర్థస్తుతి శంకరవిజయాది

యందుండుటచేతను,వారు అనర్గళ ప్రజ్ఞగల సర్వజ్ఞులగుటచేతను,మాధవా చార్యులే వ్రాసియుండవచ్చును. లోకప్రథకూడ దాని కుపోద్బలకముగ నున్నది. తిక్కనసోమయాజికర్తృకమైనను, సౌప్తికపర్వశైలి, ఉద్యోగపర్వశైలితో భేదింపలేదా? మఱియు, నీగ్రంథములోఁ బ్రౌఢముగఁ బదకాఠిన్యము,అర్థగౌరవము నున్నవి. కావ్యముఁ జేయవలయునని తనకుఁ గౌతుకమున్నట్లును, అందులకు నుత్తమనాయకులు శంకరులు గాక వేఱులేరనియు, నిహపరసాధకముగ వారివిజయమును గావ్యరూపక ముగ రచియించితిమని తత్కర్తలు నుడివిరి. ఇందు శబ్దార్థాలంకార ములు, చిత్రవృత్తములు నున్నవి. ఇందు విద్యాతీర్థుల స్తుతికానవచ్చు ను.—'ప్రణమ్య పరమాత్మానం శ్రీవిద్యాతీర్థరూపిణం, ప్రాచీన శంకర జయే సారః సంగృహ్యతే మయా'' అనియుండుటంజేసి దీనికిఁ బూర్వము గురుశంకర విజయమున్నదనితోఁచు. దానిలోఁ గొన్ని శ్లోకములు డిండిమమనువ్యాఖ్యానములో నుదహరింపఁబడినవి. సదానందులు, చిద్ఘనస్వాములు, పద్యాత్మకముగను, నానందగిరులు గద్యాత్మకముగను, శంకరవిజయమును వ్రాసిరి. వానికన్న నిది ప్రౌఢతరము. ఇందు,పూర్వో త్తరమీమాంసాప్రచారము, ఆచార్యమండనమిశ్రసంవాదాది స్థల ములలో మెండుగనున్నది. పూర్వోత్తరతంత్రముల మఱుఁగులఁ గనఁ బఱచి, మఱియు, గుహాధికరణస్థ పైంగి రహస్యబ్రాహ్మణవివరణము మాత్రభాష్యమునకు వివృతిగ, మనోహరముగఁ గావించిరి. కాన దీనిని సవ్యాఖ్యానముగఁ జదివిన సంస్కృత సాహిత్యము, గురు దైవభక్తి, వైరాగ్యజ్ఞానబోధయుఁ గలుగకమానవు. దీనికే డిండిమ మనియు, అద్వైతరాజ్యలక్ష్మి, యనియు రెండు చక్కనివ్యాఖ్యలు ధన పతిసూరియు, అచ్యుతులుంజేసిరి. ఇది యాంధ్రీకృతమయినట్లు నేనువిన

లేదు. మహారాష్ట్రభాషలో నొకనాటకము బల్వంతపాండురంగగారిచే సదానందకృతవిజయాను సారముగ గావింపఁబడి బెల్గాములో ముద్రిత మయినను నింపుగలేదు.

శ్రీశంకర దిగ్విజయప్రసంగసంగతిని శంకరాచార్యులకాలము నుఁగూర్చి విచారింతము. దీనివిషయమై పూర్వపాశ్చాత్త్యవిపశ్చితులు భిన్నాభిప్రాయులయిరి. శంకరాచార్యులను గుఱించి కేరళోత్పత్తి, బృహచ్ఛంకరవిజయము, ఆనందగిరికృత శంకరవిజయము, మాధవకృత సంక్షేపశంకరవిజయము, సదానందకృతవిజయమును గలవు. కేరళోత్పత్తి

135. శ్రీశంకరాచార్యులకాలము.

లాఁతిగ్రంథములకు విరుద్ధముగనుండుటం బట్టి దానినిఁ బూర్వులే ప్రక్షిప్తమనియనిరి. దానిలో నాత్తిరీయులు, పూర్వమీమాంసాచార్యులు, నగు భట్టపాదులు, కేరళమగు నుళయాళదేశములో బౌద్ధులపై విజయముఁగొని వారి నాదేశమునుండి తఱిమి తామక్కడ నివసించినట్లు ప్రమాణవిధుర ముగనున్నది. భట్టపాదులకు, కుమారిలభట్టను నామము గలదు. వారు ప్రయాగలో దేహమును త్యజించినట్లు మాధవాభిప్రాయము. మాధవేతర కృతగ్రంథంబులలో విజిగీషుకథ విశేషముగ నుండుటంబట్టియు, చరిత్ర విషయమై స్వల్పముగను, పౌర్వాపర్యవిధురముగ నుండుటంబట్టియు, వానినిఁ బ్రమాణంబులుగ నవీనచరిత్రకారు లంగీకరింపలేదు. ఆనందగిరి చేసినని కలకత్తాలోఁ బ్రకటింపఁబడిన శంకరవిజయమున నమ్మ వీలులేని సంగతులున్నవి. సాయనమాధవకృత మగునధికరణరత్నమాలలోని యొక శ్లోకమునకు శంకరులు కర్తగ వ్రాయఁబడె. తమకంటె నర్వాచీనులచేఁ

ప్రపంచితములును, తమమతమునకు విరుద్ధములును, తమగీతాభాష్యాసుల లో స్పష్టముగదూషితములును, నగు ద్వైతవిశిష్టాద్వైతములును జనులకు బోధింపుమని శిష్యద్వయమున కుత్తరవు శంకరులిచ్చినట్లున్నది.మఱియు దీనిశైలిమిగులఁబేలవముగ నున్నది.మండనమిశ్రులు,సురేశ్వరాచార్యులు, భిన్నులనికూడ విరుద్ధముగనున్నది. కాన నిది శంకరసాక్షాచ్ఛిష్యులచేఁ గాని, తద్భాష్యత్రయవ్యాఖ్యాతలును, శ్రీశుద్ధానందపూజ్య పాద శిష్యులును,ఆనందజ్ఞానాపరనామధారులు, నగు నానందగిరులచేఁగాని వ్రా యఁబడియుండలేదు.తక్కిన రెండుగ్రంథములలో శంకరోత్పత్తికాలము మృగ్యంబు. మాధవకృతగ్రంథములో నిట్లువర్ణింపఁబడినది. "లగ్నే శుభే శుభయుతే సుషువే కుమారం శ్రీపార్వతీవసుఖినీశుభవీక్షితే చ, జాయా సతీశివగురోర్నిజతుంగసంస్థే సూర్యేకుజేరవిసుతే చగురౌచకేంద్రే.(2-అ- 71) దీనివలన నిప్పటికే జ్యోతిష్కులు కాలనిర్ణయముఁజేయలేదు.ద్వైత విశిష్టాద్వైతగ్రంథంబులు పక్షపాతయుక్తంబులగుటం జేసి వానిలో నున్నశంకరకాలమంతగనమ్ముటకు వీలులేదు. వానివలన శంకరులిప్పటికి 1500 యేండ్లక్రింద నవతరించిరనియున్నది. బొంబాయిలో1860సం॥న మందు జనార్దన రామచంద్రజీ ప్రకటించిన హిందూప్రాచార్యచరిత్ర లో శంకరులు 2500 సం॥రముల క్రిందట నుండిరనియు,నితరులు2200 సంవత్సరములనిరనియు,నున్నది. శృంగగిరిమఠములోనున్న గురుపరంపర వలన విక్రమశ 22 (B.C.34) లో శంకరులాశ్రమముస్వీకరించి విక్ర మశ 50 (B.C. 6) సంవత్సరమున సిద్ధిఁబొందినట్లగపడును. కూడ్లిగి, కుంభకోణ,గురుపరంపరల పట్టికలుకూడ దానినిఁ బోలియున్నవి. క్రీ.శ॰ 19 వ. శతాబ్దాదిని 'విల్ సన్' అను సంస్కృతపండితులు పూర్వుల యభి ప్రాయములన్నియు నుదహరించి తుదకు కోల్ బ్రూక్సు, రామ మోహన రాయలతో, నేకీభవించి శంకరులు క్రీ. శ. 8-వ శతాబ్దాంతమందును,

9-వ శతాబ్దాదియందును, నున్నటులు వ్రాసిరి. దీనినే మ-రా-శ్రీ, కం. వీరేశలింగముగా రంగీకరించిరి. ఈయభిప్రాయము దోషయుక్తమని బ్రహ్మజ్ఞానులగు తల్లాప్రగడ సుబ్బారావుగారు హేతుపుంజములతో (Theosophist) అను దివ్యజ్ఞాన పత్రికలో నింగ్లీషున స్థిరపఱచిరి.

బళ్లారిజిల్లాలో హోస్ (క్రొత్త) పేటవాస్తవ్యులును, జగద్విఖ్యాత పండితులు నగు, భట్ట నీలకంఠశాస్త్రులను దాదాశాస్త్రులవారు తమశంకర మందారసౌరభమను చంపూగ్రంథములో శంకరకాలమిట్లు వర్ణించిరి:—"ప్రాసూతతిష్య శరదామతియాత వత్యావేకాదశాధిక శతో నచతుః సహస్ర్యాం తిష్యశరదాం" అన, కలియుగవర్షమున నీ కాలము క్రీ. శ. 788 సం॥ మునకు సరిపోవును. ఇది సంప్రదాయ వేత్తలు చెప్పు వక్ష్యమాణశ్లోకము ననుసరించియున్నదని విద్యాసుధాకరులును, మూరతువాస్తవ్యులు, నగు యజ్ఞేశ్వరశాస్త్రులవారు తమ ఆర్యవిద్యాసుధాకరములోని 226 పుటలో వ్రాసిరి. "నిధి నాగే భవ హ్న్యబ్దే విభవే మాసిమాధవే, శుక్లే తిథౌ దశమ్యాంతు శంకరార్యో దయః స్మృతః". దీనింబట్టి కలియుగము 3889 వ సం॥ రము అనఁగ, క్రీ. శ. 788 వ సం॥ మునకు సరియగు విభవ సం॥ వైశాఖ శుద్ధ దశమి నాఁడు శంకరజయంతి అని యగపడును. ఈయిద్దఱు గ్రంథకర్తలు 50 ఏండ్లకు లోపలివారు వారి యూహలకుఁ బ్రమాణంబులేమియు వ్రాయకున్నను, వానిని మోక్షమూలరు India :—What it can teach us? అను గ్రంథములో సంగ్రహించి, శంకరాచార్యకాల నిర్ణయమయినదని యనిరి. కాని యిది నిర్దుష్టముకాదని పుంఖానుపుంఖముగ బొంబాయి హైకోర్టు జడ్జీయగు కాశీనాథ త్ర్యంబక తెలంగుగారు ముద్రారాక్షసనాటకాదియందు నింగ్లీషున సోపస్కారముగ వ్రాసిరి.

శారీరకభాష్యములోని (2-1-18-యుక్తేః శబ్దాంతరాచ్చ) :— "నహిదేవదత్తః స్రుఘ్నేసన్నిధీయమానః తదహరేవపాటలీపుత్రేపిసన్నిధీయతే, యుగపదనేకత్రవృత్తావనేకత్రప్రసంగాద్దేవదత్త యజ్ఞదత్తయోరివస్రుఘ్నపాటలీ పుత్రనివాసినోః" :— ఆంధ్రతాత్పర్యము, "ఎందుకనిన దేవదత్తుఁడు స్రుఘ్నమనుగ్రామమందు నున్ననాఁడే పాటలీపుత్రమందుఁగూడ నుండలేఁడు. ఏలయన, ఏకకాలమందే యొకచోటు కంటె నెక్కువస్థలములలో నుండవలెననియన్నచో నొకనికంటె నెక్కువ మందియుండవలెను. దేవదత్తుఁడు స్రుఘ్నమందు, యజ్ఞదత్తుఁడు పాటలీపుత్రమం దేకకాలమందున్నట్లు" ఈవాక్యమువలన శంకరకాలములో స్రుఘ్నపాటలీపుత్రములుండెనని యూహింపనగు. పాటలీపుత్రము క్రీ. శ. ౭-వశతాబ్దములో నదీప్రవాహముచే మునిఁగి నశించెనని బహుచరిత్రకారుల యభిప్రాయము. అది ప్రమాణమైనచో క్రీ. శ. 756 సం॥ లకు ముందే పూర్వోక్తవాక్యకర్తలగు శంకరులు జన్మించి యుండవలెనుగాని యుదాహృతశ్లోకములలోఁ జెప్పబడిన క్రీ.శ.788-వ సం॥ లోఁ బుట్టియుండ వీలులేదు. మఱియు, నుదాహృత సూత్రభాష్యములోనే తర్కఖండనప్రసంగములో నిట్లున్నది. "సతోర్హి ద్వయోః సంబంధః సంభవతి నసదసతో రసతోర్వా, అభావస్యచ నిరుపాఖ్యత్వాత్ ప్రాగుత్పత్తేరతిమర్యాదాకరమనుపపన్నం, సతాంహిలోకే క్షేత్రగృహాదీనాం మర్యాదా దృష్టానాభావస్య నహివంధ్యాపుత్రో రాజా బభూవ ప్రాక్పూర్ణ వర్మణోఽభిషేకా దిత్యేవం జాతీయకేనమర్యాదాకరణేవనిరుపాఖ్యోవంధ్యాపుత్రో రాజాబభూవభవతి భవిష్యతి ఇతివావిశిష్యతే". (సంబంధము సత్తులగు రెండు పదార్థములకే యుండునుగాని, అసత్తులగు వానికిఁగాని, ఒకటి సత్తు మఱియొకటి అసత్తు అయిన పదార్థములకుఁగాని సంబంధముండనేరదు. తార్కికుల యభిమతమగు నభావము సత్పదార్థము

గాన వస్తూత్పత్తికిఁ బూర్వమందుండువది యని హద్దు చెప్పుటకు వీలులేదు. ఏలయన, లోకములో నిండ్లకుఁ, జేలకు హద్దులగుపడుచున్నవిగాని, అభావములకు హద్దులగపడుటలేదు. అట్లే యసత్పదార్థమగు వంధ్యాపుత్త్రుఁడు రాజుగానుండెనని కాని, యున్నాఁడని కాని, యుండఁబోవునని కాని, మఱియు పూర్ణవర్మయను రాజుయొక్క యభిషేకమునకుఁ బూర్వము వంధ్యా పుత్త్రుఁడురాజుగా నుండెనని చెప్పుటకు వీలులేదు ఇక్కడ దృష్టాంతము పూర్ణవర్మాభిషేకమునకుఁ బూర్వము వంధ్యాపుత్త్రుఁడు రాజుగానుండెను. దార్ష్టాంతికములో ప్రపంచసృష్టికిఁ బూర్వము అభావముండెను. ఇందుదాహృత పూర్ణవర్మ దేవదత్తాదులవలెఁ గాక నిజమయిన రాజనియు, నతఁడు మగధదేశమునకు క్రీ.శ-7వశతాబ్దాదిలో బౌద్ధప్రభువనియు, ననేక ప్రమాణంబులచే తెలంగుగారు నుడివిరి. అందులకుపష్టంభకముగ బాణ, మయూర, దండికవులు శంకరాచార్యసమకాలికులని మాధవులు నుడివిరనియు, వారు క్రీ.శ. 6-వ శతాబ్దాపరార్థమందలివారని నిర్ధారితమనియు నితర హేతువులనేకములు వ్రాసి, తుదకు శంకరాచార్యులు క్రీ. శ. 590 సంవత్సర మాప్రాంతముల నుండియుండవచ్చుననియు, నభిప్రాయపడిరి. ఈ కాలనిర్ణయము కారణాంతరములచేత ప్రొఫసర్ రామకృష్ణగోవింద భండార్కర్ గారికిఁ గూడ సమ్మతమనియు నుడివిరి.

తెలంగుగారు వ్రాసినదానిని సుబ్బారావుగారు చూచినట్లగపడదు. ఇతర పురాణసంస్కృతాది గ్రంథంబులను శోధించి మాధవేతరుల యభిప్రాయములు సహేతుకముగ నిరాకరించి పూర్వోక్త మఠత్రయములోని గురుపరంపరల నామోదించి మాధవకృత శంకరవిజయములోని (4 ఆ, 94, 95, 96, 97, శ్లో) శంకర గురుస్తోత్రములవలన నొక

విశేషము నూహించిరి. ఆస్తోత్రములో యోగసూత్ర వ్యాకరణ మహాభాష్య చరకపరమార్థసారకర్త లగుపతంజలికి తమగురువులగు గోవిందయతీంద్రులకు నభేదముగ వర్ణింపఁబడినది. మఱియు, వారిగురువులగు శ్రీగౌడపాదాచార్యులు ( B. C. 500 ) సంవత్సరములకుఁ బూర్వముండిరని యుక్తులతో స్థాపించి,బార్తు, గోల్డుస్టక్కర్, లీబరు, మోనియరు విలియంస్ లోనగాఁగల పాశ్చాత్యపండితుల యూహలను సయుక్తికముగఁ దిరస్కరించిరి. తుదకు హిందూదేశములోను, టిబెట్టులోను నేటివఱకు గూఢముగనున్న మహాత్ములకడనున్న ప్రమాణంబులంబట్టి బుద్ధనిర్వాణమయిన 50 సంవత్సరముల 2 మాసములకు అనఁగా, క్రీస్తుపుట్టకపూర్వము 510. అనఁగా, నేటికి 2418 ఏండ్లక్రిందట శంకరాచార్యులవతరించి నట్లు వ్రాసి, యాసంగతి కాంచీ, శృంగగిరి, జగన్నాథ, కాశీ, కాశ్మీరము, లోనగాఁ గల ప్రదేశములలోని శాసనములలో నుండునని నిగమించిరి. కాని యట్టిశాసనము లిదివఱకు నెవరుం బ్రకటింపరైరి. మఱియు, లీబరు, మహాదేవకుంతీగార్లు, యోగసూత్రకర్త, మహాభాష్యకర్తయగు పతంజలి కాఁడనియు, బ్రతిపాద్యాంశములలోఁ బరస్పరమునకు విశేషభేదములున్నవనియు, వ్రాసిరి. కాని యా భాష్యములోని ప్రథమాహ్నికములోనుడివిన యోగసూత్రములోని హఠయోగరహస్యములు స్ఫోటనిత్యత్వరహస్యములు స్థూలదృక్కులకుఁ దెలియవుగాన నాగ్రంథములు భిన్నకర్తృకమనిభ్రమపడిరని సుబ్బారావుగారి నిశ్చితాభిప్రాయము. కాని స్మృతిపాదములో "ఏతేన యోగః ప్రత్యుక్తః" (2 అ. పా 1.) అని బాదరాయణులే కేవలయోగము మోక్షసాధనముగాదని సెలవిచ్చిరి. దానికనుగుణ్యముగ శంకరులు భాష్యముఁజేసిరి. యోగశాస్త్రములో జీవేశ్వరులకుపాసకోపాస్య సంబంధమున్నట్లగపడును. అది అవిద్యాభూమియని శంకరాభిప్రా

యము. అట్లయిన, పతంజలి శంకరుల కెట్లు గురువగు? యోగమందలి యేకదేశమగు యమాదిసమాధ్యంతమగు సాధనాష్టకము శ్రుతిసమ్మతమే కాన దత్సూత్రమునకు వ్యాసులే భాష్యము రచియించిరి. కాన యోగశాస్త్రములో,పతంజలి యుపాయస్వరూపము నుపదేశించిరి, కాని యుపేయస్వరూపమును వ్యాసులకేవదలిపెట్టి రనుకొనవలెను. "ఇదంతు కంటకావృతం తత్త్వంతు బాదరాయణం" అను గౌతమోక్తి నంగీకరింపనగు. మఱియు, వ్యాకరణమందు శబ్దముకంటె భిన్నముగ నిత్యమగు స్ఫోటమున్నదనియు, అదియే శబ్దబ్రహ్మమనియు, వ్యాకరణమహాభాష్యాదులలో నున్నది. దానిని దేవతాధికరణభాష్యమందుపవర్షవృత్త్యనురోధముగ ఖండించి శబ్దమే నిత్యమని శంకరులు స్థాపించిరి. ఇక్కడను గురుశిష్యులు భిన్నాభిప్రాయులైరి. ప్రాచీన యోగవ్యాకరణమతానురోధముగఁ బతంజలులు రచియించిరనియు, మీమాంసాద్వయమతానురోధముగ నాయాశయమును శంకరులు ఖండించిరనియు ననుకొనినచో, గురుశిష్యుల కేకశాస్త్రమందు వైమత్యముఁ జెప్పుటకు వీలుండదు. కాననే వాచస్పతి మిశ్రులు సాంఖ్యకారికలకు, సూత్రభాష్యమునకు, వ్యాఖ్యలుగావించిరి. కనుక నేతద్విషయము బహుకంటకావృతమైనను శృంగగిర్యాదిగురుపరంపరమును, ఆప్తవాక్యమగు శబ్దమును, ప్రమాణముగ స్వీకరించువారికి సుబ్బారావుగారి పలుకు రుచియించును. కేవలము సూత్రభాష్యములోని పూర్ణవర్మాది పదోదాహరణమునుఁబట్టి ప్రాచీనరాజులలో నాపేరుగలవారుండెనని యనుట క్లిష్టకల్పనగఁ గన్పించినను, శంకరులు క్రీ.శ. ౮-వ శతాబ్దములోని వారని పాశ్చాత్యపండితనిశ్చయమును, నధునాతను లగుయజ్ఞేశ్వర, నీలకంఠశాస్త్రులవారల యూహను, నిరాకరింపఁగలదు. ఇఁక శంకరమందారసౌరభమందున్న నీక్రింది శ్లోకముతో నీవిషయములను విరమించెద:—"భూత్వాయః

కేరళేషు ద్విజగురుశివ గుర్వాఖ్య ధీరాదధీతా, శేషామ్నాయ శ్రుతా ఘోష్టమ శరదియతీ భావతత్త్వావబోధా, లబ్ధ్వాగోవిందనాథా త్పశుపతి వచసావ్యాససూత్రాదిభాష్యా, ఖ్యాతస్వస్నుద్ధథార త్రిజగదము మహం శంకరాచార్యమీడే."

ఇద్దఱు శంకరాచార్యులు గలరనియు, ఒకరు 2500 సంవత్సరముల క్రింద నవతరించి బుద్ధదేవునివలె మతబోధఁ జేసిరనియు, రెండవవారు క్రీ.శ. 600 సం॥లకు జన్మించి భాష్యాదుల నువ్రాసిరనియు,సుబ్బారావు, బెసెంటు, లెడ్బీటరుగార్ల, యభిప్రాయము. పండిత భాష్యాచార్యులవా రింగ్లీషున చరిత్రకారుల యొక్కయు ,సంప్రదాయవేత్తలయొక్కయు, నభిప్రాయములను వ్యక్తీకరించి తెలంగుగారు చెప్పినట్లు శంకరులు క్రీ. శ. 600 సం॥ ముల ప్రాంతమున నవతరించి యుండవచ్చునని సెల విచ్చిరి.

ప్రకృతము వైశాఖశుద్ధపంచమినాఁడు శ్రీశంకరజయంత్యుత్స వము వారిశిష్యులు జరుపుచున్నారు.

ఇతి శివమ్.

19-4-1916.
బరంపురము.

# అనుబంధము. ౨.

---

## బ్రహ్మసూత్రములు.

### ప్రథమాధ్యాయము - ప్రథమపాదము.

1. జిజ్ఞాసాధికరణమ్.

సూ. ఓమ్. అథాతో బ్రహ్మజిజ్ఞాసా. ౧

2. జన్మాద్యధికరణమ్.

జన్మాద్యస్య యతః. ౨

3. శాస్త్రయోనిత్వాధికరణమ్.

శాస్త్రయోనిత్వాత్. ౩

4. సమన్వయాధికరణమ్.

తత్తు సమన్వయాత్. ౪

5. ఈక్షత్యధికరణమ్.

ఈక్షతేర్నాశబ్దమ్. ౫

గౌణశ్చేన్నాత్మశబ్దాత్. ౬

తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్. ౭

హేయత్వావచనాచ్చ. ౮

స్వాప్యయాత్. ౯

గతిసామాన్యాత్. ౧౦

శ్రుతత్వాచ్చ. ౧౧

6. ఆనందమయాధికరణమ్.

ఆనందమయోఽభ్యాసాత్. ౧౨

వికారశబ్దాన్నేతిచేన్నప్రాచుర్యాత్. ౧౩

తద్ధేతువ్యపదేశాచ్చ. ౧౪

మాంత్రవర్ణికమేవచగీయతే. ౧౫

నేతరోఽనుపపత్తేః. ౧౬

భేదవ్యపదేశాచ్చ. ౧౭

కామాచ్చనానుమానాపేక్షా. ౧౮

అస్మిన్నస్యచతద్యోగంశాస్తి. ౧౯

7. అంతరధికరణమ్.

అంతస్తద్ధర్మోపదేశాత్. ౨౦

భేదవ్యపదేశాచ్చాన్యః. ౨౧

8. ఆకాశాధికరణమ్.

ఆకాశస్తల్లింగాత్. ౨౨

9. ప్రాణాధికరణమ్.

అతఏవప్రాణః. ౨౩

10. జ్యోతిరధికరణం.

జ్యోతిశ్చరణాభిధానాత్. ౨౪

ఛందోభిధానాన్నేతిచేన్నతథా చేతోఽర్పణనిగదాత్తథాహిదర్శనమ్. ౨౫

భూతాదిపాదవ్యపదేశోపపత్తేశ్చైవమ్. ౨౬

ఉపదేశభేదాన్నేతిచేన్నోభయస్మిన్నప్యవిరోధాత్. ౨౭

11. ఇంద్రప్రాణాధికరణం.

ప్రాణస్తథానుగమాత్. ౨౮

నవక్తురాత్మోపదేశాదితిచేదధ్యాత్మసంబంధభూమాహ్యస్మిన్. ౨౯

శాస్త్రదృష్ట్యాతూపదేశోవామదేవవత్. ౩౦

జీవముఖ్యప్రాణలింగాన్నేతి చేన్నోపాసాత్రైవిధ్యాదాశ్రితత్వాదిహతద్యోగాత్. ౩౧

---

## ప్రథమాధ్యాయము - ద్వితీయపాదము.

---

1. సర్వత్రప్రసిద్ధ్యధికరణం.

సర్వత్రప్రసిద్ధోపదేశాత్. ౧

వివక్షితగుణోపపత్తేశ్చ. ౨

అనుపపత్తేస్తునశారీరః. ౩

కర్మకర్తృవ్యపదేశాచ్చ. ౪

శబ్దవిశేషాత్. ౫

స్మృతేశ్చ. ౬

అర్భకౌకస్త్వాత్తద్వ్యపదేశాచ్చనేతి చేన్ననిచాయ్యత్వాదేవంవ్యోమవచ్చ. ౭

సంభోగప్రాప్తిరితిచేన్నవైశేష్యాత్. ౮

2. అత్త్రధికరణం.

అత్తాచరాచరగ్రహణాత్. ౯

ప్రకరణాచ్చ. ౧౦.

3. గుహాధికరణం.

గుహాంప్రవిష్టావాత్మానౌహితద్దర్శనాత్. ౧౧

విశేషణాచ్చ. ౧౨

4. అంతరాధికరణం.

అంతరఉపపత్తేః. ౧౩

స్థానాదివ్యపదేశాచ్చ. ౧౪

సుఖవిశిష్టాభిధానాదేవచ. ౧౫

శ్రుతోపనిషత్కగత్యభిధానాచ్చ. ౧౬

అనవస్థితేరసంభవాచ్చనేతరః. ౧౭

5. అంతర్యామ్యధికరణం.

అంతర్యామ్యధిదైవాదిషుతద్ధర్మవ్యపదేశాత్. ౧౮

నచస్మార్తమతద్ధర్మాభిలాపాత్. ౧౯

శారీరశ్చోభయేపిహిభేదేనైనమధీయతే. ౨౦

6. అదృశ్యత్వాద్యధికరణం.

అదృశ్యత్వాదిగుణకోధర్మోక్తేః. ౨౧

విశేషణభేదవ్యపదేశాభ్యాంచనేతరౌ. ౨౨

రూపోపన్యాసాచ్చ. ౨౩

7. వైశ్వానరాధికరణం.

వైశ్వానరస్సాధారణశబ్దవిశేషాత్. ౨౪

స్మర్యమాణమనుమానంస్యాదితి. ౨౫

శబ్దాదిభ్యోఽంతః ప్రతిష్ఠానాచ్చనేతిచేన్నతథాదృష్ట్యుప
దేశాదసంభవాత్పురుషమపిచైనమధీయతే. ౨౬

అతఏవన దేవతాభూతంచ. ౨౭

సాక్షాదప్యవిరోధంజైమినిః. ౨౮

అభివ్యక్తేరిత్యాశ్మరథ్యః. ౨౯

అనుస్మృతేర్బాదరిః. ౩౦

సంపత్తేరితిజైమినిస్తథాహిదర్శయతి. ౩౧

ఆమనన్తిచైనమస్మిన్. ౩౨

---

## ప్రథమాధ్యాయము - తృతీయపాదము.

1. ద్యుభ్వాద్యధికరణం.

ద్యుభ్వాద్యాయతనంస్వశబ్దాత్. ౧

ముక్తోపసృప్యవ్యపదేశాత్. ౨

నానుమానమతచ్ఛబ్దాత్. ౩
ప్రాణభృచ్చ. ౪
భేదవ్యపదేశాచ్చ. ౫
ప్రకరణాత్. ౬
స్థిత్యదనాభ్యాంచ. ౭

2. భూమాధికరణం.

భూమాసంప్రసాదాదధ్యుపదేశాత్. ౮
ధర్మోపపత్తేశ్చ. ౯

3. అక్షరాధికరణం.

అక్షరమంబరాంతధృతేః. ౧౦
సాచప్రశాసనాత్. ౧౧
అన్యభావవ్యావృత్తేశ్చ. ౧౨

4. ఈక్షతికర్మాధికరణం.

ఈక్షతికర్మవ్యపదేశాత్సః. ౧౩

5. దహరాధికరణం.

దహరఉత్తరేభ్యః. ౧౪
గతిశబ్దాభ్యాంతథాహిదృష్టంలింగంచ. ౧౫
ధృతేశ్చమహిమ్నోఽస్యాఽస్మిన్నుపలబ్ధేః. ౧౬
ప్రసిద్ధేశ్చ. ౧౭
ఇతరపరామర్శాత్సఇతిచేన్నాసంభవాత్. ౧౮
ఉత్తరాచ్చేదావిర్భూతస్వరూపస్తు. ౧౯

అన్యార్థశ్చపరామర్శః. ౨౦
అల్పశ్రుతేరితిచేత్తదుక్తమ్. ౨౧

6. అనుకృత్యధికరణం.

అనుకృతేస్తస్యచ. ౨౨
అపిచస్మర్యతే. ౨౩

7. ప్రమితాధికరణం.

శబ్దాదేవప్రమితః. ౨౪
హృద్యపేక్షయాతుమనుష్యాధికారత్వాత్. ౨౫

8. దేవతాధికరణం.

తదుపర్యపిబాదరాయణస్సంభవాత్. ౨౬
విరోధఃకర్మణీతిచేన్నానేకప్రతిపత్తేర్దర్శనాత్. ౨౭
శబ్దఇతిచేన్నాతఃప్రభవాత్ ప్రత్యక్షానుమానాభ్యామ్.
అతఏవచనిత్యత్వమ్. ౨౯
సమాననామరూపత్వాచ్చా వృత్తావప్యవిరోధోదర్శనాత్స్మృతేశ్చ. ౩౦
మధ్వాదిష్వసంభవాదనధికారంజైమినిః. ౩౧
జ్యోతిషిభావాచ్చ. ౩౨
భావంతుబాదరాయణోస్తిహి. ౩౩

9. అపశూద్రాధికరణం.

శుగస్యతదనాదరశ్రవణాత్తదాద్రవణాత్సూచ్యతేహి. ౩౪

క్షత్రియత్వావగతేశ్చోత్తరత్రచైత్రరథేనలింగాత్. ౩౫
సంస్కారపరామర్శాత్తదభావాభిలాపాచ్చ. ౩౬
తదభావనిర్ధారణేచప్రవృత్తేః. ౩౭
శ్రవణాధ్యయనార్థప్రతిషేధాత్స్మృతేశ్చ. ౩౮

10. కంపనాధికరణం.

కంపనాత్. ౩౯

11. జ్యోతిరధికరణం.

జ్యోతిర్దర్శనాత్. ౪౦

12. అర్థాంతరత్వాదివ్యపదేశాధికరణం.

ఆకాశోఽర్థాంతరత్వాదివ్యపదేశాత్. ౪౧

13. సుషుప్త్యుత్క్రాంత్యధికరణం.

సుషుప్త్యుత్క్రాంత్యోర్భేదేన. ౪౨
పత్యాదిశబ్దేభ్యః. ౪౩

---

## ప్రథమాధ్యాయము - చతుర్థపాదము.

1. ఆనుమానికాధికరణం.

ఆనుమానికమప్యేకేషామితిచేన్న శరీరరూపక విన్యస్తగృహీతేర్దర్శయతిచ. ౧
సూక్ష్మంతుతదర్హత్వాత్. ౨
తదధీనత్వాదర్థవత్. ౩
జ్ఞేయత్వావచనాచ్చ. ౪

వదతీతిచేన్నప్రాజ్ఞోహిప్రకరణాత్. ౫
త్రయాణామేవచైవముపన్యాసఃప్రశ్నశ్చ. ౬
మహద్వచ్చ. ౭

2. చమసాధికరణం.

చమసవదవిశేషాత్. ౮
జ్యోతిరుపక్రమాత్తుతథాహ్యధీయతఏకే. ౯
కల్పనోపదేశాచ్చమధ్వాదివదవిరోధః. ౧౦

3. సంఖ్యోపసంగ్రహాధికరణం.

నసంఖ్యోపసంగ్రహాదపినానాభావాదతిరేకాచ్చ. ౧౧
ప్రాణాదయోవాక్యశేషాత్. ౧౨
జ్యోతిషైకేషామసత్యన్నే. ౧౩

4. కారణత్వాధికరణం.

కారణత్వేనచాకాశాదిషుయథావ్యపదిష్టోక్తేః. ౧౪
సమాకర్షాత్. ౧౫

5. జగద్వాచిత్వాధికరణం.

జగద్వాచిత్వాత్. ౧౬
జీవముఖ్యప్రాణలింగాన్నేతిచేత్తద్వ్యాఖ్యాతమ్. ౧౭
అన్యార్థంతుజైమినిః ప్రశ్నవ్యాఖ్యానాభ్యామపిచైవమేకే. ౧౮

6. వాక్యాన్వయాధికరణం.

వాక్యాన్వయాత్. ౧౯

ప్రతిజ్ఞాసిద్ధేర్లింగమాశ్మరథ్యః. ౨౦

ఉత్క్రమిష్యత ఏవంభావాదిత్యౌడులోమిః. ౨౧

అవస్థితేరితి కాశకృత్స్నః. ౨౨

7. ప్రకృత్యధికరణం.

ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాంతానుపరోధాత్. ౨౩

అభిధ్యోపదేశాచ్చ. ౨౪

సాక్షాచ్చోభయామ్నానాత్. ౨౫

ఆత్మకృతేః పరిణామాత్. ౨౬

యోనిశ్చ హి గీయతే. ౨౭

8. సర్వవ్యాఖ్యానాధికరణం.

ఏతేన సర్వే వ్యాఖ్యాతా వ్యాఖ్యాతాః. ౨౮

---

## ద్వితీయాధ్యాయము - ప్రథమపాదము

1. స్మృత్యధికరణం.

ఓం. స్మృత్యనవకాశదోష ప్రసంగ ఇతి చేన్నాన్యస్మృత్యనవకాశదోషప్రసంగాత్. ౧

ఇతరేషాం చానుపలబ్ధేః. ౨

2. యోగప్రత్యుక్త్యధికరణం.

ఏతేన యోగః ప్రత్యుక్తః. ౩

3. విలక్షణత్వాధికరణం.

నవిలక్షణత్వాదస్యతథాత్వంచశబ్దాత్. ౪

అభిమానివ్యపదేశస్తువిశేషానుగతిభ్యామ్. ౫

దృశ్యతేతు. ౬

అసదితిచేన్నప్రతిషేధమాత్రత్వాత్. ౭

అపీతౌతద్వత్ప్రసంగాదసమంజసమ్. ౮

నతుదృష్టాంతభావాత్. ౯

స్వపక్షదోషాచ్చ. ౧౦

తర్కాప్రతిష్ఠానాదప్యన్యథానుమేయమితిచేదేవమప్యవిమోక్షప్రసంగః. ౧౧

4. శిష్టాపరిగ్రహాధికరణం.

ఏతేనశిష్టాపరిగ్రహాఅపివ్యాఖ్యాతాః. ౧౨

5. భోక్త్రాపత్త్యధికరణం.

భోక్త్రాపత్తేరవిభాగశ్చేత్స్యాల్లోకవత్. ౧౩

6. ఆరంభణాధికరణం.

తదనన్యత్వమారంభణశబ్దాదిభ్యః. ౧౪

భావేచోపలబ్ధేః. ౧౫

సత్త్వాచ్చావరస్య. ౧౬

అసద్వ్యపదేశాన్నేతిచేన్నధర్మాంతరేణ వాక్యశేషాత్. ౧౭

యుక్తేశ్శబ్దాంతరాచ్చ. ౧౮

పటవచ్చ. ౧౯

యథాచప్రాణాదిః. ౨౦

7. ఇతరవ్యపదేశాధికరణం.

ఇతరవ్యపదేశాద్ధితాకరణాదిదోషప్రసక్తిః. ౨౧

అధికంతుభేదనిర్దేశాత్. ౨౨

అశ్మాదివచ్చతదనుపపత్తిః. ౨౩

8. ఉపసంహారదర్శనాధికరణం.

ఉపసంహారదర్శనాన్నేతిచేన్నక్షీరవద్ధి. ౨౪

దేవాదివదపిలోకే. ౨౫

9. కృత్స్నప్రసక్త్యధికరణం.

కృత్స్నప్రసక్తిర్నిరవయవత్వశబ్దకోపోవా. ౨౬

శ్రుతేస్తుశబ్దమూలత్వాత్. ౨౭

ఆత్మనిచైవంవిచిత్రాశ్చహి. ౨౮

స్వపక్షదోషాచ్చ. ౨౯

10. సర్వోపేతాధికరణం.

సర్వోపేతాచతద్దర్శనాత్. ౩౦

వికరణత్వాన్నేతిచేత్తదుక్తమ్. ౩౧

11. ప్రయోజనవత్త్వాధికరణం.

నప్రయోజనవత్త్వాత్. ౩౨

లోకవత్తులీలాకైవల్యమ్. ౩౩

12. వైషమ్యనైర్ఘృణ్యాధికరణం.

వైషమ్యనైర్ఘృణ్యేనసాపేక్షత్వాత్తథాహిదర్శయతి.

నకర్మావిభాగాదితిచేన్నానాదిత్వాత్. ౩౫

ఉపపద్యతేచాప్యుపలభ్యతేచ. ౩౬

13. సర్వధర్మోపపత్త్యధికరణం.

సర్వధర్మోపపత్తేశ్చ. ౩౭.

## ద్వితీయాధ్యాయము - ద్వితీయపాదము.

1. రచనానుపపత్త్యధికరణం.

రచనానుపపత్తేశ్చనానుమానమ్. ౧
ప్రవృత్తేశ్చ. ౨
పయోంబువచ్చేత్తత్రాపి. ౩
వ్యతిరేకానవస్థితేశ్చానపేక్షత్వాత్. ౪
అన్యత్రాభావాచ్చనతృణాదివత్. ౫
అభ్యుపగమేప్యర్థాభావాత్. ౬
పురుషాశ్మవదితిచేత్తథాపి. ౭
[illegible]
అన్యథానుమితౌచజ్ఞశక్తివియోగాత్. ౯
విప్రతిషేధాచ్చాసమంజసమ్. ౧౦

2. మహద్దీర్ఘాధికరణం.

మహద్దీర్ఘవద్వాహ్రస్వపరిమండలాభ్యామ్. ౧౧

3 పరమాణుజగదకారణత్వాధికరణం.

ఉభయథాపినకర్మాతస్తదభావః. ౧౨
సమవాయాభ్యుపగమాచ్చసామ్యాదనవస్థితేః. ౧౩
నిత్యమేవచభావాత్. ౧౪

రూపాదిమత్వాచ్చవిపర్యయోదర్శనాత్. ౧౫
ఉభయథాచదోషాత్. ౧౬
అపరిగ్రహాచ్చాత్యంతమనపేక్షా. ౧౭

4. సముదాయాధికరణం.

సముదాయఉభయహేతుకేపితదప్రాప్తిః. ౧౮
ఇతరేతరప్రత్యయత్వాదితిచేన్నోత్పత్తిమాత్రనిమిత్తత్వాత్. ౧౯
ఉత్తరోత్పాదేచపూర్వనిరోధాత్. ౨౦
అసతిప్రతిజ్ఞోపరోధోయౌగపద్యమన్యథా. ౨౧
ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యానిరోధాప్రాప్తిరవిచ్ఛేదాత్.
ఉభయథాచదోషాత్. ౨3
ఆకాశేచావిశేషాత్. ౨౪
అనుస్మృతేశ్చ. ౨౫
నాసతోదృష్టత్వాత్. ౨౬
ఉదాసీనానామపిచైవంసిద్ధిః. ౨౭

5. అభావాధికరణం.

నాభావఉపలబ్ధేః. ౨౮
వైధర్మ్యాచ్చనస్వప్నాదివత్. ౨౯
నభావోనుపలబ్ధేః. 3౦
క్షణికత్వాచ్చ. 3౧

సర్వథానుపపత్తేశ్చ. ౩౨

6. ఏకస్మిన్నసమ్భవాధికరణం.

నైకస్మిన్నసంభవాత్. ౩౩

ఏవంచాత్మాఽకార్త్స్న్యమ్. ౩౪

నచపర్యాయాదప్యవిరోధోవికారాదిభ్యః. ౩౫

అంత్యావస్థితేశ్చోభయనిత్యత్వాదవిశేషః. ౩౬

7. పత్యురసామంజస్యాధికరణం.

పత్యురసామంజస్యాత్. ౩౭

సంబంధానుపపత్తేశ్చ. ౩౮

అధిష్ఠానానుపపత్తేశ్చ. ౩౯

కరణవచ్చేన్నభోగాదిభ్యః. ౪౦

అంతవత్త్వమసర్వజ్ఞతావా. ౪౧

8. ఉత్పత్త్యసమ్భవాధికరణం.

ఉత్పత్త్యసంభవాత్. ౪౨

నచకర్తుః కరణమ్. ౪౩

విజ్ఞానాదిభావేవాతదప్రతిషేధః. ౪౪

విప్రతిషేధాచ్చ. ౪౫

# ద్వితీయాధ్యాయము - తృతీయపాదము.

## 1. వియదధికరణం.

నవియదశ్రుతేః ౧

అస్తితు. ౨

గౌణ్యసంభవాత్. ౩

శబ్దాచ్చ. ౪

స్యాచ్చైకస్యబ్రహ్మశబ్దవత్. ౫

ప్రతిజ్ఞాహానిరవ్యతిరేకాచ్ఛబ్దేభ్యః. ౬

యావద్వికారంతువిభాగోలోకవత్. ౭

## 2. మాతరిశ్వాధికరణం.

ఏతేనమాతరిశ్వావ్యాఖ్యాతః. ౮

## 3. అసంభవాధికరణం.

అసంభవస్తుసతోऽనుపపత్తేః. ౯

## 4. తేజోऽధికరణం.

తేజోऽతస్తథాహ్యాహ. ౧౦

## 5. అబధికరణం.

ఆపః. ౧౧

## 6. పృథివ్యధికరణం.

పృథివ్యధికారరూపశబ్దాంతరేభ్యః. ౧౨

## 7. తదభిధ్యానాధికరణం.

తదభిధ్యానాదేవతుతల్లింగాత్సః. ౧౩

## 8. విపర్యయాధికరణం.

విపర్యయేణతుక్రమోऽతఉపపద్యతేచ. ౧౪

### 9. అంతరావిజ్ఞానాధికరణం.

అంతరా విజ్ఞానమనసీ క్రమేణ తల్లింగాదితిచేన్నావిశేషాత్. ౧౫

### 10. చరాచరవ్యపాశ్రయాధికరణం.

చరాచరవ్యపాశ్రయస్తుస్యాత్తద్వ్యపదేశో భాక్తస్తద్భావభావిత్వాత్. ౧౬

### 11. ఆత్మాధికరణం.

నాత్మాశ్రుతేర్నిత్యత్వాచ్చతాభ్యః. ౧౭

### 12. జ్ఞాధికరణం.

జ్ఞోతఏవ. ౧౮

### 13. ఉత్క్రాంతిగత్యధికరణం.

ఉత్క్రాంతిగత్యాగతీనామ్. ౧౯

స్వాత్మనాచోత్తరయోః. ౨౦

నాణురతచ్ఛ్రుతేరితిచేన్నేతరాధికారాత్. ౨౧

స్వశబ్దోన్మానాభ్యాంచ. ౨౨

అవిరోధశ్చందనవత్. ౨౩

అవస్థితివైశేష్యాదితిచేన్నాభ్యుపగమాద్ధృదిహి. ౨౪

గుణాద్వాలోకవత్. ౨౫

వ్యతిరేకోగంధవత్ ౨౬

తథాచదర్శయతి. ౨౭

పృథగుపదేశాత్. ౨౮

తద్గుణసారత్వాత్తుతద్వ్యపదేశఃప్రాజ్ఞవత్. ౨౯.

యావదాత్మభావిత్వాచ్చనదోష స్తద్దర్శనాత్. ౩౦

పుంస్త్వాదివత్త్వస్యసతోఽభివ్యక్తియోగాత్. ౩౧

నిత్యోపలబ్ధ్యనుపలబ్ధి ప్రసంగోఽన్యతర నియమో వాన్యథా. ౩౨

14. కర్త్రధికరణం.

కర్తాశాస్త్రార్థవత్త్వాత్. ౩౩

విహారోపదేశాత్. ౩౪

ఉపాదానాత్ ౩౫

వ్యపదేశాచ్చక్రియాయాంనచేన్నిర్దేశవిపర్యయః. ౩౬

ఉపలబ్ధివదనియమః. ౩౭

శక్తివిపర్యయాత్. ౩౮

సమాధ్యభావాచ్చ. ౩౯

15. తక్షాధికరణం.

యథాచతక్షోభయథా. ౪౦

16. పరాయత్తాధికరణం.

పరాత్తుతచ్ఛ్రుతేః. ౪౧

కృతప్రయత్నాపేక్షస్తు విహిత ప్రతిషిద్ధావైయర్థ్యాదిభ్యః. ౪౨

17. అంశాధికరణం.

అంశోనానావ్యపదేశాదన్యథా చాపిదాశకితవాదిత్వమధీయతఏకే. ౪౩

మంత్రవర్ణాత్. ౪౪

అపిచస్మర్యతే. ౪౫

ప్రకాశాదివన్నైవం పరః. ౪౬

స్మరంతిచ. ౪౭

అనుజ్ఞాపరిహారౌ దేహసంబంధాజ్జ్యోతిరాదివత్. ౪౮

అసంతతేశ్చావ్యతికరః. ౪౯

ఆభాసఏవచ. ౫౦

అదృష్టానియమాత్. ౫౧

అభిసంధ్యాదిష్వపిచైవమ్. ౫౨

ప్రదేశభేదాదితిచేన్నాంతర్భావాత్. ౫౩

## ద్వితీయాధ్యాయము - చతుర్థపాదము.

### 1. ప్రాణోత్పత్త్యధికరణం.

ఓమ్. తథాప్రాణాః. ౧

గౌణ్యసంభవాత్. ౨

తత్ప్రాక్ఛ్రుతేశ్చ. ౩

తత్పూర్వకత్వాద్వాచః. ౪

### 2. సప్తగత్యధికరణం.

సప్తగతేర్విశేషితత్వాచ్చ. ౫

హస్తాదయస్తుస్థితేऽతోనైవమ్. ౬

3. ప్రాణాణుత్వాధికరణం.

అణవశ్చ. ౭.

4. ప్రాణశ్రైష్ఠ్యాధికరణం.

శ్రేష్ఠశ్చ. ౮.

5. వాయుక్రియాధికరణం.

నవాయుక్రియేపృథగుపదేశాత్. ౯.
చక్షురాదివత్తుతత్సహశిష్ట్యాదిభ్యః. ౧౦.
అకరణత్వాచ్చనదోష స్తథాహిదర్శయతి. ౧౧.
పంచవృత్తిర్మనోవద్వ్యపదిశ్యతే. ౧౨.

6. శ్రేష్ఠాణుత్వాధికరణం.

అణుశ్చ. ౧౩.

7. జ్యోతిరాద్యధికరణం.

జ్యోతిరాద్యధిష్ఠానంతు తదామననాత్. ౧౪.
ప్రాణవతాశబ్దాత్ ౧౫.
తస్యచనిత్యత్వాత్, ౧౬.

8. ఇంద్రియాధికరణం.

తఇంద్రియాణితద్వ్యపదేశాదన్యత్రశ్రేష్ఠాత్. ౧౭.
భేదశ్రుతేః. ౧౮.
వైలక్షణ్యాచ్చ. ౧౯.

౪. సంజ్ఞామూర్తిక్లృప్త్యధికరణం.

సంజ్ఞామూర్తిక్లృప్తిస్తు త్రివృత్కుర్వత ఉపదేశాత్. ౨౦.
మాంసాదిభౌమం యథాశబ్దమితరయోశ్చ. ౨౧.
వైశేష్యాత్తు తద్వాదస్తద్వాదః. ౨౨.

తృతీయాధ్యాయము - ప్రథమపాదము.

1. తదంతరప్రతిపత్త్యధికరణమ్.

ఓమ్. తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్న నిరూపణాభ్యామ్. ౧

త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్ ౨.
ప్రాణగతేశ్చ. ౩.
అగ్న్యాదిగతిశ్రుతేరితి చేన్న భాక్తత్వాత్. ౪.
ప్రథమేఽశ్రవణాదితి చేన్న తా ఏవ హ్యుపపత్తేః. ౫.
అశ్రుతత్వాదితి చేన్నేష్టాదికారిణాం ప్రతీతేః. ౬.
భాక్తం వాఽనాత్మవిత్త్వాత్తథా హి దర్శయతి. ౭.

2. కృతాత్యయాధికరణం.

కృతాత్యయేఽనుశయవాన్ దృష్టస్మృతిభ్యాం యథేతమనేవం చ. ౮.

చరణాదితి చేన్న తదుపలక్షణార్థేతి కార్ష్ణాజినిః. ౯.

ఆనర్థక్యమితిచేన్నతదపేక్షత్వాత్. ౧౦.

సుకృతదుష్కృతేఏవేతితుబాదరిః. ౧౧.

3. అనిష్టాదికార్యధికరణం.

అనిష్టాదికారిణామపిచశ్రుతమ్. ౧౨.

సంయమనేత్వనుభూయేతరేషా మారోహావరోహౌ

తద్గతిదర్శనాత్. ౧౩.

స్మరంతిచ. ౧౪.

అపిచసప్త. ౧౫.

తత్రాపితద్వ్యాపారాదవిరోధః. ౧౬.

విద్యాకర్మణోరితితుప్రకృతత్వాత్. ౧౭.

నతృతీయేతథోపలబ్ధేః. ౧౮.

స్మర్యతేపిచలోకే. ౧౯.

దర్శనాచ్చ. ౨౦.

తృతీయశబ్దావరోధస్సంశోకజస్య. ౨౧.

4. సాభావ్యాపత్త్యధికరణం.

సాభావ్యాపత్తిరుపపత్తేః. ౨౨.

5. నాతిచిరాధికరణం.

నాతిచిరేణవిశేషాత్. ౨౩.

6. అన్యాధిష్ఠితాధికరణం.

అన్యాధిష్ఠితేపూర్వవదభిలాపాత్. ౨౪.

అశుద్ధమితిచేన్నశబ్దాత్. ౨౫

రేతస్సిగ్యోగోఽథ. ౨౬

యోనేశ్శరీరం. ౨౭

---

## తృతీయాధ్యాయము - ద్వితీయపాదము.

### 1. సన్ధ్యాధికరణం.

ఓమ్సంధ్యేసృష్టిరాహహి. ౧

నిర్మాతారం చైకేపుత్రాదయశ్చ. ౨

మాయామాత్రంతుకార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్. ౩

సూచకశ్చహిశ్రుతేరాచక్షతే చ తద్విదః. ౪ [యా, ౫

పరాభిధ్యానాత్తు తిరోహితం తతోహ్యస్యబన్ధవిపర్య

దేహయోగాద్వాసోఽపి. ౬

### 2. తదభావాధికరణం.

తదభావోనాడీషుతచ్ఛ్రుతేరాత్మనిచ. ౭

అతఃప్రబోధోఽస్మాత్. ౮

### 3. కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణం.

సఏవతుకర్మానుస్మృతిశబ్దవిధిభ్యః. ౯

4. ముగ్ధాధికరణం.

ముగ్ధేర్ధసమ్పత్తిః పరిశేషాత్. ౧౦

5. ఉభయలింగాధికరణం.

నస్థానతోఽపిపరస్యోభయలింగం సర్వత్రహి. ౧౧

నభేదాదితిచేన్నప్రత్యేకమతద్వచనాచ్చ. ౧౨

అపిచైవమేకే. ౧౩

అరూపవదేవహి తత్ప్రధానత్వాత్. ౧౪

ప్రకాశవచ్చావైయర్థ్యం. ౧౫

ఆహాచతన్మాత్రం. ౧౬

దర్శయతిచాథో అపిస్మర్యతే. ౧౭

అతఏవచోపమాసూర్యకాదివత్. ౧౮

అమ్బువదగ్రహణాత్తునతథాత్వం. ౧౯

వృద్ధిహ్రాసభాక్త్వమంతర్భావాదుభయసామఞ్జస్యాదేవం. ౨౦

దర్శనాచ్చ. ౨౧

6. ప్రకృతైతావత్త్వాధికరణం.

ప్రకృతైతావత్త్వంహిప్రతిషేధతి తతోబ్రవీతిచభూయః. ౨౨

తదవ్యక్తమాహహి. ౨౩

అపిసంరాధనేప్రత్యక్షానుమానాభ్యాం. ౨౪

ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణ్యభ్యాసాత్. ౨౫

అతోऽనంతేనతథాహిలింగం. ౨౬

ఉభయవ్యపదేశాత్త్వహికుండలవత్. ౨౭

ప్రకాశాశ్రయవద్వాతేజస్త్వాత్. ౨౮

పూర్వవద్వా. ౨౯

ప్రతిషేధాచ్చ. ౩౦

7. పరాధికరణం.

పరమతస్సేతూన్మానసంబంధభేదవ్యపదేశేభ్యః. ౩౧

సామాన్యాత్తు. ౩౨

బుద్ధ్యర్థః పాదవత్. ౩౩

స్థానవిశేషాత్ప్రకాశాదివత్. ౩౪

ఉపపత్తేశ్చ. ౩౫

తథాన్యప్రతిషేధాత్. ౩౬

అనేనసర్వగతత్వమాయామశబ్దాదిభ్యః. ౩౭

౮. ఫలాధికరణం.

ఫలమతఉపపత్తేః. ౩౮

శ్రుతత్వాచ్చ. ౩౯

ధర్మంజైమినిరతఏవ. ౪౦

పూర్వంతుబాదరాయణోహేతువ్యపదేశాత్. ౪౧

## తృతీయాధ్యాయము - తృతీయపాదము.

1. సర్వవేదాంతప్రత్యయాధికరణం.

ఓమ్. సర్వవేదాంతప్రత్యయంచోదనాద్యవిశేషాత్.౧

భేదాన్నేతిచేన్నైకస్యామపి. ౨

స్వాధ్యాయస్యతథాత్వేనహి సమాచారేధికారాచ్చ

సవవచ్చతన్నియమః. ౩

దర్శయతిచ. ౪

2. ఉపసంహారాధికరణం.

ఉపసంహారోర్థాభేదాద్విధిశేషవత్సమానేచ. ౫

3. అన్యథాత్వాధికరణం.

అన్యథాత్వంశబ్దాదితిచేన్నావిశేషాత్. ౬

నవాప్రకరణభేదాత్పరోవరీయస్త్వాదివత్. ౭

సంజ్ఞాతశ్చేత్తదుక్తమస్తితుతదపి. ౮

4. వ్యాప్త్యధికరణం.

వ్యాప్తేశ్చసమంజసం ౯

5. సర్వాభేదాధికరణం.

సర్వాభేదాదన్యత్రేమే. ౧౦

6. ఆనందాద్యధికరణం.

ఆనందాదయఃప్రధానస్య. ౧౧

ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుపచయాపచయౌహిభేదే. ౧౨

ఇతరేత్వర్థసామాన్యాత్. ౧3

7. ఆధ్యానాధికరణం.

ఆధ్యానాయప్రయోజనాభావాత్. ౧౪

ఆత్మశబ్దాచ్చ. ౧౫

8. ఆత్మగృహీత్యధికరణం.

ఆత్మగృహీతిరితరవదుత్తరాత్. ౧౬

అన్వయాదితిచేత్స్యాదవధారణాత్. ౧౭

9. కార్యాఖ్యానాధికరణం.

కార్యాఖ్యానాదపూర్వం. ౧౮

10. సమానాధికరణం.

సమానఏవంచాభేదాత్. ౧౯

11. సంబన్ధాధికరణం.

సంబన్ధాదేవమన్యత్రాపి. ౨౦

నవావిశేషాత్. ౨౧

దర్శయతిచ. ౨౨

12. సంభృత్యధికరణం.

సంభృతిద్యువ్యాప్త్యపిచాతః. ౨3

13. పురుషవిద్యాధికరణం.

పురుషవిద్యాయామివచేతరేషామనామ్నానాత్. ౨౪

14. వేధాద్యధికరణం.

వేధాద్యర్థభేదాత్. ౨౫

15. హాన్యధికరణం.

హానౌతూపాయనశబ్దశేషత్వాత్కుశాచ్ఛందఃస్తు
త్యుపగానవత్తదుక్తం. ౨౬

16. సాంపరాయాధికరణం.

సాంపరాయేతర్తవ్యాభావాత్తథాహ్యన్యే. ౨౭

ఛందతఉభయావిరోధాత్. ౨౮

17. గతేరర్థవత్త్వాధికరణం.

గతేరర్థవత్త్వముభయథాన్యథాహివిరోధః. ౨౯

ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్. ౩౦

18. అనియమాధికరణం.

అనియమస్సర్వేషామవిరోధశ్శబ్దానుమానాభ్యాం. ౩౧

19. యావదధికారాధికరణం.

యావదధికారమవస్థితిరాధికారికాణాం. ౩౨

20. అక్షరధ్యధికరణం.

అక్షరధియాంత్వవరోధస్సామాన్యతద్భావాభ్యామౌ
పసదవత్తదుక్తం. ౩౩

21. ఇయదధికరణం.

ఇయదామననాత్. ౩౪

22. అంతరత్వాధికరణం.

అంతరాభూతగ్రామవత్స్వాత్మనః. ౩౫

అన్యథాభేదానుపపత్తిరితిచేన్నోపదేశాంతరవత్. ౩౬

23. వ్యతిహారాధికరణం.

వ్యతిహారోవిశింషంతిహీతరవత్. ౩౭

24. సత్యాద్యధికరణం.

సైవహిసత్యాదయః. ౩౮

25. కామాద్యధికరణం.

కామాదీతరత్ర తత్రచాయతనాదిభ్యః. ౩౯

26. ఆదరాధికరణం.

ఆదరాదలోపః. ౪౦

ఉపస్థితేఽతస్తద్వచనాత్. ౪౧

27. తన్నిర్ధారణాధికరణం.

తన్నిర్ధారణానియమస్తద్దృష్టేః పృథగ్ఘ్యప్రతిబంధః ఫలం. ౪౨

28. ప్రదానాధికరణం.

ప్రదానవదేవతదుక్తం. ౪౩

29. లింగభూయస్త్వాధికరణం.

లింగభూయస్త్వాత్తద్ధిబలీయస్తదపి. ౪౪ [౪౫

పూర్వవికల్పః ప్రకరణాత్స్యాత్క్రియామానసవత్.

అతిదేశాచ్చ. ౪౬

విద్యైవతునిర్ధారణాత్. ౪౭

దర్శనాచ్చ. ౪౮

శ్రుత్యాదిబలీయస్త్వాచ్చనబాధః. ౪౯

అనుబన్ధాదిభ్యఃప్రజ్ఞాంతరపృథక్త్వవద్దృష్టశ్చ తదుక్తం. ౫౦

నసామాన్యాదప్యుపలబ్ధేర్మృత్యువన్నహిలోకాపత్తిః.

పరేణచశబ్దస్యతాద్విధ్యం భూయస్త్వాత్త్వనుబంధః.

30. ఐకాత్మ్యధికరణం.

ఏకఆత్మనశ్శరీరేభావాత్. ౫౩

వ్యతిరేకస్తద్భావాభావిత్వాన్నతూపలబ్ధివత్. ౫౪

31. అంగావబద్ధాధికరణం.

అంగావబద్ధాస్తునశాఖాసుహిప్రతివేదం. ౫౫

మన్త్రాదివద్వావిరోధః ౫౬

32. భూమజ్యాయస్త్వాధికరణం.

భూమ్నః క్రతువజ్జ్యాయస్త్వంతథాహిదర్శయతి. ౫౭

33. శబ్దాదిభేదాధికరణం.

నానాశబ్దాదిభేదాత్. ౫౮

34. వికల్పాధికరణం.

వికల్పోవిశిష్టఫలత్వాత్. ౫౯

35. కామ్యాధికరణం.

కామ్యాస్తుయథాకామంసముచ్చీయేరన్నవాపూర్వహేత్వభావాత. ౬౦

36. యథాశ్రయభావాధికరణం.

అంగేషుయథాశ్రయభావః. ౬౧

శిష్టేశ్చ. ౬౨

సమాహారాత్. ౬౩

గుణసాధారణ్యశ్రుతేశ్చ. ౬౪

నవాతత్సహభావాశ్రుతేః. ౬౫

దర్శనాచ్చ. ౬౬

---

## తృతీయాధ్యాయము - చతుర్థపాదము.

---

### 1. పురుషార్థాధికరణం.

ఓమ్. పురుషార్థోతశ్శబ్దాదితి బాదరాయణః. ౧
శేషత్వాత్పురుషార్థవాదోయథాన్యేష్వితిజైమినిః. ౨
ఆచారదర్శనాత్. ౩
తచ్ఛ్రుతేః. ౪
సమన్వారమ్భణాత్. ౫
తద్వతోవిధానాత్. ౬
నియమాచ్చ. ౭
అధికోపదేశాత్తుబాదరాయణస్యైవం తద్దర్శనాత్.
తుల్యంతుదర్శనం. ౯
అసార్వత్రికీ. ౧౦
విభాగశ్శతవత్. ౧౧
అధ్యయనమాత్రవతః. ౧౨
నావిశేషాత్. ౧౩
స్తుతయేనుమతిర్వా. ౧౪
కామకారేణచైకే. ౧౫
ఉపమర్దంచ. ౧౬

ఊర్ధ్వరేతస్సు చశబ్దేహి. ౧౭

2. పరామర్శాధికరణం.

పరామర్శం జైమినిరచోదనాచ్చాపవదతిహి. ౧౮

అనుష్ఠేయం బాదరాయణస్సామ్యశ్రుతేః. ౧౯

విధిర్వాధారణవత్. ౨౦

3. స్తుతిమాత్రాధికరణం.

స్తుతిమాత్రముపాదానాదితిచేన్నాపూర్వత్వాత్. ౨౧

భావశబ్దాచ్చ. ౨౨

4. పారిప్లవాధికరణం.

పారిప్లవార్థాఇతిచేన్నవిశేషితత్వాత్. ౨౩

తథాచైకవాక్యతోపబన్ధాత్. ౨౪

5. అగ్నీంధనాద్యధికరణం.

అతఏవచాగ్నీంధనాద్యనపేక్షా. ౨౫

6. సర్వాపేక్షాధికరణం.

సర్వాపేక్షాచయజ్ఞాదిశ్రుతేరశ్వవత్. ౨౬

శమదమాద్యుపేతస్స్యాత్తథాపితు తద్విధేస్తదంగతయా తేషా మవశ్యానుష్ఠేయత్వాత్. ౨౭

7. సర్వాన్నానుమత్యధికరణం.

సర్వాన్నానుమతిశ్చప్రాణాత్యయేతద్దర్శనాత్. ౨౮

అబాధాచ్చ. ౨౯

అపిచస్మర్యతే. ౩౦

శబ్దశ్చాతోఽకామకారే. ౩౧

8. ఆశ్రమకర్మాధికరణం.

విహితత్వాచ్చాశ్రమకర్మాపి. ౩౨
సహకారిత్వేనచ. ౩౩
సర్వథాపితఏవోభయలింగాత్. ౩౪
అనభిభవంచదర్శయతి. ౩౫

9. విధురాధికరణం.

అంతరాచాపితుతద్దృష్టేః. ౩౬
అపిచస్మర్యతే. ౩౭
విశేషానుగ్రహశ్చ. ౩౮
అతస్త్వితరజ్జ్యాయోలింగాచ్చ. ౩౯

10. తద్భూతాధికరణం.

తద్భూతస్యతు నాతద్భావో జైమినేరపినియమాత్తద్రూపాభావేభ్యః. ౪౦

11. ఆధికారికాధికరణం.

నచాధికారికమపిపతనానుమానాత్తదయోగాత్. ౪౧
ఉపపూర్వమపీత్యేకేభావమశనవత్తదుక్తం. ౪౨

12. బహిరధికరణం.

బహిస్తూభయథాపిస్మృతేరాచారాచ్చ. ౪౩

### 13. స్వామ్యధికరణం.

స్వామినః ఫలశ్రుతేరిత్యాత్రేయః. ౪౪

ఆర్త్విజ్యమిత్యౌడులోమిస్తస్మైహిపరిక్రియతే. ౪౫

శ్రుతేశ్చ. ౪౬

### 14. సహకార్యంతరవిధ్యధికరణం.

సహకార్యంతరవిధిఃపక్షేణ తృతీయంతద్వతోవిధ్యాదివత్. ౪౭

కృత్స్నభావాత్తుగృహిణోపసంహారః. ౪౮

మౌనవదితరేషామప్యుపదేశాత్. ౪౯

### 15. అనావిష్కారాధికరణం.

అనావిష్కుర్వన్నన్వయాత్. ౫౦

### 16. ఐహికాధికరణం.

ఐహికమప్రస్తుతప్రతిబన్ధేతద్దర్శనాత్. ౫౧

### 17. ముక్తిఫలానియమాధికరణం.

ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృతేస్తదవస్థావధృతేః. ౫౨

## చతుర్థాధ్యాయము - ప్రథమపాదము.

### 1. ఆవృత్త్యధికరణం.

ఓం ఆవృత్తిరసకృదుపదేశాత్. ౧

లింగాచ్చ. ౨

### 2. ఆత్మత్వోపాసనాధికరణం.

ఆత్మేతితూపగచ్ఛంతిగ్రాహయంతిచ. ౩

### 3. ప్రతీకాధికరణం.

నప్రతీకేనహిసః. ౪

### 4. బ్రహ్మదృష్ట్యధికరణం.

బ్రహ్మదృష్టిరుత్కర్షాత్. ౫

### 5. ఆదిత్యాదిమత్యధికరణం.

ఆదిత్యాదిమతయశ్చాంగఉపపత్తేః. ౬

### 6. ఆసీనాధికరణం.

ఆసీనస్సంభవాత్. ౭

ధ్యానాచ్చ. ౮

అచలత్వంచాపేక్ష్య. ౯

స్మరంతిచ. ౧౦

### 7. ఏకాగ్రతాధికరణం.

యత్రైకాగ్రతాతత్రావిశేషాత్. ౧౧

8. ఆప్రయాణాధికరణం.

ఆప్రయాణాత్తత్రాపిహిదృష్టం. ౧౨

9. తదధిగమాధికరణం.

తదధిగమఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌతద్వ్యపదేశాత్. ౧౩

10. ఇతరాసంశ్లేషాధికరణం.

ఇతరస్యాప్యేవమసంశ్లేషః పాతేతు. ౧౪

11. అనారబ్ధకార్యాధికరణం.

అనారబ్ధకార్యే ఏవతుపూర్వేతదవధేః. ౧౫

12. అగ్నిహోత్రాద్యధికరణం.

అగ్నిహోత్రాదితుతత్కార్యాయైవతద్దర్శనాత్.
అతోన్యాపి హ్యేకేషాముభయోః. ౧౭

13. విద్యాజ్ఞానసాధనత్వాధికరణం.

యదేవవిద్యయేతిహి. ౧౮

14. ఇతరక్షపణాధికరణం.

భోగేనత్వితరేక్షపయిత్వాసమ్పద్యతే. ౧౯

## చతుర్థాధ్యాయము - ద్వితీయపాదము.

1. వాగధికరణం.

ఓం వాఙ్మనసిదర్శనాచ్ఛబ్దాచ్చ. ౧

అతఏవచసర్వాణ్యను. ౨

2 మనోఽధికరణం.

తన్మనః ప్రాణఉత్తరాత్. ౩

3. అధ్యక్షాధికరణం.

సోఽధ్యక్షే తదుపగమాదిభ్యః. ౪

భూతేషుతచ్ఛ్రుతేః. ౫

నైకస్మిన్దర్శయతోహి. ౬

4. ఆసృత్యుపక్రమాధికరణం.

సమానాచాసృత్యుపక్రమాదమృతత్వంచానుపోష్య. ౭

5. సంసారవ్యపదేశాధికరణం.

తదాపీతేస్సంసారవ్యపదేశాత్. ౮

సూక్ష్మంప్రమాణతశ్చతథోపలబ్ధేః. ౯

నోపమర్దేనాతః. ౧౦

అస్యైవచోపపత్తేరూష్మా. ౧౧

6. ప్రతిషేధాధికరణం.

ప్రతిషేధాదితిచేన్నశారీరాత్. ౧౨

స్పష్టోహ్యేకేషాం. ౧౩

స్మర్యతేచ. ౧౪

7. వాగాదిలయాధికరణం.

తానిపరేతథాహ్యాహ. ౧౫

8. అవిభాగాధికరణం.

అవిభాగోవచనాత్. ౧౬

౯. తదోకోధికరణం.

తదోకోఽగ్రజ్వలనంతత్ప్రకాశితద్వారో విద్యాసామర్థ్యాత్తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్చహార్దానుగృహీతశ్శతాధికయా. ౧౭

10. రశ్మ్యనుసారాధికరణం.

రశ్మ్యనుసారీ. ౧౮

నిశినేతిచేన్న సంబంధస్యయావద్దేహభావిత్వాద్దర్శయతిచ. ౧౯

11. దక్షిణాయనాధికరణం.

అతశ్చాయనేపిదక్షిణే. ౨౦

యోగినఃప్రతిస్మర్యతేస్మార్తేచైతే. ౨౧

## చతుర్థాధ్యాయము - తృతీయపాదము

1. అర్చిరాద్యధికరణం.

ఓం అర్చిరాదినాతత్ప్రథితేః. ౧

2. వాయ్వధికరణం.

వాయుమబ్దాదవిశేషవిశేషాభ్యాం. ౨

### 3. తడిదధికరణం.

తడితో౽ధివరుణస్సంబంధాత్. 3

### 4. ఆతివాహికాధికరణం.

ఆతివాహికాస్తల్లింగాత్. ౪

ఉభయవ్యామోహాత్తత్సిద్ధేః. ౫

వైద్యుతేనైవతతస్తచ్ఛ్రుతేః. ౬

### 5. కార్యాధికరణం.

కార్యంబాదరిరస్యగత్యుపపత్తేః. ౭

విశేషితత్వాచ్చ. ౮

సామీప్యాత్తుతద్వ్యపదేశః. ౯ [౧౦

కార్యాత్యయేతదధ్యక్షేణసహాతఃపరమభిధానాత్.

స్మృతేశ్చ. ౧౧

పరంజైమినిర్ముఖ్యత్వాత్. ౧౨

దర్శనాచ్చ. ౧౩

నచకార్యేప్రతిపత్త్యభిసన్ధిః. ౧౪

### 6. అప్రతీకాలంబనాధికరణం.

అప్రతీకాలంబనాన్నయతీతి బాదరాయణఉభయథా
-దోషాత్తత్క్రతుశ్చ. ౧౫

విశేషంచదర్శయతి. ౧౬

---

## చతుర్థాధ్యాయము - చతుర్థపాదము.

### 1. సంపద్యావిర్భావాధికరణం.

ఓం సంపద్యావిర్భావస్స్వేనశబ్దాత్. ౧
ముక్తఃప్రతిజ్ఞానాత్. ౨
ఆత్మాప్రకరణాత్. ౩

### 2. అవిభాగేనదృష్టత్వాధికరణం.

అవిభాగేనదృష్టత్వాత్. ౪

### 3. బ్రాహ్మాధికరణం.

బ్రాహ్మేణజైమినిరుపన్యాసాదిభ్యః. ౫
చితితన్మాత్రేణతదాత్మకత్వాదిత్యౌడులోమిః. ౬
ఏవమప్యుపన్యాసాత్పూర్వభావాదవిరోధం బాదరాయణః. ౭

### 4. సంకల్పాధికరణం.

సంకల్పాదేవతుతచ్ఛ్రుతేః. ౮
అతఏవచానన్యాధిపతిః. ౯

### 5. అభావాధికరణం.

అభావంబాదరిరాహహ్యేవం. ౧౦
భావంజైమినిర్వికల్పామననాత్. ౧౧
ద్వాదశాహవదుభయవిధంబాదరాయణోతః. ౧౨
తన్వభావేసంధ్యవదుపపత్తేః. ౧౩
భావేజాగ్రద్వత్. ౧౪

### 6. ప్రదీపాధికరణం.

ప్రదీపవదావేశస్తథాహిదర్శయతి. ౧౫ [౧౬
స్వాప్యయసంపత్త్యోరన్యతరాపేక్షమావిష్కృతంహి.

### 7. జగద్వ్యాపారవర్జాధికరణం.

జగద్వ్యాపారవర్జంప్రకరణాదసన్నిహితత్వాచ్చ. ౧౭
ప్రత్యక్షోపదేశాదితిచేన్నాధికారికమణ్డలస్థోక్తేః. ౧౮.
వికారావర్తిచతథాహిస్థితిమాహ. ౧౯
దర్శయతశ్చైవంప్రత్యక్షానుమానే. ౨౦
భోగమాత్రసామ్యలింగాచ్చ. ౨౧
అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్. ౨౨

ఇతి శివమ్.

శ్రీరస్తు.

# శుద్ధపత్రిక.

'కర్మ' 'మధ్య' 'చరిత్రా'దులలో ము వర్ణంబు లోపంబుఁ జేసియుఁ జేయకయు వాడఁబడినవి. సంధివికల్పముగాన నదియంతగాఁ బాటింపఁబడలేదు. రేఫద్వయార్థానుస్వారంబులంతఁగఁ బాటింపఁబడలేదు. తత్త్వాదిపదములకు రెండురూపములు గ్రహింపఁబడినవి. 'మీమాంసము'నకు 'మీమాంస' యనియు, 'అటుల'కు 'అట్లు' అనియు, పెఱుగు, నకు 'పెరుఁగు' అనియుఁజదువవలయు. 'శతృ' నకు 'శత్రు' అనిచదువవలయు,

| ఫుట. | పఙ్క్తి | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౪ | ౯ | పదుమూఁడు | పదుమూఁడు |
| ,, | ౧౬ | అగుపడు | అగపడు |
| ౫ | ౧౭ | సహాయకారి | సాహాయ్యకారి. |
| ౬ | ౧౫ | తలుచు | తలచు |
| ౭ | ౩ | యధ్యాయ | యధ్యాయము |

# శుద్ధపత్రిక.

| పుట. | పఙ్క్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౧౦ | ౩ | రాజావార్లు | రాజావారి |
| ,, | ౧౫ | దాష్ట్యంబు | దాష్ట్యంబుఁ |
| ౧౧ | ౧౩ | ప్రతియధికరణము | ప్రత్యధికరణము |
| ౧౪ | ౧౮ | ఇతర | ఇతరమైన |
| ౧౫ | ౧౦ | అగుపడు | అగపడు |
| ౧౬ | ౧౧ | జ్యోతిస్వరూపుఁ | జ్యోతిస్స్వరూపుఁ |
| ౨౧ | ౧౯ | నిధిధ్యాసములు | నిదిధ్యాసములు |
| ౨౩ | ౩ | గుడ్డివాని | గ్రుడ్డివాని |
| ౨౫ | ౯ | లోగొందటి | లోఁగొందఱి |
| ౨౬ | ౧౯ | వృద్ధిబొందించును | వృద్ధిఁబొందించును |
| ౩౦ | ౭ | జ్ఞాన | జ్ఞానము |
| ౩౩ | ౧ | ప్లవతరణ | ప్లవకుశల |
| ,, | ౧౨ | వంచదశీ | పంచదశీ |
| ౩౪ | ౬ | శేమి | శేవి |
| ౩౫ | ౬ | జక్కుగ | జక్కుఁగ |
| ,, | ౧౯ | ,, | ,, |
| ౩౬ | ౧౦ | యర్థమునేజెప్పు | యర్థమునేచెప్పు |
| ౪౩ | ౧౩ | భగవద్గీతా | భగవద్గీత |

# శుద్ధపత్రిక.

| పుట. | పఙ్క్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౪౩ | ౧౩ | యధ్యాయ | యధ్యాయము |
| ౪౫ | ౧౦ | కొలవ | కొలువ |
| ,, | ౧౯ | ఇందుకుతార్కా | ఇందులకుఁదార్కా |
| ౪౯ | ౯ | అనాలంకృత | ఇనలంకృత |
| ౫౯ | ౧౭ | ప్రతియధ్యాయము | ప్రత్యధ్యాయము |
| ౭౦ | ౧౭ | ఆత్మా | ఆత్మ |
| ౭౩ | ౨ | మాత్పైను | మార్పైను |
| ౭౯ | ౧౨ | ధర్మములచేనంటని | ధర్మములంటని |
| ,, | ౧౫ | నావరిత | నావృత |
| ౮౩ | ౧౭ | మాయ అవిద్య తత్కార్య | మాయావిద్యా తత్కార్య |
| ౯౧ | ౧౯ | ఈయర్థమును | ఈయర్థము |
| ౯౨ | ౧౦ | భ్రిమయు | బ్రిమయు |
| ౯౩ | ౪ | గాన్మపించుట | గానుపించుట |
| ౯౮ | ౨ | శబ్దసిత్యమును (?) | శబ్దనిత్యత్వమును |
| ,, | ౨౦ | ఆగ్నయే | అగ్నయో |
| ౧౦౧ | ౧౩ | లక్షణ | లక్షణమునకు |
| ౧౦౩ | ౧౪ | జాతుర్వర్ణ | జాతుర్వర్ణ్య |
| ౧౦౫ | ౧ | త్రేత | త్రేతా |

| పుట. | పఙ్క్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౧౧౯ | ౧౨ | సహాయము | సాహాయ్యము |
| ౧౨౦ | ౧౦ | మారు | మాఱు |
| ౧౨౪ | ౧౩ | మారును | మాఱును |
| ౧౨౫ | ౯ | సహాయము | సాహాయ్యము |
| ,, | ,, | మారదు | మాఱదు |
| ౧౩౧ | ౧౩ | బ్రతినిముసము | ప్రతినిమిషము |
| ౧౩౪ | ౧ | అనుయోగా | అను, యోగా |
| ౧౩౭ | ౧౩ | యోగమ | యోగము |
| ౧౪౨ | ౬ | వ్యవస్థితా (?) | వ్యవస్థితః |
| ౧౪౩ | ౧౩ | మతమును | మతమునకు |
| ౧౪౯ | ౧౭ | యాకాశము | ఆకాశము |
| ౧౫౦ | ౪ | యీశ్వర | ఈశ్వర |
| ౧౫౩ | ౬ | యిందులో | ఇందులో |
| ౧౫౭ | ౩ | యితరములు | ఇతరములు |
| ౧౬౪ | ౧౧ | వనఁగలుగు | నలనఁగలుగు |
| ౧౭౨ | ౨౦ | పిష్ఠ | పిష్ట |
| ౧౭౫ | ౧౨ | నిధిధ్యాసము | నిదిధ్యాసము |
| ౧౮౫ | ౧౦ | నిరాకామే | నిరాకారమే |
| ౧౮౭ | ౧౬ | నిధిధ్యాసన | నిదిధ్యాసన |

| పుట. | పఙ్త్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ౧౯౨ | ౨ | వాక్యార్థములను (?) | వాక్యార్థములును |
| ,, | ౧౯ | విద్యారణ్య | విద్యారణ్య |
| ౧౯౫ | ౭ | గుండో | గుండా |
| ౧౯౬ | ౧ | ప్రాధాన్యములు | ప్రధానములు |
| ౧౯౮ | ౯ | ధ్యాయమందీ | ధ్యాయములందీ |
| ౨౦౦ | ౯ | లోకవాడుక | లోకమువాడుక |
| ౨౦౩ | ౧ | పలములు | ఫలములు |
| ౨౧౨ | ౧ | మిందుకు | మిందులకు |
| ౨౧౩ | ౨౦ | స్కంధ | స్కంధములో |
| ౨౧౪ | ౧౫ | ధ్యాయ | ధ్యాయము |
| ౨౧౫ | ౫ | జానము | జ్ఞానము |
| ౨౨౮ | ౧౨ | వాసిషాదుల | వాసిష్ఠాదుల |
| ౨౩౦ | ౪ | పూజ | పూజలు |
| ౨౩౧ | ౧౩ | నాల్గుగాశ్రమములు | నాలుగాశ్రమములవారు |
| ౨౩౬ | ౧౮ | మవళ్యనుష్ఠేయ | మవశ్యానుష్ఠేయ |
| ౨౩౭ | ౧౦ | శీతాచలమువఱకు | శీతాచలము |
| ౨౩౯ | ౯ | స్త్రీసన్యాసులు | సన్యాసినులు |
| ,, | ౧౮ | శ్రవణి | శ్రవణ |